పాతపట్టణములో ముఖ్యంగా 1965-66 లో ముగింపబడిన Community Urban Development Project అప్పటి Finance Minister Dr Channa Reddy గారిచేత inaugurate చేయించాము అధ్యక్షా అలాగే యీ పట్టణము యొక్క అవసరాలను తీర్చడానికి కనీసం 40 మార్కెట్లు అవసరం ప్రతి 20 వేల జనాభాకు ఒక మార్కెటు కావాలని వుంది. 1965-66 లో నేను మేయరుగా ఉన్నప్పుడు మార్కెట్లుకోసం డబ్బు provide చేయించాను. గాని ఆ ప్రాజెక్టు కుంటుపడింది ఇక యీ slaughter houses విషయం చెప్పాలంటే చాలావుంది అధ్యక్షా, మీరు మాంసాహారులు కారు కాబట్టి మీకు తెలియదు నిజంగా ఈ మాంసం అమ్మకం చేసేవారు సైకిళ్ళపై మాంసం తెచ్చేటప్పుడు యీగలు దోమలు స్వైరవిహారం చేసి ఆ మాంసాన్ని భుజించిన తరువాతనే మిగతాది ప్రసాదమనుకొని తినడం జరుగుతోంది దీనివల్ల యీ హైదరాబాదు పట్టణంలో 80% మందికి amoebic disentery వుందని medical reports వున్నాయి దీనికి ముఖ్యమైన కారణం యిదేనని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం యొక్క గ్రాంటులను ఉపయోగించుకొని వీటిని సరియైన పద్ధతులలో ఎందుకు చేయరని అడుగుతున్నాను అదేవిధంగా Cold storage plants కట్టాలని project వుండెను అది అమలుపెట్టిచాను ఆ ప్రాజెక్టులుకూడా కుంటుపడినవి. ఇక మూడవ విషయమేమంటే స్థిరాస్తులపై అధ్యక్షా 22% minimum maximum 29 5 % వసూలుచేస్తున్నారు దానివల్ల కోటి 15 లక్షలవరకు Municipality వారికి ఆదాయం వస్తుంది, దానినుండి 15 లక్షల రూపాయలు సిబ్బంది ఖర్చులు పోయిన తరువాత ఒక కోటి రూపాయలు మాత్రం ఆదాయంగా మిగిలింది అదేవిధంగా drainage పైన మ్యునిసిపాలిటీవారు 1% పన్ను levy వేస్తున్నారు దానివల్ల 7 లక్షల రూపాయలు ఆదాయం వస్తే 25 లక్షల రూపాయలకుపైగా ఖర్చు వున్నది. అదేవిధంగా Conservancy Tax 7% వేస్తున్నారు 15.5 లక్షల రూపాయలు వసూలు అవుతూవుంటే 68 లక్షల రూపాయలు ఖర్చువుతుంది జకేరియా కమిటీ వారు సంవత్సరానికి 40% నుంచి 45% దాకా amenities కోసం ఖర్చు కావాలని చెప్పుతున్నారు గాని at present 22% దాకా యీ amenities కోసం ఖర్చు చేయగలుగుతున్నాము తరువాత అధ్యక్షా యీమధ్యనే ప్రభుత్వంవారు vehicle tax దిట్టంగా పెంచారు దానిలో కొంతభాగం Corporation కొంత share తీసుకోడానికి అధికారం వుంది అదేమిటోగాని యీ Corporation అంటే ఎవరికి గిట్టదో లేక సవతితల్లి ప్రేమో నాకు

వాళ్ళకు గ్రామాల నుంచి వచ్చిన శాసనసభ్యులు ఎక్కువ గనుక వీళ్ళను తేలికగా Neglect చేయవచ్చు చూస్తాం అంటే వాళ్లు నోళ్లు మూసుకొని కూర్చొంటారు వీళ్ళు ఏమీ చేయలేరని, ఈ ప్రభుత్వం భావిస్తోందని, నేను సూటిగా charge పెడుతున్నాను. దీన్ని గురించి మీరు ఆలోచించన పోయినట్లయితే, పట్టణాలలో ఉన్నవారు కూడా organise కావలసి వస్తుందని మనవి చేస్తున్నాను Housing Board విషయం చెప్పారు హైదారాబాదు పట్టణంలో పంజగుట్ట ఎర్రమంజిల్ మలక పేటలలో, గవర్నమెంటు ఖర్చుతో కట్టిన ఇండ్లు ఉన్నాయి అవి అన్నీ P W D కి సంబంధించినవి వాటిలో చాలా మంది Secretariat Employees ఉన్నారు వాళ్ళు అక్కడి నుంచి వెళ్లే పరిస్థితి లేదు. వాళ్ల దగ్గరనుంచి డబ్బు వసూలు చేస్తున్నారు Market value కి వాళ్ళకే ఆ ఇండ్లు ఇచ్చి వేస్తే ఏమి పోయింది ప్రతినెల డబ్బు వసూలు చేస్తున్నారు గదా! Depreciation తీసివేసి Market value Retire అయ్యే ఆ ఉద్యోగస్తులకు ఇస్తే వారికి ఒక నీడ ఏర్పడుతుంది ఆ వచ్చిన డబ్బుతో చుట్టూ ఇళ్ళు కట్టి, ఒక settlement క్రింద దానిని ఏర్పాటు చేయవచ్చు ఇది మనస్సులో పెట్టుకోమని కోరుతున్నాను Diploma in oriental course for Municipal Employees అని ఒక Heading ఉంది Municipal Administration కు సంబంధించి మంత వరకు University లో కూర్చొని చదివితే కాదు డబ్బు తేవన్నది మొదటి సంగతి, ఉన్నవాళ్ళకు ఆ శ్రద్ధ లేదు ఇది రెండూ కొదువ అయితే University లో కూర్చోని చదివితే ఏమి వస్తుంది Secretariat నుంచి Deputy Secretaries ని రష్యా, జపాన్ మొదలైన దేశాలకు పంపి training ఇప్పిస్తున్నారు కాని తిరిగి వచ్చిన తర్వాత వారు ఆ Deptartment లో ఉండకుండా ఇంకో Department కి Transfer అయి వెళ్లి పోతున్నారు ఆ training అంతా అట్లాగే పోతోంది. పంపించదల్చు కొంటే Commissioner వాళ్ళను పంపాలి గాని Deputy Secretaries ఇంత డబ్బుఖర్చు పెట్టిన తర్వాత, అవి వారికి Pleasure Training గా ఉన్నాయి తప్ప దానివల్ల ఏమి జరగటం లేదు Employment కి తీసుకొన్నప్పుడే ఈ Oriental Diploma Holder ను తీసుకొంటే, అనుభవం సంపాదించిన వారిని బయటకు పంపించవలసిన అవసరం లేదు దీనివల్ల డబ్బు దండుగ తప్ప ఇంకా పనిలేదు అందువల్ల వెంటనే దీనిని scrap చేయాలని కోరుతున్నాను

శ్రీ సిహెచ్ ఎస్ ఆర్ వి పి మూర్తిరాజు (ఉంగుటూరు) :—అధ్యక్షా, ఇర్రిగేషన్ వద్దు బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తాను ప్రస్తుతము మన రాష్ట్రములో ప్రధాన సమస్య—మురుగునీటి పారుదల సౌకర్యం కలుగజేయుట. మురుగునీటి పారుదల సౌకర్యం వుంటే తప్ప మన రాష్ట్రములో వచ్చే పంట పెరగటానికి సావకాశం లేదు. డెల్టా ఏరియాలో 22 లక్షల ఎకరాలు వున్నా వచ్చే పంట సగంకూడ లేదు దీనికి మూలకారణం మురుగునీటి పథకం అమలు చేయకపోవడమే కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాలలో—22 లక్షల ఎకరాలలో ముంపు తీయడంకోసం మిత్రా కమిటీ 28 కోట్లు రూపాయలు కావాలన్నారు కాని అంతడబ్బు పెట్టే స్థితి ప్రభుత్వానికి లేదు. ఆ డబ్బు వేతే

వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది ఈ ప్రభుత్వంగాని భారత ప్రభుత్వంగాని యీ పథకం పూర్తి చేయడానికి డబ్బు లేకపోవటంవలన ఇది మనమందరం బ్రతికి వుండగా పూర్తి అవుతుందనే నమ్మకం లేదు ప్రజలే డబ్బు పోగుచేసుకొని ప్రభుత్వానికి యిచ్చి యీ పని చేయించుకొనకపోతే ఏమీ ప్రయోజనం వుండదు ఈ విషయమై రైతులు ప్రత్యేకంగా బాధ్యత తీసుకోవాలి ప్రభుత్వంమీద పెట్టితే పార్టీలని, గ్రూపులని, సిద్ధాంతాలు ఏర్పడుతున్నాయి ఈ సమస్య నూరు సంవత్సరాలనుంచి వున్నది ఎవరూ పట్టించుకోలేదు గత మూడు ప్రణాళికలలో కోటానుకోట్లు ఖర్చు పెట్టినప్పటికీ యింతవరకు మురుగునీటి పథకాల గురించి శ్రద్ధగాని ఆలోచనగాని లేదు ఏదైనా అటువంటి ఆలోచన వున్నప్పటికీ అమలు చేయడానికి ప్రయత్నం జరుగలేదు పేకేజ్ స్కీమ్సు కొంత చేసినప్పటికి సరైన పద్ధతిలో నడవలేదు దానిలో నష్టపోయాము ప్రభుత్వానికి డబ్బు యిదివరకు అప్పు పుట్టేది అప్పు పుట్టినంతకాలం అప్పుచేసి యిష్టంవచ్చినట్లు ఖర్చుపెట్టాం ఇప్పుడు అప్పు పుట్టడం మానేసినది ఇక మనంతట మనమే సెస్ వేసుకొని గట్టిగా పనులు చేసుకోవాలని కోరే పరిస్థితి ఏర్పడింది నిన్న ప్రత్యేకంగా డ్రైనేజి స్కీము గురించి ఆ మీటింగ్ పెట్టి దీనినిగురించి చెబితే చాలామందిమి అంగీకరించాము రైతులమీద సెస్ వేద్దామని ఆ మీటింగులో అంగీకరించినప్పటికీ, ఇక్కడకు వచ్చిన వెంటనే పెద్ద ప్రమాదము వచ్చినట్లు కమ్యూనిస్టు మెంబరు సత్యనారాయణరాజు గారు మొదలుపెట్టారు ఆయన డ్రైనేజిగురించి ఏమి చెప్పారు? వారు ఎస్టిమేట్సు కమిటీ సభ్యులుకూడ అక్కడ ఏమి మాట్లాడారు? ఆ కమిటీలో రికమండేషన్సు ఏమి యిచ్చారో చూసుకుంటే యిక్కడ మాట్లాడియుండేవారు కాదని, బాధ్యతలు కనుక తీరిపోతాయి యిక వారి నాటకం సాగదని తెలుసు డ్రైనేజిగురించి యీ రికమండేషన్సులో చెప్పారు — "The Committee also feels that the amount of 'drainage cess' so collected should not be pooled in the g neral revenues of the State, but should be kept separately for the purpose for which it is collected "

In one place, the Committee opined

"The suggestion, in the opinion of the Committee is commendable' Later, the Committee said as follows

"The Committee, further, is of the opinion that for operating the contribution amounts and for implementing the schemes on sound basis for which contributions are paid by the ryots, a Board should be constituted, if necessary, by means of a legislation consisting of the Secretary to Government, P W D Chief Engineer, General and Chief Engineer, Minor Irrigation " అని చెప్పారు ఇన్నిరకాల సలహాలు చెప్పి, అంగీకరించి బాధ్యత తెలుసుకొని కమిటీలో రికమెండ్ చేసినతరువాతకూడ మళ్ళీ యిక్కడ వేరేవిధంగా చెప్పడంఅంటే అది పార్టీ దృక్పథం అవుతుందిగాని యింకొకటి కాదు డబ్బు వున్నరోజుల్లో ఎవరైనాసరే వచ్చి ఖర్చుపెట్టడం తేలిక కాని డబ్బు లేని రోజులలో బాధ్యత మనమీద పడుతుంది ఇప్పుడే అసలైన ప్రజాస్వామ్యం నడవాలి డబ్బులు ఎక్కువ వున్నప్పుడు సరైన పంథాలో ఖర్చుపెట్టే అలవాటు పోతుంది ఇప్పుడు జాగ్రత్తపడవలసిన సమయం వచ్చింది కనుక

పార్టీలతో సంబంధం లేకుండ రైతులయొక్క సమస్యగా తీసుకొని యీ డ్రైనేజ్ స్కీము చేపట్టి పూర్తి చేయాలి రూ 20 లు చొప్పున 5 ఏళ్లు యిస్తే ఏమీ పోయేది వుండదు ప్రతి సంవత్సరం 5 బస్తాలు యిస్తే రూ 300 లకు తక్కువ లేకుండా వస్తుంది ఇవన్నీ అక్కడ మీటింగులో డిస్కస్ చేశారు ఈ పద్ధతి ననుసరించి తీసుకొని చేయుటకు ప్రభుత్వం వెనుకంజ వేయకూడదు సుమారు 30 కోట్లు అవుతుంది 22 కోట్లు వస్తే యింకా 8 కోట్లు ప్రభుత్వం ధనాభావము వున్నప్పటికీ భరించి చేయాలి సర్కారు జిల్లాలకు ప్రభుత్వంనుంచి ఏవిధమైన సహాకారం లేదని బాధపడుతున్నారు ఇప్పటికైనా మంచి బుద్ధితో దీనిని తీసుకొని పూర్తి చేయాలి మనకు చాల లాభం వుంటుంది ఇది నాలుగు జిల్లాలకు సంబంధించిన ప్రధానమైన సమస్య

ఇక కొల్లేరు లేక్ విషయం వున్నది అక్కడకూడ డ్రైనేజ్ కొరకు సెస్ వేయండి అభివృద్ధికి ఒక డెవలప్ మెంటు బోర్డు వేయాలి ఇర్రిగేషన్, నేవిగేషన్, బర్డ్స్ సెంచరీ డక్స్ పెంపకం ఫిషరీస్, యీ స్కీమ్స్ టేకప్ చేయాలి టూరిస్ట్ సెంటరుగా డెవలప్ చేయవచ్చు మన రాష్ట్రంలో పెద్ద స్వీట్ వాటర్ లేక్ యిది ఒక్కటే ఇది సక్రమంగా అన్నివిధాలా డెవలప్ చేసుకుంటే చాల లాభదాయకంగా వుంటుంది దీనికి కావలసిన డబ్బు ప్రభుత్వం పెట్టలేదనంటే సంవత్సరానికి బస్తా చొప్పున యిచ్చుకుంటాము డెవలప్ మెంట్ బోర్డు పెట్టి అభివృద్ధి చేయండి ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు చెప్పారు—ప్రజలు ముందుకు వస్తే తప్పకుండా తీసుకొంటామని అన్నారు 3 లక్షలు పెట్టి కొల్లేరు డ్రైన్ త్రవ్వితే ఎంతో భూమి సాగు అవడమేగాక నీటికొరత లేకుండా పోతుందని చెప్పినప్పుడు ముఖ్యమంత్రి గారు తప్పకుండ తీసుకొని చేస్తామన్నారు ఏప్రిల్, మేలో చేస్తాము ముందు సంవత్సరానికి యిబ్బంది లేకుండా చేస్తామని అన్నారు వెంటనే అవసరమైన లెజిస్లేషన్ కూడ చేయమని అడిగాము ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించి యీ ముంపు నివారణ పథకాలు తీసుకుని తప్పక పూర్తి చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) —అధ్యక్షా, నేను ముఖ్యంగా ఇరిగేషన్ డిమాండ్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మాట్లడతాను భారతదేశం వ్యవసాయక దేశం కాబట్టి మొత్తం ఆర్థిక వ్యవస్థ అంతా యీ శాఖలో సాధించే అభివృద్ధిపైన ఆధారపడివున్నది అనే దాంట్లో ఎవరికి సందేహం లేదు వ్యవసాయం అభివృద్ధి కావాలంటే ముఖ్యంగా నీటి పారుదల సౌకర్యాలు కలుగ జేయాలి పంటలకు మనం ఇచ్చే ఆహారంలో నూటికి 95 వంతులుపైగా నీరు—అని నిర్ధారణ చేశారు వ్యవసాయమునకు ఇచ్చేది ఎరువులుగాని, ఇతర వస్తువులు గాని 5 % యే అని తేల్చబడినది కాబట్టి వ్యవసాయాభివృద్ధికి నీటియొక్క ప్రాముఖ్యత ఎంతో ఉన్నది మన పంటలకు నీరు అందించాలంటే, మనం ఎక్కువగా ఇరిగేషన్ ఫెసిలిటీస్ అభివృద్ధి చేసుకోవాలి ఇరిగేషన్ పథకాలతో ఎక్కువ సంబంధం కలిగినటువంటి టి ఎన్ సింగ్ గారు యీ విధంగా అంటున్నారు "To a predominantly agricultural country like India with large population to feed and main industries dependent on agriculture,

assured irrigation and uninterrupted power supply became the obvious infra structure for the improvement of the economy and the well being of her people '' మన రాష్ట్రంలోనే కాదు, మొత్తం భారత దేశంలో యీ విషయాన్ని గుర్తించటం జరిగింది స్వాతంత్ర్యం వచ్చిన 20 సంవత్సరాలుగా ఇరిగేషన్ సౌకర్యాల విషయంలో మనం ఏమి సాధించాము అన్నది అవగాహన చేసుకోవాలి ఎస్టిమేట్స్ ప్రకారం ఆంధ్రదేశంలో 3 కోట్ల ఎకరాల భూమి సాగులో వున్నదని తేల్చబడింది 1968-69 నాటికి సుమారు 95 లక్షల ఎకరాలను నీటి పారుదల సౌకర్యాల క్రిందకు తెచ్చారని అంచనా వేశారు మనం ప్లానింగ్ చేపట్టిన యీ 15 సం ల నుంచి సుమారు 35 40 లక్షల ఎకరాలు మనం ఆంధ్రదేశంలో నీటిపారుదల సౌకర్యం క్రిందకు తెచ్చాము మనకు ఉన్న నీటి పారుదల సౌకర్యాలదృష్ట్యా, జలసంపద దృష్ట్యా మనకు 6 వేల టి ఎం సి నీటి సంపద మన ఆంధ్రరాష్ట్రంలో ప్రవహిస్తున్నదని లెక్కలు తేల్చారు ఇందులో మైసూరు మహారాష్ట్రకు వెయ్యి 1500 టి ఎం సి నీరు కేటాయిస్తూ మనకు 4 500 టి ఎం సి నీరు—భూమిమీద ప్రవహించే నీరు—(భూగర్భ జలసంపద మినహాయించి) ఉన్నదని తేల్చబడింది అంటే 95 లక్షల ఎకరాలకు కావలసిన నీటి పారుదల సౌకర్యాలు ఉన్నవి మనకు ఉన్న జలసంపదలో సగభాగమే వినియోగించబడుతున్నట్లు తెలుస్తుంది ఈ కోటి ఎకరాలకు 2 వేల టి ఎం సి కంటె ఎక్కువ అవసరంలేదు ఇంకా 2,500 టి ఎం సి సర్ఫేస్ వాటర్ ఇంకా వినియోగం కాకుండా మిగిలిఉంది ఈ ఇరిగేషన్ రంగంలో మనం చేయవలసిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నవి ఈ 20 సం లలో యీ మూడు ప్రణాళికలలో మన రాష్ట్రంలో 114 కోట్లు యీ ఇరిగేషన్‌కు కేటాయించాము మైనర్ ఇరిగేషన్‌కు 50 కోట్ల రూ లు కేటాయించాము మొత్తం పైన 160 కోట్ల రు లు ఇప్పటివరకు మనం ఖర్చు చేసుకోగలిగాము దని ఫలితంగా 40 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి తీసుకువచ్చాము మనకు మొత్తం 3 కోట్ల ఎకరాలు ఉంది మనకు కావలసినంత జలసంపద ఉంది భూగర్భ జలసంపద కాకుండా—ఇంకా కోటి ఎకరాలకు అదనంగా నీటి సౌకర్యాలు కలుగజేసే వీలుఉన్నది ఈ రంగానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి, ఎక్కువగా కేటాయింపులు చేసి ఇరిగేషన్ సౌకర్యాలు కలుగజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది నిధులు లేవనే కారణంతో మనం ఎక్కువ చేయలేక పోతున్నాము మన దేశసంపద, దేశపురోభివృద్ధి అంతా దీనిపైన ఆధారపడిఉంది కనుక, డబ్బు ఎక్కువ కేటాయించి దీని విషయంలో అభివృద్ధి సాధించాలి మనకు ఇంజనీర్సుకు కొరత లేదు కావలసినంతమంది ఉన్నారు వారికి మనం పని చూపించలేకుండా ఉన్నాము ఆ సంపద దుర్వినియోగం అవుతున్నది మనకు నీటి సంపద ఉన్నది. అది దుర్వినియోగం అవుతున్నది మనం కొత్త పథకాలను ప్రారంభించకపోతే ఉన్న పథకాలను అమలుజరగకపోతే మనము శాశ్వతంగా వెనకబడిపోతాము ఇపుడు ఉన్న ఆర్థిక ఇబ్బందులలో—ఇరిగేషన్‌కు ఎట్లా ఎక్కువ డబ్బు కేటాయించాలన్నది ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించాలి A kind of rethinking on the policy of prohibition is necessary, I cannot say what exactly is that rethinking, but definitely we are likely to see that it is scrapped

in the course of a few months or a year, and whatever that accrues by scrapping of prohibition, I here and now say, must be diverted to the agricultural sector so that our programme in the irrigation sector can be accelerated and the pace of development in this field can be definitely speeded up అదనంగా 20 25 కోట్లు దీనివల్ల మనకు రావాలని అనుకొంటున్నాము ఈ 20 కోట్ల రూ లు అదనంగా ఇరిగేషన్ సౌకర్యాలు అభివృద్ధి చేయటానికి కేటాయించుకొంటే వ్యవసాయంలో ఎక్కువగా అభివృద్ధి సాధించటానికి వీలుంటుంది ఇపుడు 20 కోట్లు ప్రతి సంవత్సరం కేటాయించుకొంటున్నాము ఇంకో 20, 25 కోట్లు కేటాయించుకొంటే మొత్తం 45 కోట్లు యీ ఫీల్డ్‌లో ఖర్చుపెట్టటానికి వీలుంటుంది పది సంవత్సరాలలో 600 కోట్లు ఖర్చుపెడితే ఇంకా కోటి ఎకరాలను 80 లక్షల ఎకరాలను అదనంగా సాగులోకి తీసుకువచ్చేదానికి అవకాశం ఉన్నది ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించి ఎక్కువ కేటాయింపులు చేయాలని కోరుతున్నాను ఇపుడు మేజర్ ఇరిగేషన్, మీడియమ్ ఇరిగేషన్‌కు సంబంధించి 26 స్కీములు ఉన్నవి మైనర్ యిరిగేషన్‌కు సంబంధించి లెక్కలేనన్ని స్కీములు వున్నవి ఇపుడు మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ వర్క్సుకు సుమారు 47 కోట్ల రూ లు కావాలని అంచనా వేయబడింది మైనర్ ఇరిగేషన్‌కు సుమారు 6 కోట్ల రూ లు కావలసివుంది ఇపుడు అమలులో ఉన్న పథకాలను పూర్తి చేయటానికి సుమారు 50 కోట్ల రూ లు కావలసి ఉంది దీనివల్ల కొత్త పథకాలకు అవకాశం కనబడలేదు ఈ సంవత్సరంలో ఏదైనా ఆర్థికపరిస్థితి కొంత అభివృద్ధి అయితే వచ్చే సంవత్సరంఅయినా if we are likely to increase the revenues during the year, whatever revenues that are over and above the estimated, must be diverted to irrigation sector మన ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌పై చర్చకు సమాధానం చెబుతూ ఒక ముఖ్యమైన విషయం చెప్పారు 'My heart bleeds when I see the regional imbalance' What the Chief Minister has said is absolutely correct అని అన్నారు భారతదేశంలోని మొత్తం రాష్ట్రాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని వారు ఆ విషయం చెప్పారు అదేవిషయాన్ని మనరాష్ట్రంలో ఉండే పలు ప్రాంతాలకు అనువరచి యీ రీజనల్ ఇంబాలెన్స్ పోగొట్టటానికి ప్రయత్నం చేయవలసి ఉన్నది

శ్రీ ఎమ్ రాఘవరావు —అధ్యక్షా మహాశయా, ఇప్పుడు నేను 6 డిమాండ్లపై కొన్ని అతిముఖ్యమైన విషయాలు మాట్లాడదలచుకొన్నాను. మొదట irrigation demand, తూర్పుగోదావరి జిల్లాలో reservoir scheme గురించి మనవిచేస్తాను ఈ scheme చాలకాలం క్రితమే investigation చేయబడి అశ్రద్ధచేయబడి అలా ఉండిపోయింది దీని estimation value కూడ ఆలస్యం కారణంగా బాగా పెరిగిపోతున్నది అట్టిపరిస్థితులలో మన ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ scheme చేపట్టాలనే ఉద్దేశ్యంతో గత జూన్ అసెంబ్లి సమావేశములో కూడ మాట్లాడాటు

(Mr Speaker in the Chair)

మాట్లాడడమే కాకుండా గోదావరిజా రేజి ఏమరకులతో చేస్తే ఆ షరతులతో చేస్తాము అని ఈ శాసనసభలో వాగ్దానం చేశారు అది record అయివున్నది.

కాని తదుపరి జూలై 9వ తారీఖున ఏలేశ్వరంలో ఏలేరురైతు conference లో ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ మంత్రిగారు దేవాదాయశాఖమంత్రిగారు, పంచాయతీరాజ్ శాఖమంత్రిగారు కూడ ఉన్నారు అప్పుడు ముఖ్యమంత్రిగారు existing ఆయకట్టుదారులు ఎకరానికి 100 రూపాయలు betterment levy, క్రొత్తగా ఆయకట్టులోకి వచ్చేవారు ఎకరానికి 200 రూపాయలు betterment levy యిచ్చినట్లయితే మేము వెంటనే చేపడతాము అని చెప్పారు. అక్కడ ప్రజానీకం ఎక్కువడబ్బు యిచ్చుకోలేమోనని జంకుతూ సందేహాన్ని వెలిబుచ్చుతూ చివరకు ఒప్పుకొన్నారు ఒప్పుకొన్నతదుపరి department ద్వారా మరల మా రైతాంగానికి తాఖీదు పంపించారు ఏలేరు రిజర్వాయరు వెంటనే చేపట్టలంటే 8 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది కాబట్టి 8 కోట్ల రూపాయలలో 2½ కోట్ల రూపాయలు రైతాంగం భరిస్తే మేము చేస్తాము లేకపోతే సాధ్యంకాదు అని ultimatum యిచ్చారు అంటే 8 కోట్ల రూపాయల ఖర్చుతో చేయబోయే ప్రాజెక్టుకు 2½ కోట్ల రూపాయలు ఏలేరు ఆయకట్టుక్రింద ఉన్న రైతాంగం betterment levy యివ్వాలి గోదావరి బారేజిక్రింద ఉన్న రైతాంగం ఎకరం ఒకటికి 50 రూపాయలు betterment levy యివ్వమని agreement తీసుకున్నారు దానికి 21 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది దీనికి 8 కోట్ల రూపాయలు ఖర్చుఅవుతుంది ఈవిధంగా వ్యత్యాసం చూపించి ప్రభుత్వం న్యాయం చేయకపోయినట్లుఅయితే ప్రజానీకం ఏమి అనుకుంటుందో కూడ ఆలోచించుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది అందుచేత మొదట్లో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు గోదావరిబరేజ్ చేయడమా లేక ఏలేశ్వరం meeting లో చెప్పినట్లు ఎకరాకు 100, 200 రూపాయలచొప్పున betterment levy తీసుకుని చేయడమా అన్నది ముఖ్యమంత్రిగారు దయతో ఆలోచించి పరిశీలించి నిర్ణయించాలని, రైతాంగం ఎక్కువ డబ్బు యిచ్చుకోలేరని కోటిరూపాయలలోపు మాత్రమే betterment tax యిచ్చుకోగలరని, అది advance గా యివ్వగలరని మనవిచేస్తున్నాను ఈ demand లో సత్తిపాడు తాలూకాలో ఉన్న సుబ్బారెడ్డిసాగర్ అనే ఒక minor irrigation scheme గురించి allotment ఏమిలేదు 6 వేలరూపాయలు మాత్రం allot చేశారని తెలుస్తున్నది Minor irrigation scheme, spill over schemes ముందు చేపడుతామని చెబుతూ ఏవిధమైన grant యివ్వకుండా నిర్లక్ష్యం చేయడంలో అర్థంఏమిటో నాకు తెలియడంలేదు ఇరిగేషన్ శాఖ మంత్రిగారు దీనిమీద ప్రత్యేకంగా శ్రద్ధతీసుకోవాలని నేను వారిని ప్రార్థిస్తున్నాను పంచాయితీరాజ్ శాఖగురించి, ఆ మంత్రిగారు చేసిన నేరాల గురించి ఆరోపణలగురించి గత శాసనసభలో నేను చెప్పిఉన్నాను, దానిపై మెమోరాండంకూడ సమర్పించి ఉన్నాను ఇంతవరకు కేంద్రంలో ఉన్న అధికారులవద్దనుంచి గాని, రాష్ట్రంలోఉన్న అధికారులవద్దనుంచి గాని Judicial enquiry జరిపినట్లు నాకు సమాధానం రాలేదు.

(శ్రీ) టి రామస్వామి —ఆ ఆరోపణ అబద్ధాలు అని ముఖ్యమంత్రిగారు చెప్పారు

శ్రీ ఎం వీరరాఘవరావు — ముఖ్యమంత్రిగారు వీరు చెప్పడంకాదు Judicial enquiry పెట్టించండి. నేను ఋజువుచేయ పోతే రాజీనామా యిస్తాను అని అనాడు చెప్పినాను, ఈనాడు చెపుతున్నాను దయచేసి తమరు నామనవి చిత్తగించండి ఈ enquiry గురించి ప్రభుత్వం ఎంతవరకు చర్యతీసుకుంటుందో కూడ నాకు అర్థం కావడంలేదు కొంతమంది శాసన సభ్యులు చేసిన ఆరోపణలపై కక్షలుఉండి చేస్తున్నారు అని సమాధానాలు వస్తున్నాయి కొంతమంది చేస్తున్న ఆరోపణలపై పార్టీ ప్రయోజనాలదృష్ట్యా చేస్తున్నారు అనే సమాధానాలు వస్తున్నాయి ఈవిధంగా ఏదో కప్పదాట్లు వేసే సమాధానాలు యిస్తూఉంటే ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులుగా వచ్చినవారు శాసనసభలో చెప్పుకున్నప్పుడు complaints పెట్టినప్పుడు తగిన చర్య లేకపోయినట్లయితే మేము శాసనసభ్యులుగా రావడం ఎందుకు, శాసనసభా సమావేశాలు జరపడం ఎందుకు ?

మిస్టర్ స్పీకర్ — మీరు ఏవో list of charges పంపించినట్లు ఉన్నది

శ్రీ ఎం వీరరాఘవరావు — తమకుకూడ copy పంపించాను

మిస్టర్ స్పీకర్ — నాకుకూడ పంపించారు విచారణ చేయడానికి నాకేమి అధికారం లేదు విచారణ చేయడానికి ఎవరికైతే అధికారం ఉన్నదో వారికి పంపించాను ఆ విషయాన్ని గురించి చీఫ్ మినిస్టరుగారిని అడిగితే బాగా ఉంటుంది

శ్రీ ఎం వీరరాఘవరావు — చీఫ్ మినిస్టర్ గారినే తమ ద్వారా అసెంబ్లీలో అడుగుతున్నాను

మిస్టర్ స్పీకర్ — నేను చెప్పేది వినండి ఫలానా తేదీన ఫలాన వీరరాఘవరావుగారు ఫలాన మినిష్టర్ గారిపై ఆరోపణలుచేస్తూ చీఫ్ మినిష్టరు గారికి ఒక charge list పంపించారు దాని పైన విచారణజరిగిందా? విచారణ చేశారా, లేదా? ఏమిచేస్తున్నారు, ఏమికథ అని ఒక ప్రశ్న మీరువేస్తే బాగాఉంటుంది

శ్రీ ఎమ్ వీరరాఘవరావు — నా ఉద్దేశ్యం ప్రకారం—గత అసెంబ్లీలో నేను తీవ్రమైన ఆరోపణలుచేసి మీముందు పెట్టినప్పుడు ముఖ్యమంత్రిగారు తమరు కూడ యివన్నీ

మిస్టర్ స్పీకర్ — వారిపైన మీరు ఎన్ని charges చేశారో అంతకంటె రెండింతలు charges మీ పైన కూడ వచ్చాయి

శ్రీ ఎం వీరరాఘవరావు — రానివ్వండి విచారణ చేయండి

మిస్టర్ స్పీకర్ — కొంచెం ఓర్పువట్టివినండి మీపై విచారణ చేసే దానికి నాకు అధికారంలేదు వారిపైన విచారణ చేసేదానికి అధికారంలేదు నాకుమీమాదిరి ఎంతోమంది పంపిస్తూఉంటారు దానిని—forward to so and so for necessary action అని పంపించేంతవరకే నాకు అధికారం ఈHouseలో మీరుగాని యింకొకరుగాని ఆరోపణలు చేసినప్పుడు house లో మాత్రం ఏమి

విచారణ జరగదు దానిచర్య పుచ్చుకోవలసిన వారు ఎవరు ఉంటే ఆ మంత్రి గారిపైనచేశారు ఏ authority కి పంపించవలెనో, దానిపై విచారణ చేయడానికి ఎవరికైతే అధికారం ఉన్నదో వారికే పంపించారు మీరు చేసిన procedure సరైనదే కానివారు ఏమి action తీసుకొన్నారో నాకు తెలియదు వారిని అడగాలి ఆ విషయం వారిని అడిగినప్పుడు సరైన సమాధానం మీకు రానప్పుడు ఆ అధికారం మీకు ఉన్నది ప్రతిపక్షసభ్యులందరికీ అధికారంఉన్నది మీరు ఏమి చేస్తారో అది చేసుకోండి అంతేగాని వారు లేనప్పుడు ఆ విషయాన్ని గురించి అడిగితే ఏమి ఉపయోగం ?

శ్రీ ఎం వీరరాఘవరావు — వ్రాతపూర్వకంగా chargesheet పంపు కున్నాను దానిమీద వారు judicial enquiry conduct చేస్తున్నదీ లేనిదీ సంజాయిషి నాకు యివ్వాలిగదా ?

మిస్టర్ స్పీకర్ —దయచేసి మిగతా విషయాలగురించి మాట్లాడండి

శ్రీ ఎమ్ వీరరాఘవరావు —మిగతా విషయాలుఅంటే-ఆరోపణలు అనేది complete గా వదులుకోమంటారా ?

మిస్టర్ స్పీకర్ —మీరువదులుకుంటే మంచిదని నా అభిప్రాయం మీరు ఏది మాట్లాడినా మాట్లాడవచ్చు నేను నిన్ననే చెప్పాను Un parlimentary language లేకుండా మీ యిష్టం వచ్చినది మాట్లాడవచ్చు నేను ఏమి వద్దనలేదు మీరు బాధ్యత తెలుసుకొని ఒకప్పుడు చేశారు మీరుచేసిన పద్ధతి procedure correct గానే ఉన్నది కాని ముఖ్యమంత్రిగారు ఏమి చేశారో తెలుసుకోండి తెలుసుకొనే అవకాశం మీకు యిప్పుడే కాదు ఎప్పటికైనా మీకు ఆ అవకాశం ఉన్నది దాని పర్యవసానం ఏమిటి ? ఏమిచేశారు ? వారు చర్యపుచ్చుకోక పోతే, వారి పంథా సరిగాలేదు ఆస్థానంలో ఉండేదానికి యోగ్యత లేదు అని మీరు అనుకుంటున్నారు అటువంటి వారిని ముఖ్యమంత్రిగారు continue చేస్తే వారు బాధ్యులు అవుతారు It does not become true because you repeat half-a-dozen times eitheron the floor of the House or outside మీరు ఎప్పుడు గట్టిగా మాట్లాడుతూ వుంటారు నా అనుభవంలో లాయరుగా, It is only a bad case that requires repetition and loud arguments

శ్రీ ఎం వీరరాఘవరావు —ఇన్ని చార్జెస్ మన పంచాయితీరాజ్ మంత్రిగారిపై వుండగా, విచారణ పెండింగుగా వుండగా 67 జులైలో బెండ పూడి పంచాయితీసమితిలో 80 వేలరూపాయిలు, రోడ్డు పోసినట్టుగా బిల్లువేసి డ్రా చేశారు, రోడ్డు వేయ్యలేదు, ఆ సందర్భంలోనే యీస్టు గోదావరిజిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు యిద్దరు సూపర్ వైజర్సను సస్పెండుచేసి, గవర్న మెంటుకు రిపోర్టు పంపించారు అంతట ఆ సమితి అధ్యక్షుడు మినిస్టర్ గారిని కలుసుకుని కుంభకోణం చేయగా ఆ యిద్దరు సూపర్ వైజర్సును రి-యిన్‌స్టేట్ చేశారు ఆకేసు ఏమైనదోకూడా తెలియని పరిస్థితిలో వున్నది. తమరు అన్నట్లు, యీ విషయాలనుగూర్చి నేను ఎక్కువ చెప్పినందువలన

ప్రయోజనమేమీ లేదు కాని, వాస్తవంగా జరుగుతున్న విషయాలను యిక్కడ చెప్పకపోతే నేరం చేసినట్లు అవుతుందని చెబుతున్నాను ఎన్ని ఆరోపణలు చేసినప్పటికి, మంత్రిగారు లేదు అంటారని మాకు తెలుసు, కారణమేమంటే- ఆయనకు సత్యంపై నమ్మకంలేదు

Mr Speaker - As if you are the only person who has regard for truth and he has no regard for truth వారికి సత్యంమీద నమ్మకంలేదు మీకువుంది, What is the use ? You have made some specific allegations against the Minister They are now under enquiry by the Chief Minister If the Chief Minister has not taken any action in this you can take the Chief Minister to task

కమ్యూనికేషన్సు శాఖామంత్రి (శ్రీ జె వి నరసింగరావు) — ముఖ్యమంత్రిగారు వారి జవాబులో యివన్నీ చెబుతారు

శ్రీ ఎం వీరరాఘవరావు —అలాగే యీ పంచాయతీరాజ్ మంత్రిగారి ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్స్ గురించి కూడా దానిపై వారు సమాధానం చెబితే నేను సంతోషిస్తాను

మిస్టర్ స్పీకర్ —రామస్వామిగారుతప్ప యీ హౌస్ లో మీకు యింకెవరూ అవుపడరు

శ్రీ ఎం వీరరాఘవరావు — తరువాత సోషల్ వెల్ఫేరు డిమాండుపై కొన్ని విషయాలు చెప్పాలి పత్తిపాడు తాలూకాలో 42 మన్యం గ్రామాలు వున్నాయి, వాటిని యింతవరకూ ఏజన్సీ గ్రామాలుగా డిక్లేరు చేయలేదు ఈ విషయమై లాల్ బహదూర్ శాస్త్రిగారికికూడా తెలియబరచుకోవడం జరిగింది వారికి పూర్తి సౌకర్యాలు కలుగుతాయని, రక్షణ కలుగుతుందని ఆశతో ఆందోళన చేయడం జరిగింది గత శాసనసభ సమావేశంలో కూడా రూల్సు-74 క్రింద నేను మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైనఫండ్సు ఎలాట్ చేసి, డెవలప్ చేస్తామని వాగ్దానం చేశారు అందుకని మళ్లీ వారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువస్తున్నాను

తూర్పుగోదావరిజిల్లా పత్తిపాడు తాలూకాలో గత పదిసంవత్సరాలలోనూ హరిజనులకు ఇళ్లస్థలాలు కేటాయించుటకుగాను ఒక్కరూపాయి కూడా ప్రభుత్వం ఖర్చుపెట్టలేదని మనవిజేస్తున్నాను వెనుకబడిన ప్రాంతాలలోని భూములు చవగ్గావున్న ప్రాంతాలలో మెట్ట ప్రాంతాలలో వున్న పేద ప్రజానీకానికి యిళ్లస్థలాలు కేటాయించుటకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాట్లు చేయించమని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను సెలవు

శ్రీ బి పాపిరెడ్డి —అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ —ముఖ్యమైన విషయాలు, క్లుప్తంగా చెప్పండి

శ్రీ బి పాపిరెడ్డి —అధికప్రసంగంలేదు, ముఖ్యమైన మాటలు చెప్పి ముగిస్తాను.

లెజిస్లేచరు డిమాండు ఇచ్చారు, దీనిలో చూస్తే – లెజిస్లేచర్ లో జరిగే పనులు చూస్తే ఇదంతా exercise in futility గా నడుతున్నది ఎందుకంటే దాదాపుగా లక్షలమందిని క్రిందమీదు చేసి మెంబర్సుగా వచ్చిన మాకు ఇక్కడ మినిస్టర్సు సమాధానాలు చూస్తుంటే ఏమనాలో అర్థం కావడంలేదు ఏదయినా వచే మీరు మాదృష్టికి తీసుకురండి అంటారు తీరా దృష్టికి తీసుకువచ్చిన తరువాత, డబ్బులేదు అంటారు ఈరెండూ ఎప్పుడూ ముఖ్యంగా వచ్చే సమాధానాలు తరువాత మినిస్టరు యిక్కడచెప్పినవి బయట చేయడంలేదు, బయట చేసింది యిక్కడ చెప్పడంలేదు అందుచేత బొత్తిగా లెజిస్లేచరుకు గౌరవం లేదేమో, దాదాపు ఈ 41 లక్షలు ఖర్చుపెట్టి యీవిధంగా చేయడం కంటే అసెంబ్లీని రద్దుచేయడం మంచిదని అనిపిస్తున్నది

మిస్టర్ స్పీకర్ —లెజిస్లేచర్ గౌరవం కేవలం మినిస్టర్సుపై ఆధారపడి లేదు 289 మంది సభ్యులువుండగా వారే విధంగా ప్రవర్తిస్తున్నారో వారందరిపై ఆధారపడి వుంటుంది

శ్రీ సి వి కె రావు —ఎక్కువభాగం మినిస్టర్సుపై ఆధారపడి వుంటుంది

Mr Speaker —According to you

Sri C V K Rao —Ministers firstly and mostly are responsible

శ్రీ బి పాపిరెడ్డి —తరువాత మద్రాసుతో 9 మంది మంత్రులు యీ పని అంతా చేస్తున్నారు అదే మూడుకోట్ల జనాభా , అదే 200 కోట్ల ఖర్చు, అంతా అదే మద్రాసులో తొమ్మిదిమంది మంత్రులు చేస్తే మన రాష్ట్రంలో దాదాపు 18 మంది చేస్తూ వున్నారు అందులో ముఖ్యంగా ఈ బిల్లులలో ట్రావెలింగు ఎలవెన్సులకు సంబంధించి చాలా ఎక్కువగా కనబడుతున్నది ఇందులో తిరుపతికి పోవడానికి, రావడానికి ఎక్కువగా వుంది కాబట్టి వెంకటేశ్వరస్వామినే హైదరాబాదులో పెట్టుకుంటే మంచిదనిపిస్తున్నది అందులో మంత్రులు వచ్చినప్పుడు కలెక్టర్సు, అందరూ వారిచుట్టూ డాన్సు చెయ్యడం, డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను అంతా స్థంభించిపోవడం జరుగుతున్నది అందువలన మినిస్టర్సు తక్కువ అయితే ఆ డాన్సు కూడా తగ్గిపోతుందని సూచన చేస్తున్నాను డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్‌లో కలెక్టర్ చేసే పనుల్లో కొత్తపని ఒకటి పెట్టారు మనఫారిన్ పాలసీ మాదిరిగా— పీస్‌ఫుల్ కోఎగ్జిస్టెన్స్— అన్నట్లుగా, సైమన్ టేనియస్ డెవలప్‌మెంట్ ఆఫ్ బ్లాక్ అండ్ వైట్ అన్నట్లుగా చక్కెర అమ్మడంలో 60 పర్సెంట్ బ్లాకులోను, 40 పర్సెంట్ వైట్‌లోను అమ్మించే ఏర్పాటు చేశారు

ఇక, ఇరిగేషన్ డిమాండు గురించి, మా జిల్లాలో బకింగ్‌హామ్ కెనాల్ వంద సంవత్సరాలకిందట త్రవ్విన కెనాల్ వుంది అక్కడంతా సిల్టప్ అయిపోయి నావిగేషన్‌కు వీలులేకుండా వుంది 'పొమ్మొకడిది, పోకొకరిది' అన్నట్లుగా

వున్నది యీ వ్యవహారం Simultaneous development of black and white that is being jointly maintained by J V Sidda Rao and Seelam Narsing Reddy డబ్బు యిచ్చేది పి డబ్ల్యు డి వారు మెయిన్ టెయిన్ చేసేది కమ్యూనికేషన్స్ డిపార్టుమెంటు కోస్టల్ ఏరియాస్‌లో ట్రేడ్ అంతా యీ కాల్వపైనే జరుగుతూ వుంటుంది సిల్టప్ అయిపోయింది, అక్కడ ఏనేమీ జరగడం లేదు నావిగేషన్ జరగడం లేదు

ఇంకొకటి మేము మొన్ననే సిద్ధారెడ్డిగారికి సజెస్ట్ చేశాము ఒక నావెల్ ఎక్స్‌పెరిమెంట్ సిద్ధారెడ్డిగారు ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకున్నారు, చాలా సంతోషం అదేమంటే – డి యం కె మూవ్‌మెంట్ మాదిరిగా, దవదట్టి–ముంగనూర్ కాల్వ మూవ్ మెంట్ – అక్కడ మా వారంతా కూడా సహకరించి చేస్తాం అంటున్నారు ప్రభుత్వం దానికి పర్మిషన్ యిస్తే మంచిదని నా ఉద్దేశం

ఇంక, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ నెల్లూరుమునిసిపాలిటీలో, మునిసిపల్ చైర్మన్ మిస్‌బిహేవ్ చేశారని కొందరు మునిసిపల్ కౌన్సిలర్స్ పెటిషన్ పెట్టారు దాని విషయంలో ఏమి చేశారో యిప్పుడైనా మేలుకొని ఆలోచిస్తే బాగుంటుందని నా ఉద్దేశం అంతే గాక, చాలారోజులుగా రైల్–బ్రిడ్జి ప్రపోజల్స్ వచ్చి వున్నాయి అది కూడా ఆలోచిస్తే మంచిది

జనసంబంధశాఖ పోయినవారం మనమంతా నాగార్జునసాగర్‌కు ప్రాజీ గారి అధ్వర్యాన పోయివచ్చాము మన మెంబర్సు దానిపై యిచ్చిన సలహా ఏమిటంటే—దానిని 'నాగార్జున కొండా' అనే బదులు 'యల్ బి కొండ' అని పెడితే బాగుంటుంది అని ఈ టూర్స్ విషయంలో ఆంధ్రలోని వారు తెలంగాణా ఏరియాస్‌కు, తెలంగాణా వారు ఆంధ్రలోను తిరిగేట్లు ఏర్పాట్లు చేస్తే యీ జనసంబంధశాఖ బాగుంటుందని నా సలహా ఎమోషనల్ ఇంటిగ్రేషన్

తరువాత, పంచాయతీరాజ్ విషయంలో—మనం న్యాయంగా టేకప్ స్టేజ్‌లో వుండవలసినది, యిప్పుడు టోటల్ క్రాప్ స్టేజ్‌కు వచ్చేశాము ఎక్కడా, ఏ పంచాయతి సమితిలోను పని జరగడం లేదు వారు జీతాలు తీసుకోవడం, కూర్చోవడం జరుగుతోంది ప్రైమరీ హెల్తు సెంటర్సులో కొన్నిటిలో డాక్టరులు వుంటే మందులు లేవు ఇద్దరూవుంటే అవి పని చేయడం లేదు అంటే, చెడిపోయిన మందులు కొనుక్కువస్తున్నారన్నమాట పంచాయతి సమితులలోను, జిల్లా పరిషత్తులలోను ఎక్కువగా జరిగే పని ఏమంటే–నోరులేని స్కూలు టీచర్సును వేపుకుతినడం–అంతకుతప్ప ఏమీ పని లేదు పదే పదే వారిని ట్రాన్సుఫరు చేసే అధికారం పంచాయతిసమితి ప్రెసిడెంటుకు లేకుండా చేస్తే మంచిదని నా వుద్దేశం, పంచాయతిరాజ్ వచ్చినప్పటినుంచి యీ డీసెంట్రలైజ్ పనుల్లో లోకల్‌గా ఏమైనా బాగు చేసుకుందామంటే ఫండ్సు విషయంలో రాను రాను పంచాయతి బోర్డు సమితివైపు చూస్తుంది, పంచాయతీసమితి జిల్లాపరిషత్తువైపు చూస్తుంది, జిల్లా పరిషత్తు స్టేటు గవర్నమెంటు వైపు చూస్తుంది స్టేటు గవర్నమెంటు సెంట్రలు గవర్నమెంటు వైపు చూస్తూ, సెంట్రలు గవర్నమెంటు అమెరికా వైపు చూస్తుంది, అమెరికా వారు ఇప్పుడు ఆకాశంవంక చూస్తున్నారు అందు

చేత డబ్బు లేకుండా బాధపడుతున్నాము దీనిని ఏదో ఒక విధంగా సరి చేసుకో వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ప్రగడ కోటయ్య —అధ్యక్షా ఇప్పుడు మనముందు చాల డిమాండ్సు వున్నాయి అన్నిటినీ కవర్ చేయడం సాధ్యం కాదు పంచాయతి సమితుల వ్యవహారం చూస్తే అనుకున్నంత ఆశాజనకంగా లేదు చాల అసంతృప్తిగానే వున్నది ఇండైరెక్ట్ ఎలక్షనులో పంచాయతి సమితుల అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతోంది ఈ ఇండైరెక్టు ఎలక్షనులవల్ల పెట్టుబడిదారులు, ధనవంతులు మాత్రమే రావడం సాధ్యపడుతోంది ఇక్కడ సరాసరి మనం అంగీకరించకపోయినా సమితి ప్రెశిడెంటు కావాలంటే కనీసం రెండు మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి సమితి ప్రెశిడెంటు అయిన తరువాత పరిపాలన ఏవిధంగా వుంటుందో మనం ఊహించుకోవచ్చు అంతేగాక, పంచాయతి సమితి ప్రెశిడెంటులకు బ్లాకులోవున్న —సమితిలో వున్న మెడికల్ ఆఫీసర్సు ఎక్స్టెన్షన్ ఆఫీసర్సు బి డి ఒ లు — వీరి కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు వ్రాసే అధికారం యిచ్చారు ఈ అధికారం సమితి ప్రెశిడెంట్లకు యివ్వడంవల్ల యీ అధికారులందరూ స్వధర్మం నిర్వహించడానికి సిద్ధంగా లేరు పరధర్మం పాటించడమే వారికి పరిపాటిగా వున్నది దీనివల్ల ప్రజలకు అపకారం జరుగుతున్నదే తప్ప ప్రయోజనం కలగడం లేదు అందువల్ల, సమితి ప్రెశిడెంట్లు వారి కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు వ్రాసే అధికారం వెనువెంటనే తీసివేసినట్లయితే వారు కొంచెం స్వధర్మాన్ని నిర్వహించడం సాధ్యపడుతుంది తప్ప ఇప్పుడున్న పరిస్థితులలో మాత్రం అధికారులు స్వధర్మం నిర్వయించే పరిస్థితిలో లేరు పంతుళ్లను ట్రాన్సఫరు చేసే అధికారంకూడ పంచాయతి సమితి అధ్యక్షులకు వుండడంవల్ల దురాగతాలకు దారి తీస్తున్నది ప్రతి ఇండివిడ్యువల్ కేసుకూడ ఇక్కడకు వచ్చి చెప్పుకోవాలంటే—పరిష్కారం కావాలంటే సాధ్యపడేది కాదు యావత్తు ఖర్చుకూడ ప్రభుత్వమే పెట్టుతున్నప్పుడు జిల్లాలలోవున్న విద్యాశాఖాధికారికి అప్పజెప్పినట్లయితే చాలా భాగం యీ సమితులలో వున్న అన్యాయాలు అక్రమాలు, దురాగతాలు తగ్గడానికి అవకాశం వుంటుంది ఈ విషయం ఆలోచించాలి ఒక పంచాయతి సమితి అధ్యక్షుడు తన తాలూకు ఒక ఉద్యోగిని మరొక పంచాయతి సమితి అధ్యక్షునితో, మాట్లాడి ఇక్కడనుంచి అక్కడకు పంపించడంకూడ సర్వసాధారణంగా జరిగిపోతోంది చాల పంచాయతి సమితులలో కాబట్టి ఒక సమితినుండి మరొక సమితికి ఉద్యోగులను మార్చవలసి వచ్చినప్పుడు వారు నాన్ గవర్నమెంటు సర్వెంట్సు అయినప్పటికీకూడ జిల్లా కలెక్టరుకో మరొకరికో—పై స్థాయిలో ఆలోచిస్తే తప్ప ఇప్పుడు జరుగుతున్న దురాగతాలు ఆగడానికి అవకాశం లేదు ఇప్పుడు ఎక్సెస్ స్టాఫ్ వున్నది వాస్తవానికి ఏ పంచాయతి సమితి అయినా వారి బడ్జెటు ఖర్చు చూచినట్లయితే 80 పర్సంటు సిబ్బంది ఖర్చు క్రిందే ఖర్చు అవుతోంది 20 సంతులు మాత్రమే ప్రజలకు సంబంధించిన కార్యకలాపాలకు ఖర్చు అవుతోంది ఈ విధంగా ఎందుకు వున్నదంటే సిబ్బంది విపరీతంగా వుంది అయితే. ఒక వాదన చెప్పుకోవచ్చు చాలినంత ధనం ప్రభుత్వంవారు యివ్వడం లేదని చెప్ప

కాని ఒక్క విషయం వున్నది ఈవేళ సమితిలో వున్న ఉద్యోగాలన్నీ అలంకార ప్రాయంగా వున్నాయి తప్ప ప్రజలకు ప్రయోజనకరంగా లేదని చెప్పడానికి ఏమీ వెనుకాడవలసిన అవసరంలేదు ముగ్గురు అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్సు వున్నారు వాస్తవానికి ఒకరుంటే చాలు ఇద్దరు ముఖ్య సేవికలున్నారు, ఒక్కరుంటే చాలు ముగ్గురు గ్రామ సేవికలున్నారు వారు అసలు వుండవలసిన అవసరమే లేదు వి ఎల్ డబ్ల్యూస్ ప్రతి పంచాయతి సమితిలోను 20–30 మంది వున్నారు వారిని పదిమందికి తగ్గించడం చాల ఉపయోగంగా వుంటుంది ఇదంతా చేస్తే రిట్రెంచిమెంటు వస్తుందేమో, ఎట్లా అనే ఆలోచన ప్రభుత్వానికి వుండవచ్చు కాని మనకు స్టేటు గవర్నమెంటు అండర్ టేకింగ్స్ చాలా వున్నాయి పబ్లిక్ సెక్టారు అండర్ టేకింగ్స్ ఇండియా గవర్నమెంటువికూడ చాల వున్నాయి

(Mr Deputy Speaker in the Chair)

ఆర్ టి సి వంటి స్టేటు గవర్నమెంటు అండర్ టేకింగ్సులో కొత్త వారికి ఉద్యోగాలు యివ్వడం కంటె పంచాయతీరాజ్ సంస్థలనుంచి నేను చెప్పినటువంటివారిని అక్కడకు తరలించడం ఉపయోగంగా వుంటుంది తప్ప గ్రామములలో పనిపాటలు లేకుండా అలంకారప్రాయంగా వుండటంవల్ల ఏవిధంగా ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు పంచాయతి సమితి ప్రెశిడెంట్లు వ్రాయకుండా వుండటమే కాకుండా ఆ అధికారులు పంచాయతి సమితికి లోబడి కాకుండా, వారి యిమ్మీడియెట్ సుపీరియర్సుకు లోబడి వుండాలి ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు కోఆపరేషను అనవసరం, ఉన్న కోఆపరేటివ్ సీనియరు ఇన్‌స్పెక్టరు వుంటారు కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు వుంటారు వీరుకాక ఒక కోఆపరేటివ్ ఎక్స్‌టెన్షను ఆఫీసరు వుంటున్నారు ఈ కోఆపరేటివ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు, సూపర్‌వైజర్సుగాని, ఇతర ఇండస్ట్రీస్‌గాని వుండవలసిన అవసరంలేదు ఇటీవల ఎస్ ఇ వో సు అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్సుగా జనసంబంధశాఖకు మార్చారు అక్కడైనా వారికి పనులున్నాయా? ఒక పైసైన డబ్బులేదని సిబ్బంది వేతనాలమీద ఆదాయంలో 8 పర్సెంటు ఖర్చుపెట్టి ప్రజలకు సంబంధించిన అభివృద్ధి పథకాల మీద ఒక్క కానికూడ వెచ్చించలేని దుస్థితిలో వున్నప్పుడు ఏవిధంగా ఏర్పాటు చేయాలనే విషయం ప్రభుత్వం ఆలోచన చేయకపోతే ప్రయోజనకరంగా వుండదని మనవి చేస్తున్నాను ఇండస్ట్రియల్ కోఆపరేటివ్స్, ఫిషర్‌మన్ కోఆపరేటివ్స్ వున్నాయి కోఆపరేటివ్ శాఖ వున్నది దీనిని ముక్కలు ముక్కలుగా చేస్తున్నారు కోఆపరేటివ్ శాఖ అంతా రిజిస్ట్రారు యాజమాన్యం క్రింద ఒకే రిజిస్ట్రారు క్రింద వుండేది ఈనాడు ఇండస్ట్రియల్ కోఆపరేటివ్స్ అన్నీ కూడ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం క్రింద పెట్టారు ఫిషరీస్ కో-ఆపరేటివ్స్ అన్నీ కూడ ఫిషరీస్ డైరెక్టరు యాజమాన్యం క్రింద పెట్టారు ఈ విధంగా పెట్టి మళ్లా తెచ్చి ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్స్‌ను, ఫిషరీస్ కో-ఆపరేటివ్స్‌ను కూడ పంచాయతి సమితులకు టాగ్ ఆన్ చేయడంవల్ల వారి మాటగాని, వారి అలనాపాలనాగాని పంచాయతి సమితులలో

విచారించేవారు లేరు. ఫిషరీస్‌కు యిచ్చే గ్రాంటు గాని, ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్స్‌కు యిచ్చే గ్రాంటుగాని యథారీతిగా ఫిషరీస్ డైరెక్టరును అడిషనల్ రిజిష్ట్రార్ అనే పదవి నుంచి తప్పించి, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌ను కూడ అడిషనల్ రిజిష్ట్రారు అనే పదవినుంచి తప్పించి మొత్తమంతా రిజిష్ట్రారుకే అప్పగించి యీ భాగాలన్నీ తిరిగి కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు యాజమాన్యంలో పెట్టినట్లయితే క్రమంగా పనిజరగడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. ఈ పంచాయతిరాజ్ తలలేనిశాఖ మన రాష్ట్రంలోనున్న మిగతా అన్ని డిపార్టుమెంటులకు డిపార్టుమెంటల్ హెడ్స్ వున్నారు. ప్రభుత్వంవారు యీ పంచాయతిరాజ్ విషయంలో ఎందుకు ఆలోచిస్తున్నారో మొత్తం యావత్తు అధికారాన్ని కూడ సెక్రటేరియటు స్వాధీనం చేసుకొని వ్యవహరించడంవల్ల ప్రయోజనం వున్నదని భావిస్తున్నారేమో తెలియదు కాని దీనికి డిపార్టుమెంటల్ హెడ్ లేరు. అందువల్ల పేరుకు పంచాయతిరాజ్ తప్ప పెత్తనం చేస్తున్నది మాత్రం రివిన్యూ వారు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు. పంచాయతి సమితులలో మేనేజర్సుగా వుండాలంటే అగ్రికల్చరల్ ఆఫీసర్సు వుంటున్నారు. బి. డి. ఒ. లుగా వుండాలంటే డిస్ట్రిక్టు అగ్రికల్చరల్ ఆఫీసర్సు వుంటున్నారు. అంతేతప్ప, పంచాయతిరాజ్‌లో పంచాయతి ఎక్జిక్యూటివ్ ఆఫీసరులు, డెప్యూటీ పంచాయతి ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లు గాని, డివిజనల్ పంచాయతి ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లుగాని, బి. డి. ఒ. లుగా అవ్వడానికిగాని మేనేజర్లుగా అవ్వడానికిగాని తావులేకుండా వున్నది. యావత్తు పదవులుకూడ ఎక్జిక్యూటివ్ పోస్టులన్నీ కూడ రెవిన్యూ డిపార్టుమెంటు స్వాధీనంలో వున్నాయి. పంచాయతిరాజ్ డిపార్టుమెంటు తమ ఆధిపత్యం నిర్వహించడానికి ఏమీ చేయలేకుండా పోతున్నారు. యీ డిపార్టుమెంటుకు అన్యాయం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో సహకార డిపార్టుమెంటుకు సంబంధించిన ఒక మాట చెప్పి వదలివేస్తాను. ఈ డిపార్టుమెంటు వివిధ శాఖల క్రింద పెట్టడంవల్ల సక్రమముగా పని చేయడంలేదు. ఈ డిపార్టుమెంటు ఒకే యాజమాన్యం క్రింద వుండాలి. మిల్క్ ప్రాజెక్టుకు ఒక కమిషనరు, డయిరీ సొసైటీలకు మరొకరు, Fisheries కు Industries వేరువేరు ఈ విధముగా వుండడం మంచిది. All the types of Co-operative institutions must be under one head. అది కాకుండా మన కో-ఆపరేటివ్ సొసైటీల చట్టం చూస్తే అందులో మూలసూత్రానికి చాలా విరుద్ధమైన ప్రొవిజన్సు వున్నాయి. ఒక సొసైటీలో పది సంవత్సరాలుగా ఒకరు అధ్యక్షుడుగా వుంటె ఆయనకు ఇష్టమైతేనే క్రొత్త మెంబర్లు చేరే పద్ధతి. అతడ ప్రెసిడెంటుగా ఎల్లకాలం వుంటాడు, అతనిని తొలగించలేము అని యీ ప్రొవిజన్సు శాసనము చేసినపుడు అనుకుని వుండవచ్చును. అందువల్లనే క్రొత్తవారిని తనకు యిష్టం వున్నా లేకపోయినా చేర్చుకోవాలనే ప్రతిపాదన bylaws లో పొందుపరిస్తేతప్ప ప్రయోజనం లేదని సెక్షన్ 19 ను ప్రవేశపెట్టారు. ఈ సెక్షన్ వల్ల అధికారములో వున్నవారే స్థిరంగా వుండడానికి సహాయపడుతోంది తప్ప ప్రభుత్వం, శాసనసభ వారు అనుకున్నట్లు వున్నవారిని తొలగించడానికి ఉపయోగపడడంలేదు, ఎందువల్లనంటే— [illegible] Board of Directors విశ్వాసం

కోల్పోయినప్పటికి ఈ సెక్షన్ క్రింద 60 రోజుల క్రితం దరఖాస్తులు పెట్టుకొని కావలిసినంతమందిని automatic గా సభ్యులుగా చేర్చుకుని అధికారంలోనే వుండ వచ్చును. ప్రెశిడెంటుగా ఉన్నవారెవరైనా శాశ్వతంగా అధికారంలో వుండడానికే యిది ఉపయోగపడుతుంది. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుకు సంబధించిన వ్యవహారం, సహకార సంఘాలలో అనుభవం వున్న మంత్రులు నలుగురైదుగురు యిందులో వున్నారు. పంచాయతీరాజ్ మినిస్టరుగార్కి, సిద్దారెడ్డిగారికి కొండా లక్ష్మణ్ గారికి కో-ఆపరేషన్ మంత్రిగారికి యిందులో చాలా అనుభవం వుంది. వారు ఈ సెక్షన్ ఎంతవరకు ప్రయోజనకారిగా వుందనే విషయం ఆలోచించాలి. సహకార సంఘాలలో ప్రజాస్వామ్యమే లేకుండా చేస్తున్నారు. సహకార సంఘాల బైలాస్‌ను ఇష్టం వచ్చినట్లు మార్పు చేయడానికి రిజిష్ట్రారుకు అధికారమిస్తూ సెక్షన్ 16 ప్రవేశపెట్టారు. సెక్షన్ 16 వల్ల ప్రజాస్వామికం, Co-operative character complete గా నాశనమైపోయింది. తనకు కావలసిన bylaws ను బోర్డుతోకాని జనరల్ బాడితోకాని నిమిత్తం లేకుండా రిజిష్ట్రారు తనకు వీలయిన మానేజిమెంటుతో వ్యవహారాలు చేయవచ్చును. కో-ఆపరేటివ్ సెక్టరులో వున్న sugar factories లోను స్పిన్నింగ్ మిల్సులోను I A S ఆఫీసర్లను వేసి వారికి సర్వ అధికారాలు సంక్రమింపజేసి చట్టాన్ని పొందుపరచడంవల్ల అవన్నీ నష్టంతో పని చేస్తున్నాయి. కాదనుకుంటే వీటిని పబ్లిక్ సెక్టరులోనికి మార్చవచ్చు.

శ్రీ పి నరసా రెడ్డి (నిర్మల్) —అధ్యక్షా, రూరల్ ఏరియాలనుంచి వచ్చిన వారికి నీటి పారుదల ముఖ్యమైనది. రైతుకు తన ఆర్థిక స్థోమతు బాగుపరుచుకోవాలంటే నీరు అయినతరువాత విద్యుచ్ఛక్తికి ఎక్కువ ప్రాముఖ్యత యివ్వవలసి వుంటుంది. నేను ఇరిగేషన్ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయ దలచుకున్నాను. మన రాష్ట్రములో పరిశ్రమలకంటే ఎక్కువగా నీటి పారుదల పద్ధులనుగురించి ప్రాముఖ్యత యిచ్చినసంగతి తమకు గౌరవ సభ్యులకు తెలిసినదే. మొదటి పంచవర్ష ప్రణాళికనుంచి నేటివరకు బడ్జెటు కేటాయింపుల సందర్భంలో ఎక్కువ ఏరియాలు ఇరిగేషన్‌లోనికి తేవడానికి ప్రయత్నాలు జరిగినట్లు ఈ అంకెలు చూస్తే తెలుస్తుంది. మొదటి పంచవర్ష ప్రణాళికలో 22%, రెండవ ప్రణాళికలో 31%, మూడవ ప్రణాళికలో 28% ఇరిగేషన్ పద్దులకు కేటాయించారు. ఇతర రాష్ట్రాలకంటె తక్కువ కాకుండా కేటాయింపులు చేసి ఖర్చు చేసారన్నమాట వాస్తవమని మనవిచేస్తున్నాను. మూడవ ప్రణాళిక తరువాత రెండుమూడు సంవత్సరాలలో spill over schemes గా కాని యితర నీటి పారుదల ఏరియాలు గురించికాని చేసిన కృషి బడ్జెటు అంకెలలో యింతకు ముందు జనరల్ డిస్కషన్‌లో గుర్తించినాము. దాదాపు 122 కోట్ల ఇరిగేషన్ స్కీములు చేపట్టి ఇదివరకే 69, 70% అంటే 70 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. పూర్తిగా కావాలంటే ఇంకా 46 కోట్లు ఖర్చుచేయవలసి ఉంటుంది. ఈ రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి చేసుకోవాలంటే ఈ రంగంలో ఎక్కువ కృషి చేయవలసిన అవసరం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ శాఖ నిర్వహిస్తున్న సిద్ధారెడ్డిగారికి నేను ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నాను. వారు కాబినెట్‌లో youngest member అయినప్పటికి ఈ సంవత్సరంలో అయిన

చిన్నతరహా, మధ్యతరహా నీటివనరుల గురించి అందరు లెజిస్లేటర్లతోను సంప్రదింపులు జరపడమేకాక ఎక్కడెక్కడ వెనకబడ్డ ఏరియాలున్నాయో వెళ్ళిచూచి on the spot decision తీసుకొని చేస్తున్న కృషి That is a step in the right direction అనుకుంటున్నాను నాగార్జునసాగర్ కు సంబంధించి రెండు మూడు రోజులుగా పత్రికలలో చూస్తున్నాము ఇది చాలా ప్రధానమైన సమస్య మైసూరువారు నాగార్జునసాగర్ గురించి అడ్వకేటు జనరల్ కు అప్పగించామని దానికి సంబంధించిన legal proceedings వారు తీసుకుంటారని చెబుతున్నారు మహారాష్ట్రవారుకూడా అత్యవసరంగా ఇప్పుడు చర్చలు తీసుకోవాలని చర్చలు చేస్తున్నారు కేంద్రమంత్రి కె ఎల్ రావు గారు మాత్రం ఈ సమస్యను ప్రధానమంత్రికి అందిచసామని చెబుతున్నారు నదీజలాల సమస్య గురించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి పదేపదే ఈ సభలోకూడా పెద్దలు సెలవిస్తు వచ్చారు ఈ సమస్య ఈ విధంగా ప్రతిసారి తలఎత్తుతూండడం పార్లమెంటులోకూడా చర్చలు జరుగుతూండడంవల్ల ఇది ఎప్పటికి పూర్తి అవుతుందో అర్థం కావడంలేదు ప్రక్కరాష్ట్రాలవారిని విమర్శించడంవల్ల వారు అన్నమాటలను తీసుకొని పరిశీలన చేయడంవల్ల ని లాభంలేదని మనవిచెస్తున్నాను ముఖ్యంగా దీనిలో సెంట్రలు గవర్నమెంటువారు చూపిన వైఖరివల్ల యితర స్టేట్సు నాగార్జునసాగరుపై పడి దీనిని యెందుకు తెస్తున్నారు అని వారికి అన్యాయం జరిగినట్లు వెల్లడిస్తూ వస్తున్నారు ఒకసారి సెంట్రలు ప్రాజెక్టు చూస్తే నాగార్జునసాగరు ప్రాజెక్టు ఖర్చులో గాని పొటన్షియల్ గాని యే సెంట్రలు ప్రాజెక్టుకంటెకూడా యేమీ అనె నామిక్కు అని గాని లాభదాయకం లేదనిగాని యెవరూకూడా అనజాలరు హీరాకుడ్ స్టేజి I ప్రాజెక్టు 70 కోట్లు ఖర్చు 2 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవి భాక్రానంగల్ ప్రాజెక్టు 175 కోట్లు ఖర్చు 14 లక్షల యెకరాలు రిసెంటు ది బియాస్ ప్రాజెక్టు 200 క్రోర్సు ఖర్చు 6 లక్షల యెకరాలు ఆ విధముగా మాసిన్పుడు వ్యవసాయ పంట పెంచడంలోను భారతదేశంలో అన్ని ప్రాజెక్టుల కంటె యిది యెకనామిక్కు అనే మాట వాస్తవం ఈ స్టేటు యిస్యూ చేవాలంటే సెంట్రలు గవర్నమెంటు వారు నాగార్జునసాగరును సెంట్రలు ప్రాజెక్టుగా డిక్లరు చేసి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రాజెక్టు అని కాకుండా యావద్భారతదేశంలో వున్న ప్రజానీకానికి సంబంధించిన సమగ్రమైన ప్రాజెక్టు అని 140 కోట్లు ఖర్చు పెడితే 8 లక్షల యెకరాలు యెక్కువ వచ్చే అవకాశం ఉంది మన యింజనీర్లు రిపోర్టులో సమర్పించినట్లు అధికంగా ఖర్చుపెట్టి మేక్సిమం యుటిలైజేషను తీసుకుంటే బాగుంటుంది ఎందుకంటే నాగార్జునసాగరు ప్రాజెక్టు సెంట్రలు గవర్నమెంటు తీసుకుంటే యెన్నో సమస్యలు తీరుతాయి రాష్ట్రంలో ఆర్థిక స్థితి యేమి లెవెలుకు వచ్చిందో తమకు తెలుసును 72 కోట్లు బడ్జెటు యీ సంవత్సరం వేసుకున్నప్పటికి 10—20 కోట్లు లోటు ఉన్నాయి వేరే మీడియం ప్రాజెక్టులు తీసుకోవడానికి 45 కోట్ల రూపాయలు కావాలి అందుకోరకు మన ఆర్థిక స్థితి దృష్ట్యా ఆలిండియా అధికోత్పత్తి దృష్ట్యా సెంట్రలు గవర్నమెంటు తీసుకుంటే

యే కొరతా లేకుండా మన రాష్ట్ర ఆర్థిక స్థితి బాగుపరచడానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను వారు యిప్పుడు మాపై నైఖరిలోను యింటరెస్టుగాని యితర లోన్ను గురించిగాని వారు అధికంగా యివ్వడానికి ముందుకు రానప్పుడు యిది చాలా శోచనీయంగా ఉంటుంది అని మనవిచేస్తున్నాను పోచంపాడు ప్రాజెక్టుకు మూడు కోట్ల రూపాయలు కేటాయించినందుకు ధన్యవాదాలు పోయిన సంవత్సరం 160 లక్షలు మాత్రమే కేటాయించినారు ఈ సంవత్సరం మన రిసోర్సెసు యెంత తక్కువగా ఉన్నప్పటికి పోచంపాడుకు ఉదారంగా యెక్కువ కేటాయింపు చేసేదుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను పోచంపాడు ప్రాజెక్టులో డాముకు యెక్కువ శ్రద్ధ తీసుకున్నంత కెనాల్సుగురించి తగు శ్రద్ధ వహించడం లేదని భావిస్తున్నాను దీనిని రినవో స్కీము అన్నారు డాము కట్టిన తరువాత కెనాల్సుకు తగిన యేర్పాటు చేయకపోతే ఫుల్ యుటిలైజేషను చేయడానికి వీలుండదు లాభదాయకంగా ఉండేటట్లు పరిశీలించాలి పోచంపాడ రిహేబిలిటేషను ప్రాబ్లెం గురించి ఆరు మాసాలనుంచి ప్రభుత్వం వారి ఆలోచనలో ఉంది 84 గ్రామాలు ఆదిలాబాదు జిల్లాలోను నిజామాబాదు జిల్లాలో 34 గ్రామాలు సబ్‌మెర్జి అవుతున్నాయి వారికి రిహేబిలిటేషను ప్రాపోజల్సు యే బేసిసుమీద తేవాలో అనే సమస్యకు ఆరుమాసాలు యెందుకు జరగాలి ? నాగార్జునసాగరు ప్రాజెక్టుకు యే విధముగా రిహేబిలిటేషను జరిపినారో అదేవిధముగా యీ ప్రాజెక్టు గురించి యెందుకు తీసుకోవడం లేదు ? దీనిని పరిశీలన చేసే వారికి ప్రొవైడు చేయాలని మనవిచేస్తున్నాను తరువాత అగ్రికల్చరు వెల్సు విషయంలో ఎస్టిమేట్సు ఆలస్యం జరిగిన కొలది హెచ్చు అవుతుందనే టెక్నికలు విషయాలను నేను చాలెంజి చేయడం లేదు కాని ఉదారంగా కొన్ని లక్షల రూపాయలు ఆ 68 గ్రామాలలోని 15 వేలు కుటుంబాలకు ఖర్చు పెట్టి దారి చూపించాలని మనవిచేస్తున్నాను ముఖ్యమంత్రి గారు ఎగ్జిక్యూటివు ఇంజనీర్సు ప్రతి తాలూకాకు ఒకరు ఉండాలా అని క్వశ్చను పోజు చేసినారు ఇంతకుము దు ఆర్ అండ్ బి తో యిరిగేషను కలిపి ఉండేవి ఇరిగేషను ప్రత్యేకంగా పెట్టారు పంచాయతీ రాజ్ అడ్మినిస్ట్రేషనులో వేరు ఎవరుగా ఇంజనీరింగు డిపార్టుమెంటులో ఎగ్జిక్యూటివు ఇంజనీర్సును నియమించే బదులుగా రివిన్యూ డివిజను లేక డిస్ట్రిక్టుకు ఒక ఎగ్జిక్యూటివు ఇంజనీరును ఫిక్సు చేసి పబ్లికు హెల్తుగాని ఆర్ అండ్ బి గాని యిరిగేషనుకు గాని ఒక యెగ్జిక్యూటివు ఇంజనీరు కావాలని చెబుతున్నాను ఆదిలాబాదు జిల్లాలో ఒక పర్సెంటు మాత్రమే యిరిగేటెడు యేరియా ఉన్నది 11 లక్షల ఎకరాల క్రాప్ యేరియా 69 000 యిరిగేటెడు ఏరియా డబులు క్రాపు యేరియా 19,000 ఇది మహబూబునగరు లో కంటె తక్కువ మహబూబునగరులో 210 000 నల్లగొండ 214,000 అనంతపూరులో 206,000 మహబూబునగరులో డబులు క్రాపు 51,0 0 నల్లగొండలో 112 000 అనంతపూరులో 127 000 అధ్యక్షా రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన జిల్లాలన్నిటికంటె ఆదిలాబాదులో యిరిగేటెడు యేరియా తక్కువ ఉంది ఈ జిల్లాకు యెక్కువ కేటాయింపు కావాలి పెద్దవాగుకు బెడ్జిలేనందువల్ల సిర్పూరు తాలూకా ఐసోలేటెడుగా ఉంది రైల్వేలద్వారా మినహా సంవత్సరంలో

5 నెలలు వారు గ్రాష్ట్రంనుండి కట్ ఆఫ్ అవుతున్నారు అందు చేత యిది చాలా ముఖ్యమైన బ్రిడ్జి అది తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి శివయ్య — అధ్యక్షా నాలుగు కోట్ల ఆంధ్ర ప్రజానీకంలో మూడు కోట్ల వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నారు ఆంధ్ర ప్రజానికి రెండు ప్రధాన బాధ్యతలున్నాయి Agriculture production for home and also production for the surplus State ఈ రెండు ప్రధానంగా ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయం పైన వ్యవసాయాభివృద్ధికి ప్రాజెక్టుల అభివృద్ధికి మనం యెంత ఖర్చు పెడుతున్నామని ఆలోచిస్తే బాగుంటుందని నా అభిప్రాయం మేజరు యిరిగేషను ప్రాజెక్టులలో ముఖ్యమైన నాగార్జునసాగరు సెంట్రలు ప్రాజెక్టుగా తీసుకుని ఖర్చు పెట్టి ఉంటె 24 లక్షల యెకరాలకు అవకాశం ఉంది అటువంటిదానికి సెంట్రలు గవర్నమెంటును అడగకపోవడం విచారకరమని నేను ప్రభుత్వము ప్లాను తయారుచేస్తూ major and medium irrigation schemes కి 122 కోట్లు ఖర్చుపెట్టాలని ఎస్టిమేటు వేశారు దాదాపు 71 కోట్లు ఖర్చు పెట్టారు 47 కోట్ల రూపాయలు వున్నట్లయితే ఈ ప్రాజక్టులు పూర్తిచేయడానికి అవకాశము వుంటుంది 2 వేల మైనరు ఇర్రిగేషన్ స్కీములలో ఇప్పటి వరకు 2 కోట్ల 70 లక్షలు ఖర్చుపెట్టారు ఇక 4, 5 కోట్లు వున్నట్లయితే ఇవి కూడ పూర్తిచేయడానికి అవకాశము వుంటుంది నాగార్జునసాగర్‌ను వదిలి పెట్టి ఇంక 50 కోట్లు ఖర్చుపెడితే ఈ ప్రాజక్టులను పూర్తిచేయడానికి అవకాశము వుంటుంది వీటికి ఏవిధంగా డబ్బు సంపాదించాలి కేంద్ర ప్రభుత్వమునుంచి ఎక్కువ share తీసుకోవాలి అనే విధానముమీద ప్రభుత్వము కేంద్రీకరించక పోవడము, వ్యవసాయాభివృద్ధికి ఈ ప్రాజక్టులను తీసుకోడానికి neglect చేయడము శోచనీయము కేంద్రములో fight చేసి aid తీసుకుని రావడానికి ప్రయత్నము చేయాలి రాయలసీమ జిల్లాలు, శ్రీకాకుళం విశాఖపట్నము, తెలంగాణా ప్రాంతము వెనుకబడ్డ ప్రాంతాలు వీటికి ఎంతమాత్రము ప్రాధాన్యత ఇస్తున్నదీ ఆలోచించండి చిత్తూరు జిల్లాకు 22 లక్షలు రూపాయలు మైనరు ఇర్రిగేషన్ క్రింద యిచ్చారు ఈ 22 లక్షలు maintenance, repairs కి సరిపోతుంది కొత్త ప్రాజక్టులకు 10 లక్షలు యిచ్చారు వెనుకబడ్డ ప్రాంతాల విషయములో శ్రద్ధతీసుకొని వ్యవసాయాన్ని అభివృద్ధిచేసి క్షామాన్ని పోగొట్టడానికి ప్రయత్నము చేయాలి ఆ విధంగా కాకపోతే వారి ధర్మాన్ని వారు నిలబెట్టుకొన్నవారు కాదు చిత్తూరు జిల్లాలో కుశస్థలి ఆర్ని యార్ కళ్యాణి అను 3 నదులున్నవి అక్కడున్న నీటిని సక్రమముగా ఉపయోగిస్తే ఆ ప్రాంతములో లక్షల ఎకరాలు సాగులోకి తీసుకొని రావడానికి అవకాశము వుంది గత బడ్జెటు సెషనులో చెప్పాను కుశస్థలి నదికి ఆనకట్టకడితే 4 ఫిర్కాలలో 60, 70 వేల ఎకరాలకు నీరు పారే అవకాశము వున్నది Intertstate disputes అని చెప్పి తీసుకొనడములేదు పుత్తూరు తాలూకాలో అమ్ముపల్లి ప్రాజక్టు వున్నది అక్కడ 20, 25 లక్షల రూపాయలు ఖర్చుపెడితే 5 వేల ఎకరాలకు నీరు పారుతుంది Major and medium irrigation projects మీద 122 కోట్లు ఖర్చుపెడితే 17 లక్షల ఎకరాలు సాగు

క్రిందకు వస్తుంది అంటే ఎకరానికి 700 రూపాయలు ఖర్చుపెడుతున్నారు 5 వేల ఎకరాలు సాగుక్రిందకు రావడానికి 20, 25 లక్షలు ఖర్చు అంటే ఎకరానికి 500 రూపాయలు అవుతుంది అటువంటి remunerative scheme వున్నప్పటికి తీసుకొనకపోవడము శోచనీయము ఆర్నియార్ ప్రాజక్టువుంది 5 వేల ఎకరాలకు నీటిని extend చేసే అవకాశము వుంది ఇర్రిగేషన్ మంత్రి సిద్దారెడ్డిగారు అక్కడ పర్యటనచేసి చూసివచ్చారు ఆయకట్టును కొత్త ప్రాంతాలకు extend చేసి భూమిని అంతా సాగులోకి తీసుకొనిరావడానికి ప్రయత్నము చేయాలని కోరుచున్నాను కూలి చేసుకొనేవారు 2 కోట్లమంది వున్నారు Minimum Wages Act క్రిందకన్న కూడ ఎక్కువ wages ఈ వ్యవసాయకూలీలకు దొరుకుతున్నది అంటే ప్రభుత్వముయొక్క views ఎంత backward గా వున్నవో అర్థము అవుతున్నది ఈ కూలీలకు 4 నుంచి 6 నెలల వరకు మాత్రమే పనులు దొరుకుతాయి మిగతా కాలము పని వుండదు సంవత్సరానికి ఒక్కొక్క వ్యవసాయకూలీ కుటుంబానికి 1200 రూపాయలు కావలసి వుంటుంది రాత్రింబవళ్లు 6 నెలలు పనిచేసిన 5, 6 వందలకంటె ఎక్కువ సంపాదించలేక పోతున్నాడు ఇటువంటి పేద ప్రజలకు ఎలా సహాయము చేయాలనే ఆలోచన లేకపోవడము శోచనీయము రైతు ప్రతినిధులు, కూలీలు 50 వేల మంది వరకు 19వ తేదీన మన అసెంబ్లీముందుకు వచ్చి, ప్రదర్శనయిచ్చి వారి కోర్కెలను చెప్పారు ఆడవారికి రోజుకు కనీసవేతనము రు 2 50 పైసలు, మిగతావారికి రు 3లు వుంటేగాని రోజు గడవడము కష్టము దీనిని అమలుచేయడానికి తగిన మెషినరిని సృష్టించకపోతే చాల కష్టమవుతుంది బంజరుభూములను landless poor కి పంచాలని చెబుతున్నారు గాని స్వరాజ్యమువచ్చి 20 సంవత్సరాలైనా పంచడము జరగలేదు. ఇప్పుడైన distribute చేయాలని కోరుతున్నాను

I can only say one thing, Mr Speaker If the Government is going to neglect to solve the problem of this landless village rural proletarian classes, the agricultural labourers, I think the day will come when they will dictate terms to us We cannot neglect the poor suffering masses There is no use of simply satisfying the upper middle classes We have to think in deep terms to help the people who are sweating on the soil and who are helping in building up the nation Therefore, I submit Mr Speaker, Sir, the Minister for Labour should come forward to refix the minimum wages as Rs 3/- per male member and Rs 2-50 P per female member as demanded by the Andhra Pradesh Agriculture Labour Union and bring out legislation and implement it through proper Government machinery Sir, if this is not done we will not only be doing great injustice to the suffering mases but we will be doing injustice to ourselves - which will hinder agriculture production Therefore the Labour Minister should take immediate steps on these things, Thank you

శ్రీ వి వి కృష్ణంరాజు (తుని) —అధ్యక్షా, ఇరిగేషన్ డిమాండు చాల ముఖ్యమైనది మన రాష్ట్రములో అనేక నీటి వనరులున్నవి ప్రజలకు తగిన ప్రోత్సాహము యిచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యము

కృష్ణ, గోదావరి డెల్టా ఏరియాలో 21 లక్షల ఎకరాలవరకు సాగు అవుతున్నది నీటి సరఫరాకంటె drainage system సక్రమముగా జరిగితే యీనాడు పండే పంటకంటే 2, 3 రెట్లు పండించవచ్చునని అమెరికన్ రిపోర్టర్సు వచ్చి చెప్పిన సంగతి వుంది ఈ మురుగు సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నాను ఈ రోజున ఆర్థిక మాంద్యము వున్నప్పటికి యీ స్కీములను వెంటనే takeup చేసినట్లయితే ఆంధ్రరాష్ట్రము అన్నపూర్ణ అన్న పేరును సార్థకము చేసుకొన్నట్లు అవుతుంది ప్రజల సహకారము తీసుకొని యీ drainage schemes ని సక్రమముగా అమలు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యముకూడ అనుకోండి ఈ విషయము శాసన సభ్యులతోనే కాకుండా ముఖ్యమైన రైతులతో సంప్రతించుకొని యీ స్కీమును ఏ స్థాయిలో అమలు చేసినట్లయితే ప్రజలకు అనుకూల వాతావరణము కలుగచేస్తుంది అనే ఉద్దేశ్యముతోనే ప్రభుత్వము చేస్తున్నది మూర్తిరాజు గారు చెప్పారు కొల్లేటి ఏరియాలోగాని కృష్ణా, గోదావరి డెల్టా ఏరియాలో గాని drainage schemes ని తీసుకోవాలని అన్నారు దీనిలో ప్రజల సహకారం కోరడము జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వము చేపట్టినట్లయితే ప్రజల సహకారము వుంటుందని చెప్పడము జరిగింది గోదావరినదికి ఆనకట్ట కట్టి 100 సంవత్సరాలైన కారణముగా సాంకేతిక పరిశీలన పర్యవసానముగా వెంటనే బారేజీని కట్టవలసిన అవసరము వున్నదనే ఉద్దేశ్యముతో 1955 లో betterment tax వసూలు చేయడము జరిగింది ఏ పనులు చేసినప్పటికి taxes వసూలు చేయక తప్పదు కేంద్రము ఆమోదాన్ని పొందే అవకాశము లేకపోయినది కాని betterment tax యివ్వాలని చెప్పడము జరిగింది కేంద్ర ప్రభుత్వముతో రాష్ట్ర ప్రభుత్వము సంప్రతించి యీ కార్యక్రమాన్ని అమలు చేసేదానికి ప్రజలు ముందుకు రావాలని betterment tax యివ్వాలని చెప్పడము జరిగింది దానిమీద రైతులు ముందుకు వస్తున్నారు నా మిత్రుడు చెప్పిన ఏలేరు స్కీము వుంది మాకు వున్న స్కీములలో గోదావరి తరువాత మనకు వున్న నదులలో ఏలేరు స్కీము చాలా ముఖ్యమైనది పాత ఆయకట్టుప్రకారం అయితే 7 వేల ఎకరాలు సాగవుతుంది ప్రాజెక్టు కడితే లక్ష ఎకరాలు అదనముగా సాగులోనికి వచ్చే అవకాశం వున్నది ప్రభుత్వం పల్లానికి 100 రూపాయలు, మెరకకు 200 రూపాయలు యివ్వమని కోరుతున్నారు కరువు కాటకాలతో అక్కడి రైతులు అంత ఇచ్చుకోలేరుకనుక 50 రూపాయలకు తగ్గించాలని కోరుతున్నాను కనుక దీనిని సత్వరం చేపట్టి అమలు చేయాలని కోరుతున్నాను Upland areas లో 12 లక్షలు నూతలవల్ల సాగు అయ్యే ప్యాడీ ఏరియా వుంది శ్రీకాకుళం తూర్పుగోదావరి, వైజాగ్ ప్రాంతాల్లో తరచు కరవుకు గురిఅయ్యే రెయిన్‌ఫేడ్ ఏరియా వుంది, అక్కడ చిన్నచిన్న నదులు వున్నాయి వాటికి ప్రాజెక్టులు ఏర్పాటు చేసి నీటి పారుదల సౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను మిశ్రా కమిటీ చెప్పినట్లు మెట్టప్రాంతాల్లో బావులు ఎక్కువగా provide చేయాలి. కృష్ణా, గోదావరి బేసిన్ రైతులు బ్యారేజీ విషయంలోనూ డ్రయినేజ్ విషయంలోనూ ఎదురు చూస్తున్నారు కొంతమంది విభిన్న రాజకీయాలదృష్ట్యా అవరోధాలు కల్గించేమాట వాస్తవమే కాని ప్రజానీకం మేలుదృష్ట్యా బ్యారేజీకాని, డ్రయినేజీకాని, ఏలేరు

రిజర్వాయరు కాని వెంటనే చేపట్టటం చాలా అవసరం మెట్ట ప్రాంతాల్లో వర్షాధారాలకు తగిన నీటి పారుదల సౌకర్యాలు పి డబ్ల్యు డి మంత్రిగారు సత్వరంగా కలుగచేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను

శ్రీ కె విజయనరసింహారాజు (అత్తిలి) —అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయం ముఖ్యవృత్తి వ్యవసాయం ముఖ్య ఆధారం వ్యవసాయానికి ముఖ్యజీవనది అయిన గోదావరిపై బ్యారేజికట్టి 110 సంవత్సరాలు అయింది దాని పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నాం. సంతకాలసేకరణకూడా జరుగుతున్నది గోదావరికి సంబంధించి ఈస్ట్రన్ డెల్టా సెంట్రల్ డెల్టా, వెస్ట్రన్ డెల్టా అని మూడు డెల్టాలు వున్నాయి ఈ మూడు డెల్టాలలోని కాల్వల మరమ్మతుకు 15 సంవత్సరాలక్రితం 40 లక్షలు ఎలాటు చేశారు అది అప్పటికీ ఇప్పటికీ గొర్రెతోకలాగ ఎదుగూ బొదుగూ లేకుండా అట్లాగేవుంది ఇదివరకు గుంటత్రవ్వకానికి 4 అణాలు 5 అణాలు వుంటే ఇప్పుడు 10 అణాలు, 12 అణాలు వుంది ఆనకట్ట బాగుచేయడానికి 40 లక్షలు కేటాయిస్తే అందులో ఉద్యోగులజీతాలు ఇతర ఖర్చులు పోతే మిగిలేది 10 లక్షలు ఈ 10 లక్షలు 10, 12 లక్షల ఎకరాలు సాగుఅయ్యేవిధంగా పనులు చేయటానికి ఎలా సరిపోతుందో నాకు అర్థంకావటంలేదు కూలీ రేట్లు పెరిగాయి కనుక ఆ 10 లక్షలుగాక యింకో 10 లక్షలైనా ఇస్తే కాని కాల్వలత్రవ్వకానికి ఆస్కారం లేదని మనవి చేస్తున్నాను గోదావరిడెల్టా దేశానికంతటికి ఆహారంఇచ్చేడెల్టా కనుక ఈ డెల్టాపట్ల ఎక్కువశ్రద్ధచూపాలని కోరుతూ ఈ ఇరిగేషన్ డిమాండును బలపరుస్తున్నాను

ఇక రోడ్లవిషయంవుంది మా జిల్లాలో రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి మాది డెల్టాప్రాంతం పల్లపుప్రాంతం అటు కాల్వగట్టు, ఇటుచేలు అటువంటిచోట్ల రోడ్లు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయటం చాలా అవసరం పల్లపుప్రాంతాల్లో రోడ్లు తొందరగా పాడౌతాయి కనుక పల్లపు ప్రాంతాలకు ఎక్కువగ్రాంట్లు ఇచ్చి హైవేస్ ద్వారా రోడ్లపనులు జరపాలని మనవిచేస్తున్నాను పంచాయితీల్లో sugar cess అని వసూలు చేసినదానిలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి ఆ షుగర్ కేన్ వచ్చే రోడ్లు వేయటం మానేసి వారికిష్టమైనరోడ్లు వేయటం జరుగుతున్నది చెఱుకురానిచోట్ల వేస్తున్నారు కనుక షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చేసే సిఫార్సుకు లోబడి వారుచెప్పినరోడ్లు వేసేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను మాజిల్లాలో 10 లక్షలు ఇస్తే 2 లక్షలు షుగర్ కేన్ వచ్చే రోడ్లకు మిగిలిన 8 లక్షలు మిగతా వాటికి వినియోగించారు మంత్రిగారిదృష్టికి ఈవిషయం తెలుసుకువస్తే ఇకముందు అట్లా జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు ఆహామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఈ డిమాండును బలపరుస్తున్నాను వెస్టు గోదావరిలో ఇర్రిగేషన్ కాల్వలు త్రవ్వకం, మురుగుకాల్వలగురించి శ్రద్ధ తీసికోవటంలేదు. డబ్బు allot చేస్తున్నా అది చాలటంలేదు. కనుక ఎక్కువ

డబ్బు కేటాయించి మురుగు కాల్వలు బాగుచేయించి ఎక్కువ పంట పండించేఅవకాశం కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

త్వరలో judgement రావచ్చును ప్రభుత్వానికి అనుగుణంగా వుంటుందని చెప్పడంకష్టం Fevourable గా లేనిపక్షంలో ముఖ్యమంత్రిగారు త్వరగా ఒక expert committee వేసి backward classes list draft చేయడానికి కావలిసిన లెక్కలు సేకరించడానికి పూనుకుంటారని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను, వారు హామీయిచ్చారు we are happy about it యీ backward classes list లేకపోవడంవల్ల 2 సంవత్సరాలనుంచి వసతులు లేకుండా పోయారు మనబడ్జెటుగురించి ఆలోచించాలంటె హరిజనులకు గిరిజనులకు కొంత provision వుంది ఈ house sites గురించి చెప్పాలంటె వుంది ఇప్పడు economically backward classes అంటున్నారనుకోండి వారివిషయంలో యీ house sites కు provision ప్రత్యేకంగాలేదు యిది చాలా లోపభూయిష్టంగావుంది వీరిలో చాలామంది చెఱువుకట్టలపైన ఉండవలసి వస్తున్నది అందుచేత వారికి ప్రత్యేకంగా backward classes కు యీ house sites యిప్పించడానికి provision చేయాలని కోరుతున్నారు యీ scholarship విషయంలో కూడా economically backward అన్ననిర్వచనంయివ్వడమువల్ల కొన్ని false cases రావడము, అందువల్ల traditionall backward classes కు యీ scholarships రాకుండా పోవడం సంభవిస్తున్నది తర్వాత ఈ scheduled tribes, scheduled casts and other backward Classes కాకుండా మన దృష్టిలోనికి రానివారు యింకొకరు వున్నారు వారే సంచార జాతులు Nomedic tribes అంటారు వీరి జనాభా ఆంధ్రప్రదేశ్‌లో 6 లక్షల మంది వుంటారు మచ్చుకు చెప్పుతున్నాను గంటదాసరి, దొమ్మరి, బైరాగి, దాచిపాపలు, బుడబుక్కల, నక్కల, పిచ్చిగుంట్ల, పాముల, భోగి యింకా యీ విధంగా ఎన్నో జాతులు వున్నాయి వారు ఎప్పుడూ సంచారము చేస్తూనే వుంటారు—వారికి స్థిర నివాసం వుండదు Census లో ప్రభుత్వ దృష్టి వారివరకు పోలేదు వీరందరికి కొన్ని సౌకర్యములు సమకూర్చవలసిన అవసరము వుంది వాళ్లకు ఒక special development scheme which will suit their atmosphere must be drawn up ఈ nomedic tribes విషయములో కొన్ని schemes వేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను

ఇక Scheduled Tribes విషయములో కొన్ని విషయాలు చెప్పుతాను వారు సాగు చేసుకుంటున్న భూములు చాలవరకు వారి చేతులలోనుంచి జారి పోయింది ఈ lands అన్నీ యీ షావుకార్లు మరియు Plains people చేతులలోకి పోయాయి ఈవిధమైన land transfers ను అరికట్టడానికి ఒక regulation వుంది Regulation (1) of 1959 జారీ చేశారు అయితే వచ్చిన చిక్కేమిటి అంటే the rules certain plated in the regulation have not been issued వెంటనే యీ rules ను జారీ యీ tribal lands ను encroachment చేసినవారిని వెంటనే

తొలగించి గిరిజనుల భూములు వారికి restore చేయవలసిన అగత్యం ఎంతైనా వుంది అని ఇటీవల సంఘటనలు ఋజువు చేస్తున్నాయి ఇక యీ scheduled tribes ఈ scheduled areas లో వారియొక్క విద్యను గురించి చెప్పాలంటే ఆ areas లో మామూలుగా schools పని చేయవు వారికి యీ hostel విద్య అనువైనది చూడండి, యీ మధ్య ఒకటి sanction చేశారు 50 క్రొత్త subsidised hostels మంజూరుచేసిన సందర్భములో వారికి ఒక్కటికూడా దక్కలేదు ఆ 50 hostels కృష్ణా, గుంటూరు నెల్లూరు—యీ మూడు జిల్లాలకు పోయాయి వారు అడగ లేదు వారు code up చేయలేదు figures ను సాధారణంగా యీ hostels లో వున్న అవసరాలు చేయలేరు ఈ 50 లో ఒక్కటికూడా రాలేదు ఇది శోచనీయ మైన పరిస్థితి. అందుచేత ఆ areas లో యీ hostel schools పెట్టి వారి విద్యాభి వృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను శ్రీకాకుళం జిల్లాలో 68 వేలమంది సవరలు వున్నారు అది ఒక tribe ఈ 68 వేలమందితో 108 మందిమాత్రమే ప్రాథమిక విద్యవరకు వచ్చారంటే ఏమి చెప్పాలో ఆలోచించండి అందులో ముగ్గురు మాత్రమే matric standard వరకు వచ్చారు అతి హీన పరిస్థితి వారిది సాధారణ ముగా చాలా వెనుకబడినటువంటి tribes వున్నారు బగతలు సవరలు, కోయ, కొరజ, కొటియా మొదలైనవారు వారి areas లో యీ hostel type of schools ను పెట్టి వారి విద్యాభివృద్ధికి తోడ్పడవలసి వుంటుంది కాక గవర్నమెంటు నడిపే hostels కొన్ని వున్నాయి ఈ boarding homes ఒక్కొక్క boarding కు నెల భోజనంక్రింద 17 రూపాయలు ఖర్చు చేస్తారు Director of Tribal Welfare ఆధ్వర్యంలో వున్న hostels లో 20 రూపాయలు ఖర్చు చేస్తారు ఈ వ్యత్యాసం పోవాలి అసలు రూ 20 లు, నెలకు భోజనానికి ఏమి సరిపోతుంది ? ఈ Agency areas లో యీ Communications ఇంతవరకు బాగుపడలేదు ఈ tribal welfare funds తీసుకొనిపోయి యితర జాగాలతో రోడ్లకు వినియోగిస్తున్నారు చిన్నచిన్న bridges, pathways అవసరం Communicating link roads చాలా అవసరం, వాటిని establish చేయడానికి కృషి చేయాలని కోరుతున్నాను ఇక యీ reserve forest boundary lines యీ tribal villages కు దగ్గరగా వుంటాయి వాటిని 4 ఫర్లాంగులకు తక్కువ కాకుండా వుండేటట్లు చేయాలని కోరుతున్నాను తెలంగాణా regions లో యీ tribals కు forest concern లో వున్నాయి దానిని ఆంధ్రకు వర్తింపచేయాలి ఒక యీ tribal indebted లో వుంది It is one of the economic problems in scheduled areas అక్కడ ఒక money lender వుంటాడు సాధారణముగా అతను plains people అయి వుంటాడు. ఈ money lender కు shop keeping వుంటుంది He is a wraper there వారిని control చేయడానికి ఒక legislation pass చేశారు But ts impact is not identically significant on the tribal కున్నంత లో rules frame చేయక, యీ officers సరిగ్గా పని చేయక మొదలయిన కారణాలవల్ల యీ Land ransfer Regulation Act (1)of 1959, Money Llending regulation Act (1) of 1960 వున్నకూడా వాటివల్ల ఆశించినంతగా ఫలితాలను tribals పొందలేకపోయారు పాడేరు agency లో సర్వే జరిగింది అక్కడ యీ money

lenders యొక్క extortion 22 % నుంచి 20 % వరకు వుంది దానిపై control వుండా అంటే వుంది కాని సరైన rules లేకపోవడంవల్ల అది అమలు జరుపబడ లేదు ఈ రెండు Acts సరిగ్గా అమలు కాకపోతే the economic position of the tribal వృద్ధి కాదు అట్లానే యీ ముఠాదారీ system వుంది దానివల్ల యీ tribal రైతు పైకి రాలేకపోతున్నాడు The sooner it is abolished the better it is for the tribal ఇక వీరి employment position గురించి నిన్ననే ఒక పత్రం table పై వుంచాను ఆ ప్రశ్నపై ఉప ప్రశ్నలు అడగడానికి నాకు అవకాశము చిక్కలేదు అది చాలా revealing గా వుంది ఒక్క animal husbandry development ను తీసుకుంటే అందులో 188 Gazetted Officers వుంటే వారిలో ఒక్క sheduled castes and tribes కు చెందిన వారు ఒక్కరూ లేరు, ఏమిటి దీనికి కారణం ? Recrutment జరిగినప్పుడు వున్న defect అనుకోవాలా ? వారికి సరైన coaching facilities లేవు వారికి అటువంటి facilities కలుగ జేయాలి Reerutment లో తగిన ప్రాతినిధ్యం వుండాలి వారికి యింతటితో సెలవుతీసుకుంటున్నాను

శ్రీ కె బుచ్చిరామయ్య (కొవ్వూరు) :— అధ్యక్షా, షుమారు 5 లేక 6 డిమాండ్లపై Ge aral discussion పెట్టారు చెప్పాలంటె అష్టావధానం చేస్తేనే గాని చెప్పడం చాలాకష్టం అని మనవిచేస్తున్నాను Genaral debate పై అనేక విషయాలపై మాట్లాడాము మళ్లి దీని purpose ఏమిటో నాకు అర్థం కావడం లేదు అంటె time కూడా లేదు యివన్నీ కలిపి discussion కు పెట్టడంవల్ల ఒక్కొక్క department పై concentrate చేయడానికి అవకాశం వుండేది నాకు ముందే మాట్లాడిన గౌరవనీయులైన సభ్యులు శ్రీ రామమూర్తి రాజుగారు ప్రభుత్వం పట్టణాలను నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు గ్రామసీమలకే ఎక్కువ ప్రాముఖ్యత యిస్తోంది అన్నారు అది నిజం కాదు ప్రభుత్వం గ్రామసీమలను ఎక్కువగా నిర్లక్ష్యం చేస్తోందని చేయకతప్పదు భారతదేశం యొక్క భవిష్యత్తు పల్లెసీమలపై ఎక్కువగా ఆధారపడి యున్నది అటువంటి గ్రామసీమలను ప్రభుత్వం అదే విధంగానూ చూడడం లేదు వారి పురోభివృద్ధి సరిగా చేపట్టించు కొనడం లేదు ఈ నాడు ప్రభుత్వం గ్రామ సీమలయొక్క పురోభివృద్ధికి ఏమీ చేయడం లేదు వారికి ఎటువంటి సహాయమూ కూడా చేయడం లేదు ఈ పంచాయతీ రాజ్ విషయం చూస్తే-ఈ పంచాయతీ రాజ్ రాక పూర్వం గ్రామ సీమల్లో ఎవరి కాళ్ల మీద వారు నిలబడి ఐకమత్యంతో పనులు చేసుకొనేవారు ఇది వచ్చి ఆ వాతావరణం అంతా నాశనం చేసింది ఈ పంచాయతీరాజ్ వచ్చి గ్రామాన్ని విడదీసి, ముక్కలు చేసి ముఠా రాజకీయాలు పెత్తందారీ రాజకీయాలు పెంచి గ్రామాలనాశనానికి దారి తీసింది తప్ప వాటి అభివృద్ధికి ఏ మాత్రం ఉపయోగ పడ లేదు పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు ఎవరో కొద్ది మంది స్వార్థానికే ఉపయోగపడుతున్నాయి తప్ప ప్రజలకు కాదు మూడు ప్రణాళికలు పూర్తి అయినప్పటికీ ఏ పల్లెటూరికైనా protected water scheme వచ్చిందా ? మురుగు నీటి పథకాలు కాని, పారిశుద్ధ్య సౌకర్యాలు గాని ఈ

ప్రభుత్వం కలుగజేసిందా ? కాని కోటానుకోట్ల రూపాయలు వ్యయం చేసి-ఈ పంచాయతీరాజ్ పేరుతో, స్వార్థపరులు బాగుపడ్డారు కాని పేద ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడలేదు ప్రతి దానికి మా దగ్గర డబ్బు లేదని ప్రభుత్వం చెబుతుంది ఆ మాట చెప్పడానికి యింత మంది మంత్రులెందుకు ? యింత staff ఎందుకు ? ఈ అసెంబ్లీలు ఎందుకు ? ప్రతి దానికి డబ్బు రైతులే యివ్వాలంటారు గోదావరి బారేజి కట్టాలంటే ప్రజలే డబ్బు యివ్వాలంటున్నారు మిశ్రా కమిటీ సిఫార్సుల ప్రకారం మురుగు నీటి పారుదలకు అయ్యే ఖర్చు అంతా రైతులే భరించాలంటున్నారు, గోదావరి బారేజీ కట్టాలంటే రైతులే డబ్బు యివ్వాలంటున్నారు ఆఖరుకు ప్రభుత్వోద్యోగులకు జీతాలు పెంచితే అది కూడా రైతులే యివ్వాలంటున్నారు పన్నుల రూపంలో ఈ విధంగా ప్రతి దానికి రైతులపైనే బర్డెన్ వేస్తున్నారు, ఈ ప్రభుత్వం రైతాంగానికిగాని, గ్రామాల పరోభివృద్ధికిగాని ఎటువంటి సహాయ, సహకారాలు యివ్వడంలేదు పంచాయతీ సమితుల్లో V L W లకు పని లేదని చెప్పారు పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు డబ్బు లేనందువల్ల ఆఫీసర్లకు V L W లకు పని కల్పించే పరిస్థితులు లేవని అన్నారు పని కానప్పుడు ఈ పంచాయతీరాజ్ ఎందుకుండాలి ! దీనివల్ల మనం అనేక రకాలుగా నాశనం అవుతున్నాం అధికార వికేంద్రీకరణ పేరుతో, అధికారాలకు కొందరికి గుత్తాధికారంచేసే ఈ పంచాయతీ సమితులవల్ల ఏమీ ఉపయోగం లేదని మనవి చేస్తున్నాను డబ్బు లేనప్పుడు యిటువంటి స్కీములన్నీ ఎత్తివేయడం మంచిది ఈ పంచాయితీ సమితులు జిల్లా పరిషత్తులు చేస్తున్న పనేమిటంటే ఉపాధ్యాయులను తమ అధికారాలకు గురిచేస్తూ, నిముష నిముషానికి బదిలీ చేస్తూ విద్యా విధానాన్ని నాశనం చేయడం అందుకు మాత్రమే యివి ఉపయోగ పడుతున్నాయి మా పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్తు విషయం చూస్తే middle of the year లో teachers ను transfer చేయరాదు, అట్లా transfers చేయడంవల్ల విద్యా విషయకంగానూ, economical గానూ కూడా నష్టం అని ప్రభుత్వం ఉత్తర్వులు యిస్తే వాటిని ఖాతరు చేయకుండా కొన్ని వందల ట్రాన్సుఫర్సును మా పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్తు చైర్మన్ చేశారు దీనిమీద మంత్రిగారికి D O Letter వ్రాశాను దానికి సమాధానంలేదు ఇంకా transfers జరుగుతూనే ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోలేదు ప్రభుత్వం జారీచేసే ఉత్తర్వులకు విలువ అనేది వుందా లేదా ? ఈ మధ్యనే మా హైస్కూలులో పనిచేసే ఒక clerical attender ను అతని జీతం 90 రూపాయాలు కూడా వుండదు తన గ్రూపుకు వ్యతిరేక మనే కక్షతో 90 మైళ్ల దూరంలో వున్నమరో ఊరికి transfer చేశారు అంతే కాకుండా Quarterly examinations ముందు 14 మంది High School Head Masters ను transfer చేశారు దానిమీద కూడా మంత్రిగారికి D O Letter వ్రాశారు 14 మందికి ఒకేరోజు, ఒకే ఆర్డరులో ట్రాన్సుఫరు చేయడానికి కారణం ఏమిటని అడుగుతున్నాను ఈ విధంగా తమ స్వార్థాలకు రాజకీయాలకు జిల్లాపరిషత్తులనూ, పంచాయితీ సమితులను ఉపయోగించుకుంటున్నారే కాని ప్రజల పురోభివృద్ధికి ఏమీ చేయడం లేదని మనవి చేస్తున్నాను వారి పెత్తనమే వారు చూస్తు

కుంటున్నారు గాని విద్యా విధానం ఏమౌతుందోనని ఆలోచించడం లేదు కాబట్టి విద్యా విధానం బాగుపడాలంటే ఈ విద్యాశాఖను జిల్లాపరిషత్తులనుంచి, సమితుల నుంచి తొలగించి Direct గా Education Department నడపాలనీ, జిల్లాపరిషత్తు, పంచాయతీ సమితుల చేతులో వున్నంతకాలం మన విద్యావిధానం బాగుపడవనీ మనవి చేస్తున్నాను మొన్నటి ఎన్నికలకు ముందు మా నిడదవోలు సమితిలో ఒక గ్రామంలో ఒక వ్యక్తికి లైబ్రేరియన్ ఉద్యోగం యిచ్చారు తరువాత సమితి ప్రెసిడెంటు చెప్పేదానికి వ్యతిరేకంగా చేశాడనే అపోహ కొద్దీ నాలుగు రోజుల క్రితమే అతన్ని ఉద్యోగం నుండి తీసేశారు 2½ సంవత్సరాలు service అయిన తరువాత తమకు యిష్టంలేదని అతన్ని ఉద్యోగం నుండి తీసేస్తారంటే అతని బ్రతుకు ఏమికావాలి ? దీనివిషయమై enquiry చేయుమని మంత్రిగారిని కోరుతున్నాను అతన్ని తీసేసి కావలసిన మరొకర్ని వేసుకున్నారు ఈ విధంగా పంచాయతీరాజ్ కొందరి స్వలాభానికే ఉపయోగపడుతోంది తప్ప ప్రజలకు ఏమీ ఉపయోగం లేదని మనవి చేస్తున్నాను

ఇరిగేషను విషయమై కొన్ని అభిప్రాయాలు చెప్పదలచుకున్నాను దేశంలో ఉన్న అన్ని రకాలైన నీటి వనరులనూ పూర్తిగా వినియోగించుకుంటే తప్ప మన ఆహార సమస్య తీరదనే సంగతి మనందరికీ తెలుస , వర్షా ధారాలు, జలాధారాలు, భూమిలో వుండే నీరు ఈ మూడింటినీ మనం సక్రమంగా వినియోగించుకున్నప్పుడే మన ఆహార సమస్య తీరుతుంది కాని ప్రణాళికలవల్ల తీరదు మైనరు ఇరిగేషను ప్రాజెక్టులు ఏవీ మనకు సక్రమంగా జరగలేదు పెద్ద ప్రాజెక్టుల విషయం చూస్తే నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొదలు పెట్టి 14 సంవత్సరాలు అయినా యింత వరకూ పూర్తి కాలేదు దానివల్ల యింతవరకూ మనకు ఉపయోగం కనపడ లేదు అలాగే పోచంపాడు ప్రాజెక్టుకు ఈ డిమాండులో 8 కోట్ల రూపాయలు కేటాయించారు ఇంకా 20 లేక 30 కోట్ల రూపాయాలు ఖర్చుపెడితే తప్ప అది పూర్తి కాదని చెబుతున్నారు వీటివల్ల మన progress కుంటుపడుతుందే కాని వెంటనే ఉపయోగం వుండదు మైనరు యిరిగేషను స్కీములు గనుక చేపడితే వెంటనే ప్రతిఫలం వస్తుంది గనుక ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఈ మైనరు యిరిగేషను పథకాలను అమలు చేయాలని కోరుతున్నాను

మునిసిపాలిటీల విషయంలో మా కొవ్వూరు మునిసిపాలిటీలో రెండు చిన్న గ్రామాలను కలిపారు వాటిని తీసివేయమంటే ప్రభుత్వంవారు తీసేశారు కాని ఈ రెండు గ్రామాలను తీసేసి మరో చిన్న గ్రామాన్ని కలుపుతున్నారు ఇది చాలా అన్యాయం ఆ రెంటికంటే అది చిన్న గ్రామం దాని ఆదాయం వెయ్యి రూపాయలకంటే ఎక్కువ వుండదు జనాభా 600 కూడా వుండదు ఆ పూరును కొవ్వూరు మునిసిపాలిటీలో కలపాలని ప్రభుత్వం proposal చేసి పంపింది ఏ ఉద్దేశ్యంతో ఆ రెండు గ్రామాలను తీసేశారో ఆ ఉద్దేశ్యంతోనే ఈ గ్రామాన్ని కలప వద్దని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ కె రామిరెడ్డి (పోలవరం) —అధ్యక్షా, ఈ Demand ను బలపరుస్తూ మా సమస్యలు Agency విషయాలు గురించి చెప్పదల్చుకొన్నాను మా ఏజన్సీలలో నివసించాలంటే ఉండడానికి ఇల్లు, చేసుకోవడానికి భూమి, తినడానికి తిండి, కట్టుకోవడానికి గుడ్డ ఉండడాలని మనవి చేసుకొంటున్నాను భూములు Survey చేయించి, చేసుకుంటున్న వారికి ఆ భూములకు పట్టాలు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను మిత్రులు నాగేశ్వరరావుగారు చెప్పినట్లు, 19 9 Act లో Rules frame చేసి, వెంటనే భూస్వాములను తొలగించి, వారి భూములకు పట్టాలు ఇప్పించవలసింది Survey లేకపోవటంవలన గవర్నమెంటు నుంచి రావలసిన తక్కావి Loans, ఇతరత్ర Loans పట్టాలు లేకపోవటం వలన, వారికి సక్రమంగా వచ్చే Loans రావటం జరగటంలేదు అందుచేత వెంటనే Survey చేయించి పట్టాలు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను పోడు సేద్యం improve చేయాలంటే, బంజరు భూములన్నింటికి, పట్టాలు ఇప్పించవలసింది

తర్వాత విద్య, అక్కడ schools సక్రమంగా జరగటంలేదు గనుక, ఆశ్రమ స్కూల్స్ పెట్టి, భోజన వసతులు కలుగజేయాలి గవర్నమెంటు Subsidy schools సక్రమంగా పని చేయటంలేదు గనుక, ఆశ్రమ schools నే ఎక్కువగా పెట్టించవలసిందిగా కోరుతున్నాను 10, 15 ఆశ్రమ స్కూల్సుకు ఒక Upper Primary పెట్టాలని కోరుతున్నాను.

Agency area లో పనిచేసే ఆఫీసర్లు ఉత్సాహంగా, శ్రద్ధగా పని చేయాలి గనుక, వారికి ఏదో ఆశ కల్పిస్తేగాని పని చేయరుగనుక వారికి incentives కలుగజేయడానికి, వారికి ప్రత్యేకంగా allowance ఇవ్వాలని కోరుతున్నాను

Agency లో సరిఅయిన మార్గాలుకూడా లేవు రోడ్లు ముఖ్య అవసరం ఒక ఊరునుంచి మరొక ఊరుకి పోవాలంటే రోడ్లు చాలా అవసరం పంచాయతీ సమితులు ఏర్పడిన తర్వాత, పంచాయతీబోర్డు ప్రెసిడెంటులుగా గిరిజనులు రావడానికి ఎంతో సావకాశం చిక్కింది మిత్రులు బుచ్చిరాయుడుగారు పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు వచ్చినతర్వాత చాలా అధ్వాన్నంగా ఉందని చెప్పారు కాని పగలు సాధించుకోవడానికి కాదు పంచాయతీరాజ్ ఏర్పడినతర్వాత, జిల్లాలో ఎన్నిపనులు సక్రమంగా జరుగుతున్నాయి? నేనుకూడా కొంతకాలం సమితి అధ్యక్షుడుగా పని చేశానుగనుక నా అనుభవంతో చెబుతున్నాను అక్కడ School Buildings, Hostel Buildings, Office Buildings కట్టకపోయినట్లయితే, ఎవ్వరూ రారు ఉండడానికి ఇల్లు లేదుగనుక ఇండ్లు కట్టించి, అన్ని ఏర్పాట్లు చేయవలసిందని కోరుతున్నాను ఆంధ్ర area లో Hostel Boarding గ్రాంట్లు ఒక్కొక్క Boy కి 17 రూపాయల చొప్పున ఇస్తున్నారు Social Welfare వారు 20 రూపాయలు ఇస్తున్నారు ధరలు బాగా పెరిగాయిగనుక, ప్రభుత్వంవారు కనీసం దానిని 25 రూపాయలు పెంచాలని కోరుతున్నాను.

Agency area లో పనిచేసి, Agency certificates పొందినవారికి promotion ఇచ్చినట్లయితే—సమర్థనీయులు, మంచివారు ముందుకు వస్తారని నమ్ముతున్నాను.

Agency Corporation చక్కగా పని చేస్తోంది. Agency ప్రజలకు లాభాలు ఎక్కువగా ఇవ్వాలంటే forest rent క్రింద 85 వేలు pay చేస్తున్నాం. కనుక ప్రభుత్వంవారు దయచేసి forest rent 85 వేలు తగ్గించినట్లయితే షావుకార్లు పోటీ చేయడానికి వీలుపడదు. ఈ డబ్బును Agency ప్రజలకు అధిక లాభాలక్రింద ఇచ్చినట్లయితే షావుకార్ల పోటీని తగ్గించవచ్చు. ఈ సావకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. మల్లికార్జున (ఎల్లవరం) — అధ్యక్షమహాశయా! ఈ Demand ను బలపరుస్తూ, కొన్ని Tribal సమస్య, వెనుకబడిన తరగతుల యొక్క సమస్య ఈ సభకు చెప్పదల్చుకొన్నాను. శ్రీరామరెడ్డిగారు తులాబందులు నాగేశ్వరరావుగారు చెప్పారు. వాటిని బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదల్చుకొన్నాను. రామిరెడ్డిగారు చెప్పినట్లు ఏజన్సీ ప్రజలను అభివృద్ధి చేయాలంటే, కొంత ఓపిక Sincerity, Seniority కలిగిన ప్రభుత్వోద్యోగులు కావాలి. అటువంటివారు కావాలంటే ఏమిచేయాలి. అదనపు ధనం ఇవ్వాలి. Incentives ఉంటేగాని వారు పోరు, ఒక ఉదాహరణ చెబుతాను. రాజమల్లు Block కు ఒక B. D. O. ని వేస్తే అతను పోలేదు. మరొకరిని వేస్తే ఆయనా పోలేదు. ఇంకో Senior B. D. O. ని వేస్తే ఆయనా పోలేదు. దానికి కారణం ఏమిటి? ప్రభుత్వంవారు Healthy Locality, Unhealthy Locality అంటారు. సమితి area ఉండేచోట, గవర్నమెంటు officers ఉండేచోట Healthy Locality. 10 గజాల దూరంలో ఉన్న Agency area Unhealthy Locality. దీనిని ప్రభుత్వంవారు మంచి ఉద్దేశ్యంతోనే చేయవచ్చు. కాని ప్రజలు దానిని పక్షపాతంగా భావిస్తున్నారు. ఆ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం గనుక, ఏదో కొద్దిమంది చదువుకొన్నవారు అక్కడ చదువు ఉన్నంతమాత్రాన అది అభివృద్ధిచెందలేదు కాబట్టి, Incentive Payments వారికి తప్పక ఇవ్వాలని కోరుతున్నాను. నాగేశ్వరరావుగారు రెండు కులాల గురించే చెప్పారు. కాని ఇంకో రెండు కులాల గురించి చెప్పలేదు. అవి మొండి, శిఖండి. వారు ఒక ఊరునుంచి, మరొక ఊరికిపోయే తెగవారు. వాళ్లను Tribes క్రింద Declare చేయటం అత్యవసరం. వాళ్లనుకూడా అభివృద్ధి చేయాలంటే, నా ఉద్దేశ్యంకూడా చెప్పాలి. వాళ్ళకు Compulsory Education, Compulsary cultivation Compulsory చేతివృత్తులు వారికి కలుగజేయాలి. ప్రభుత్వం ఈవిషయంలో శ్రద్ధతీసుకోకుంటే, కానివారు Develop కారు. వారిని తప్పక అభివృద్ధి అయ్యేటట్లు చూడాలని నా కోరిక. నాగేశ్వరరావుగారు, రామిరెడ్డిగారు చెప్పినట్లు, వాళ్లు చంటిబిడ్డలు. చంటిబిడ్డకు అడగకుండానే తల్లి పాలు ఇస్తుంది. మాకు గవర్నమెంటు తల్లిగదా! అడగకుండానే మాకు ఇవ్వాలికదా! మేము చెప్పుకోలేని స్థితిలో ఉన్నాం. అందుచేత, 10,

15 ఎకరాల మేరకు ఒక ఆశ్రమ స్కూలుపెట్టి, ఆ School లో Education, చేతి వృత్తులు అన్ని ఏర్పాట్లు చేయాలి. వీరికోసం 10 15 సంవత్సరాల పాటు ఒక master plan తయారు చేసినట్లయితే, ఎంతో బాగా ఉంటుంది. ప్రభుత్వ దృష్టిలో వాళ్లు ఎప్పుడు Agency వాళ్ళ లాగానే ఉండాలా? ఒకనికి పొట్టనిండా అన్నం ఉంటే — పొట్టనిండా అన్నంలేనివాడు — పొట్టనిండా అన్నం దానిమీద తిరుగుబాటు చేస్తాడు. వారినికూడా మీ level కు తీసుకురాకపోతే, మీ మీద తిరుగుబాటు చేస్తాడు. అటువంటి తిరుగుబాట్లు మూఢత్వంవల్ల జరిగినవేగాని, మరొకటి కాదు. సహింపరాని పరిస్థితులలో వారు తప్పకుండా తిరుగుబాటు చేస్తారు. అది వారి తెలివితక్కువ. బుద్ధిగలవాళ్లు, అన్నివిధాల, అన్నిరంగాలలో — ప్రభుత్వోద్యోగాలలో మేధావులు ఉన్నారు. కాబట్టి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వంలో మాకు ఆస్కారం, చాలా లాభం కలుగుతుందని మా నమ్మకం. వెనక మద్రాసు ప్రభుత్వం వున్నప్పుడు Tribal Directorate వుండేది. మా తెలివితక్కువ వల్లనో, మా దరదృష్టం వల్లనో అది పోయి మరో welfare డిపార్టుమెంటులో కలిసిపోయింది. ఏ welfare అయినా ఫరవాలేదు. ప్రభుత్వానికి కావలసింది ప్రజల వెల్ఫేరే! అయితే ప్రత్యేకంగా ట్రైబల్ వెల్ఫేరు వుండడం మా అదృష్టం. శ్రీ బ్రహ్మానందరెడ్డి తిమ్మారెడ్డిగార్ల దయ మాయందు వుంది. వారి దయవల్లనే యిది వచ్చిందని మా ఉద్దేశ్యం. తరువాత, ఏజన్సీలో అడవులు వున్నాయి. అక్కడి గ్రామాలలో జనరేషన్ పెరిగిపోతున్నది గనుక ఆ మేరకు అక్కడి ఆడవులను — నాన్-రిజర్వు అడవులను — విడిచిపెట్టి — పుల్లలకు యిళ్లు కట్టుకోవడానికి వ్యవసాయానికి విడిచిపెట్టి రిజర్వేషను చేయడం అవసరం, అడవులు వుండాల్సిందే. లేకపోతే వర్షాలు కురవవు. అందుచేత అడవులు కొంతదూరంగా వేసి అక్కడి వారి సౌకర్యానికి తగినవిధంగా సర్వే చేయించాలి. 1964 కు ముందునుంచీ సేద్యం చేసుకుంటున్న కొండ, కోయ, చెంచు, కోడు లాంటి వారికి ప్రభుత్వ అడవులలో పట్టాలు యివ్వాలి. వారి వ్యవసాయాన్ని ఉపేక్షచేయడం ప్రభుత్వం తప్పు అని చెప్పక తప్పదు. వారికి నీటివసర్లు కల్పించాలి. వృత్తులు కల్పించాలి. వాళ్లు కొండా పోడ నరక్కుండా చేయాలంటే వారికి ఎద్దులు వుండాలి. వారికి ఎద్దులు ఉండాలంటే భూములకు పట్టాలు యివ్వాలి. పట్టాలు యివ్వకపోతే వారికి అప్పులు ఇవ్వరు. అప్పు ఇవ్వకపోతే ఎద్దులు కొనుక్కోలేరు. వ్యవసాయం చేయలేడు. వాటికి వ్యవసాయంలేకపోతే తప్పకుండా అడవులు నరుకుతాడు. ఆ తప్పు వాడిదా? ప్రభుత్వానిదా? కనుక ఏజెన్సీని అభివృద్ధి పరచాలంటే ప్రభుత్వం వారికి వ్యవసాయ సౌకర్యాలు కల్పించాలి. అలాచేసిననాడు ఏజెన్సీవాళ్లు అభివృద్ధిలోకి వస్తారు. అప్పుడు ట్రైబల్ సీటు అనీ, నాన్-ట్రైబలు సీటు అని వుండదు. యిప్పుడు సమితుల్లో సమితి ప్రెసిడెంటుగా ట్రైబలు వాళ్లు, సర్పంచీలు నాన్-ట్రైబలుగా వుండాలి. నాన్-ట్రైబలు అంతా సర్పంచీకై, ప్రెసిడెంటుగారు ట్రైబల్ అయితే సర్పంచీల మెజారటీ ఎప్పుడూ ఎక్కువగానే వుంటుంది. ఒక సమితి ప్రెసిడెంటు ట్రైబలు అయినంతమాత్రాన లాభంలేదు. చెడితే సమితి ప్రెసిడెంట్లను నాన్-ట్రైబలుగా పెట్టండి, లేదా

సర్పంచీలను, ట్రైబలుగా పెట్టండి అట్లాచేస్తే ప్రభుత్వంవారుచేసిన మంచిని ఏజన్సీవారు ఎప్పుడూ మరచిపోరు యీ ప్రాంతంలో రోడ్లులేవు ఏజెన్సీ ఫండ్సులేవు లింకురోడ్లు వేసేఅవకాశం సమితివారికి లేదు డబ్బు లేనప్పుడు వాళ్లుమాత్రం ఏమిచేస్తారు ? కనుక 16 మైళ్ల కుమించి రోడ్లను హైవేస్ డిపార్ట్మెంటువారు తీసుకోవాలి లేకపోతే ట్రైబలు వెల్ఫేర్ నుండి ఫండ్సు కేటాయించాలి గోకవరం నుండి ఇందుకూ బాట (వయా) పురుషోత్తమ పట్నం వెయ్యాలి అది 21 మైళ్లు వుంటుంది తరువాత కందికొండనుండి వయా, లబ్బర్తి, నాగరాయి, కంద్రి కొత్తకంద్రి, కిర్రాబాతాళ్లపాలెము బోయ పాడు నుండి కాకరపాటు ఈ రోడ్డు 25/2 ఫర్లాంగురాయి నుండి వేయాలి నేను 1964 నుండి సోషల్ వర్కరుని, అప్పటినుండి నేను దాన్నిగురించి ప్రభుత్వానికి కాగితాలు వ్రాస్తూనేఉన్నాను కాని ఏమీపని జరగలేదు నేను M L A ని అయినా మా ఊరికి కూడ రోడ్డులేదు కాబట్టి యివన్నీ గుర్తుంచుకొని, ఈ రోడ్డును హైవేస్ డిపార్టుమెంటుకు ఇవ్వాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదలు అర్పిస్తూ శెలవు తీసుకొంటున్నాను

Sri A Madhava Rao (Nellor) Sir, The one point, I wish to say is, so for as irrigation projects are concerned, the national wealth has in fact been raped and I say, that too authentically, because of the fact that whenever national projects are there, our people never applied with national consciousness and profits are not been derived pro-rata. ఈ సందర్భంలో ఒకటిమనం గుర్తించుకోవాలి మనం ఎస్టిమేట్లు వేస్తున్నాం ఈ ఎస్టిమేట్లన్నీ కూడా మామూలు పంథాలో ముందు వేస్తున్నాము. వెయ్యి రూపాయలకు ఎస్టిమేటు వేస్తే అది 20 వేలవరకూ పెరిగిపోయిన సందర్భాలు కూడా మనం చూస్తున్నాం నాగార్జున సాగర్ ప్రాజెక్టుగాని, మంజీరా ప్రాజెక్టుగాని లేక కడెం ప్రాజెక్టుగాని-యివేవీ సామాన్యమైన ప్రాజెక్టులు కావు ప్రాజెక్టులు కట్టిన కొద్దికాలంలోనే ఏవోలోపాలవల్ల విపరీతమైన నష్టం ఏర్పడుతోందనే దానికి బాధ్యులెవరు ? ఎవరిని దండించాలి అనేప్రశ్నలకు సమాధానం లేకుండా పోతున్నది ఈ సందర్భంలో నాకొక ముతక సామెత గుర్తుకొస్తోంది బ్రహ్మంగారి సూక్తులంటారు వాటిని —"కనకదుర్గమ్మ కాలికి కృష్ణానది చేరుతుంది" అన్నారు బహుశః మనవారు చేసే లోట్లన్నీ కూడా ఉత్తరోత్తరా దానికిదారితీస్తాయేమో ననిపిస్తుంది కల్వర్టులు బ్రిడ్జిలు అన్నీకూడా కొట్టుకుపోతున్నాయి ప్రాజెక్టులు అన్నిటిలోనూ లోపాలు ఏర్పడుతున్నాయి వాటిని గురించి ఆలోచించే నాథులు లేరు.

కనకదుర్గమ్మ కాలికి కృష్ణానది చేరుతుందని అన్నారు ఈ రోజు ఈ సూక్తి ఎందుకు చెప్పుతున్నాను అంటే జరుగుతున్నటువంటి పద్ధతులలో నేను ఒకటే మనవి చేయదలచుకొన్నాను. జరిగేటటువంటి పద్ధతులలో కూడా మనము సక్రమంగా, సవ్యంగా ఇవన్నీ చెప్పినప్పుడు దానిని బాగా ఆలోచించి చేయాలి అనేటటువంటి దానికి చెప్పుతున్నాను గాని వేరేందుకు కాదు మనము కావాలన్నా అక్కడ జరిగేటటువంటి పద్ధతులేమో జరుగుతున్నాయి దేనికి చెప్పుతున్నాను! ఇకనైనా, ఉత్తరోత్తరా, సవ్యంగా సక్రమంగా చేస్తారని నేనుదీనిని చెప్పుతున్నాను

అది ఒకటి రెండవది, ఈ రోజు ఇటువంటి సందర్భాలలో national projects గా ఉన్నటువంటి ఇవన్నీకూడా ఆలోచించేటప్పుడు వావిలాల గోపాల కృష్ణయ్యగారు ఇప్పుడుకోపడ్డారేగాని ఈరోజు జరిగినటువంటి ఈ శుభ ప్రాయంలో ఇక్కడ ఏర్పడినటువంటి ఈ అవకతవకలన్ని కూడా ఆలోచించేటటువంటి ఆలోచనాశక్తి మాత్రం మనకు ఉండాలికదా ఎందువల్ల ఇవి వచ్చాయి? దాన్ని గురించి మాత్రం నేను గుర్తింపచేస్తున్నాను ఈ రోజు నేను అడిగేది ఒకటే మాట High Power Commission ఒకటి వేసి దానిలో ఎందువల్ల, ఎంత డబ్బు వినియోగించాము ఈ డబ్బు ఎంతవరకు పోయింది దానివల్ల ఎంత లాభము ఏర్పడింది దీనిని మాత్రం ఆలోచించవలసిన అవసరం మాత్రం ఉన్న దని గట్టిగా చెప్పతున్నాను ఎక్కువ ఈ పెద్ద projects జరిగేటప్పుడు మాత్రం ఈ cost of review ఉండాలని చెప్పితున్నాను దీనిని గురించి ఎవరుకూడా ఆలోచించడంలేదు అధ్యక్షా, ఇంకొకటి ఇప్పుడు minor irrigation schemes ఉన్నాయి నిన్న బడ్జెట్ speech లో చెప్పారు, షుమారు వెయ్యి కొత్తవి చేస్తున్నాము అన్నారు కొత్తవి అక్కరలేదు పాతవి ఆలోచిస్తే చాలు అని చెప్పుతున్నాను కనుపూర్ canal ఉన్నది ఎవరైనా త్రవ్వేవాళ్లు ఒకప్రక్క నుంచి త్రవ్వుతారు, ఇంకొక ప్రక్కకు తీసుకువెళ్లుతారు ఈ రోజు మొదలు పెడితే సగములో పాతికలో, కొనలో, మధ్యలో, పేచికలు పేచికలుగా ఉంటే, దీనికి ఎవరు బాధ్యులు? దీనివల్ల లాభం I nP వస్తుందా అని అడుగుతు న్నాను ప్రతిదానికి డబ్బులేదు అని చెప్పుతున్నారు ఏ పథకమైనాగాని మీరు సక్రమంగా, సవ్యంగా కూడా ఆలోచించి దానిని సంపూర్ణంగా చేసెటటువంటి పద్ధతిలో ఉండేటట్లు చూడండి, మధ్య మధ్య వదలిపెట్టే పనివద్దు ఈ రోజు minor irrigation గాని, లేకపోతే ఇతర పథకాలుగాని మీరు ఏవైతే తీసుకొ న్నారో అవన్నీకూడా సక్రమంగా, సవ్యంగా పూర్తిచేసిన తరువాత కొత్త పథ కాలు తీసుకోండి అని గంటాపథంగా చెప్పుతున్నాను అధ్యక్షా, ఇంకొకటి, మామూలుగా మే నెలలో మొదలుపెట్టే నీళ్లు ఏదో G Os ఉన్నాయని, June, July వరకు కూడా నీళ్లు యివ్వకుండా వుంటారు నీళ్లు వుండనీ, నీళ్లు లేక పోయినా అనేటటువంటి పద్ధతిలో, నీళ్ళు ఉండినప్పుడు ఎందుకు రైతుకు ఇవ్వరు, ఎందుకు రైతుకు ఇబ్బంది చేస్తారు? ఆలోచించండి అది మూడవది ఇక నాల్గవది ఇప్పుడు Pennar River ఉంది Canal system లో ఉంది అవతల ప్రక్కగాని, ఇవతల ప్రక్కనగాని boring schemes చేసేటటు వంటి పథకము ఒకటి ఆలోచనలో ఉన్నది దానిని సంపూర్ణంగా సక్రమంగా ఆలోచించి, దీనిని అమలులో పెడతారా అనేది ఇంకొకటి ఇంకొక విషయం చెప్పదలచుకొన్నాను నేను ఇందాక ఒక ఉదాహరణ చెప్పినప్పుడు, estimates ఎలా జరుగుతున్నాయని, నా దగ్గర ఇప్పుడు irrigation గురించి మాత్రం లేవు ఒకటి మాత్రం ఉన్నది Nellore Municipality Special Officer regime లో "to provide additional accommodation to the Municipal office and construction of plat forms at bus stand" అని చెప్పి 5,800 లకు మొట్టమొదట estimate చేసి, 25 thousand rupees చేశారు అధ్యక్షా, ఇదే irrigation లో కూడా ఉన్నది అదేమాదిరిగా laying sealed coat with pre coated chipping carpets etc

2 500 నుంచి 20 thousands చేశారు అటువంటిదే ఇంకొకటి 4 300 నుంచి 24,600 చేశారు దీన్ని గురించి గవర్నమెంటు వారు ఏమైన ఆలోచిస్తున్నారా? ఈ estimates జరగడానికి భాగస్వాములు ఎవరు అని అడుగుతున్నాను ఈ డబ్బు ఎవరిదని ఇట్లా గుంజుతున్నారు కాబట్టి ఇది గనుక మనము చూచినట్లయితే మనము సమితులవాళ్ళు కొల్లగొట్టుతున్నారు అని అనుకొన్నాము ఇప్పుడు Special Officers కు కొల్లగొడుతున్నారు ఎవరు కొల్లగొట్టకుండా పోతారు! ఇదేమీ అర్థం కానటువంటి పరిస్థితి ఉన్నది ఒకటి మనము ప్రథమంగా చేయవలసిన అవసరం ఏర్పడుతున్నది ఈ రోజు national consciousness అనే దానిని ఎవరుగాని ముందు ఇవ్వగలిగినట్లయితే బహుశాదానికి అదే మందు అవుతుందేమో నేను ఈ రోజు ఇంకొకటి చెప్పుతున్నాను "యథారాజా తథాప్రజా" అంటారు ఈ సూక్తులు అన్నీ మనకు ఆలోచనలో లేకపోవచ్చు అయినప్పటికీ ideal Government నడపాలంటె, ఆపంథాలో దీనిని పరిపాలించేటటువంటి వ్యక్తులు ఉండాలి దాన్ని గురించి ఒక చిన్నకథ ఉన్నది రాములవారు సమాజం కోసం ఎవరో చాకలివాడు అన్నదాన్ని బట్టి, సీతమ్మవారిని వదలిపెట్ట గలిగినప్పుడు, రామరాజ్యం కావాలనేటటువంటి కాంగ్రెసు వాళ్ళ హయాములో అటువంటి సమాజ శక్తితో కూడుకొనినటువంటి పరిపాలన అన్నట్లయితే, ఆ పరిపాలన దురంధురులవల్ల మిగతావాళ్లు కూడా ఉంటారు అప్పుడు, గవర్నమెంటులో మిగతావాళ్ళు కూడా సవ్యంగా, సక్రమంగా పరిపాలిస్తారు అయితే ఈరోజు ఆ దృష్టితో ఆలోచించాలి దానికి తగిన మార్పులు తీసుకురావాలి ఈ రోజు Services విషయంలో, efficiency bar అన్నారు ఇదివరకు seniority మీద ఉద్యోగము ఇచ్చేవారు ఈరోజు seniority ప్రకారం ఉద్యోగము ఇవ్వక పోగా efficiency లేని వాళ్ళంతా పైకి వస్తారు ఒకటి మాత్రం మనవిచేస్తున్నాను మీరు seniority ఇస్తున్నారు కదా, seniority ప్రకారం ఇచ్చేటప్పుడు, అతనికి merit లేదని మీకు తోచినప్పుడు, ఒక charge sheet memo లాగా గాని, confidential sheets లో గాని, ఆ remarks వారికి వ్రాసి పంపించండి వారి explanation అడగండి Charge sheets పెట్టండి అంతేకాదు Merit అంటే దేంట్లో? Crow-Watching లో merit అంటారా, కాగితాలు చుట్టూ Officers చుట్టూ తిరగడంలో merit అంటారా? నిజంగా ఆలోచించినట్లయితే ఈ merit అనే పదానికి అర్థం లేకుండా పోతున్నది మామూలుగా చూచినట్లయితే మా తెలంగాణా Regional Committee ఉన్నది అది 10 సంవత్సరాలు వాళ్ల development కోసం పెట్టారు, తరువాత ఈ రెండు amalgamate చేస్తాము అన్నారు ఈ రోజు Telangana Development Board ఉండడానికి ఎవరికి కూడా ఆక్షేపణ ఉండదు అయితే ఈ amalgamation అనేది జరగకుండా, రెండూ కూడా విడివిడిపోయి ఏదైనా హరియానా పంజాబ్‌లాగా తయారయ్యే పరిస్థితులలో ఇరువురు కొట్లాడుకొనే పరిస్థితులలో, services condition ఉండవప్పుడు, ఏ విధంగా ఉంటుందో ఆలోచించండి మనము ఎప్పుడు కూడా coordination co-existence అనేటటువంటి పంథాలో గనుక ఆలోచించే సందర్భంలో తెలంగాణాబోర్డు మాత్రము abolish చేయక తప్పదు. you may have

a development Board We have no objection any part of the State is liable to be developed Therefore let there not be a disintegration let there be an integration with humanism, let there be an integrated humanism so that there be a possibility of all people living together

(శ్రీ) కె నాగన్న (పాద్‌నగర్) — అధ్యక్ష మహాశయా, ఈనాడు మన ముందు ఉన్న demand ను నేను బలపరుస్తున్నాను ముఖ్యంగా, సాంఘిక సంక్షేమ పద్దును నేను బలపరుస్తూ కొన్ని ముఖ్య విషయాలు ప్రభుత్వానికి చెప్పదలచుకొన్నాను ఈ సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యంగా ఈ హరిజనులను ఉద్ధరించిందని చెప్పకతప్పదు అయితే ఇంకులో, ఇంతకు పూర్వము అంటే ఈ ప్రజాప్రభుత్వంకంటె ముందు, ఈ జాతిని చాలా అడుగునకు త్రొక్కి వీరు మానవులుగా పరగణింపబడలేదు వీరికి విద్యవుండేది కాదు "విద్యావిహీనం పశుః" అన్నట్లుగా వీరిని పశువులకంటె అన్యాయంగా ఈ వెనుకబడిన జాతులను scheduled జాతులను చూసేవారు మన ప్రభుత్వం వచ్చినతరువాత చాలావరకు వీళ్లకు విద్యాసౌకర్యము కలిగించారు మహాత్మగాంధిగారి సిద్ధాంతం ప్రకారం వీళ్లకు "హరిజనులు" అనే పేరు పెట్టబడింది కాని, ఇంతవరకు మాత్రం ఈ ప్రభుత్వం చేసిన కృషి చాలవరకు వీరికి మెరుగు కలిగించింది కాని ఇంకా చాలామంది పల్లెటూళ్లలో ఉన్న ప్రజలు ఇంకా మానవత్వం లేకుండా మారు మూలలలో సంచరిస్తున్నారు ఎందుకంటె విద్యావిహీనత దారిద్ర్యం వీళ్లకు చాలా ప్రాముఖ్యతగా ఉన్నది ఈ దారిద్ర్యం తొలగించాలంటె ప్రభుత్వము ఎక్కడ ఉండిన బంజరుభూములను హరిజనులకు ఇవ్వాలి అని మొట్టమొదట నిర్ణయం జరిగింది వాళ్లకు బంజరు భూములు అందజేసినా, అటువంటి చాలాభూములను పెద్దలైన హరిజనులుకాని రైతులు వాళ్లందరు వీరిని ప్రక్కకు తొలగించి వీరిభూములను వాళ్లు ఆక్రమించుకొన్నారు వారు ఎవరితో చెప్పుకోవాలి? వారు చాలా కష్టాలలో ఉన్నారు విద్యావిషయాలలో సాధారణంగా ho tels ఏర్పాటు అయినాయి ఈ ho tels లో 20 రూపాయలవరకు subsidy ఇస్తారు అనుకొంటె మరి ఈ hostels ఆ 20 రూపాయలతో ఎట్ల నడిపించవలెనో, వాళ్లు తినేది ఏమిటో ఏమో అర్థం కాకుండా ఉన్నది విద్యార్థులు చాలా కష్టాలలో, చాలా ఇబ్బందులలో ఉన్నట్లు అక్కడక్కడ తెలుస్తున్నాయి వార్తలు కాబట్టి అక్కడక్కడ ప్రభుత్వం హాస్టల్సు కూడా చేయాలనుకున్నారు, చేశారు.కూడ అదేపద్ధతిగా విద్యార్థులకు కడుపు నిండాతిండి దొరికేలా ఏర్పాటుచేస్తారని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను హరిజన్సుకి యిళ్ల స్థలాలగురించి ప్రభుత్వం మొదటినుంచి సహాయం చేస్తోంది ఇళ్ల స్థలాలుయిచ్చినవారికి యీమధ్య రు 100లు గుడిసెవేసుకొనుటకు యిచ్చుటకు నిర్ణయించినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదములు హరిజనులకు అక్కడక్కడగాంచి నీటిబావులకు పూర్వం సోషల్ వెల్ ఫేర్‌వారు రు 750 లు యిచ్చేవారు, కొద్దిచోట్లమాత్రమే బావులు పడేవి, మిగతాచోట్ల మట్టి రాయి, తేలింది నీరు లేదు. అటువంటి బావులన్నీ బాగుచేసి మంచినీరు దొరికే దానికి సౌకర్యం కలుగజేయాలని మనవిచేస్తున్నాను హరిజనులకు భూములు యిచ్చారుగాని యింకా చాలమందికి పట్టాలు యివ్వలేదు నా నియోజకవర్గంలో

వారికి షాద్‌నగర్ తాలూకాలో యింతకు పూర్వం 1952లో హైదరాబాదు ప్రభుత్వం బూర్గుల రామకృష్ణారావుగారి పరిపాలనలో చాలమంది హరిజనులకు భూములు యిచ్చారు వారికి పట్టాలు యిచ్చారు—కాని తరువాత అవి గవర్నమెంటు గుంజుకొని యితరులకు యిచ్చారు ఇటువంటి అన్యాయాలు జరగకుండా వెనుకబడ్డ జాతులకు, హరిజనులకు మేలు కలుగజేస్తారని ప్రభుత్వాన్ని మరిమరీ ప్రార్థిస్తూ యింతటితో సెలవుతీసుకొంటున్నాను

(శ్రీ) యస్ జగన్నాథం —అధ్యక్షా, సీతాదేవిని రావణాసురుడు ఎత్తుకుపోతుంటే ఆమెను రాములవారు వెతుక్కుంటూ వచ్చినప్పుడు ఆనవాలు ఏదైనా ఉంటే మంచిదని తన శరీరం మీద ఉన్నటువంటి ఆభరణాలు తీసి మూట కట్టి క్రింద పడవేసినదట. రాములవారు ఆమెను వెతుక్కుంటు వచ్చినప్పుడు ఆమూటను చూచి దానిని తీసి లక్ష్మణునకు యిచ్చి, అనగలు సీతాదేవివి అవునా కాదా అని అడిగితే లక్ష్మణుడు చెప్పినాడు

శ్లో॥ నాహం జానమా కేయూరే, నాహంజాన మాకుండలే
రూపు రేఖోద్విజానామి, నిత్యం పాదాభివందనాత్ ॥

అంటే అర్థం అవి ఆమెభుజకీర్తులు అవునో కాదో తెలియదు, కర్ణాభరణాలు అవునో కాదో తెలియదు ఎప్పుడూ ఆమె పాదాలమీదనే దృష్టి ఉంచినాను గాని ఆమె ముఖము చూడలేదు. అవి అందెలు, కడియాలు అయితే చెప్పగలను గాని లేకపోతే చెప్పలేను అన్నాడుట అదే విధంగా మన గవర్నమెంటులో చూస్తూంటే ప్రతి పక్షసభ్యులుగాని, కాంగ్రెసు సభ్యులుగాని, రాష్ట్రంలో పరిస్థితులు ఎంతగా చెప్పినప్పటికీ వాటిని పరిష్కరించకుండ. డబ్బు మాత్రం కావా అంటున్నారు మంత్రులు పర్యటన చేస్తున్నప్పుడు ప్రజలు ఏమి చెప్పినప్పటికీ దేశంలో త్రాగడానికి మంచి నీరు ఉన్నదాలేదా తినడానికి తిండి ఉన్నదా లేదా, బ్లాకుమార్కెటింగ్ జరుగుతోందా లేదా, ప్రజలు ఏ విధంగా ఉన్నారు, అన్న విషయం ప్రభుత్వం దృష్టిలో లేకుండా ఉన్నది బ్రహ్మానంద రెడ్డిగారు చెప్పారు యీనాడు ప్రభుత్వంలో ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితిలో మంత్రులు ఉన్నారు వారిని బ్రహ్మానందరెడ్డిగారనడం కంటె కాసుల వారు అనడం బాగుంటుంది. వారికి దేశంలో కాసుల మీద తప్ప మరొకదాని మీద దృష్టి లేదని మనవిచేస్తున్నాను ఎంతసేపటికీ 'కాసులు' కావాలి వారికి దేశంలో పరిస్థితులగురించి ఎన్ని విమర్శలు చేసినా, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసినా Law and order maintain చేయలేక పోయినా, వారు అడిగినప్పుడు మాత్రం పైసలు యిచ్చి రక్షించండని బ్రహ్మానంద రెడ్డిగారు చెప్పడం జరుగుతోంది ఉన్న పరిస్థితి తెలుసుకోవాలని ఎన్ని ప్రశ్నలు అడిగినా ఎన్ని call attentions అడిగినా ఏమి అడిగినా, ప్రభుత్వం evasive replies యిస్తున్నారు సరైన సమాధానాలు లేవు వారు అబద్ధం ఆడరు, నిజం చెప్పరు ఈ రీతిగా మంత్రుల సమాధానాలు ఉంటున్నవి. వారి క్రింద పని చేసే సిబ్బందిని కాపాడుకొంటూరావాలి, ఎల్లప్పుడూ తమ వెనక తిరుగుతూ తాముచెప్పిన దానికి చేతులెత్తే కాంగ్రెసు సభ్యులను సంతృప్తి పరచుకుంటూరావాలి, ప్రభుత్వ సిబ్బందిచేసే పాపాలు

కాపాడుకొంటూరావాలి అటువంటి ధోరణిలో పడిపోతున్నారు మంత్రివర్గ సభ్యులు దేశంలో పరిస్థితులు పట్టించుకొనుటలేదు ... కో ఆపోజిషన్ సభ్యులు చెప్పినవేకాదు, తమ వెనక ఉండి, చేతులెత్తుటంతే ఎత్తే కాంగ్రెసు సభ్యుల తాలూకు విలువ ఎంతవరకు కాపాడుతున్నారు? కాంగ్రెసు సభ్యుడు నివేదించిన కంప్లెయింటు తప్పు అని అన్నారే మీకాంగ్రెసుసభ్యులు చెప్పినదానికే ప్రభుత్వం ఎంత విలువ యిస్తున్నారని అడుగుతున్నాను పన్నుల భారంతో ప్రజలు ఎట్లాఉన్నారో, ఎట్లాబ్రతుకుతున్నారో అక్కరలేదు ప్రభుత్వధోరణి చూస్తే prostitute కంటె అన్యాయంగా ప్రభుత్వం ప్రవర్తిస్తోంది Prostitute ఉన్నదంతే దగ్గరకు వచ్చేవిటుని తాలూకు ఆస్తిపోయినా, భార్యాబిడ్డలు పోయినా వారు నూతిలో దూకినా prostitute కు అక్కరలేదు ప్రభుత్వం అంత కంటె అధ్వాన్నంగా ఉన్నది దేశంలో పన్నులభారం ఎక్కువైపోతున్నదని ఆపోజిషన్ సభ్యులు చెప్పడమే కాదు, మీ కాంగ్రెసు సభ్యులు కూడ ఆసెంబ్లీలో చెబుతున్నారు పార్టీ సమావేశాలలో చెబుతున్నారు నియోజక వర్గాలలోకి పోయినప్పుడు ప్రజలవద్ద ఏమి చెప్పుకోవాలని అడుగుతున్నారు Land revenue court రద్దు చేసింది మళ్లీ పన్ను వేస్తూ land revenue నెత్తిన తెచ్చి రుద్దితే ఎట్లా? పన్నులు కావాలంటూ యీ విధంగా prostitute కంటె అధ్వాన్నంగా వ్యవహరిస్తున్నాను

బ్రహ్మానందరెడ్డిగారు Law and order maintain చేస్తున్నామని చెప్పారు ఆందోళనలు చేసేటప్పుడు violence use చేయకుండ democratic పద్ధతిలో జరపండి, strikes చేయండి, కాని violence వద్దని చెబుతున్నారు కాని violence చూపిస్తేగాని ప్రభుత్వం దారిలోకిరాదనే పద్ధతికిదారిచూపించారు విద్యార్థులసంగతి చూడండి విద్యార్థులకు స్కూలుఫీజుపెంచారు దానికి మీరుకట్టుదిట్టంగానిలబడ్డారా విద్యార్థులు ఆందోళన చేశారు వారు వైలెన్స్ చూపించేసరికి మీరు క్రిందికి దిగి వచ్చారు దెబ్బకు దయ్యం జడుస్తుందనే పద్ధతిలో—మీరు వైలెన్స్ చూపిస్తేనే గాని సక్రమంగా దారిలోకి రాని పరిస్థితిలో ఉన్నారు లాండ్ రెవిన్యూ ఎడిషనల్ అసెస్‌మెంట్‌పై హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే మీరు దొడ్డిదారిన ఒక చట్టం తీసుకువచ్చారు మీకు అధికారం ఉన్నదిగనుక. ఒక చట్టాన్ని మార్పులతో తీసుకురాగలిగారు ఇపుడు రైతులు ఏమి చేయాలి? వారు హైకోర్టుకు పోతే రిట్ డిస్‌మిస్ చేసిఉన్నారు ఇపుడు వారు చేయవలసిన పని ఏమిటి? స్టూడెంట్స్ లాగా రైతులుకూడ రేపు ముందుకువచ్చి వైలెన్స్‌కు దిగుతామంటే ప్రభుత్వం చేయివలసిన పరిస్థితి ఏమిటి? వైలెన్స్ చూపించి శిస్తులు కట్టకూడదని రైతులను ప్రచారం చేయమంటారా? శిస్తులు మీరు హెచ్చు చేయకూడదు హెచ్చు చేయటానికి వీలులేదు హైకోర్టు ఒక అబ్‌సర్వేషన్ ఇచ్చింది అసలు ప్రభుత్వానికి శిస్తు వసూలు చేయటానికి హక్కు లేదని అబ్‌జర్వేషన్ ఇచ్చింది అటువంటి హక్కులేదన్నప్పుడు—మీరు సరైనమార్గంలోవచ్చి సరైన చట్టం పాస్ చేస్తే వచ్చే నష్టం ఏమి ఉంది? ఈ దొడ్డిదారిన ఎందుకు ప్రవేశించాలి? మా పరిపాలన

సక్రమంగా జరుగుతున్నదని, ధర్మం నాలుగుపాదాలా నడుస్తున్నదని, సర్వీసెస్‌లో ఎటువంటి అన్యాయం జరగటంలేదని క్రిందటి బడ్జెట్ సెషన్‌లో ముఖ్య మంత్రిగారు చెప్పారు క్రిందటి బడ్జెట్ సెషన్‌లో సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసులో ఒక లేడీకి అవుట్ ఆఫ్ ది వే-ప్రమోషన్ ఇవ్వటం జరిగిందని అసెంబ్లీలో గోలచేస్తే ఒక లేడీకి ప్రమోషన్ ఇచ్చినంతమాత్రమున ఎందుకు మీరింత గందరగోళం చేస్తున్నారని వారు అన్నారు ఇపుడు పంచాయితీరాజ్ మంత్రిగారిదృష్టికి ఒక విషయం తీసుకువచ్చారు ఇక్కడకూడ లేడీకి ప్రమోషన్ఇస్తే-సెకండ్ లేడీ ప్రమోషన్ ఇచ్చారేమోనని సంతోషపడవచ్చును కాని అక్కడ ప్రమోషన్ ఇచ్చింది లేడికి కాదు వారి పేరు నేను చెప్పను ఒక వ్యక్తికి ఇవ్వవలసిన రీతిన ప్రమోషన్ ఇచ్చారా అని అడుగుతున్నాను జి ఒ. రొటీన్ నెం 682 డేటెడ్ 1—10—63 లో ఒక బి డి ఒ గారికి స్పెషల్ బి డి ఒ గా ప్రమోషన్ ఇచ్చారు అసలు ఒక సంవత్సరం బి డి ఒ గా పనిచేసిన తర్వాతనే బి డి ఒ గా ప్రమోషన్ కావాలి కాని ఆయనకు ఆ కనీస సర్వీసు లేదు ఆయనను స్పెషల్ బి డి ఒ గా ప్రమోట్ చేశారు 1—10—63 ననే మరొక జి ఒ పాస్ అయినది 683 డేటెడ్ 1—10—63 ఒకరిని సెక్రటరీ, జిల్లాపరిషత్‌గా ప్రమోట్ చేశారు ఇది ధర్మమా ? ఇది ధర్మం నాలుగుపాదాల నడిచినట్లేనా ? లేకపోతే— ఇది సెకండ్ లేడీకి ప్రమోషన్ ఇచ్చినట్లు అవుతుందా ? 1964 లో సమితులకు ఎలక్షన్స్ జరిగాయి అపుడు డీలిమిటేషన్ జరిగింది ఆనాడు చెన్నారెడ్డి గారు మంత్రిగా ఉన్నారు ఈ డీలిమిటేషన్స్‌లో చాలా అన్యాయాలు జరిగినాయని, ఒకచోట 100 పంచాయితీలు, ఒకచోట 40 పంచాయితీలు ఉన్నాయని, అవి సక్రమంగా విచారించి మార్పుచేసి సరైన యూనిఫార్మిటీ ఉండేటట్లు చేయాలని ఆనాడు మంత్రిగారిని కోరాము మా కోరిక ఆయన చూడలేదు జరిగిందేదో జరిగిపోయింది ఇపుడు పంచాయితీరాజ్ మంత్రిగారు మొన్న ఒక జి ఒ పాస్ చేశారు మందసా పంచాయితీ సమితి, ఇచ్ఛాపురం పంచాయితీ సమితి, రెండూ కూడా డీలిమిట్ చేస్తూ, ఒక జి ఒ పాస్ చేశారు 7—11—67 న జి ఒ పాస్ చేశారు అక్కడ 64 లో ఎన్నికలు జరిగాయి 67 నవంబరు డీమిలిటేషన్ ఆర్డర్ పాస్ చేశారు ఎందుకు పాస్ చేశారో వారికే తెలియాలి నేను కూడ ఒక అప్లికేషన్ ఇచ్చి ఉన్నాను నరసన్నపేట పంచాయితీ సమితిలో 47 సమితీలు ఉన్నవి కోటవమాలి పంచాయితీసమితిలో 100 పంచాయితీలు ఉన్నవి అక్కడ కూడ యూనిఫార్మిటీ ఉండాలని, వాటిని డీలిమిట్ చేయమని అన్నాము పాతపట్నం సమితిలో 105 పంచాయితీలు ఉన్నవి ప్రక్కన ఉన్న పొత్తూరు సమితిలో 72 పంచాయితీలు ఉన్నవి ఇవి కూడ యూనిఫారం చేయమన్నాము పాతపట్నంకు మైలు దూరంలో ఉన్న పంచాయితీలను ముప్ఫయి మైళ్ళ దూరంలో ఉన్న పొత్తూరు పంచాయితీసమితిలో చేర్చి ఉన్నారు, ఇది చాలా అన్యాయంగా ఉంది మధ్య పెద్ద రివర్ దాటాలి దీనిని సక్రమంగా చేయండి అంటే నాకు with reference to your letter cited, I am to inform you that after careful examination of the matter, the Government have considered it not necessary to disturb the present set up of

blocks అని జవాబు ఇచ్చారు నాకు ఎం ఎల్ ఎ గా యీ గౌరవం ఇచ్చి ఉన్నారు మందాసా పంచాయితీసమితి, ఇచ్ఛాపురం పంచాయితీసమితులలో ఇది ఏవిధంగా ఏ పరిస్థితులలో చేశారని అడుగుతున్నాను మందాసా బ్లాక్‌లో డిలిమిట్ చేస్తూ జి ఒ పంపించారు ఆఖరు పేరా చదివి వినిపిస్తాను స్టాండింగ్ కమిటీల గురించి వారు ఇచ్చిన తీర్పు మంత్రిగారికి కామన్ సెన్స్ ఉంటే చాలునని ముఖ్య మంత్రిగారు అన్నారు ఏ కామన్ సెన్స్ ఉండి యీ ఆర్డర్ పాస్ చేశారో తెలియదు In exercise of the powers conferred by sub-section the various standing committees of the panchayat samithies, the Presidents, Vice Presidents, the elected and nominated members of the panchayat samithies and also the members of all the standing committees thereof who are not immediately before the delimitation of the said block and who are otherwise qualified to hold such officers in the reconsitued panchayat samithies or standing committees, as the case my be, shall continue to hold such offices అని ఇచ్చారు ఒక పంచాయితీ సమితిలో ఒక స్టాండింగ్ కమిటీ మెంబర్—వారు ఇక్కడ డిలిమిటేషన్ తర్వాత అందులోకి పోతే యీ పంచాయితీ సమితిలో స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా స్టేటస్ ఎట్లా మెయిన్‌టెయిన్ చేస్తారని అడుగుతున్నాను ఇది కామన్‌సెన్స్‌తో పాస్ చేసిన ఆర్డరేనా అని అడుగుతున్నాను ఎట్టి పరిస్థితిలో ఈ ఆర్డర్ పాస్ చేశారు? ఐ ఎ ఎస్ ఆఫీసర్ రిటైర్ అయిన తర్వాత—మంచి అనుభవం ఉన్నదని-వారిని స్పెషల్ సెక్రటరీగా వేశారు మంత్రిగారు కామన్ సెన్సుతో పాస్ చేసిన ఆర్డర్‌కు-దీనిపైన వారు ఏమి సమాధానం చెబుతారు? దీనిపైన హైకోర్టుకు రిట్‌కు పోతే వెంటనే యీ పేరా చూసి స్టే ఇచ్చారు. ఇదేనా ప్రభుత్వం తాలూకు పరిపాలన అని అడుగుతున్నాను

శ్రీ బి వి చంద్రశేఖరరెడ్డి (పీలేరు) —మంత్రివర్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను బలపరుస్తూ పంచాయితీసమితులు జిల్లా పరిషత్‌ల గురించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను ఈనాడు రాష్ట్ర పరిపాలనలో పంచాయితీలు, పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు కీలకస్థానం వహించిన విషయం మనకందరకు తెలిసిన విషయమే 59 నవంబరు ఒకటిన-యీ అధికార వికేంద్రీకరణ ప్రారంభించినప్పటినుండి యీ సంస్థలలో పనిచేసేవారు ప్రభుత్వం వివిధ రంగాల్లో చేస్తున్న కృషిని గ్రామీణ ప్రాంతాలలో అక్కడ ఉన్నవారికి ఎరుకపరచి, వారియొక్క సహాయంతీసుకొని గ్రామాలు అభివృద్ధి చేయటం జరుగుతూ వచ్చింది గత రెండు మూడు సంవత్సరాలుగా యీ సంస్థల మీద-కానిదానికి, ఉన్నదానికి-చేసినదానికి, చేయనిదానికి-విమర్శించటం ఏమి న్యాయమని అడుగుతున్నాను ఒక ఎవాల్యుయేషన్ కమిటీని వేసి, యీ ఆరేడు సంవత్సరాలలో యీ సంస్థల ద్వారా ఏ ఏ గ్రామాలు ఎంత అభివృద్ధి అయినవి అని లెక్క వేయించగలిగితే అవి సాధించిన అభివృద్ధి అర్థం అవుతుందని నేను మనవి చేస్తున్నాను చేసినటువంటి మంచి పని ప్రశంసించేవారు లేరు ఏదైనా అక్కడక్కడ చెదురుమదురుగా కొంత పొరపాటు జరిగితే ఆ పొరపాటును పెద్దగా విమర్శించి యీ సంస్థలు ఏవో పాడుచేస్తున్నాయని విమర్శ తీసుకు వస్తున్నారు

They hane fallen on evil days Some interested people want to bury these institutions unsung, unweapt and unhonourud ఆ పరిస్థితిలో ఉన్నవని చెప్పడం చాలా శోచనీయమైన పరిస్థితి అని మనవి జేస్తున్నాను అక్కడ ఉన్న శాసనసభ్యులు కూడ పంచాయితీసమితి అధ్యక్షులుగా, జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఉండవచ్చును, ఇప్పుడు ఉన్న డిస్‌క్వాలిఫికేషన్ ఇక వారికి ఉండదు–అని చట్టం సవరించినట్లయితే, నూటికి తొంభై పాళ్లు ఇపుడు ఉన్న విమర్శ తగ్గిపోతుందని నేను మనవిచేస్తున్నాను This is a welcome feature ఈ రకంగా కొంత ప్రభుత్వం ఆలోచన చేయాలని నేను మంత్రిగారికి మనవి జేస్తున్నాను

శ్రీ కె గోవిందరావు —శాసనసభ్యులు కూడ పంచాయితీ సమితి ప్రెసిడెంట్స్ అయితే ఉన్న నిజం ఇక్కడ కూడ రాకుండా పోతుంది

శ్రీ జి వి చంద్రశేఖరరెడ్డి —గోవిందరావుగారు సమితులను విమర్శిస్తూనే ఉంటారు వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది చెబుతాను కూడ ఈనాడు పంచాయితీ సమితులలో జిల్లాపరిషత్‌లలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి ఇవన్నీ సవరించాలి ఇవి సవరించిన నాడే ఈ కార్యక్రమం సరిగా జరపడానికి వీలుఅవుతుందని ఎన్నోసార్లు ప్రభుత్వదృష్టికి తీసుకురావడం జరిగింది అయినా యివన్నీ సవరించలేనటువంటి పరిస్థితిలో ఉన్నందువలన అక్కడ కార్యక్రమం సరిగా జరగడంలేదు ఉదాహరణకు వ్యవసాయం తీసుకోండి పంచాయితీ సమితులు ఈ కార్యక్రమాలన్నీ అమలుపరచాలని ఆదేశించినప్పుడు వారికి కావలసిన వసతులన్నీ మనం ఈనాడు కలుగజేసినామా అనేవిషయం మనం తీవ్రంగా ఆలోచన చేయాలని మనవి జేస్తున్నాను సకాలంలో మనం వారికి seed యిచ్చినామా? సకాలంలో pesticides యిచ్చినామా, అక్కడ ఉండే sprayers గాని dusters గాని repairs చేయుడానికి తగిన అవకాశాలు కల్పించినామా అనే విషయంచూస్తే ఇది పంచాయితీ సమితులయొక్క తప్పు కాదు, జిల్లాపరిషత్‌ల యొక్క తప్పు రాష్ట్రంలో ఉన్న అధికారుల యొక్క తప్పుఅని విదితం అవుతుందని మనవి జేస్తున్నాను Sprayers కు కావలసిన spare parts పంచాయితీ సమితులలో తెప్పించుకోవాలి అనుకుంటే ఈ నాటివరకు అక్కడ అవకాశంలేదు ప్రతి జిల్లాలోకూడ ఆ జిల్లా అధికారికి వెయ్యి రూపాయలు, రెండు వేలరూపాయలు spare parts యిస్తున్నారు ఆ spare parts తో పంచాయితీ సమితులకు సంబంధించిన sprayers గాని పంచాయితీలకు సంబంధించిన sprayers గాని Cooperative societies కు సంబంధించిన sprayers గాని repair చేయడానికి అవకాశంలేదని ఈనాడు యింకా ఆ ఉత్తర్వు ఉన్నది ఆ ఉత్తరువు అర్థం ఏమిటి అని నేను అడుగుతున్నాను వాళ్లు ఏరకంగా యివన్నీ repair చేసుకోవాలి? వ్యవసాయం సరిగా అభివృద్ధి చేయలేదు అని నిందమాత్రం పంచాయితీసమితుల మీద వేయడం ధర్మం కాదని నేను మనవి చేస్తున్నాను ఇదే రకంగా ప్రతి రంగంలో కూడ యిబ్బందులను face చేస్తున్నాయి ఇవన్నీ తొలగించిన తరువాత

వారిని సక్రమంగా పనిచేయాలని చెప్పినప్పుడుపని జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా అధికారులకు, పంచాయితి సమితిలో గ్రామస్థాయి కార్యకర్తలు ఇక్కడ ఉండే విస్తరణ అధికారులు వీరందరు సమితి స్థాయిలో Block Development officer క్రింద పంచాయితి సమితి అధ్యక్షుని అధికారం క్రింద ఉండాలని చెప్పినందువలన ఈర్ష్యకూడ ఉంటుందని నేను మనవిచేస్తున్నాను నిర్దుష్టమైన ఉత్తరువులు జిల్లా అధికారులకు యివ్వటం జరిగింది కనీసం ప్రతి మూడు మాసాలకు పంచాయతి సమితికి వెళ్ళి అక్కడ కార్యక్రమం ఏ రకంగా జరుగుతూ ఉన్నదని spot inspection చేయాలని ఉత్తరువులు యిచ్చి ఉన్నారు నేను ఒకటే ప్రశ్న సూటిగా అడుగుతున్నాను ఈనాడు ఏ జిల్లా అధికా పంచాయితీసమితికి వెళ్ళి అక్కడ తనకు సంబంధించిన కార్యక్రమాన్ని సమీక్షించి కార్యక్రమం జరిగిందా లేదా అని తన క్రింద ఉండే Extention officer ను దండించడం జరిగిందా అని సూటిగా ప్రశ్నిస్తున్నాను ఆ రకంగా జరిగినప్పుడు ఎందుకు కార్యక్రమం జరగదు? ఈ సందర్భంలో యింకొక విషయం కూడ మనవి చేయాలి ఈ నాడు పంచాయితి సమితులకు, జిల్లా పరిషత్ లకు, పంచాయితీలు పునాది ఈ పంచాయితీలను పటిష్టం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది పంచాయితికి కావలసిన Executive officer ను యివ్వాలి అక్కడ పన్నులు సరిగా వసూలుచేసేవిధానం అమలు జరపాలి పంచాయితీ అధ్యక్షులకు cheque drawing power తీసి Excutive officers కు యిస్తే కార్యక్రమం సరిగా జరుగుతుంది అనే సూచన గత 7,8 సంవత్సరాలుగా చేస్తూనే ఉన్నాము ఇంతవరక కూడ దాని నిర్ణాయం తీసుకొని అమలుపరచలేదు ఇది అమలు పరచనందువలన, Panchayats have become the weakest links in the Panchayat Raj institutions పంచాయితీని strengthen చేసిదానిని మనం పటిష్టంగా ఉంచిననాడే పంచాయితీసమితులలో జిల్లాపరిషత్ లలో కార్యక్రమాలు సరిగా జరగడానికి వీలుకలుగుతుందని మనవి చేస్తున్నాను ఈనాడు ఉపాధ్యాయుల గురించి తీవ్రంగా విమర్శజరుగుతూ ఉన్నది ఎక్కడ transfers జరగడంలేదు? ప్రతిశాఖలో కూడ transfers జరుగుతూ ఉన్నాయి ఎక్కడ transfers జరిగినా విమర్శ చేస్తూనే ఉన్నారు ఎవరికి అనుకూలంగా ఉంటే వారు మంచిపనిచేశారు అని చెప్పడం, కొందరికి అననుకూలంగా ఉంటే యిది సరిగా చేయలేదు అని విమర్శించడం జరుగుతున్నది నేను ఒక్కటే మనవిచేస్తున్నాను ఏ సమితిలో ఉండేటటువంటి ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులుగాని, కార్యకర్తలుగాని, ఆ సమితిలో పనిచేయడానికి వీలులేదు ప్రక్కనఉండే సమితులలో పని చేయాలనే ఉత్తరువును అమలుపరచినట్లయితే ఈ transfers ఉండవు, యిక్కడ యీ విమర్శ రాదు అని మనవిచేస్తున్నాను Transfers విషయములో ఈ విమర్శ రావడానికి ఒక ముఖ్యమైన కారణం ఉన్నది ఏ గ్రామంనుంచి వచ్చిన ఉపాధ్యాయులను ఆ పంచాయతీలో వేసిన తరువాత దానిలో ఏదైన ఒక hamlet ఉంటే ఆ hamlet కే transfer కావాలి అని representation

రావడం, ఒకే ఊరునుంచి ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నప్పుడు ఒక ఉపాధ్యాయుడినే అక్కడ వేయడానికి అవకాశం ఉండి ఇతర ఉపాధ్యాయులను అక్కడ వేయడానికి అవకాశం ఉండదు. కాబట్టి అక్కడనుంచి విమర్శలన్నీ రావడం జరుగుతూ ఉన్నది. ఈ నాడు విద్యాస్థాయి పాఠశాలలు జరుగుతీరు 69 వ సంవత్సరానికి ముందు, తరువాత లెక్క వేసుకుంటే ఈ నాడు పాఠశాలలు ఎట్లా జరుగుతున్నాయి అని అర్థం అవుతుంది. ఇదేరకంగా మిగతా extension officers కు కూడ కావలసినంతపని ఈనాడు పంచాయతీ సమితులలో ఉన్నది. నిర్దిష్టంగా జిల్లా అధికారులకు ఏశాఖకు సంబంధించినవారు ఆశాఖ కార్యక్రమాలను సమితికివెళ్ళి అమలుజరుపవలసిందిగా ఉత్తరువులు చేసినపుడు మాత్రమే ఈ కార్యక్రమాలు సక్రమంగా జరగడానికి వీలున్నది. ఇంకొక విషయం మీదృష్టికి తీసుకురావాలి. కార్యక్రమాలు ఎక్కువగా పంచాయతీ సమితుల మీద, జిల్లా పరిషత్ మీద బాధ్యతఉంచి డబ్బు మనం యివ్వలేకుండాపోతే ఏ కార్యక్రమం జరగడానికి వీలు అవుతుందని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తీసుకోండి రాష్ట్రంలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మూడవ భాగం పోయిన సంవత్సరం మార్చినుంచి ఈ సంవత్సరం మార్చిలోపల 31 వేలు, 38 వేలు యివ్వవలసిన grants యింతవరకు పంచాయతీ సమితులకు release చేయలేదు. డాక్టర్లకు వారిదగ్గరఉండే general funds నుంచో ఏదో ఒకరకంగా గత 6, 7 మాసాలనుంచి డబ్బు యివ్వడం జరుగుతూ ఉన్నది. 5, 6 మాసాలుగా వారికి జీతాలు రానటువంటి పరిస్థితి ఉన్నది. ఇదికూడ పంచాయతీ సమితుల మీద నిందవేయడం సమంజసమా అని ప్రశ్నిస్తున్నాను. ఏ రకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నడవాలి? చిన్న నీటిచివరుల విషయం అదేరకంగా ఉన్నది. కొన్ని చెరువులు repair చేయలేదు. క్రొత్తచెరువులు నిర్మించడంలేదు అని విమర్శ ఉన్నది. డబ్బులేకుండాపోతే ఏ కార్యక్రమం జరగడానికి వీలు అవుతుందని మనవిచేస్తున్నాను. రోడ్ల విషయంలో roads up grade చేసేదానికి 10% contribution ఇవ్వాలి అనే ఉత్తరువులు అమలు చేసిఉన్నారు. ఈ నాడు జిల్లా పరిషత్‌లలో పంచాయతీ సమితులలో బస్సులు పోయేరోడ్లు కొన్ని వందలమైళ్ళు ఉన్నాయి. మనం tax వసూలుచేస్తున్నాము. ఈ రోడ్లు అన్ని highways తీసుకోవడం సమంజసమైన విషయం. లేదా పంచాయతీ సమితులు జిల్లా పరిషత్‌లు అభివృద్ధి చేయడానికి ఎక్కువగా grant అయినా కేటాయించాలని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. నీటివసరుల విషయంలో శాశ్వతంగా కరువుతో బాధపడే ప్రాంతాలు ఉన్న విషయం గౌరవ సభ్యులు చాలా మంది తెలియజేసినారు. వీటికి ప్రత్యేకంగా investigation devisions పెట్టడం జరుగుతూ ఉన్నది. వెనుకబడిన ప్రాంతాలలో master plans తయారు చేయాలని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. Under ground water survey చేస్తే మనదగ్గర యిప్పుడు డబ్బులేకపోయినా కొన్ని సంవత్సరాలకు మనకు డబ్బు వచ్చినప్పుడైనా వెంటనే ఈ కార్యక్రమం తీసుకొంటే శాశ్వతంగా కరువుతో బాధపడే ప్రాంతాలకు సుస్తి కలుగుతుందని ప్రత్యేకంగా మంత్రిగారికి మనవి చేస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

شری صلاح الدین اویسی (چارمینار) مسٹر اسپیکر سر۔ آج جو مطالبات پیش ہوئے ہیں ان کے تعلق سے اور میونسپل کارپوریشن کے تعلق سے کہونگا کہ قانون بلدیہ اتنا پرانا ہوچکا ہے کہ اس میں کئی قسم کے امنڈمنٹس کی ضرورت ہے۔ باوجود یہ کہ منسٹر صاحب کو توجہ دلائی گئی لیکن آج تک اس قانون میں کوئی ترمیم نہیں کی گئی۔ خلاف قانون جو واقعات ہو رہے ہیں اس تعلق سے انتظام کو دور کرنے کی کوشش نہیں کی گئی۔ جیسے میونسپل کانسٹی ٹیونسیز ہیں ۵ ہزار سے ے ہزار ووٹرس کی قانون کے لحاظ سے کانسٹی ٹیونسیز ہونی چاہئیں۔ سکندرآباد میں بارہ سو ووٹرس پر ایک کانسٹی ٹیونسی ہے۔ سکندرآباد کی آبادی کم ہونے کے باوجود بلدی حلقے زیادہ ہیں۔ اب سننے میں آرہا ہے کہ ایک سال کی میعاد کارپوریشن کی بڑھائی جا رہی ہے۔ چار برس کے لئے عوام نے ان کو منتخب کیا تھا۔ اب کانگریس یہ سمجھتی ہے کہ اس الکشن میں وہ ہار جائے گی اس لئے ایک سال بڑھایا جا رہا ہے تاکہ اپنی بگڑی کو بنا سکیں۔ اپنے آپ کو مستحکم کرنے کے لئے یہ سب کچھ کیا جا رہا ہے۔ مجھے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ آندھرا پردیش کے منسٹرس اندھیرا منسٹرس ہیں۔ منسٹر صاحب سے کوئی ملنا چاہے ہیں تو ان کے یہاں جانے کے بعد ایک ایک گھنٹہ انتظار کرنا پڑتا ہے۔ وہ اندر جانے کے بعد ایک گھنٹہ آرام لیتے ہیں اور ایک گھنٹے تک ایک ایم۔ ایل اے۔ آپ کے انتظار میں بیٹھا ہوا ہے آپ سو رہے ہیں۔ آخر میں نہیں سمجھتا کہ یہ رات کا دربار کیا دربار ہے۔ کیا دن میں کام کیا جاتا ہے۔ عوام کی مشکلات لیکر ایم۔ ایل۔ اے آتے ہیں ان کے ساتھ یہ حالات پیش آ رہے ہیں۔

کارپوریشن کی جتنی رقومات ہوتی ہیں ان کا خرچ کانگریس کے حلقوں میں کیا جاتا ہے۔ پرانے شہر کے لئے ۱ لاکھ روپیہ کا گرانٹ دیا جاتا ہے۔ پرانے شہر کو اچھا کرنے کے لئے یہ رقم رکھی گئی ہے۔ وہ رقومات پورے کانگریس کے حلقوں پر صرف ہوتی ہیں۔ حالانکہ ان ڈیولپمنٹ علاقے کو اچھا کرنے کے لئے یہ رقم رکھی گئی ہے۔

پانچ ہزار، دس ہزار روپیہ جو لوگ ٹیکس باقی ہیں ان سے وصول نہیں کیا جاتا۔ اگر کوئی غریب آدمی سو دو سو روپیہ باقی ہے اور وہ بھی کارپوریشن کی لا پرواہی سے باقی ہے تو سختی سے وصول کیا جاتا ہے۔ بارہ گونہ سے بیس گونہ ٹیکس بڑھایا گیا ہے۔ ٹیکس پر دوبارہ غور کرنے کے لئے درخواست دی جائے تو دو برس کے بعد تصفیہ ہوتا ہے کہ ہاں اس میں کچھ کمی کی جائے گی۔ کچھ پرسنٹ کم کرکے بقایا وصول کیا جاتا ہے۔ دو برس تک آپ نے درخواست دینے کے بعد تصفیہ نہیں کیا۔ آج آپ کہتے ہیں کہ فوری ٹیکس ادا کیا جائے۔ غریبوں کا سامان اٹھا کر لے جاتے ہیں۔ جو لوگ دس بارہ ہزار روپیہ باقی ہیں ان سے

وصول کرنے کی طرف توجہ نہیں کی جاتی ۔ چھوٹے لوگوں سے ظلم و زیادتی سے وصول کرتے ہیں ۔ اس کے برخلاف بڑے لوگوں کو سہولتیں دی جاتی ہیں

بجلی کی رقم وصول کرتے ہیں لیکن سارے شہر میں اندھیرا رہتا ہے ۔ کارپوریشن پیسہ ادا کرتی ہے برقی کا اس کے باوجود اچھا انتظام نہیں کیا جاتا ہے ۔ کئی محلے اندھیرے میں ہیں وہاں لائٹ نہیں لگائی جاتی ہے ۔ کئی گلیاں اندھیرے میں ہیں کوئی توجہ نہیں دی جاتی ہے ۔ اس قسم کے کئی حرکات ہیں ۔ آپ نہیں چاہتے ہیں تو کیسے انتظام کیا جائیگا ۔ کارپوریشن میں کرپشن بڑھ چکا ہے ۔ یہ بد انتظامی پھیلی ہوئی ہے ۔ یہاں کی میٹنگس میں ایسا عمل ہوتا ہے کہ جیسے سالانہ عرس و جاترا میں آتے ہیں ۔ آئے ۔ شریک ہوئے اور بس قصہ ختم ہو جاتا ہے ۔ اصلاح کی طرف کوئی توجہ نہیں کی جاتی ہے ۔ سال میں ایک مرتبہ مطالبات پیش کردئے جاتے ہیں ۔ جب ان پر معقول تنقید بھی کی جائے تو اس کے تعلق سے بھی منسٹر صاحب جواب نہیں دیتے ۔ ہر سال وہی رنگ رہتا ہے جو گذشتہ سالوں میں رہا ہے ۔ ان باتوں پر خود منسٹر صاحب کو غور کرنا چاہئیے ۔ آخر کب تک آپ کی قانون سے عدم واقفیت کا لوگوں کو خمیازہ بھگتنا پڑیگا ۔ جی ۔ او ۔ بھیجا گیا کہ سکندر آباد کی میونسپل کارپوریشن کو برقرار رکھیں گے ۔ جو کمیٹی بٹھائی گئی اس میں کانگرس کے لوگوں کو بٹھایا گیا ۔ کانگرس کے صدر ایم سب ناراین صاحب کو رکھا گیا ۔ موجودہ کارپوریشن کو کسی قسم کے قانون کے بنانے کا حق نہیں ہے خود کمشنر بنائے گا ۔ قانون میں یہ ہے ، لیکن گورنمنٹ بنانے دی ۔ خود منسٹر صاحب کیا اس سے واقف نہیں ہیں ۔ بعد میں آپ کو پچھتانا پڑیگا ۔ ہائی کورٹ میں رٹ پیش ہو تو آپ کو پچھتانا پڑیگا ۔ کارپوریشن کی حالت ایسی ہے جیسے کہ "لٹ رہی ہے خواجہ کی دیگ" اس طرح کا عالم ہے ۔

اس کے ساتھ ساتھ دوسری چیز (ہمارے منسٹر صاحب شاید زور سے بولوں تو سن لیں گے) سماجی بھلائی ہے جو منسٹر صاحب خود بھی چاہتے ہیں جیسے کہ ہریجنوں کے لئے ۔ مجھے اختلاف نہیں ہے ۔ ایک طبقہ پچھڑا ہوا ہے جس کو صدیوں سے کچلا گیا ہے ، ظالموں کے ہاتھوں جس کو دبایا گیا ہے اس کو اوپر اٹھانا چاہئیے ۔ اس کے لئے میں پورے پورے تعاون کے لئے تیار ہوں لیکن میں کہونگا کہ اس کے ساتھ ساتھ آپ اس آبادی پر بھی غور کریں جو تعداد میں کم ہے ۔ آپ کے ساتھ جو رہتے ہیں ۔ سنا ہے کہ آپ کے محکمے سے مسلمانوں کو برخاست کیا جا رہا ہے ۔ مجھے تو اس کا یقین نہیں ہے لیکن اگر ایسا ہے تو مجھے یقین ہے کہ آپ اس طرف توجہ دیں گے اور انصاف کریں گے ۔ جیسے دوسرے پچھڑے ہوئے طبقے ہیں ان کا بھی لحاظ رکھیں گے خاص طور پر دیگر اقلیتوں کے ساتھ جو سلوک کیا جائے، ان کے لئے بھی ضروری ہے ۔ اسی طرح ہاسٹلس میں اضافہ کیا جائے تاکہ پسماندہ

لوگ زیادہ سے زیادہ استفادہ کرسکیں - حیدرآباد شہر کے سب سے غریب طلباء جو یہاں کے شہری ہیں اس سے استفادہ نہیں کر سکتے ہیں - مجھے امید ہے کہ منسٹر صاحب اس جانب توجہ کریں گے اور کچھ ہاسٹلس قائم کیے جائیں گے - میں شکر گزار ہوں کہ آپ نے مجھے تقریر کا موقع دیا -

(The House then adjourned for lunch till Half Past three of the clock)

The House reassembled after lunch at Half Past three of the clock

[ Mr Deputy Speaker in the Chair ]

శ్రీ కె సోమేశ్వరరావు (నిడుమోలు) —అధ్యక్షా, వ్యవసాయిక రాష్ట్రమైన మన రాష్ట్రములో నీటిపారుదల సౌకర్యాలు చూచుకుంటే వంద సంవత్సరాలనాడు ఏర్పరచిన సిస్టంవల్లనో సాగుబడి జరగడంవల్ల అప్పటికంటె, ఇప్పుడు ఎక్కువ సాగుబాటు అవ్వడంవల్ల నీరు అందకపోవడంవల్లనూ, మురుగు పారుదల సదుపాయాలుకూడ సరిగా లేనందువల్లనూ రైతులకు యిబ్బంది కలుగుతోంది దీనివల్ల కొంతపంట నష్టపడటం జరుగుతోంది అందువల్ల పాతపద్ధతులు కాకుండా, కొత్త సిస్టము ఏర్పాటుచేసి, డ్రెయినేజి పథకాలను అమలు చేసినట్లయితే రైతులకు ఎక్కువగా సహకారం చేసినట్లవుతుంది తద్వారా అధికాహారోత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది పంచాయతి రాజ్యంలో పంచాయతి అధ్యక్షులు గుమాస్తాలను, ఇతరులను అపాయింటు చేసుకునే అధికారం ఉంది ఆయనను అక్కడనుంచి ఇంకొక ఊరికి బదిలీ చేయాలనుకుంటేమాత్రం జిల్లా పంచాయత్ ఆఫీసరే ట్రాన్స్ఫరు చేయాలి అట్లా ట్రాన్స్ఫరు చేసినతరువాత ఆయన మళ్లా ఆ గ్రామంలో చేరాలనుకుంటే ఆ సర్పంచి ఆయనను చేర్చుకోని సంఘటనలు చాల జరిగాయి పంచాయతి రాజ్యంలో కొన్ని లోపాలు జరుగుతున్నాయి సమితి అధ్యక్షులకు ఇష్టం ఉంటే ఇంకొకచోటనుంచి బదిలీ అయినవారిని తమ సమితిలో చేర్చుకోడానికి అవకాశం ఉంది ఈ పద్ధతివల్ల పంచాయితి రాజ్యం లోని ఉద్యోగులకు ఇబ్బంది ఉన్నది కాబట్టి యీ పద్ధతిని మారిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను టీచర్సు విషయంలో సూపర్విజన్ ఎడ్యుకేషనువారు చేస్తుంటే బదలీల విషయంలో భార్యభర్తలు ఒకచోట ఉంటే వారిని ఒకచోట లేకుండా వేరువేరు ప్రాంతాలకు, వారి గౌరవ ప్రతిపత్తికి భిన్నంగాకూడ బదిలీలు చేయడం జరుగుతోంది ఆ పద్ధతిని అరికట్టాలి ఈ పంచాయతి రాజ్యంనుంచి ఉపాధ్యాయులను ఎడ్యుకేషనుకు మారిస్తే బాగుంటుంది ఈ పంచాయతి రాజ్యంలో గ్రామాలలో ఇండ్ల స్థలాలకు దరఖాస్తులు పెట్టుకుంటే పంచాయతి సమితిలో ఉండే స్టాండింగు కమిటీ సమితి రిజల్యూషను కావాలని అడుగుతుంది. వారికి అనుకూలముగా ఉంటే రిజల్యూషను పాస్ చేయడం, అనుకూలంగా లేకపోతే పాస్ చేసిన రిజల్యూషనుకూడ కాన్సిల్ చేసి, రిమార్క్సు పంపని సంఘటనలు మా జిల్లాలో చాలా ఉన్నాయి మంత్రిగారు రిపోర్టు తెప్పించి చూస్తే తెలుస్తుంది నేను అటువంటివి రుజువు చేయడానికికూడ సిద్ధంగా ఉన్నాను ఆర్థికంగా వెనుకబడిన

మైనారిటీ వర్గాలకు అన్యాయము జరుగుతోంది కాబట్టి సవ్యమైన పద్ధతిలో సక్రమంగా న్యాయం జరిగే పద్ధతులు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ మంత్రిగారికి తెలియజేస్తున్నాను ఈ విషయాలు చర్చించేటప్పుడు యీ సభలో వారు లేకపోవడం విచారకరమనికూడ మనవిచేస్తున్నాను సోషల్ వెల్ఫేరు విషయంలో గత సంవత్సరంకంటె యీ సంవత్సరం ఎక్కువగానే గ్రాంట్సు కేటాయించారు ఇందుకు బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను సోషల్ వెల్ఫేరు కార్యక్రమాలలో జాప్యం బాగా జరుగుతున్నది ఇందులో ప్రతి సంవత్సరం బీదవారు ఇళ్లు కట్టుకోడానికి కేటాయించిన డబ్బు ఖర్చు చేస్తున్నారా లేదా అనేది ఇప్పటినుంచైనా జాగ్రత్తగా చూచి ప్రతి జిల్లానుంచికూడ మార్చి నెలాఖరుకు కేటాయించిన డబ్బులో ఎంత ఖర్చు చేశారు, ఎన్ని గ్రామాలలో ఇండ్ల స్థలాలు యిచ్చారు అనేది రిపోర్టు తెప్పించుకుంటే తెలుస్తుంది పంచాయతీరాజ్ లో వారు ఒక రిపోర్టు వ్రాయడం, సోషల్ వెల్ఫేరువారు ఇంకొక రిపోర్టు వ్రాయడంవల్ల చాలమందికి స్థలాలు రావడంలేదని మనవిచేస్తున్నాను పంచాయతీరాజ్యంతో సంబంధం లేకుండా బీదవారికి నివేశన స్థలాలకు దరఖాస్తులు వచ్చినప్పుడు స్వయంగా కలెక్టరుగాని డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేరు ఆఫీసరుగాని—పూర్వపద్ధతుల ప్రకారమే చేసి తొందరలో పరిష్కారం చేసే మార్గం అవలంబించాలని మనవిచేస్తున్నాను సాంఘిక సంక్షేమ శాఖ ప్రత్యేకంగా హరిజన శాఖగా పూర్వం ఉండేది దానిని తరువాత సాంఘిక సంక్షేమ శాఖగా మార్చారు ఇందులోనుంచి షెడ్యూల్, ట్రైబల్ వెల్ఫేరు కూడ విడదీశారు ఇప్పుడు దీనిని హరిజన సంక్షేమ శాఖగా మార్చి తగిన ప్రతిపత్తి కలిగించమని మంత్రిగారిని కోరుతున్నాను చాలమంది ఇండ్ల స్థలాలకోసం దరఖాస్తులు పెట్టి 5-10 ఏండ్లువరకుకూడ పరిష్కారం లేకుండా ఉంటున్నారు నేను కలెక్టరు ఆఫీసులో కనుక్కుంటే ప్రతి పంచాయతినుంచి—సమితినుంచికూడ రిపోర్టు రానందువల్ల ఆలస్యం జరుగుతోంది అందువల్ల డైరెక్టుగా యీ అధికారం కలెక్టరులకే ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను ఒకరు దరఖాస్తు పెట్టినప్పుడు భూమి కావాలని, ఇంకొకరు కౌంటరు పిటిషను పెట్టడంవల్ల ఆ పని కుంటుపడుతోంది చట్టంలో ఉన్న లోపంకూడ సరిచేయాలని మనవిచేస్తున్నాను ఇళ్లు కట్టుకోడానికి గత సంవత్సరం రు 50 లు, యీ సంవత్సరం రు 100 లు పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను అదికూడా ఏమాత్రం చాలదు ఇల్లు కట్టుకోడానికి రు 200 లు అయినా సహాయంచేసే పద్ధతి ఏర్పాటు చేస్తారని మనవి చేస్తున్నాను సమాజంలో అట్టడుగున ఉంటూ అంటరానివారుగా పరిగణింపబడుతున్న వారికి న్యాయం జరగాలంటే వారి సంక్షేమానికి వారి ఆర్థిక స్థోమతు పెంచడానికి కృషి చేయాలి విద్య విషయంలోను ఉద్యోగాల విషయంలోను వారికి గల రిజర్వేషన్ పూర్తిగా లభించడంలేదు ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎవరో విద్యార్థి ఏవో సర్టిఫికేట్లతో చేరినట్లు ఉదాహరణలున్నాయి షెడ్యూల్డు తరగతులవారు వెనుకబడిన వర్గాలవారు బైటవారితో పోటీ పడలేకపోతున్నారు నాలుగు లక్షలు కేటాయిస్తే ఎంతమంది పాసైనారంటే నలుగురు పాసైనట్లు చెబుతున్నారు నాలుగులక్షలు ఖర్చుచేస్తే నలుగురు పాసైనారంటే యిదా ధనగా

ఎందుకు జరుగుతున్నదో చూడాలి సమాజములో అట్టడుగున ఉన్న వారికి కేటాయించిన డబ్బు వారి పేరు చెప్పుకుంటూ మరొకరు అనుభవించే పద్ధతులు జరుగుతున్నాయి అట్టడుగున ఉన్న వర్గాలవారికి సాంఘిక న్యాయం కలిగించాలని అందుకు తగిన సహకారం ఇవ్వాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ నరసింగరావు (హుజూరాబాద్) —అధ్యక్షా, నీటిపారుదల శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును పంచాయతీరాజ్ డిమాండును బలపరుస్తూ కొన్నివిషయాలు చెబుతున్నాను. నీటి పారుదల విషయంలో ప్రభుత్వం చాలాశ్రద్ధవహించి పెద్దప్రాజక్టులు, మీడియం, మైనర్ ప్రాజక్టులక్రింద చాలా చురుగ్గా పనిసాగిస్తున్నారు అందులో మంత్రిగారు యువకులు శ్రద్ధతో పనిజరుపుతున్నారు వారిని అభినందించక తప్పదు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరాష్ట్రం కాబట్టి నీటిపారుదల చాలా అవసరమైనవిషయము, నీటిపారుదలవిషయంలో కూడా ఆంధ్రప్రదేశ్ లో అర్ధంభాగానికి గురియై బాధలు పడుతున్నవిషయం అందరికి తెలిసినదే క్షామబాధ తొలగించాలంటే నీటిపారుదల ముఖ్యంగా కావాలి చిన్ననీటివనరులు అభివృద్ధిచేయాలి Well projects scheme పెట్టి బావులను లోతుచేయించడం క్రొత్తగా బావులను కొట్టించడం దానినుంచి పారుదల ఇవ్వడం చాలా అవసరమని మనవిచేస్తున్నాను రాయలసీమలో బావులలోను నీరు లేని పరిస్థితులున్నాయి దానికి కావలసిన రిగ్సు తెప్పించి బావులు లోతుచేయించడానికి ప్రభుత్వం సహాయం చేస్తేనే కాని అక్కడ రైతులు అభివృద్ధికావడం కష్టం, మైనర్ ఇరిగేషన్ లో కేటాయింపు చాలా తక్కువ అని మనవిచేస్తున్నాను మైనర్ ఇరిగేషన్ను P W D కి కొంత, పంచాయతీరాజ్ కు కొంత కేటాయించారు 200 ఎకరాలకుపైగా ఆయకట్టువున్న చెరువులు P W D వారు, అంతకు తక్కువగా ఉన్న నీటివనరులు పంచాయతీరాజ్ వారు చేస్తున్నారు 15 లక్షల ఖర్చుతో 900 ఎకరాలు చిన్ననీటి వనరులు నుంచి పారుదల అవుతుంది ఇందులో maintenance కు కేటాయించినడబ్బు పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో పూర్తిగా ఖర్చుకావడంలేదు, దానికి కారణాలు అడిగితే ఇంజనీరింగు డిపార్టుమెంటు yard stick ఎకరానికి మూడున్నర రూపాయలకంటే ఎక్కువఖర్చు చేయడానికి వీలులేదని చెబుతున్నారు ఈ కేటాయింపులు చిన్ననీటి వనరులు రిపేరు చేయడానికి maintain చేయడానికి సరిపోదని మనవిచేస్తున్నాను చెరువుకు ఇంత ఖర్చు అవుతుందని ఎస్టిమేటు వేస్తే అంత డబ్బు ఖర్చుచేసి repair చేస్తేనే బాగా ఉంటుంది సైకిలుసిస్టమ్క్రింద అయిదు సంవత్సరాలకు ఒకసారి చెరువులు repair చేస్తున్నారు రాయలసీమప్రాంతంలో సప్లై చానెల్సు ఉన్నాయి చెరువులకు రిపేర్లు చేస్తారుకాని చెరువులకు నీరు పారాలంటే కాలువలకు రిపేరు చేయడంలేదు ఇందుకు బ్రిటిషువారికాలంలో చేసిన కుడిమరమ్మతుయాక్టు అడ్డం వస్తోంది Breaches పడినాయంటే వాటిని close చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుంది, రెండు మూడు మైళ్లు ఉంటాయి సప్లై చానెల్సు వాటిక్రింద ఆయకట్టు ఉండదు నీళ్లుమాత్రం చెరువుకు తరలించే

కాలువలు అవి అందుకుగాను కుడి మరమ్మతు యాక్టును కొంతవరకైనా అమెండుచేసి ప్రభుత్వం silt removal, bunds strengthening మొదలైనవి చేస్తేనే కాని చెరువుకు రిపేరు చేసినంతమాత్రంచేత నీళ్లు చెరువుకు రావని మనవిచేస్తున్నాను మా ప్రాంతంలో ఆక్జిలరీ సోర్సెస్ ఉన్నాయి సిద్దారెడ్డి గారుకూడా వచ్చి చూచారు ఎస్టిమేట్సుకమిటీతో జిల్లాపరిషత్తుల Chief Engineer, P W D Chief Engineer వచ్చారు రెండుచెరువులలో నీరు నిండితేనే కాని ఒక చెరువు క్రింద ఆయకట్టుకు రాదు ఒక చెరువు క్రింద తెగి పోయినా ఏ చెరువు క్రింద ఆయకట్టుకుచాలదు, రెండుచెరువుల రిపేర్సు చేసుకోవాలి ఆయకట్టలేని చెరువులను రిపేరుచేయడానికి లేదు అంటున్నారు అక్కడ 'కుమ్మకుకట్టు' అంటారు ఇటువంటి వాటిని రిపేరుచేయడానికి తీర్మానంచేయాలని మనవిచేస్తున్నాను ఇక పటికాలువలు ఉన్నాయి, పూర్వం రైతులు స్వంతంగా కట్టలుకట్టి కొన్ని ఎకరాలకు నీరుపారే ఏర్పాట్లు చేసు కున్నారు వాటికి ఎట్టి రిపేర్సు చేయడంలేదు, లెక్కలలో అవేవిలేవు అందు వల్ల రిపేరు చేయడానికి ప్రభుత్వం అంగీకరించడంలేదు వాటిని ఇన్వెస్టుగేటు చేయడానికి ఒక సెక్షన్ కాని ఎక్కడెక్కడ పరులకు అడ్డువేసి నీరుతీసుకు వెళ్ల డానికి వీలున్నదో ఇన్వెస్టిగేటుచేసి existing వాటిని లెక్కలోనికి తీసుకుని వెంటనే రిపేరు చేయడానికి ప్రభుత్వం అనుమతించాలని మనవిచేస్తున్నాను ప్రికేరియసు సోర్సెసు చాలా ఉన్నాయి మా ప్రాంతాలలో ప్రికేరియసు సోర్సెసు అంటే చెరువు క్రింద ఉండే ఆయకట్టుకు చెరువులో ఉండే నీరు పంటకు చాలదు దీనివల్ల పంటలు చాలా ఎండిపోతూ ఉంటాయి మామూలుగా చెరు వుల క్రింద రైతులు సొంతగా బావులు త్రవ్వించుకుని పంటలు కాపాడుకొనే పరిస్థితులు లేవు దానికి వెల్ ప్రాజెక్టు స్కీము తీసుకుని యిటువంటి ప్రికేరియసు సోర్సెసులో టాంకబెడ్సులో ప్రభుత్వం అయినా సరే లేకపోతే ప్రయివేటు పీపులయినా సరే ఫార్మర్సు ఆ చెరువు క్రింద ఆయకట్టుదార్సు బావులు త్రవ్వు కొనడానికి అనుమతించితే కొంతవరకు పంటలు పండించగలుగుతారు రైతులు బాగు పడడానికి వీలుంటుంది సమితులగురించి సమితుల ప్రెసిడెంట్సు గురించి అపోజిషను బెంచెస్‌నుంచి చాలా తీవ్రంగా చర్చలు జరిగాయి కొంతమంది కాంగ్రెసు సభ్యులు చెప్పారు కొన్ని లక్షలు ఖర్చుపెట్టి ప్రెసిడెంటు పదవికి వచ్చి పదవిని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు జరిగాయి ఎక్కడనో కొన్ని చోట్ల జరగవచ్చు, జనరలైజు చేయడానికి వీలు లేదు మేము అంతా సమితి ప్రెసిడెంట్సుగా ఉండి శాసనసభ్యులం అయ్యాము కొన్ని సమితులలో అవక తవకలు ఉండినదానివల్ల స్టేటులో ప్రెసిడెంట్సు కొన్ని లక్షలు ఖర్చు పెట్టి వారి ఉద్యోగాన్ని దుర్వినియోగం చేస్తున్నారనేటటువంటిది మాత్రం చాలా అపోహ అని మనవిచేస్తున్నాను

శ్రీ సి వి కె రావు — పాలకుండలో ఒక బొట్టు విషం వేస్తే యెలా ఉంటుంది ?

శ్రీ ఎ నరసింగరావు — ఒక బొట్టు విషం ఉండవచ్చు ఎక్కడనో విషయాన్నిబట్టి జనరలైజు చేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను అదే కాకుండా ఉద్యోగస్థులను తీసివేయాలని, వారు నిరుపయోగం అని చాలా మంది చెబుతున్నారు మన స్టాఫింగు పేటర్నులో ప్రతి ఉద్యోగిని యెందుకు సమితిలో ఉండవలెనని తీవ్రంగా ఆలోచించి తీర్మానం చేసి మెంబర్సును వేశారు వారిని ఉపయోగపెట్టుకొనడానికి మాకు చేతకాలేదని చెబుతున్నాను కోఅపరేషను అక్కరలేదు ఎస్ ఈ ఓ అక్కరలేదు ముఖ్యసేవిక అక్కరలేదు గ్రామసేవిక అక్కరలేదు ప్రతి రంగంలో అభివృద్ధికార్యక్రమం జరగాలంటే ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించినటువంటి వ్యక్తి ఆఫీసరు సమితిలో ఉంటేనే గాని సక్రమంగా డెవలప్మెంటలు యాక్టివిటీసు జరగవని మనవిచేస్తున్నాను అదీ కాకుండా ఉద్యోగస్థులు మొట్టమొదట ప్రారంభదశలో సక్రమంగా జరిగాయి ఇప్పుడు మేటర్ ఆఫ్ రొటీను క్రింద వచ్చింది ఏకో తాలూకా ఆఫీసు క్రిందికి వచ్చే పరిస్థితులు ఉన్నాయి ఉద్యోగస్థులు కూడా రొటీనులో పడిపోయి చేయవలసిన దినాలు ఎంచుకునే సంగతులు కూడా కనిపిస్తున్నాయి దానిని కొంతవరకు ఉద్యోగస్థులను అలెర్టు చేయిడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి ప్రభుత్వం చర్య తీసుకోవాలి, ప్రజలు కూడా చర్య తీసుకోవాలి ప్రజలలో కూడా సహకారం లేదు ఉద్యోగస్థులు గ్రామాలకు పోతే అవసరాలు చెప్పడం గాని లేదా అవసరములు తీర్చడానికి ఉద్యోగస్థులు వస్తే కొంతవరకు సహాయం చేసి వారికి కావలసిన కార్యక్రమం జరుపుకొనడం గాని యేమాత్రం లేదని మనవిచేస్తున్నాను పంచాయతులలో కూడా డబ్బు చాలా తక్కువ పంచాయతులలో కార్యక్రమాలు జరపడానికి డబ్బు చాలకుండా ఉంది 200 రూపాయలు వరుంబడి వచ్చే పంచాయతులు కూడా ఉన్నాయి ప్రభుత్వం ఒక కాలంలో లాండురెవిన్యూలో ఒక పోర్షను యిస్తామని చెప్పారు కొంతవరకు యీ లాండురెవిన్యూలో కొంతవరకు లాండు రెవిన్యూలో కొంత పోర్షను పంచాయతులకు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరుపుకొనడానికి దోహదం చేస్తేనే గాని లేకపోతే పంచాయతులలో అభివృద్ధికార్యక్రమం సక్రమంగా జరగదని మనవిచేస్తున్నాను ప్రయిమరీ హెల్తు సెంటరులో కూడా కావలసిన డబ్బు కేటాయించడం లేదు అందులో ఉద్యోగస్థులకు జీతాలు యివ్వడానికి డబ్బులేదు ఆసుపత్రులలో మందులు లేవు కాబట్టి పంచాయతిరాజ్ డిపార్టుమెంటు మన మెడికలు అండ్ పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటు కూడా కలిసి దీనికి కావలసిన డబ్బు కేటాయిస్తేనే సక్రమంగా జరుగుతాయని మనవిచేస్తూ శలవుతీసుకుంటున్నాను

శ్రీ కె వెంకటేశ్వరరావు (ఉయ్యూరు) — అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను కృష్ణా డెల్టాలో యిరిగేషనుకు సంబంధించిన కొన్ని విషయాలు తమద్వారా ఇరిగేషనుమంత్రిగారికి చెప్పదలచుకున్నాను బందరు కాలువ 18-19 మైలులో తుమ్మనూరు వద్ద లోగడ టెంపరరీ పైపు యిచ్చారు ఆ పైపు క్రింద తుమ్మనూరు, చాగంటిపాడు, భద్రాజుపాలెం, కనకపల్లి గ్రామాలకు సంబంధించిన పొలాలు చాలా ఉన్నాయి

ఆ భూములకు పైపు యిచ్చిన కాలంలో ఒక గ్రామానికి 18 బస్తాలనుంచి 25 బస్తాల వరకు పండించడం జరిగింది దానిని దర్మిలా ఆ టెంపరరీగా యిచ్చిన పైపును తీసివేశారు మరల ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని ఆ పైపు యివ్వించవలసి నదిగా ఆ గ్రామస్థులు చాలా సార్లు కోరారు. గతసంవత్సరంలో మినిస్టరుగారు ఆ ప్రదేశానికి వచ్చి అది చూడడంకూడా జరిగింది వారు వచ్చినప్పుడు 1966-67 సంవత్సరాలలో 25 బస్తాలవరకు పండించుకునే పొలాలలో 2 బస్తాలనుంచి 5 బస్తాలవరకు పండించుతున్నారు ఈ పైపు ఉండడం వల్ల ఉపయోగం ఉంది అని రైతులు చెప్పడం కూడా జరిగింది ఆ సమయంలో మినిస్టరుగారితో కూడా మేము వెళ్లడం జరిగింది ఎస్ ఈ గారు ఈ ఈ గారు మంత్రిగారితో రావడం జరిగింది అదంతా చూసిన తరువాత మంత్రిగారు ఒక విషయం అడిగారు అక్కడ గుత్త రాజారావుగారు ఉన్నారు పైపు కావాలని వచ్చారా, అక్కర లేదని వచ్చారా అని మినిస్టరుగారు అన్నారు నేను యెప్పటినుంచో దీనిని కావాలని ప్రయత్నం చేస్తున్నాము అందుకు వచ్చానని చెప్పాను దారిలో కొంత మంది యీ పైపు గురించి అక్కర లేదని చెప్పడం కూడా జరిగింది 5-600 ఎకరాల పొలాలు నాలుగైదు గ్రామాలకు సంబంధించిన యీ పైపు లేకపోవడం వల్ల యిబ్బందికరంగా ఉంది ఆ పైపు దయచేసి తొందరగా యేర్పాటు చేయించాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను అట్లాగే ఈస్టు బ్యాంకు కెనాలు 24-25 మైలు, అయినపూరు, అప్పారావుపేట మధ్య అల్లిబోపాలెం నమ్మిరెలగొండ సంబంధించిన 2-800 ఎకరాల పొలాలు ఆ పైపు క్రింద సాగు కావడం కోసం నాలుగైదు సంవత్సరాలనుంచి అడగడం జరిగింది దానికి అప్లికేషను పెట్టినప్పుడు మాత్రం ఆ పై మొగస్థానంలో ఉన్నటువంటి మెట్టపొలం వంద యెకరాలు కావాలని అప్లికేషను పెట్టడం వల్ల ఉపయోగం లేదని అవడం జరిగింది క్రింద పొలాలకు సెపరేటుగా అప్లికేషను పెట్టుకుంటే యిస్తామని కూడా వారు చెప్పడం జరిగింది దాని మీదట మళ్లా క్రింద మాగాణికి చాలా అవసరమని చెప్పి మళ్లా అప్లికేషను పెట్టడం కావాలని ప్రభుత్వాన్ని కోరడం నేనుగా మంత్రిగారికి అప్పుడు చెప్పడం జరగలేదు గాని మంత్రిగారి దృష్టికి వచ్చి ఉంటుంది అందుకోసం ఆ పైపు కూడా యిస్తే అక్కడ 4-500 ఎకరాలు బాగా పండే పొలాలున్నాయి బాగా పండుతాయని నాకు తెలుసు కృష్ణా డెల్టాలో మురుగు నీటి వనరులు చాల కొరతగా వున్నవి దానివల్ల ప్రజలకు, ప్రభుత్వానికి కొన్ని లక్షలకష్టము వస్తున్నది ప్రభుత్వపరిపాలనా విధానము పరిశీలించినట్లయితే కేవలము ముఠా రాజకీయాలతో నిండి వుందని తెలుస్తుంది అధికారములో వున్నవారు పోలీసు సహాయాన్ని ఉపయోగించుకొని వారి పనులు చేయించుకొంటున్నారు. గత సంవత్సరము బడ్జెటు సమయములో కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. అప్పటి కన్న తగ్గవలసినదిపోయి అంతకన్న పెరిగినవేమో అనిపిస్తున్నది గన్నవరం తాలూకాలో కొన్ని గ్రామాలలో హరిజనులకు ఇళ్ల స్థలాలను కేటాయించారు. జీ ఓ pass అయినది సర్వే చేయడము కొరకు సర్వేయరు

రావడము జరిగింది ఉయ్యూరు సమితి ప్రెసిడెంటు వారి ఏజంట్లు సర్వేయరును ఎందుకు వచ్చినాడని బెదిరించడము జరిగింది హరిజనులు ఇళ్లు కట్టుకోడానికి ప్రభుత్వము ఇవ్వాలని అనుకొన్న భూమిని వారికి వెంటనే ఇప్పించాలని కోరుచున్నాను దేవాదాయ ధర్మాదాయ పరిపాలన సంగతి వేరే చెప్పవలసిన అవసరములేదు మా ఏరియాలో అర్హులుగా వుండి దేవాలయాలను అభివృద్ధిలోకి తీసుకుని వస్తువున్న ట్రస్టీలను తొలగించి పి సి సి ప్రెసిడెంటు ఏజంట్లుగా వున్నవారు అర్హతలేని వారిని ట్రస్టీలుగా వేయడము జరుగుతున్నది ఎన్నికలు అయిన తరువాత దేవాలయాల ట్రస్టీలను appoint చేసిన సందర్భములో కమీషనరు దగ్గర మంత్రిగారి దగ్గర హైకోర్టులోను దావాలు జరుగుతున్నవి ముఖ్యమంత్రిగారు ఒక సారి పరిశీలించివుంటే ఇట్లా జరిగివుండేదికాదేమో అని అనుకొంటున్నాను వీటన్నింటికి కారణము రాష్ట్ర కాంగ్రెసు ప్రెసిడెంటు కాకాని వెంకటరత్నముగారే అని చెప్పడములో సందేహము లేదు అని మనవిచేస్తున్నాను

శ్రీ ఎ సంజీవరెడ్డి —అధ్యక్షా, మునిసిపల్ పాలనకు సంబంధించి, నెల్లూరు మునిసిపాలిటీకి సంబంధించి కొంతవరకు చెప్పాలని వుంది అక్కడ ఈ మధ్య స్పెషల్ ఆఫీసరు regime జరిగింది ఇది direct గా మన మంత్రిగారితో జోక్యము జరిగింది దాదాపు 30,40 సంవత్సరాలుగా రాష్ట్రములో వున్న మంచి మునిసిపాలిటీలలో నెల్లూరు ఒకటి అని సంపాదించుకొన్న పేరును మంత్రిగారు ఖరాబు చేశారు ఇందాక కొన్ని ఎస్టిమేట్లు మాధవరావుగారు చెప్పారు ఇంకొక 2 3 నేను చదువుతాను Black tapping of Store Housepet to Leelamahal Road దీనికి 2 వేలు ఎస్టిమేటు వేశారు Revised estimate 40 వేలు అన్నారు గాంధీ statue ని 46 అడుగులు shift చేసే దానికి 60 వేల రూపాయలు అన్నారు. ఇదంతా నమ్మాలి Improvement of A C Subbareddi Park అని చెప్పి 1930 రూ లు ఎస్టిమేటు వేసి 25,000 revised estimate వేశారు చెంచురామానాయుడు బిల్డింగ్సు అని వారిపేరుతోవున్న బిల్డింగ్సుకు foundation అయినే వేసుకొన్నారు దానికి ఎస్టిమేటు 1 లక్ష 09 వేలు Revised estimate 3 లక్షల 15 వేలు Houses for staff అని 18 వేలు ఎస్టిమేటు ఒక లక్ష 63 వేలు revised estimate ఇంకొకచోట దానిని bits చేశారు Improvements for swatantra park 1,400 రూ లు అన్నారు Construction of fountains at swatantra park Rs 1,400 రూ. లు Construction of fountains and electrification arrangement 1400 రూ లు, supply and fixing of electric bulbs అని చెప్పి electrification వేరు, bulbs వేరు ఇట్లా ఇవన్నీ చూపించారు గాంధీమహాత్ముని విగ్రహము పెట్టారు అంతే పొట్టి శ్రీరాములు గారిని కూడ వదలలేదు అక్కడున్న వర్తకులు గాంధీమహాత్ముని విగ్రహము మీరు చూసుకోండి పొట్టి శ్రీరాములు విషయము మేము చేసుకొంటామని మునిసిపాలిటీకి ఇవ్వకుండా వారే స్వయముగా చేసుకొన్నారు మధ్యలో [illegible] Fencing to Potti Sreeramulu Statue and

Construction of thatched sheds at Ranganayakulu peta అని చెప్పి 1400 రూ లు ఇచ్చి 25 వేలు వేసుకొన్నారు మాధవరావుగారు ఇది ఎవడబ్బ సొమ్ము అని అన్నారు ఇది మా మంత్రిగారి అబ్బసొమ్ము కాదు మంత్రిగారిసొమ్ము మూటకట్టి వడ్డీవ్యాపారము జరుగుతున్నది ఇది అమాయకులైన నెల్లూరు ప్రజల సొమ్ము కాబట్టి దోపిడీ జరుగుతూంటే చెప్పనాగా చెవుడు అయిపోయింది కాని డైరెక్టరుగారిని అడిగితే మీ మంత్రిగారి interference అని open గా చెబుతున్నారు ఇది ప్రజల కార్యాలు సొత్తు అయినది మునిసిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ అయిపోయింది ఒక town అయిపోయింది ఎట్లా అయినా ఏత్తెలో తిన్నారు చేశారు అంటే అది వేరుసంగతి Direct గా ఒక పెద్ద టౌన్‌లో అందరికి అగుపడే స్థలములో ఈమారిచేస మాకు ఏమీ తెలియదు దీనిలో ఏమీ లేదని అంటే ఎవరు నమ్ముతారు రేపో మాపో మా మినిష్టరు గారు పద్మభూషణ టైటిల్ రికమెండు చేస్తారేమో అదికూడ కనుక్కోవాలి ఇవన్నీ బయటపెడతారేమో అని గుమాస్తాలను transfer చేశారు ఈ transfer administrative grounds పైన అన్నారు Administrative grounds పైన transfer చేసినట్లు ఏ ఒక్కరి proceedings లోనూ లేవు Sanction లేకుండానే, 500 రూ ల చొప్పున ఒక్కొక్కరి దగ్గర తీసుకొని 20 మందివరకు appoint చేశారు ఎంక్వయిరీ కమిటీ వేస్తే బాగా prove అవుతుంది స్పెషల్ ఆఫీసరు చైర్‌మన్‌ని మాడడానికి లేదు ఏ గుమాస్తా చైర్‌మన్‌ని చూడడానికి లేదు చైర్‌మన్‌ని చూస్తే మరుసటిరోజే transfer order కాని మంత్రిగారు ఆ మునిసిపాలిటీకి రాకుండా వుంటారేమో అంటే ఇప్పుడు ఈయన అక్కడే బిఛాణా, Travellors Bungalow లో ఎప్పుడు చూసినా మినిష్టరుగారు అక్కడ తయారు అసెంబ్లీ మీటింగులు అయిపోగానే అక్కడే పోతారు Direct గా అన్నింటిలో interference జరుగుతున్నది ఈ ఖర్మకాండ ఇట్లా జరగాలా జరిగితే నెల్లూరు ప్రజలు ఇట్లగే ఏళ్ళతరబడి పోవాలా లేకపోతే ఏమైన ఎంక్వయిరీ చేయిస్తారా ? శాసనసభ్యులు 10 మంది ఒకసారి అక్కడకు వస్తే ఈమాదిరి జరుగుతోందని గాంధీ స్టాట్యూ దగ్గరకు తీసుకుని వెళ్ళి అంతా చూపిస్తే దాన్నిగురించి అతీ గతీ ఏమీ అవుపడలేదు తరువాత నాన్ టీచింగ్ స్టాఫ్‌కు 1967 నుండి పెన్షన్స్ ఇస్తున్నారు 1961 నుండి ఇవ్వాలని కోరటం జరిగింది దానిని ఒప్పుకోవాలని కోరుతున్నాను పాపరెడ్డిగారు చైర్‌మన్‌మీద ఇదివరకు కౌన్సిలర్స్ ఇచ్చిన దానిమీద ఎంక్వయిరీ జరగాలన్నారు ఎంక్వయిరీ జరపాల్సిందే మున్సిపల్ ఎన్నికలు జరగగానే చైర్‌మన్ ఎన్నిక అయిపోగానే ఆ మినిట్స్‌బుక్ తీసికొని అయిదేండ్లవరకు ఏమీ లేకుండా జరగబోయేవి అవీ ఫ వ్ చేస్తూవుంటే ఆ కాగితాల్లో మళ్ళా వ్రాయకుండా గీతకొట్టరు ఆ గీతపైనే వ్రాసి వ్రాసిన దానిపై గీత కొట్టారని చార్జిషీటు పెట్టారు గౌరవ సభ్యులు ఇలాంటి అప్రాచ్యపు ఇక్కడ సమర్థించటం మంచిదికాదు ఎంక్వయిరీ జరుపుతే అన్నీ తెలుస్తాయి వ్రాసిన తరువాత గీతవున్నదా లేక గీతమీద వ్రాశారా అనేది తెలుస్తుంది ఎంక్వయిరీ చేయించండి స్పెషల్ ఆఫీసర్‌పై తప్పువుంటే శిక్షించాలని కోరుతున్నాను

దేవస్థానాల విషయంలో ఇక్కడినుండే ఏదీ పోనిదే అక్కడ ఏమి జరగవు దేవాలయ కమిటీలో ఇక్కడ్నుంచి ఫోన్ పోకుండా, మినిష్టర్ల ఇంటర్‌విన్ లేకుండా ఒక అప్పాయింట్‌మెంట్ జరిగిందని ఏ ఒక్క ట్రస్టీ ధైర్యంగా చెప్ప లేడు ప్రతి నామినేషనులో మినిష్టరు ఇంటర్‌వీన్ అయితేనే అవుతున్నాయి అలాగే లైబ్రరి అథారిటీలో కూడా జరుగుతున్నది ఇక ఇర్రిగేషన్ డిమాం డుకు సంబంధించి సోమశిల గురించి చెప్పని శాసనసభ్యుడు వుండడు ఇది 7 తాలూకాలకు సంబంధించిన సమస్య కనుపూరు కాలువ విషయంలో కలెక్టరు వెంకటాచలం సమితిలో సమావేశం ఏర్పాటుచేసి లాండ్ మార్ట్‌గేజ్‌వారు అప్పు ఇస్తే ఆ అప్పు తీసికొని గవర్నమెంటుకు బెటర్‌మెంట్ టాక్సు కడితే 8 సంవత్స రాల్లో అది పూర్తిచేసే ప్రణాళికను ఆయన రూపొందించారు గవర్నమెంటు ఇచ్చే 7 లక్షలు జీతాలకే సరిపోతుంది కనుక కలెక్టరు ప్రపోజల్‌ను అంగీకరించా లని కోరుకున్నాను కావలి కనుపూరు విషయంలో సంజీవయ్యగారు ఫౌండే షన్ స్టోన్ వేశారు దాని అతీ గతీ తెలియటంలేదు అది త్వరగా పూర్తి చేయాలి కావలి చాలా వెనుకబడిన తాలూకా మొన్నీమధ్య ఇర్రిగేషన్ మినిష్టరుగారు నెల్లూరు శాసనసభ్యులను పిలిచినప్పుడు ఆత్మకూరు ఆనకట్ట విష యంలో శ్రద్ధగా పరిశీలించి funds allot చేసి పనిచేయాలని ఇంజనీర్స్‌తో చెప్పారు వారికి కృతజ్ఞత ఈ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ సి హెచ్ వెంకటరత్నం (సంపర) — అధ్యక్షా నీటిపారుదల శాఖా మాత్యులు, పంచాయతీరాజ్ శాఖామాత్యులు సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తున్నాను దిన దినం పెరుగుతున్న జనాభాకు ఆహారపదార్థాల ఉత్పత్తి అత్యంత అవసరమని అందరకు తెలుసు ఆహారోత్పత్తి కావాలంటె నీరు ముఖ్యమైనది ఆంధ్ర దేశంలో పవిత్ర వాహినులు ఎన్నో వున్నాయి వాటిని అవసరాలకు ఉపయోగించుకోవాలి అది మానవుడు చేయవలసిన పని అనాదిగా చరిత్రసిద్ధంగా మహారాజులు ఆనకట్టలు కట్టించి పంటలకు తోడ్పడుతూవచ్చారు ఎన్ని ఆనకట్టలు కట్టినా మనపంట పెరుగుతున్న జనాభాకు చాలటములేదు ఆంధ్రదేశంలో నాగార్జునసాగర్ నందికొండ, తుంగభద్ర ఇత్యాది జలప్రాజక్టులు శ్రీశైలం సీలేరు ఇత్యాది విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో వున్నాయి ఇవి పూర్తి కాగానే లక్షలాది ఎకరాలు సాగులోకి వస్తాయి సంతోషము అలాగే కొండవాగులకు ఆనకట్టలు కట్టి ఆనీటిని ఉపయోగించుకోవాలి మాజిల్లాలో మూడు తాలూకాలకు పనికివచ్చే ఏలేరు రిజర్వాయరు పథకం చేపట్టినందుకు చాలాసంతోషం అలాగే నాగావళి వంశధార గోదావరికి నిర్మించబోయే శబరి ఇప్పూరు, పోచంపాడు వగైరాలు సిద్ధహస్తులైన సిద్దారెడ్డిగారు పూర్తి చేయించాలనే నిశ్చయంలో వున్నందుకు సంతోషం సిద్దారెడ్డిగారు యువకులు, వ్యవసాయానికి ఉపయోగపడే పథకాలు చేపట్టటానికి వారు తహతహతో పనిచేస్తున్నారు మా ఏరియాకు సంబంధించి ఏలేరు

తూర్పుగోదావరిలో పుట్టి సుభిక్షమైన ఒండ్రుమట్టిని సారవంతమైన మట్టిని అందిస్తున్నది దానిలో 80% సముద్రముపాలు అవుతున్నది మిగిలిన 20% మాత్రమే వినియోగ పడుతున్నది ప్రసిద్ధకవి సార్వభౌముడు శ్రీనాథుడు తన భీమేశ్వరం పురాణంలో పట్టణము ఘోలప్రవహించు ఏలేరు పృథివికి ముత్యాలపేరువ్వలె అని వాకొయారు అది పనసకదళీ ఫలకులకాల సద్ది పొందినది అక్కడ అడ్వాన్సు బెటర్ మెంట్ లెవి తీసకొని తక్షణం పని ప్రారంభించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు పని చేస్తున్నందుకు సంతోషం వారికి ధన్యవాదాలు అలాగే పంటలుపండించ టానికి ముంపునివారణ కూడా చాలా అవసరం డ్రయినేజు ఎంతో అవసరం మిత్రాకమిటి సిఫార్సుల ప్రకారం డెల్టాఏరియాలో సుమారు 28 కోట్ల రూపాయలలో ఖర్చులో ఒక పథకం చేపట్టారు స్థానికంగా వుండే M L A ల సలహాలు తీసుకొని అవసరం అయితే డ్రయినేజి సెస్ వసూలుచేసి డ్రయినేజి పథకం ముంపునివారణ పథకాలు చేపట్టాలని కోరుతున్నాను అయితే ఇదే సందర్భములో కొండవాగులు చిన్న చిన్న నదులు క్రింద వున్న వాటికి drianage provide చేయవలసిన అవసరం వుందని నేను మనవిచేస్తున్నాను ఇది పెద్ద పెద్ద ప్రాజక్టులతోపాటు చిన్ననీటి వనర్లు అభివృద్ధికి maintenance కు చర్యలు తీసుకోవాలని మంత్రిగారితో మీద్వారా విన్నవించుకోంటున్నాను మరొకవిషయం ఏమంటె Eluru reservoir ను takeup చేయడానికి సిద్ధంగా వున్నారు రైతులు betterment levy యివ్వడానికి సద్ధంగా వున్నారు తక్షణమే ఒక notification యిచ్చి దీనిని వెంటనే చేబట్టాలని నాఆతృతను మంత్రిగారికి తెలియజేస్తున్నాను ఈ చిన్న చిన్న నీటివనర్లు maintenance కోసం వసూలుచేసిన contractors కు యింతవరకు డబ్బుముట్టలేద ఆర్థిక మాంద్యంవల్ల కొంతవరకు ఆలస్యమైనదని వారికి చెప్పుతున్నాము వాళ్లు హెచ్చు వడ్డీలకు తెచ్చి ఆపనులు చేశారు పదే పదే చెప్పుకుంటున్నారు అందుచేత వాటిని యిప్పించే ఏర్పాటు చేయాలని కూడా మంత్రిగారిని కోరుతున్నాను ఇక రెండవది పంచాయతీరాజు గురించి చెప్పదలచుకున్నాను చాలామంది ఈ పంచాయతీ సమితులు జిల్లాపరిషత్తులు పంచాయతీబోర్డులు సక్రమంగా పనిచేయడంలేదని చెప్పుతున్నారు అది సరికాదు రంధ్రాన్వేషన చేయడం చాలా తేలికైనపని నిజంగా ఆలోచిస్తే స్వాతంత్ర్యం సంపాదించిన అనంతరం బ్లాకులు, సమితులు పరిషత్తులు వచ్చిన తరువాత మనం ముందుకు సాగిపోతున్నామనే భావం పల్లె పల్లెంలో బాగా ప్రాకి పోయింది మన స్వరాజ్యం సంపాదన అనంతరం ఈ ప్రజాశికాబద్ధమైన పరిపాలనా నిర్వాహణ ఫలితంగా ప్రతిగ్రామానికి ఒక పాఠశాల ఒక మంచినీటి బావి ఒక పంచాయితీబోర్డు ఒక ఆసుపత్రి వచ్చాయి పంచాయితీరాజ్ మినిష్టరు యిక్కడ లేకపోయినా నేను అధ్యక్షులద్వారా విన్నవించు కుంటున్నాను మా ప్రాంతంలో road bridges చాలా తక్కువగా ఉన్నాయి మూలపటదగ్గర పేటిబ్రిడ్జి కావాలని చాలాసార్లు చెప్పాము ఆవిషయము

తొందరగా ఆలోచించి చేయాలని కోరుతూ అవకాశంయిచ్చినవారికి వా ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ కె ప్రభాకరరావు —అధ్యక్షా! యీ మూడు ప్లానులు అయిన తరువాత మనం ప్రగతి సాధించామో లేదో గాని ఒకటి మాత్రం సాధించాం అదేమంటే మన ప్రజలలో ముందుకు పోదాము అభివృద్ధి సాధించుతాం అనేటటు వంటి కాంతబాగా ఎక్కువ అయింది ఎంత ఎక్కువ అయింది అంటె ప్రభుత్వం తట్టుకోలేనంత ఎక్కువఅయింది ప్రజలలో కోరికలు ఎక్కువయ్యాయి వాటిని తీర్చడానికి తగిన తాహతు పీనర్ల స్థోమత ప్రభుత్వానికి లేకుండా పోయింది యీ రోజున ప్రత్యక్ష పన్నులు యివ్వడానికి వెనుకంజవేసిన ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు cess రూపంలోనూ, పన్నులు రుపంలోనూ చెల్లించి దానిని తమప్రాంత అభివృద్ధికి వెచ్చించనట్లయితే ఆ డబ్బు యివ్వడానికి సిద్ధంగావున్నారు ఈ మూడు ప్రణాళికలలోనూ irrigation కు ప్రాధన్యత యిచ్చి డబ్బు కేటాయింపులుజరిగింది చేయవలసింది యింకా ఎక్కువగా వుంది యిప్పుడు మనకు ఒక కాల్వ కావాలన్నా చెరువు కావాలన్న చిన్నప్రాజెక్టు కావాలన్నా మనం డబ్బులేపంటే ప్రజలు సహించలేని పరిస్థితిలో వున్నారు అని నేను మనవి చేస్తున్నాను అందుచేత cess వసూలు చేసి యీ కాల్వలు, మురికి కాలవలు అభివృద్ధి చేయడం చాలా అవసరం అని నేను మనవి చేస్తున్నాను మిత్రా కమిటీ వేశారు దాదాపు రెండు మూడు సంవత్సరాల నుంచి యీ ముంపువల్ల కోట ను కోట్ల రూపాయలు ప్రజలకు ప్రభుత్వానికి నష్టం వస్తోంది దీనివి అరికట్టడానికి మిత్రాకమిటీకు 20 కోట్లు కావలి దానిని వెచ్చించితే సంవత్సరానికి 30 కోట్లు 40 కోట్ల రూపాయల ఖరీదుచేసే ఆహార ధాన్యాలు నిల్వచేసుకొనగలుగుతాము అందుచేత యీ పథకానికి top priority యివ్వవలసిన అవసరం వుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను 'యీ సందర్భంలో cess వసూలు చేస్తే ప్రజలు సంతోషంగా యిస్తారని మనవి చేస్తున్నాను మనం కాల్వలు త్రవ్వుతున్నాము కొత్త భూములు సాగులోనికి తెస్తున్నాము కాని old Ayacuts తగిన repairs మాత్రం చేయలేకపోవడం చాలా విచారకరము Govt rules ప్రకారం యీ old Ayacut పై ఎకరానికి 4 రూపాయలు ఖర్చుపెట్టవలసి వుండగా 1-0 0 లేక 1-50 మాత్రం ఖర్చుపెట్టడం జరుగుతోంది యీ కాల్వలు లోతు చేయకపోవడం చేత పూడిపోయే ప్రమాదం వుంది న్యాయంగా నీటి సరఫరా కావడంలేదు అంతే కాకుండా ఒకొక్క కాల్వలో క్రింద authorised ayacut 5 వేల ఎకరాలు వుంటే unauthorisedAyacut 10 వేల ఎకరాలకు పెరిగింది ఒక కాల్వ క్రింద 5 వేల ఎకరాలు మాత్రం సాగు కావాలని వుంటే యిప్పుడు 15 వేల ఎకరాలు సాగవుతోంది దీని మూలకంగా assured ఆయకట్టు దార్లకు చాలా నిరాశగా వున్నది Un assured ఆయకట్టు దార్లకు కూడా యిబ్బందిగా వుంది అవసరం అయితే remodelling of the channels to reorganise the unauthorised ayacut maintenance of channels and then attending to the drainage works చేపట్టాలని కోరు

తున్నాను అధ్యక్షా ఇప్పుడు మనకు civil Engineering department వుంది Irrigation ఒకటి Roads & Buildings కు ఒకటి Panchayaties కు ఒకటి Public health కు ఒకటి వున్నాయి యివి వేర్వేరుగా వుండడంవల్ల చాలా యిబ్బందిగా వుంది Maintenance repairs ఎవరు చెయ్యాలో అర్థం కాదు దీనివల్ల duplication of work కూడా అవుతోంది ఒక Revenue Division ను ఒక Divisional Engineer స్వాధీనంలో వుంచడం మంచిది యిప్పుడు Public Health Engineer వున్నారంటే Roads & Buildings పని చూడడు అలాగే Irrigation Executive Engineer యింకో శాఖ పని చూడడు ఏదైనా ఒక పని జరగాలంటే ఎవరిదగ్గరకు పోతే జరుగుతుందో తెలియదు అటువంటి చిక్కులు ఉన్నాయి కాబట్టి యీ డి పా ర్టు మెం ట్ల న్నిం టి నీ ఏకీకృతంచేసి ఒకే Superintending Engineer క్రిందకు తీసుకొనివస్తే చాలా బాగుంటుందని మనవి చేస్తున్నాను దీనివలన అధికంగా సిబ్బందిని వేయవలసిన అ వ స ర ం కూడా వుండదు అధ్యక్షా యిప్పుడు మనకు 287 constituencies వున్నాయి సమితులు 3 2 ఉన్నాయి సబ్ తాలూకాలు 172 Revenue Divisions 64 ఉన్నాయి Districts 20 వున్నాయి యిప్పుడున్న పద్ధతి ప్రకారం అసలు కొన్ని districts కు S E s లేరు అంతా కాకుండా East Godavari West Godavari Guntur Cuddapah లలో యిద్దరు యిద్దరు S E s ఉన్నారు కర్నూలు మహాబూబ్‌నగర్ మెదక్ నిజామాబాదు అదిలాబాదు ఖమ్మం, నల్లగొండ శ్రీకాకుళంజిల్లాలకు అసలు S E s లేనేలేరు అందుచేత దీని reorganise చెయ్యాలని మ న వి చేస్తున్నాను యీ constituencies తో పాటు నా co extensive సమితులలో చూస్తే 320 సమితులు ఉన్నాయి వాటిని 287 కు తగ్గించడం అవసరం అని మనవి చేస్తున్నారు అలాగే ఎక్కువగా ఉన్నటువంటి 172 తాలూకాల extension తగ్గించి 287 గా చేయవచ్చు Each constituency is co-extensive with the Samithi and each constituency is co extensive with the Taluk ఒక్కొక్క Asst Engineer ను వేసినచో ఇప్పుడున్నటువంటి 428 మంది Asst Engineers లో 287 మందిని మనము absorb చేయడానికి వీలువుంది మిగతావారిని P As to EC గా absorb చేయడానికి వీలు ఉంది అలాగే 64 Revenue Division ఉన్నాయి ఒక్కొక్క Division కు ఇద్దరు Executive Engineers ను వేసినట్లయితే యిప్పుడున్నటువంటి staff ను observe చేయడానికి వీలువుంది అలాగే 20 Districts లో 20 మంది Superintending Engineers ను వేయడానికి వీలు వుంది అందుచేత అదనంగా staff ను తీసుకోనక్కరలేదు ఉన్నవారిని తీసివేయ నక్కరలేదు Retionalise చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను Roads గురించి ఒకటి చెబుతాను Beginning of the First Five Year Plan లో ఆంధ్రలో 14 241 తెలంగాణాలో 4 848 మైళ్ళు Roads ఉన్నాయి Second Five Year Plan లో వీటి క్రింద ఖర్చు పెట్టబడిన డబ్బు 5 కోట్ల 25 లక్షలు Third Five Year Plan లో 8 కోట్ల 25 లక్షలు Percentage చూచినట్లయితే over all గా Second Five Year Plan లో 3 28% Roads మీద ఖర్చుపెట్టాము

పెట్టాము Third Plan లో 2 78% 67-68 లో 1 70 Fourth Five Year Plan లో మనము యిచ్చినటువంటి estimates 2 41% మాత్రమే వుంది మూడవ పంచవర్ష ప్రణాళిక లో roads కు ఎట్టి ప్రాముఖ్యం యివ్వలేదు Roads చాలా అవసరము అన్న విషయం ప్రతివారు గ్రహించారు Produce చేసినటువంటి సంపదను మార్కెట్టుకు చేర్చాలన్నా export చేయాలన్నా కావలసినటువంటి Roads లేకపోతే చాలా యిబ్బంది అవుతుంది లోగడ పద్ధతులు లేవు ఒకప్పుడు 3 టన్నులు, 2½ టన్నులు లారీలే తిరుగుతుండేవి ఈరోజున 10 టన్నులు 20 టన్నుల లారీలు తిరుగుతున్నాయి అంటే రోడ్డు మీద వేయవలసిన crest యిదివరకు 12 6 లు ఉంటే ఇప్పుడు 26 crest ఉంచగలిగిన అవసరము ఏర్పడుతున్నది Roads ను complete గా remodel చేయవలసిన అవసరము ఉంది 1967 వ సంవత్సరములో 20 సంవత్సరాల ప్రణాళిక ఒకటి వేసి 450 కోట్ల రూపాయలు ఉన్నట్లయితే ఉన్నటువంటి మొత్తము roads ను సక్రమంగా ఉపయోగ పరచడానికి వీలు అవుతుందని total mileage ను 28 500 మైళ్లకు పెంచవలసిన అవసరముందని జిల్లా పరిషత్తు క్రింద ఉన్నటువంటి 20 000 మైళ్లను పెంచవలసిన అవసరముందని అనుకున్నాము- కాని ఖర్చు పెట్టలేదు ఇప్పుడు Motor Vehicles Act క్రింద వన్ను వసూలు చేస్తున్నాము Tyres మీద వసూలు చేస్తున్నాము డిజిల్ ఆయిల్ మీద వసూలు చేస్తున్నాము ఇవన్నీ roads కొరకు ఉపయోగించినట్లయితే ఏటా దాదాపు 15 కోట్ల రూపాయల ఆదాయము వస్తున్నది ఆ ఆదాయాన్ని యితరత్రా మళ్ళించకుండా roads మీద ఖర్చుపెట్టవలసిన అవసరమువుంది అలాగే irrigation శాఖలో water rate ను వసూలు చేస్తున్నాము- దానిని యితరత్రా ఎందుకు మళ్ళించాలి? దీనిలోనుండి Rs 4/ per acre మనము ఎందుకు ఖర్చుపెట్టకూడదు? ఏ Department లో వసూలు చేస్తున్నది ఆ డిపార్టుమెంటులకే ఎందుకు ఖర్చు పెట్టకూడదని అడుగుతున్నాను అట్లా ఖర్చు పెట్టినట్లయితే ఆయా శాఖలతో అభివృద్ధి సాధించడానికి వీలుఉంది

శ్రీ బి వి రమణయ్య (అల్లూరం) —గౌరవ అధ్యక్షా ఇవ్వాళ దాదాపు 67 డిమాండ్లమీద అనేక విషయాలమీద చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు మొట్టమొదట ఇరిగేషన్ సమస్యమీద మాట్లాడేటప్పుడు major irrigation మాట అలావుంచి, minor irrigation పైన ప్రభుత్వం చాలా శ్రద్ధ వహించి, చాలా తక్కువడబ్బుతో ఎక్కువ లాభాన్ని పొందేవిధానాన్ని ప్రభుత్వం రూపొందించాలని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో drainage లేక బాధపడుతున్న రైతాంగానికి కాస్త విముక్తి కల్పించవలసినదిగా పదేపదే ప్రభుత్వాన్ని కోరడం జరుగుతున్నది Minor Irrigation కు సంబంధించి, Delta ప్రాంతములో ఉభయ గోదావరి జిల్లాలలో ఒక పథకము తయారు చేయాలని, drainage ఏర్పాటు చేయాలని దానిద్వారా 26 లక్షల ఎకరాల భూమికి లాభము ఉంటుందని మిత్రా కమిటీవారు చెప్పిన ప్రకారం 27 కోట్ల రూపాయలు రైతుల దగ్గర రాబట్టేదానికి కావలసిన administrative sanction

చేసి Technical Asistance యిచ్చి డబ్బు మాత్రము రైతుల దగ్గర తీసుకుని ఖర్చు పెట్టే విధానాన్ని యిటీవల గౌరవ మంత్రిగారు ఏర్పాటుచేసిన ఇర్రిగేషన్ సమావేశములో చెప్పడం జరిగింది అయితే వాస్తవానికి ప్రజలు ముందుకు రావడం మంచిదే—Delta ప్రాంతములో కూడా కొంతమంది రైతులు యీ drainage cess వేస్తే మంచిదనే అభిప్రాయము పడినప్పటికీ పూర్తిగా నూటికి నూరుపాళ్ళు భారము రైతులమీద వేస్తామన్నప్పుడు తాత్కాలికంగా వారికి ఉండే బాధకొద్ది drainage cess వేయండి అన్నప్పటికి అది వసూలు చేసే కార్యక్రమము వచ్చినప్పుడు రైతులు హృదయపూర్వకంగా నూటికి నూరుపాళ్ళు యివ్వగలుగుతారా? డబ్బునంతా రైతులను యివ్వమని ప్రభుత్వము అడగడములో ధర్మం ఉందా అనేది ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను ఈ రోజు మిత్రాకమిటీవారు చెప్పిన recomendations అన్ని అమలు జరపాలంటే, 27 కోట్లరూపాయలు-ఎకరానికి రు 25 ల చొప్పున రైతుదగ్గర తీసుకొని 4 5 సంవత్సరాలలో యీ డబ్బునంతా ఖర్చుపెట్టి వేరే ఒక Body లాంటిది constitute చేసి ప్రభుత్వంతో సంబంధములేకుండా యీ కార్యక్రమము నిర్వహించాలనే అభిప్రాయానికి నేను వ్యతిరేకము కాదుగాని రైతులను సంప్రదించి వారి ఆమోదము తీసుకోవడం చాలామంచిది అయితే ప్రభుత్వము దృష్టిలో యీ సంవత్సరము రాబోయే 5 6 సంవత్సరాలలో కూడా ప్రభుత్వ ఆర్థికస్థితి చక్కబడదేమో! అందుచేత యీ లోపల మనము ఏమిచేయాలి? రైతుల మధ్య, ప్రభుత్వముమధ్య ప్రజాప్రతినిధులమధ్య సమన్వయ సంఘాలు ఏర్పాటు చేసి యీ కార్యక్రమము రూపొందించడంలో కృతకృత్యులము కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను—రెండవ విషయము తూర్పుగోదావరిజిల్లాలో అమలాపురం తాలూకాలో ఒకచిన్న minor irrigaton proposales ఉంది అది కొత్త canal కూడ కాదు మంత్రిగారికికూడా యిదివరకు చెప్పాను It is on extension of canal బండారు లంకనుంచి 2 3 గ్రామాలకు link కలిపే canal ఉంది నాలుగు గ్రామాలలో దాదాపు అయిదు లక్షల రూపాయలు ఖర్చు పెడితే రెండు వేల ఎకరాలు కోనసీమలోకివచ్చి సంవత్సరానికి 40 వేలబస్తాల ధాన్యం యివ్వ గలిగినటువంటి చిన్న ప్రాజక్టునుకూడా యివ్వలేకపోతే నిజంగా అదిచాలా హాస్యాస్పదమైన విషయము—Public expenditure లో ఒక building మీద ఖర్చు పెట్టే అంత ఖర్చుకూడా కాదు దీనివల్ల ప్రతిసంవత్సరము 40 50 వేలబస్తాల ధాన్యం వస్తుంది మంత్రిగారు పునరాలోచనచేసి దానికి administrative sanction యివ్వాలి వారుకూడా betterment levy యివ్వడానికి సిద్ధముగా ఉన్నారు— కాని డబ్బుఅంతా సమకూడిన తరువాతనే పనిప్రారంభిస్తామనేదిగాకుండా ముందుగా ఆకార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను, పంచాయితీరాజ్ విషయము చాలామంది చెప్పారు ముఖ్యంగా ఉపాధ్యాయులమీద జులుం అధికారం పోదా అన్ని ఉపయోగించి పాతికమైన రాజకీయ వ్యవహారాలను నడిపించటానికే యీ పంచాయితీరాజ్ తప్ప అంతకంటే లేదు ఈ రోజున కోనసీమలోని ముమ్మిడివరము పంచాయితీసమితిలో ఒక president గారు మారిన తరువాత

యింకొక president గారు వస్తే అది యిటుగాని పరిస్థితిలో 70 మందిని ఒక link గా ఏర్పాటుచేసి ఉపాధ్యాయులను బదిలీచేశారు. G O కు వ్యతిరేకంగాకూడా చేశారు-మన హోదాను అంతా యిటువంటి పనులు చేయడానికి అమాయకులైన ఉపాధ్యాయులమీద ఉపయోగించడము ధర్మంకాదని మనవిచేస్తున్నాను. తర్వాత యింకాఎన్నో ఉన్నాయి మహా రాష్ట్రంలో directగా జిల్లాపరిషత్తుకు member ను ఎన్నుకొనేవిధానం ఉంది అది సవ్యంగా, ఆమోదంగా ఉంటే ఆపద్ధతికూడా మంచిదేమో చూడాలి చాలామంది minor irrigation జిల్లా పరిషత్తులనుంచి తీసివేయాలని అన్నారు. Education social welfare కూడా తీసివేయాలని అంటున్నారు ఇవన్నీ తీసివేస్తే పంచాయతీలు స్కెల్టన్ పంచాయతీలుగా మిగులుతాయి తప్ప సార్థకం లేదని చెబుతున్నారు. Municipality సమస్య వచ్చినప్పుడు మున్సిపాలిటీ మంత్రిగారు చెప్పారు. L I C దగ్గరనుంచిగాని మరొకచోటునుంచిగాని 10, 12 లక్షలు loane తెచ్చుకొంటే దానిని ఒక fixed deposit లో వేసుకోవడానికి, rules permit చేయకండి-ఆ Municipalities ఒక్క నయాపైసా కార్యక్రమం కూడా చేబట్టడానికి అవకాశం లేనప్పుడు ఏమిచేయాలి. అమలాపురం Municipality L I C నుంచి 10 లక్షలు తెచ్చుకొని fixed deposit లు వేసుకోవడానికి వీలులేకపోతే ప్రభుత్వం దానిని అమలుపరచకపోతే అదిఎవరుతిన్నట్లు ? Rules permit చేయకపోతే G O ను మార్పుచేయాలి. Municipality లో ఉన్న Employees-liberilised pension scheme-1961 లో retire అయినవారికి అవకాశాలుకల్పించడంలేదు. ఆంధ్ర తెలంగాణాలో ఒక రకమైన వ్యత్యాసం ఉంది. ఆంధ్రలో కూడా teaching staff కి లేనటువంటిది ministerial staffకి ఎందుకు అంతులు ఎత్తించాలి. Communication సమస్య వచ్చినప్పుడు గౌతమినదిమీద వశిష్టనది రెండు bridges కట్టరు. Bridges ఏర్పాటుచేయటం అంటే, black market కు రవాణాకేసి, surplus గా ఉన్న జిల్లాలనుంచి deficit గా ఉన్న జిల్లాలలో bussness చేసుకోవడానికి ఉపయోగపడుతుందితప్ప ఇంకొకటి కాదు. Central Deltas లో చాలా ముఖ్యమైనప్రాంతాలకు communication కు అమలులోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకుఇంత ఆలస్యం జరుగుతుంది నా కు తెలియటంలేదు. Communication సమస్య వచ్చినప్పుడు canal navigation గురించిచెప్పాలి. అమలాపురం తాలూకాలో గోపాలలంక అనే ఏటి కాల్వఉంది. ఏటికాల్వనుంచి గోదావరిలోకి గోదావరినుంచి నర్సాపురంలో ఉన్నటువంటి ఏటికాల్వలోకి వచ్చి బకింగ్‌హామ్ కాల్వద్వారా కొబ్బరి bussiness చేయడానికి అవకాశం ఉంది. దీనిని 80 సంవత్సరాలనుంచి కోరుతున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. Social Welfare సమస్య వచ్చినప్పుడు ఇదిచాలా పెద్ద సమస్య. Harijan Hostel ను scholorships ఇవ్వటం boarding గ్రాంట్లు ఇవ్వటమే హరిజన welfare అనుకొంటే ఇది సార్థకంలేని కార్యక్రమంఅని చెబుతున్నాను. కొన్నిచోట్ల ప్రజలు సామాజిక ఆర్థిక వైజ్ఞానిక రంగాలలో వారు సర్వతోముఖ అభివృద్ధిని కోరుతున్న సమస్యలలో ఒక 6 కోట్ల రూపాయలు దానికి ఖర్చుచేస్తున్నారు. Trible welfare, హరిజన welfare, Women welfare

economically backward classes నూటికి 80 వంతులు ఉన్న ప్రజలకు ఎన్నో సమస్యలను దానిలో పెట్టి—Social Welfare కు 5 కోట్లు ఖర్చు పెడుతున్నాం అంటే Social Welfare కు చాలా అన్యాయము చేస్తున్నారని చెపుతున్నాను. ఒక ముఖ్యవిషయము ఉదహరించవలసి ఉంది. ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డిగారు కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామంలో జరిగిన విషయం ప్రస్తావించారు. నెలరోజుల క్రితం ఒక హరిజన బాలుడిని ఒక పందిరికి కట్టివేసి కిరసనాయిలు పోసి తగలబెట్టినట్లు చెప్పబడింది—The Chief Minister stated that the Harijan boy was burnt alive by some persons on the subject of theft in Kanchikacherla village in Krishna district on February 14th దాన్ని గురించి తాతక్కాలికంగా ఊరుకొన్నప్పటికీ—Elders condemn bringing of Harijan boy New Delhi—అనేటటువంటిదాన్ని రాజ్యసభలో తీసుకువచ్చి—ఒక హరిజన బాలుడిని కృష్ణాజిల్లాలో సజీవంగా కిరసానాయిలు పోసి తగలబెట్టటం జరిగితే—పెద్ద పెద్ద crimes అన్నీ detect చేస్తున్నా ఈ seditious crime విషయములో, నెల రోజులు అయిపోయినా ముద్దాయిలు దొరకలేదంటే ఆంధ్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని చెబుతున్నాను. దురన్యాయం కొంతమంది దుష్టశక్తులు, కృష్ణాజిల్లాలో దోపిడీలకు మానవ కిరాతకమైన చర్యలను చేసేవారిని పట్టుకోలేదంటే, అసమర్థ ప్రభుత్వం అని చెబుతున్నాను. Home శాఖా మంత్రిగారుకూడా time to time telephone, wireless లో మాట్లాడుతూ సంగతి తెలుసుకొంటున్నారు. శాసనసభలో ముఖ్యమంత్రిగారు Gazetted Officers గురించి చెప్పారు 2 667 మంది Gazetted Officers అయితే, Scheduled Caste కు చెందినవారు 15 Scheduled Tribes కు చెందినవారు 18 మంది ఉన్నారు ప్రభుత్వం ఇచ్చిన కోటా Scheduled Casts 14 % Scheduled Tribes 4 % ఇది ఇట్లా ఉంటే ఇది ఎంతకాలానికి casty అవుతుందని అడుగుతున్నాను. ఈరకంగా చేసుకుపోతే, ఎన్ని సంవత్సరాలు Constitution ప్రకారంగా వారు ఈ రూలును పునరుద్ధరణ యగలరు ? ఇది పేపర్లలో statements ఇవ్వడానికి ప్రజలదగ్గరకు పోయి, హరిజనోద్ధరణ చేస్తాం అని చెప్పడానికి ఉపయోగపడుతుందా అని అడుగుతున్నాను. Scheduled Caste కు, retrenched persons కు probation ఇస్తూవుంటే Home Minister circular ఆధారంగా ఒక G O issue చేశారు ముఖ్యమంత్రిగారు జూలై 11 వ తేదీన హామీ ఇస్తే, retire అయినవారిని retrospective గా నే అవకాశం ఉండదన్నారు. ఒక నిమ్నజాతీయుడు rules ప్రకారంగా promotion కోసం High Court కి వెడితే High Court అతని వాదం అంగీకరించి—Governor has no power to make rule restrospective అని High Court verdict ఇస్తే, ఇంతవరకూ ప్రభుత్వం High Court mandateని కూడ గౌరవించకుండా Scheduled Castes ని గమనించటంలేదు. Scheduled Castes వారు ఇట్లా ప్రతి చిన్న విషయానికి High Court కి వెళ్లగలుగుతారా అని మనవి చేస్తున్నాను. ఇటువంటి విషయాన్ని సాకల్యంగా విచారించి న్యాయం కలుగచేయాలని కోరుతున్నాను

శ్రీ ఎ హెచ్ సుబ్బారాయుడు (తాడ్పత్రి) —అధ్యక్షా! ఈ Demand ను బలపరుస్తూ కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని అనుకొంటున్నాను మన రాష్ట్రం తరతరాలనుంచి కరువుకు నిలయంగా ఉంటూ రాయలసీమప్రాంతం ప్రతి సంవత్సరం కరువుకు గురిఅయి బాధపడుతూ ఉంటే, ఏదో తాత్కాలిక ఉపశాంతిమాత్రమే చేస్తున్నారు కేంద్రప్రభుత్వం దేశం మొత్తంపైన కరువుప్రాంతాలకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి, ఆ ప్రాంతాలను కరువునుంచి తొలగించడానికి పూనుకొన్న సందర్భంలో ఒక విషయం గట్టిగా చెప్పదల్చుకొన్నాను కర్నూలు కడప అనంతపురం జిల్లాలకు సంబంధించినంత వరకు చిత్తూరుజిల్లాలో major గా ఉన్నటువంటి నీటివనరులను, కృష్ణా గోదావరి తుంగభద్ర నీరు ఆ ప్రాంతాలలో పారుతున్నప్పటికీ దురదృష్టవశాత్తు సరిగా వినియోగించటంలేదు వాటిని సద్వినియోగం చేసినట్లయితే ఈ మూడు జిల్లాలలో చాలాభాగం కరువునుంచి తొలగించగలుగుతాం కాని ప్రభుత్వ లోపంవల్లనే ఇదంతా జరుగుతోంది ఇప్పుడేగాకుండా ఆంధ్రరాష్ట్రం ఉన్నప్పుడుగాని, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోగాని రాజగోపాలాచారి time లో గాని ఈ విషయములో ఒక Master Plan ఉన్నదా ? త్రికరణశుద్ధిగా, ఆ ప్రాంతాలను కరువునుంచి తొలగించడానికి ప్రయత్నించారా అని అడుగుతున్నాను శాసనసభలో 10 15 సంవత్సరాలుగా అరణ్యరోదనంగా చెబుతున్నాం Plan వేస్తున్నాం, allotment చేస్తున్నాం irrigation కోసం కోటానుకోట్లు ఖర్చు చేస్తున్నాంకాని ఏ రకముగా చేశారు తాత్కాలికముగా ఏవో schemes వేయటమేతప్ప ఏ ప్రాంతములో ఏ స్థలంలో ఎంత నీరు పారుతోంది ఏ ప్రాంతాలకు వాటిని ఉపయోగించాలి అనే దానిలో న్యాయము కలుగజేయటం లేదనే అనుమానాలు ఉన్నాయి రాయలసీమనుంచి వచ్చిన శాసనసభ్యులంతాకూడా కృష్ణా నీటిని కర్నూలు, కడపలకు గండికోటద్వారా తుంగభద్రనుంచి వచ్చే నీటిని సముద్ర మట్టానికి 9 వందల అడుగులపైన ఉన్న కర్నూలుజిల్లా అనంతపురంజిల్లా కడపజిల్లాలోని పులివెందల తాలూకాలకు నీటిని అందించవచ్చు మాకు మాగాణి కావాలి వరి పొలం కావాలనే ప్రసక్తి లేదు ఆంధ్రప్రాంతంనుంచి కానివ్వండి లేక తుంగభద్ర లేక కృష్ణా నీరు కానివ్వండి ఇస్తే వేల ఎకరాలను కరువునుంచి రక్షించడానికి వీలవుతుంది ఆరకంగా చేసినట్లయితే ఎక్కువప్రాంతం కరువునుంచి బైటపడే అవకాశం ఉంది తుంగభద్ర నీటిని కర్నూలుద్వారా పులివెంగల తాలూకాకు supply చేస్తున్నారు గండికోటద్వారా supply చేస్తున్నారు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు irrigation జరిగినా allotment జరిగినా తర్జన భర్జనలు జరిగినా—నాగార్జునసాగర్‌కు allotment కావాలనే ఉద్దేశ్యముతో మద్రాసు రాష్ట్రానికి కృష్ణా నీటిని తీసుకుపోవాలనే ఆందోళనవల్ల అనాడు సిద్దేశ్వరము కట్టడానికి పూనుకొన్నాము పోగొట్టుకోవడమే కాకుండా ఈ నాడు తిరిగి కృష్ణనీటిని కర్నూలు కడప జిల్లాల మీదుగా గండికోటకు నెల్లూరు సోమశిల ప్రాజెక్టుకు అందించడం వీలు పడుతుందా లేదా అన్న సందేహాలు కూడా వున్నాయి కనుక ఈ సందర్భంలో నీటి పారుదల శాఖా మంత్రిగారికి ముఖ్యమంత్రిగారికీ కూడా ఒక విషయం

మనవిచేయదల్చుకున్నాను. మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల నుంచి కృష్ణ నీటి పంపకం వచ్చినప్పుడు రాయలసీమ జిల్లాలకు సంబంధించి—ఎందుకంటే మేము పై భాగాన వున్నాం. అదే కాకుండా అది కరువు కాటకాలకు నిలయమైన ప్రాంతం. వాటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి, మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి మన వాటాను మనం సంపాదించాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటె నాగార్జున సాగర్ రెండవ దశ కూడా మనకు కావలసిందే. రేపొద్దున శ్రీశైలం నుంచీ కృష్ణా పెన్నారు నుంచీ, ఏ ప్రాంతంలో అయితే పారుదలకు అవకాశాలు వున్నాయో ఆ ప్రాంతం అంతటికీ కూడా— శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు ఆ ప్రాంత్యానికి నీరు అందించవచ్చు. తుంగభద్ర ఎగువ కాలువ క్రింద మూడు పంటులలో ఒక పంట తరి అనిన్నీ 2 పంటులు మైరు అనీ వుంది. అది కూడా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రూలు అనేది కూడా పోయింది. దురదృష్టవశాత్తు రేగడి పొలాలు వుంటే త్రాగడానికి మంచినీళ్లకు కూడా నోచుకోని ఊళ్లు ఎన్నో వున్నాయి. వాటికి నీరె ఇవ్వడం లేదు. కాని చెరువులు కాలువలూ వున్న ప్రాంతాలకు నీరు యివ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారిని ఒక విషయం అడగదలచుకున్నాము. నిజంగా ఎక్కువ ప్రాంతాన్ని కరువు నుండి రక్షించాలనే ఉద్దేశ్యమే గనుక వారికి వుంటే వాటాల ప్రకారం వున్న నీటిని పంచి పెట్టండి. వర్షించనప్పుడు ఒక తడో రెండు తడులో యిస్తే కొర్రో కొన్నో ప్రత్తో ఏదో ఒకటి పండించుకుంటారు. ఆ ప్రాంతంలో వుండే వారు మంచి నీరు త్రాగడానికి నోచుకోగలుగుతారు. ఎగువ కాలువ నుండి పారుదలకు అవకాశం వుండి కూడా లేకుండా పోయింది. ఈ మధ్య ఫలివెందల తాలూకాలోని లక్షలాది విలువైన చీని బత్తాయి తోటలు నాశనం అయిపోయాయి—నీరు లేక. అదే విధంగా గొట్టు మర్రి బ్రాంచి అని ఒకటి వుంది. వేరేమో గొట్టు మర్రి బ్రాంచి కాని 17 మైళ్ల ముందే ఆ కాలువను అపుజేయడం జరిగింది. ఆ ప్రాంతంలో విపరీతంగా చీని బత్తాయి తోటలు వున్నాయి. కనుక ముందు ప్రభుత్వ పాలసీలో వున్న లోపాలను సవరించుకొంటే ఎక్కువ ప్రాంతాన్ని కరువు నుండి రక్షించడానికి వీలవుతుంది. కొన్ని మైనర్ ఇరిగేషను స్కీములు అమలు చేస్తే మేజర్ ప్రాజెక్టుల నుండి వచ్చే నీటిని పై భాగాలకు తరలించే అవకాశం కూడా వుంటుంది. సంజీవరెడ్డిగారు ఒక సారి మా జిల్లాకు వచ్చి తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టను గురించి ఇతర ప్రాంత్యాలను గురించి పరిశీలించాలని మనవి చేస్తున్నాను. అది dry category క్రింద చేశారు. అయితే ఆ భూములకు సంబంధించిన నీటి హక్కుల విషయమై సందేహాలు వచ్చాయి. ఆ నీటి హక్కులకు రక్షించ వలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అట్లా చేయకపోతే తగాదాలు, రగడలు ఏర్పడతాయి. ఈ విషయం రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. దీన్ని గురించి కూడా ఆలోచించాలని యిప్పుడు నేను చెప్పిన అన్ని విషయాలపై తగుచర్యలు తీసుకుంటారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఓ వెంకటసుబ్బయ్య (వెంకటగిరి) — అధ్యక్షా! నీటి పారుదల శాఖా మంత్రిగారు సోషల్ వెల్ ఫేర్ మంత్రిగారు తదితరులు ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను Social Welfare గురించి గౌరవనీయులైన సభ్యులు అనేక సూచనలు చేశారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఈ పద్దుక్రింద సుమారు కోటి రూపాయలు ఎక్కువ కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం ఈ Social Welfare Department అనేక శాఖలలో వుంది శ్రీ రమణయ్యగారు చెప్పినట్లు యిదంతా కేవలం హరిజనులకు కాకుండా old age pension విధవలకు యింకా యితర వర్గులకు కూడా ఖర్చు పెట్టబడుతోంది ఈ Social Welfare క్రింద assignment of lands చేస్తున్నారు ఇది చాలా జాప్యం జరుగుతోంది Compensation యిచ్చేటప్పుడు average ని యిస్తున్నారు అంటే సుమారు 4, 5 సంవత్సరాల value తీసుకొని దానికి compensation యిస్తున్నారు దానికి రైతులు ఎవరూ ఒప్పుకోవడం లేదు కనీసం ఆ సర్వే నెంబరులో వున్న ఒక ఎకరావిలువను యివ్వనిదే ఈ భూములు యిచ్చేదానికి ఎవరూ ఒప్పుకోవడం లేదు House Construction కొరకు పూర్వం యిచ్చేదానికంటె 50 రూపాయలు ఎక్కువ చేసినందుకు సంతోషం ఇదివరకు డబ్బంతా కంట్రాక్టర్లకు యిచ్చేవారు ఆ కంట్రాక్టర్లు సరిగా నిర్మాణం చేయని కారణంగా డబ్బంతా వృథా అయిపోయేది వెంకటగిరి Constituency లో సరసారెడ్డి పల్లె ఒకటి ఉంది అక్కడ యిళ్ల నిర్మాణం ఒక కంట్రాక్టరు గారికి యిచ్చారు 80 వేల రూపాయలు యిచ్చారు హరిజనుల యిళ్ల నిర్మాణం కొరకు కాని ఈ రోజువరకూ ఒక్క యిల్లుకూడా నిర్మాణం కాలేదు ప్రభుత్వం యిచ్చిన డబ్బు సరిగా వినియోగిస్తున్నారో లేదో supervision లేకపోతే ఆ డబ్బంతా దండగ అయిపోతుంది యిప్పుడు యిచ్చే నూరు రూపాయలుకూడా చాలదని యింకా ఎక్కువ చేయాలని మనవి చేస్తున్నాను మిత్రులు కొంత మంది ఈ హాస్టళ్లు సరిగా పని చేయడం లేదని ఆరోపణ చేశారు అది వాస్తవమే అన్ని వసతి గృహాలు సరిగా పనిచేయడం లేదు అందువల్ల ప్రభుత్వం సరిగా పని చేసే హాస్టళ్లను మాత్రమే ప్రోత్సాహపరచి పనిచేయని హాస్టళ్లను నిరుత్సాహపరచవలసిందని కోరుతున్నాను ప్రస్తుతం boarding grants 20 రూపాయలు యిస్తున్నారు ఈ సంవత్సరం కాలేజి వాళ్లకు 20 రూపాయల నుండి 30 రూపాయలకు పెంచినట్లు ప్రభుత్వం వారు చెబుతున్నారు చాలా సంతోషం అయితే College వారికే కాకుండా తక్కిన boarding grants కూడా 20 కంటె ఇంకా ఎక్కువ చేయవలసిందిగా ప్రభుత్వమువారిని కోరుతున్నాను ఇప్పుడు ఈ subsidised hostels మాత్రమే కాకుండా scholarships hostels కొన్ని ఇస్తున్నారు దానిలో 15 రూపాయలవరకు ఇస్తున్నారు ఇది చాలా తక్కువ దీనినికూడా boarding grants మాదిరిగా 20 రూపాయలు చేస్తే బాగుంటుందని ప్రభుత్వమువారికి తమద్వారా మనవిచేస్తున్నాను అధ్యక్షా ఈ social welfare క్రింద 586 schools ఉన్నాయి ఇంతకు పూర్వము ఈ Social Welfare Department direct గా Collector control లో ఉండేది

ఇప్పుడు సమితులకు ఇచ్చారు ఈ సమితులవల్ల ఈ పాఠశాలలో అంత ప్రోత్సాహకరంగా పనిచేయడములేదని నా అభిప్రాయము ఎందువల్లనంటె పిల్ళకు transfers మాటి మాటికి ఉంటున్నాయి Samithi school నుంచి social welfare chool కు Social Welfare school నుంచి Samithi school కు transfer చేస్తున్నారు కాబట్టి ఇవి అంత సక్రమంగా పనిచేయడము లేదని మనవిచేస్తున్నాను ఇక్కడ ఈ schools కు mid day meals ఇస్తున్నారు ఒక వ్యక్తికి 20 పైసలు ఇస్తున్నారు ఈ రోజులలో 20 పైసలతో ఎంత మాత్రం భోజనం పెడతారో మనము ఆలోచించవలసివున్నది ఈ మొత్తము కూడా ప్రభుత్వమువారు కొంచెము ఎక్కువ చేయవలెనని మనవిచేస్తున్నాను

అధ్యక్షా, employment విషయములో ఇదివరకే గౌరవనీయ శాసన సభ్యులందరు చెప్పారు ఈ హరిజనులకు 14 percent అనేది కేవలం కాగితాల మీద ఉన్నదే గాని ఎక్కడకూడా ఈ percentage హరిజనులకుగాని Scheduled tribes కు 4 percent గాని పాటించడంలేదు అందువల్ల రమణయ్యగారు చెప్పినట్లుగా ప్రభుత్వమువారు వెంటనే Public Service Commission ఒక హరిజన మెంబరును వేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అధ్యక్షా ఈ Social Welfare Department ఇంత బాగా పని చేస్తున్నదని అనుకుంటున్నా గాని హరిజన వాడలలో ఇప్పటికి కూడా త్రాగేడి నీరు supply చేసే బావులు లేవు అయితే ఒక జిల్లాకు సంవత్సరానికి కేవలం 2 3 5 మాత్రం ఇస్తున్నారు ఇవికూడా 12 14 సంవత్సరాలకు, ఒక 20 బావులు మాత్రమే వచ్చాయి తక్కిన హరిజనవాడలలో బావులులేవు అయితే పంచాయితీ సమితులలో గాని జిల్లాపరిషత్తులలోగాని వచ్చిన fund లో 15 percent హరిజనులకు tribes కు వినియోగపరచవలెనని ప్రభుత్వ ఉత్తరువులు ఉన్నా ఎవరూ దానిని ఖాతరు చేయడంలేదు సమితులలో ఐదవ Standing Committee ఉన్నది ఇది కేవలం ఏమిపనిచేస్తున్నది అంటే వసతిగృహాలయొక్క బిల్లులు pass చేసేది తప్ప ఇంక ఏమని నాకు కన్పించడం లేదు నేను జిల్లాపరిషత్తులో అయిదవ Standing Committee Member అయినాకూడా వసతిగృహాలకు బిల్లులుమాత్రం pass చేస్తున్నాము తక్కిన కార్యాలేమీ ఇందులో కన్పడడం లేదు అందువల్ల ఈ 15 percent ఉత్తరువును తూచ తప్పకుండా జిల్లాపరిషత్తులలో పంచాయితీసమితులలో అమలుపరచ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అధ్యక్షా గతసంవత్సరం ఈ scholarships విషయంలో చాలా గందరగోళము చాలా ఆలస్యము అయింది ఈసంవత్సరం ప్రభుత్వ ఉద్యోగులు అయితేనేమి ఆ department అయితేనేమి చాలా చక్కగా పనిచేసి ఫిబ్రవరి ఆఖరు వరకే ఈ scholarships అన్నీ పూర్తి చేసినందుకు వారిని అభినందిస్తున్నాను తరువాత minor irrigation విషయంలో 1 2 విషయాలు చెప్పుతున్నాను, మా constituency చాలా వెనుకబడిన ప్రాంతము మన నీటి పారుదల శాఖామాత్యులు ఇక్కడ ఉన్నారు వారు మాకు ఒక scheme ఇచ్చారు కాని ఇంకా spill ove

works ఉన్నవి వారు కొంత ధనాన్ని కేటాయించారు ఆ ధనం చాలదు ఇంకా ఎక్కువగా వారు ఇస్తారు అని హామీ ఇచ్చారు గనుక దయచేసి ఆ 2 schemes ను పూర్తి చేసేదానికి ఎక్కువ ధనసహాయాన్ని ఇస్తారని వారికి మనవి చేస్తూ అంతటితో సెలవు తీసుకొంటున్నాను

శ్రీ మహమ్మద్ రజబ్ అలి (ఖమ్మం) - అధ్యక్షా అనేక రకాల demands అన్నీకలిసి ఒకేసందర్భంలో ఇక్కడ చర్చ సాగుతుంది నిజంగా ఒక demand కు కూడా న్యాయం కలిగి చాలంటే కొంచెము ఇబ్బందిగా ఉన్నది అయితే మొట్టమొదటిసారిగా ఇక్కడ అనేకమంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు అనుకొండి ముఖ్యంగా ప్రతిపక్షము తరపునుంచి చెప్పిన మిత్రులుకూడా ఉన్నారు వీటిని ఏదో గతంలో జరిగిన కార్యక్రమాలపైన ఒక సమీక్షగా గాని దానిలో జరిగినటువంటి అవకతవకలు అని చూసేటట్లుగా ఉండాలి భవిష్యత్తు కార్యక్రమాలలో మేము ఇచ్చేటటువంటి సూచనలు ఏదృష్టితో ఇస్తామో, అదృష్టితోనే అఉద్దేశంతోనే మంత్రివర్యులు వాటిని స్వీకరించాలని నేను ప్రార్థిస్తున్నాను మొట్టమొదట్లో ఒక complaint అదేమిటంటే పైనుంచి క్రిందిదాకా administration లో ఒకరకమైనటువంటి అవకతవకలు జరుగుతున్నాయి మంత్రివర్యులతోసహా మేము స్థానిక సమస్యలను గురించి జరుగుతున్నటువంటి మంచిచెడ్డలు గురించి మేము విజ్ఞప్తులు పంపించినా వాటికి కనీసం సమాధానాలుకూడా వారినుండి రావడంలేదు నేను స్పష్టంగా చెప్పాలంటె Chief Minister గారి పేరుతో ఒక letter డిసెంబరులో పంపించాను అది P W D Department లో 1100 మంది Supervisers ను retrench చేసిన సందర్భములో ప్రభుత్వము దానిని త్వరగా ఏదోరకంగా policy గా తీసుకొని వారికి ఉద్యోగభృతిని కల్పించాలనే ఉద్దేశంతో పంపించినాను కనీసం acknowledgment కూడా దానికి రాలేదు ఇక జిల్లా పరిపాలన ఏవిధంగా జరుగుతుందంటె మంత్రులయొక్క tour programmes ఇచ్చేటటువంటి అహ్వానాలమీద తేదీలు ఉండవు సమయం మాత్రం వేస్తారు ఈమధ్యన ఒక నెలరోజునక్రితం Panchayat Raj Minister గారు ఖమ్మంమెట్టు వచ్చినసందర్భంలో ఒక అహ్వానం పంపారు దానిలో కనీసం date లేదు కలెక్టరుగారు అహ్వానించారు ఆ time మాత్రం 8 గంటలకు అని వ్రాశారు పంచాయితీబోర్డు ప్రసిడెంట్లు వగైరా వగైరా అందరితో సమావేశంఅవుతున్నారు జిల్లాపరిషత్తు ఆఫీసులో గనుక మీరుకూడా రమ్మని అన్నారు కాని దాంట్లో తేదీలేదు ఇది, అధ్యక్షుల ద్వారా నేను పంచాయితీరాజ్ మినిస్టరుగారికి నేను చూపించాలని అనుకొంటున్నాను ఇకపోతే Social Welfare Department కు సంబంధించి నటువంటి విషయాలు కొన్ని మనవి చేయాలని అనుకొంటున్నాను ముఖ్యంగా ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి గత 20 సంవత్సరాల నుంచి నేను ఈ social work field మీద ఉండి పెట్టించినటువంటి petitions అనేకము ఉన్నాయి నేను ఖమ్మం నియోజకవర్గము నుంచి ఎన్నికైనాను ఖమ్మంతాలూకాలో ఒక గ్రామంలో జన్మించిన వాడిని 20 ఏళ్ళ నుంచి

నేను political field లో ఉండి పెట్టించినటువంటి petitions ఈ నాటికి ఏమైనా పరిష్కారం అయినాయా అంటె పరిష్కారం కాకపోగా గత అనుభవాన్ని చూస్తే ఖమ్మంజిల్లాలో పాలడుగులో ఒక colony కట్టించారు ఇప్పుడే మిత్రుడు చెప్పినట్లుగా దానికి గవర్నమెంటు 80 వేల రూపాయలు grant ఇచ్చింది ఆ కట్టించిన భవనాలన్ని ఈవేళ నేలమట్టం అయినాయి సర్దారెడ్డిగారు మా జిల్లా మంత్రిగారు కాబట్టి వారికి తెలియనటువంటి విషయాలు కానేకాదు అదే రకంగా మాకు పొరుగునే సుగాలీల తాండాఉంది అక్కడ ఒక లక్ష రూపాయాలు ఇచ్చారు ఆ లక్షరూపాయలతో నిర్మించినటువంటి భవనాలు ఒకటి కూడాలేదు అన్ని గాలికి లేచిపోయినాయి పైగా ఒక వివాదం ఏర్పడింది ఆ సమస్య మీదనే ఇదంతా చాలా మంది మేసేశారు అని అనుకొన్నారు దాని మీద తిరుగుబాటు చేసినటువంటి వాళ్ళను అమూలంగా మొన్న దొర్నకంటి station లో వాళ్ళను హత్యచేయడం జరిగింది Social Welfare Department లో జరుగుతున్నటువంటి fraud ను గురించి జరుగుతున్నటువంటి అన్యాయాలు గురించి లంబాడీలుగాని హరిజనులుగాని ఎక్కడైనాగాని మొత్తుకున్నట్లయితే వాళ్ళకు మోక్షంలేదు పైగా వాళ్ళకు హత్యలు వాళ్ళ ఇళ్ళు నాశనం చేయడం వాళ్ళను కచ్చేరీలపాలు చేయడం జరుగుతున్నది అంతేకాదు ఇంకా అనేక మైనటువంటి ఈ హరిజనులకు సంబంధించిన విషయాలు ఉన్నాయి పరిస్థితులు ఈరకంగా ఉంటే భద్రాచలంలో లక్షోపలక్షలు ఖర్చుచేసి ఆలయాలు ప్రాకారాలు, గోపురాలు కట్టి మంత్రివర్యులు యావన్మంది వచ్చి పెద్దపెద్ద ప్రారంభోత్సవాలు జరుపుతున్నారు దానికి చేరువగానె six furlongs దూరంలో ఉన్నటువంటి హరిజనవాడ, దుమ్ముగూడెం పోయేటటువంటి రోడ్డులో 25 గూడెములవాళ్ళు నివసిస్తూ ఉన్నారు ఈ వేళ prohibition land లో ఎక్కడ కూడా ఎవరూ ఆక్రమించకుండాలేరు వాళ్ళు ఇళ్ళు వేసుకొని అక్కడ నివసిస్తూ ఉంటే ఆ ఇళ్ళ నుంచి వారిని by force పోలీసు వాళ్ళతో స్త్రీ పురుషులు అనే వ్యత్యాసములేకుండా మెడల పెట్టించి కలెక్టరుగారు ఆ ఇళ్లను పీకేయిస్తే ఆ విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చి మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఇంత వరకు ఏలాంటి orders వేసినటువంటిది లేదు సాంఘిక సంక్షేమమంత్రి వర్యులైనా యీవిషయాలు ఆలోచించి దీనికి కలెక్టరు గారి భావ్యం ఏమంటే-విలువైన యీ భూములలో హరిజనులుమీకు భద్రాచలం దాపులో ఉండాల్సిన అవసరం ఏమిటని బూకాయిస్తున్నారు మాలాంటి ఎం ఎల్ ఏ లు పోయినా ఆ విషయాన్ని సామరస్యంగా స్వీకరించి పరిష్కరించే ధోరణిలేదు ఖమ్మం సమితిలో మాలపేట గ్రామంలో యిటీవల హరిజనులకు ఇళ్లస్థలాలు ఎక్వైర్ చేశారు ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ అయినవి ఎవార్డ్ యిచ్చారు ప్లాట్స్ చేయలేదు హరిజనులకుస్వాధీనంఈ విధంగా ఇళ్లసమస్యలు పరిష్కారంకాకుండా ఏళ్లతరబడి ఎందుకు ఉంటున్నవి హరిజనులలోగాని సుగాలీలలోగాని, ట్రైబల్స్‌లోగాని అసంతృప్తి ఎందుకు వున్నది? ప్రభుత్వంలో ఉన్నలోపమే కారణం గ్రామాలలోని భూస్వాములకు గ్రామాలకు అనుకొని

విలువైనభూములు ఉన్నాయి ఆ హరిజనులు ఆ భూములకు అనుకొని ఉంటారు హరిజనుల ఇళ్లస్థలాలకు ఆ భూములు యివ్వాలంటే, అవి ప్రభుత్వం యివ్వాలనుకొన్నప్పటికీ, భూస్వాములు అవి యివ్వము అంటారు అందువల్ల యీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఆగిపోతున్నాయి ఆ భూస్వాములు ప్రభుత్వం ఏజంట్సు కాబట్టి వారితో కయ్యాన్ని కొనుక్కొని పోరాటం తెచ్చుకునే యిష్టం లేనందున యీ సమస్య పరిష్కారంకాకుండా ఉన్నది గ్రామాలలో ఆ భూస్వాములను తమ ఏజంట్సుగా ఉంచుకొన్నంతవరకు యీ సమస్య పరిష్కారంకాదు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు — మంచినీటిబావులు ఇళ్లస్థలాల కార్యక్రమాలు—యివన్నీ పూర్తిఅయ్యేవరకు గట్టిగా ప్రయత్నించండి కాని ఒకవైపు అక్కడ భూస్వాములతో లాలోచిపడుతూ వారికి ఏజంట్సుగా ఉంచుకొన్నంతకాలం వారి భూములు ఎక్వైర్ చేసి హరిజనులకు యిస్తానంటే నమ్మను ఇవి అక్కడ వాస్తవంగా జరుగుతున్న విషయాలు

హాస్టల్ విషయంలో frand జరుగుతోందని చెప్పారు నా నియోజకవర్గంలో నాగులవంచగ్రామంలో drastic step తీసుకొని ఆయనను తొలగించారు మంచిదె ఆ రకంగా చేయాల్సినదే కాని భద్రాచలంలో కోయ హాస్టల్ ఉన్నది మూడు మాసాలవరకు డబ్బు పంపించనందువల్ల ఆ హాస్టల్‌ను మేనేజ్ చేసి వారిస్థితి ఏ రకంగా ఉంటుందో చూడండి ఇది కలెక్టరుగారి దృష్టికి సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్సు దృష్టికి తెచ్చి పరిష్కారం చేయమన్నారు కాని ఆ హాస్టల్స్‌ను మూడుమాసాలవరకు మూతవేయించారు సకాలానికి గ్రాంట్సు పంపించి హాస్టల్స్ రెగ్యులర్‌గా నిర్వహించేందుకు తోడ్పడాలి హాస్టల్స్‌లో ఒక్కొక్క కుర్రవానికి రు 80 లు కూడా యిచ్చే రాష్ట్రాలు ఉన్నవి ఆ విధంగా మన ప్రభుత్వంకూడ యివ్వాలి ధరవరలు ఎక్కువగా పెరిగిపోతున్నాయి విద్యార్థులకు భోజనసదుపాయాలు కలిగించాలంటే రు 80 లు చొప్పున యివ్వంచే ఏర్పాటుచేయాలి

నీటిపారుదల శాఖామాత్యులకు సంబంధించిన విషయం ఇల్లెందుతాలూకాలో మా స్వగ్రామంవద్ద పుల్లూరు ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది దానికి యిప్పటికి 1½ లక్షలు రూపాయల కార్యక్రమాలు జరిగినవి డబ్బులేదని ఇంజనీరు ఆ కార్యక్రమం ఆపేశారు అక్కడ ఖమ్మం నియోజకవర్గానికి ఒక పెద్ద విశిష్టత ఉన్నది జీవజలానదులు ప్రవహిస్తాయి ఆరు ఋగ్గానది మునేరుకు కూడలి స్థానం శాంతయ్యగారు చెప్పారు పారు వర్గోకి నందికొండ లెఫ్ట్ కెనాల్ 9 మైళ్లవద్ద డ్రాప్ చేసి నీరు లేకుండా చేసేస్థితి కనబడుతోంది వారుచెప్పినది సరైనది 20 గ్రామాల ప్రజలకు లాభం కలుగుతుంది ఆ కాలవ అక్కడకు తెచ్చిdivert చేయకుండ యిందులో వేయాలనికోరుతున్నాను— వచ్చిన

श्री गड्डन्ना (मुधोल) —अध्यक्ष महोदय । इरिगेशन मत्री साहब ने जो डिमांड पेश किया ह मैं उसकी सहृदय ताअीद करता हू । मै समझता हू कि इरिगेशन के बजेट म जितना भी ज्यादा रुपया रखा जाये कम ह । य ां इस का बजेट कम रखा गया है फिर भी हमारी आ थक स्थिति के लेहा ़ से जो भी रखा गया ह ठीक ह । मैं धन्यवाद देता हू । यह हमारा सौभाग्य ह कि सिद्दारेड्डी साहब सिंचाई मत्री बने हैं । वे बहुत कतव्यता और निस्वाथ भावना से काम करने वाले और चरित्रमान व्यक्ति हैं । असे व्यक्ति हमें जो नसीब हुअे हैं उस को मैं हमारी और आंध्र प्रदेश की बहुत किस्मती समझता ह और आशा करता हू कि वे सिंचाई के काम को अच्छे ढग से चलायग और आध्र प्रदेश नमूना बन कर रहेगा ।

सिंचाई के सबध में मारे काश्तकारों के जो रोजाना के विचार हैं और उनकी जो जरूरियात हैं उन के बारे में मैं कुछ सुझाव देना चाहता हू । और मैं अ से ही सुझाव दूगा जो कम खर्च से पूरे हो सकते हैं और जिन से गरीब काश्तकारो की परेशानिया दूर हो सकती हैं

हमारे तालाबों और कुटों के बारे में अगर हम काश्तकारों से बात करे तो वे यही कहते हैं कि पहले के जो तालाब हैं वह अच्छ ढग से बने थे । उन से तालल्ल के अथाकट की जमी । काश्त होने के बाद भी ५ ५० एकर ताबी भी काश्त की जाती थी । लेकिन अब तामीर होन के बाद उन से पूरी आबी की फसल भी पूरी तरह से नही आती । क्योकि उन का अलग बहुने उतार देते हैं जिस की वजह से आबी फसल पूरी तरह नहीं आती । यह शिकायत आम ह । इसी तरह से सूलूस में लीकेजेस भी रहते हैं मामूली रिपेर से यह खराबी दूर होसकती ह और लाभ होसकता ह । इसी तरह से एक तुम दो तुम की इजाजत लेते हैं । इस से पूरा रकबा सेराब नहीं होता क्योंकि जमीन का लेवल बराबर नहीं रहता । सरकार पटागलमे लगाने की इजाजत भी नही देती । लेकिन काश्तकार चोरी ही से सड्डी लगालते हैं और काश्त करते हैं । अगर यह सरकार ही की ओर से अच्छी तरह से लगाया जाये ता काफी सहूलत हो सकती है । इन कामो से पुराने तालाब मामूली खच से अच्छे होसकने हैं । इस काम को एक ड्राइव के रूप में चलाया जाये तो काश्तकारो की परेशानियां दूर हो सकती हैं । यह दो तीन महीने काम करने का सीजन ह जून तक काम होसकता है और इस पर ज्यादा प सा भी खर्च करने की आवश्यकता नही । मुझे विश्वास ह कि इन सुझावो को अमल में लाया जाये तो इस से बढ़कर देश की कोअी खिदमत न होगी और सरकार भी तो यही चाहती ह कि ज्यादा से ज्यादा पानी सप्लाई करे । एक और बात यह कि तालाब में पानी आने के जो जरये होते हैं वह धीरे धीरे दूसरी तरफ चले जाते हैं । इस से तालाब में पानी कम आता है और बाकी पानी बेकार चला जाता ह । इस लिय इन जरया को भी ठीक किया जाये और तालाब के साथ उनका भी मेनटेनेंस हो । मेनटेनेंस में तालाब के अन्दर के एरिया से मिटटी निकाली जाती ह । कटटे के पास से खोद देने से कटटे को सपोट नही रहता उस में झिरें प दा होजाते हैं और कटटा टटने का डर रहता है इस पर भी ध्यान देना चाहिये ।

हमारे पास भगवान की दया से पेरेनियल सोरसस जिन्दा नाले भी हैं लेकिन उन से फाएदा नही उठाया जारहा है । हमारे पास मराठवाडा के जिले नानदेड में असे नालों से

लिफ्ट इरिगेशन के जरये लाभ उठाया जारहा है । आन्ध्र प्रदेश में भी हम असा ही काम कर सकते हैं और लिफ्ट इरिगेशन से फाएदा उठाया जासकता है ।

यह बात किसी से छपी नही कि हमारा आदिलाबाद जिला बहुत ही बेकवड है उस में मदहोल तो और भी बेकवर्ड है । बदकिस्मती से हम १५ २० साल में कुछ भी नही करसके हमारे पास बासर में गोदावरी से लिफ्ट इरिगेशन होसकता है । इसी तरह मगती प्रोजेक्ट होसकता है हम यह भी सुने हैं कि सच्चर प्रोजेक्ट का एस्टिमेंट भी मंजूर हुआ है । इसी तरह से लेश्वरा सरकल में लिफ्ट इरिगेशन की स्कीम पर अमल किया जा सकता है ।

पोचम पाड प्रोजेक्ट के तहत निरमल और मदहोल के ३० ३५ विलेजेस सबमर्ज हो रहे हैं । कौनसे गाव कब जायेंगे यह वहां के लोगों को मालूम कर दिया जाये लो ठीक होगा । वह लोग अपनी जमीन और अपने मकानात छोड कर जा रहे हैं उनको कितना दु ख होता होगा । उनको अच्छे से अच्छा मावेजा देना चाहिये और फिर उनको उसी प्रोजेक्ट के तहत ही की जमीन देकर बसाया जाये तो अच्छा रहेगा । मेरे यह सुझाव हैं । धन्यवाद ।

శ్రీ జి సైదయ్య (గజ్వేల్) —అధ్యక్షా సోషల్ వెల్ ఫేర్, మినిష్టర్ గారు ఇరిగేషన్ మినిస్టర్ గారు తెచ్చిన డిమాండ్ లను నేను బలపరుస్తున్నాను హరిజన గిరిజనులకు ఇండ్లస్థలాలు భూమి పట్టాలు ఇస్తామన్నారు నేను ఇక్కడ శాసనసభ్యుడనుఅయి ఆరు సంవత్సరాలు అయింది ముఖ్యమంత్రి గారి పుణ్యాన నేను రెండవసారి కూడ ఎం ఎల్ ఏ గా వచ్చాను ఆరు సంవత్సరాల నుండి ఇంతవరకు ఆ హరిజనులకు గిరిజనులకు ఇండ్లస్థలాకు ఇవ్వటం అన్నది జరగలేదు జిల్లా పరిషత్ ఆఫీసులో అడిగితే రేపు 16 వ తేదీ ఇస్తాము అంటారు గాని, ఆ 16 వ తేదీ యీ ఆరు ఏండ్లలో ఇంతవరకు రాలేదు సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్ 16 వ తేదీ వస్తానని అంటాడు కాని ఎపుడూ రాడు మెదక్ జిల్లా వెనకబడిన జిల్లా అందులో గజ్వేల్ తాలుకా పూర్తిగా వెనుకబడిన తాలూకా హరిజనులకు ఇండ్లస్థలాలుగాని ఎడ్లు గాని చివరకు చెప్పులు కుట్టుకునే హరిజనులకు వంద రూపాయలు కూడ నేను ఇప్పించలేకపోయాను రేపు నేను మళ్లీ వాళ్ళ దగ్గరకు పోతే వారు నాతో మాట్లాడేటట్లు లేరు మా ప్రాంతంలో నీటి పారుదలకు ఉపయోగపడే చిన్న చిన్న కుంటలు ఉన్నవి ప్రభుత్వం కోట్ల రు లు పెద్ద ప్రాజెక్టులకు ఖర్చుపెడుతున్నారు ఈ చిన్న చిన్న నీటి బావులు చిన్న చిన్న చెరువులు కుంటలకు ఏమీ పనులు జరగటంలేదు మాకు పత్రికాలవలు లేవు మా ప్రాంతంలో గజ్వేల్ తాలూకాలో రెండు వాగులు ఉన్నవి నల్లవాగుఉంది దానిని కొలవటం ప్రారంభించి 20 సంవత్సరాలు అయింది దానిగురించి మేము చెప్పటం ప్రారంభించి 20 సంవత్సరాలు అయింది దానిని గురించి నేను ఎప్పుడూ చెబుతున్నాను రాచగడ్డ విషయంలో కూలీ చేస్తున్నవారిని హరిజనులను—ఒక నెల రోజులలో సర్వే అవుతుందని చెప్పి—వారిని తిప్పలు పెట్టారు దివసుంతా పనిచేసి ఒక రూపాయి కూలి తెచ్చుకొని బ్రతికే హరిజను

లను తీసుకుపోయి ఒక నెల రోజులలో సర్వే చేస్తున్నామని, గుంజలు వేస్తున్నామని—చెప్పి వారిని అవస్థ పెట్టారు మా బి డి ఒ గారు చెప్పారు 5 లక్షల 50 వేలకు అది సర్వే అయినది ఎస్టిమేట్స్ అయినవి వస్తుంది అని బి డి ఒ గారు అన్నారు అట్లా కొలిచినది కూడ మళ్ళీ కేన్సిల్ చేసి ఇంకొకచోట మైలు దూరంలో ఒక గ్రామం బాగుపడేటట్లు మళ్ళీ సర్వే చేస్తున్నారు దాపారం నల్ల వాగు 20 సంవత్సరాలనుండి కొలుస్తున్నారు అది మొదలు చిన్న కాలవగా ఉన్నప్పుడు—నాలుగు ఊళ్ళరైతులు—దాపారం బూరిగపల్లి ఎడచేడు అనదాబల్లె-యీ గ్రామాల రైతులందరు కలసి చిన్నగా కట్ట కట్టుకొని జీవనం చేసుకొంటున్నారు ఇపుడు వర్షాలు ఎక్కువఅయి నల్లవాగు, దాచారం వెడల్పు అయినది ఈ నల్లవాగు దాచారం గురించి నేను 6 సంవత్సరాలనుండి చెబుతున్నాను అది పెద్ద ప్రాజెక్టు కాదు అది చిన్న ప్రాజెక్టు ఇరిగేషన్ మంత్రిగారు తప్పకుండా ముఖ్యమంత్రిగారిని అడిగి దానిపై గట్టిచర్య తీసుకొంటారని నేను ఆశిస్తున్నాను ఇక చెరువుల విషయం ముఖ్యమంత్రిగారు వచ్చినారు నాకు సంతోషం కలిగింది గజ్వేలు తాలూకాలో అల్లాపురం చెరువు ఉన్నది సర్పంచ్ గారు చెప్పినారు దానిని ఏర్పాటుచేసి 40 ఏళ్ళు అయింది ఒక్కొక్క చెరువు 40 ఏళ్ళు అయినట్లయితే ఆ రైతులు అంతా ఎట్లా బాగుపడతారు ? చేవర్తి చెరువు అంటున్నారు దానికి కూడ అంతా తయారైపోయింది అన్నారు ఇంకా 15 ఏళ్ళకు అట్లానే వుంటుంది గజ్వేలు తాలూకాలో నరసాపురం ఉన్నది కొట్టుకుపోయి 15 సంవత్సరములు అవుతున్నది వాళ్లు కూడ ఎదురుచూస్తున్నారు వారు ఎట్ల బాగుపడతారు ? చిన్న చిన్న కుంటలు క్రొత్త స్కీములు తప్పకుండా మంజూరు చేస్తారని నేను ఆశిస్తున్నాను Social Welfare కొరకు ముఖ్యమంత్రి గారు జిల్లా పరిషత్‌కు డబ్బు పొడిగిస్తారని ఆశిస్తున్నాను Electricity విషయం వచ్చినప్పుడు ఎప్పుడు మాట్లడుదాము అనినా నాకు time దొరకలేదు బ్రహ్మానంద రెడ్డి గారు కాదు బ్రహ్మదేముడు అన్నట్లు అనిపించింది మాకు Electricity యిస్తాను చెరువులు మరమ్మతు చేయిస్తాను అన్నాడు గజ్వేలులో వారివల్లనే నేను M L A గా వచ్చినాను ఆయన ఎంత గట్టిగా ఉన్నాడో అంత గట్టిగా పని చేస్తాడు అని చెప్పినారు ఎప్పుడూ వారి యింటికిపోయి మాట్లడి వద్దాము అనుకొన్నా కొమరెల్లిగుట్ట దగ్గర ఎట్లా బడ్లు ఉంటాయో అట్లా కారులు టాక్సీలు రిక్షాలు అట్ల ఉంటాయి ఎప్పుడు మాట్లదాము అనుకొన్నా మంత్రికి పురుసత్ ఉండదు బ్రహ్మదేముని దగ్గరకు వచ్చినట్లు వస్తారు ఆయనకు ఎప్పుడూ తీరిక ఉండదు హరిజనులకు డబ్బు యిప్పించాలి ఇప్పుడు గజ్వేలుకు ఒక hostel కూడ వచ్చినది ఇంకో hostel ఉంటే బీదవాళ్ళ పిల్లలు చదువుకొంటారు అని నేను ఆశిస్తున్నాను వాళ్ళకు అన్నం లేకుండా గుడ్డలు లేకుండా ఉంటారు కనుక బడికి చదువుకోడానికి పొమ్మంటే వారు ఒక మానానపోరు పోలీసులకు నిగరాని చేసినా కూడ వెళ్ళడం లేదు అని నేను యిదివరకు ఒక మారు మీకు చెప్పిఉంటిని ఈ సౌకర్యాలు కల్పిస్తే వాళ్ళు తప్పకుండా చదువుతారని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను తప్పకుండా గట్టి చర్యలు తీసుకోవాలని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను తెలంగాణ area వెనకబడి

ఉన్నది ఇటువంటి hostels electricity కాలవలు చెరువులు మొదలైనవి ఎన్నో కావాలి మాకు తాలూకా కావాలి Telephone అయినాలేదు మాకు ఇక్కడ దాకా వచ్చే ప్రయాణాలు తక్కువ అవుతాయని అక్కడ నుంచి ట్రంక్ కాల్ చేద్దామనుకున్నా మాకు అక్కడ telephone లేదు తహసీల్ కచేరి కూడ లేదు ఊరు వాళ్ళులంతా ఏడుస్తారు మాకు తాలూకా ఏర్పడ్డందుకు ఇవన్నీ తప్పకుండా ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ సి వి కె రావు —అధ్యక్షా వారి పార్టీలో ఉన్న సైదయ్యగారు చెప్పిన మాటల యొక్క నిజాన్ని గమనించి వారి యొక్క హృదయం నుండి స్వచ్ఛమైన భాషలో వెలువరించిన ఆవేదనను గుర్తించాలని నేను ఉపన్యసించే ముందు ముఖ్యమంత్రిగారిని అర్థిస్తున్నాను ఇప్పుడు షుమారు 9 డిమాండులపైన మనం చర్చిస్తున్నాము ఈ సభ ఈ ప్రభుత్వానికి డబ్బు కేటాయించాలి ఇందులో మొట్టమొదట నేను తీసుకోబోయేది Heads of the states Ministers and Head quarters 17 మంది మంత్రులు ఉన్నారు 17 మంది మంత్రులను నేను ఒకసారి కూడ సమానంగా House లో కూర్చోవడం చూడలేదు ఈ సందర్భంలో 12 లక్షలు కేటాయించాలి అంటున్నారు నిజంగా 12 లక్షలు కేటాయించ కూడదు ఎందుకంటే యింతమంది మంత్రులు ఒక సంవత్సరం బట్టి మీకు తెలుసు, మాకు తెలుసు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా ? మంత్రి పదవి మామూలు పదవి కాదు మంత్రి పదవికి ప్రత్యేక అర్హతలు కావాలని గాని, లేకపోతే మీరు అర్హులు కారని గాని నేను అనడంలేదు ఎన్నికల తదుపరి, ఆధిపత్యం పొందిన తోడనే ఎంతమటుకు చేశారు గుండెమీద చెయ్యివేసుకొని చెబుతారా ? దుర దృష్టవశాత్తు చేసినటువంటివి విరుద్ధమైనటువంటి చర్య చేశారు మీ క్రింద ఉన్నటువంటి సిబ్బందిని అణగద్రొక్కడానికి ప్రత్యేకంగా ఒక కార్యదర్శిని పెట్టారు వర్గదృక్పథంతో వలన మనిషిని పెట్టి అణగద్రొక్కే కార్యక్రమం చేశారు నేను మంత్రులను వరాలు యివ్వమని కోరడంలేదు ఉన్నవిషయాన్ని పాడుచేయవద్దని కోరుతున్నాను ఈ పరిస్థితులలో దేనినిబట్టి ఎందుచేత మీకు డబ్బు కేటాయించాలి? అయితే బలం ఉన్నది బలంమీద మీరు geton అవుతారు దేశాన్ని కూడ గమనించమని మంత్రివర్గానికి చెబుతున్నాను ఈనాడు పార్టీల వెనక మీకు బలం ఉన్నది పార్టీ టికెటుమీద గెలిచాము అనేటట్లయితే దేశం మీద ఏ విధంగా ప్రభుత్వాలు తారుమారు అవుతున్నాయో గమనించమని చెబుతున్నాను ఈ పాలక విధానం అంతా ప్రజలయొక్క అభిమానమునుండి పుట్టినటువంటిది అయినప్పుడు దానిని సవ్యంగా చేస్తేనే చరిత్రలో ప్రజలయొక్క శక్తిని ప్రజలయొక్క ప్రజా స్వామ్యాన్ని నిలబెట్టిన వాళ్ళం అవుతామని హెచ్చరిస్తున్నాను నేను ఈ demand ను vote down చేసినప్పటికికూడ మీరు గెలుస్తారు అదితెలుసు అందుచేత మొట్టమొదట నేను Heads of the state demand పైన మంత్రి వర్గాన్ని తగ్గించమని కోరుతున్నాను. ఇంటిలోనే charity ప్రారంభం కావాలి ఈనాడు డబ్బులేదు అనేమాటను పదేపదే చెప్పేటప్పుడు దానిని మీరు మొదట

అమలు పెట్టాలి మీరు అమలులో పెట్టలేదు సరిగదా శాసన సభ్యులయొక్క వేతనాలు కరువుభత్యాలు హెచ్చిస్తామని అక్కడక్కడనుంచి వింటున్నాము పద్ధతిలో శాసనసభ్యులను corrupt చేయవద్దని నేను హెచ్చరించవలసి ఉంటుంది శాసనసభ్యులం కాకముందు మేము ఏపార్టీ ఏవర్గం అయినప్పటికి ప్రజలమధ్య ప్రజలతో ఏకమై పనిచేసిన వాళ్ళము నిజంగా వేతనాలు మిగతావి హెచ్చింపు చేసినట్లయితే, మీ క్రింద పనిచేసే సిబ్బంది మీకుపునాది అయినవారి వేతనాలు హెచ్చించమని నేను హెచ్చరించవలసివస్తుంది ఈ పరిస్థితులలో మన ప్రజాస్వామిక విధానం బలపడాలని యీ నాలుగు సంవత్సరాలలో ప్రజల హక్కులు రక్షించడానికి కృషి చేయాలని మేము ఆవేదన పడుతున్నాము అయితే యిప్పుడు మనం చాలా దురదృష్టకరమైన పరిస్థితిలో వున్నాం అధ్వాన్నదశలో వున్నాం దీనిని చమత్కారంతో ఆలోచించడానికి వీలులేదు మంత్రివర్గాన్ని తగ్గించాలి మంత్రులను పెంచడం అనవసరం తమ బంధువులను తమ ఎన్నిహాతులను, సహచరులను తమ ధనికవర్గాన్ని బలపరచుకొనడానికి యీ పదవిని ఉపయోగించుకుంటున్నారు ప్రజలగురించిన ఆలోచనే లేదు ఇది పోవాలి కష్టపడి పని చేయాలి లేకపోతే ప్రతిపక్షం topple down చేయడం కాదు వారిని వారే topple down చేసుకునే పరిస్థితి తీసుకువస్తున్నారని మనవిజేస్తున్నాను దేశంలో అక్రమాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి వీటిని అరికట్టాలి ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకున్నట్లయితే సంస్కరణలు చాలా చేయవచ్చునని నేను భావిస్తున్నాను

ఇంక మన జనసంబంధ శాఖ ఉన్నది ఇది చేస్తున్న పనేమిటి ? ఇదొక తమాషా శాఖక్రింద తయారైంది నేను మొదటనే చెప్పాను ప్రజల సొత్తుతో పాలకవర్గంవారి ప్రచారంకొరకు తయరైన శాఖ యిది అని మొన్న నాగార్జున సాగర్ కు వెళ్ళం తటస్థించింది సిబ్బందిని అందరినీ కలుసుకోవడం జరిగింది అందుకు సంతోషించాను కాని ఎంత ఖర్చుపెట్టారో చూడండి 60 మంది వెళ్లారు 6 వేల రూపాయల ఖర్చు ఇంత ఖర్చుఅంటే నేను వెళ్ళేవాడిని కాను ఎందుకు యింత ఖర్చుపెట్టవలసివచ్చిందో నాకు అర్థం కావడంలేదు ఇది చాలా అనవసరమైన పోర్టిఫోలియో

ఇంక మన మంత్రిగారు ఎల్లో జర్నలిజంగురించి మాట్లాడారు దేశంలోని వాస్తవ పరిస్థితులను ప్రతిబింబింపజేస్తే అది ఎల్లో జర్నలిజం అవుతుందా ? తమను పొగుడుతూ వ్రాస్తే అది కాదా ! వారు చెప్పినది చాలా అభ్యంతరకరమైనదానిగా నేను భావిస్తున్నాను

ఇంక, పంచాయతీరాజ్ విషయం ఇంక చెప్పనేఅక్కరలేదు ఈ పొలిటికల్ ఎరీనానుంచి తప్పించుకొనడానికి తమ గ్రూపు బలపరచుకొనడానికి M T రాజు empty సిద్ధాంతాలు తీసుకొచ్చారు ఇవన్నీ దూరదృష్టతో ఆలోచించాలని మనవిజేస్తున్నాను ఎన్నికలలో నిలబడండి, విమర్శలు వినండి ప్రజాస్వామికంగా పరిపాలన చేయండి స్వేచ్ఛా వాతావరణంలో వీటికి ఎన్నికలు జరిపి పునర్వ్యవస్థీక

లించాలి పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రయోగం మంచిదే కాని యిది యీరకంగా జరగాలి

ఇంక మునిసిపల్ వ్యవహారాలలో ఆ శాఖ ఎక్కువ శ్రద్ధ తీసుకోకపోతే స్థానిక పరిపాలనా వ్యవహారాలు చాలా దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నాను

మంత్రులపై నేరారోపణలు వస్తే విరుచుకుపడవద్దు ఒక్కొక్కసారి ప్రజలు ఏమనుకుంటున్నారో వినండి నిజాన్ని వినండి అధిపత్యంలో వున్నప్పుడు యింటిగ్రెటీ వుండాలి ఈ విషయాలను బహు శ్రద్ధతో గమనించాలని చెబుతూ కూర్చుంటున్నాను.

శ్రీ ఎ శేషావతారం (పాలకొల్లు) —అధ్యక్షా నీటిపారుదల కార్యక్రమం సక్రమంగా లేదని నేను మనవిచేస్తున్నాను మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం అందులో కృష్ణా ఉభయగోదావరి గుంటూరు జిల్లాలు అధికోత్పత్తిలో ప్రముఖమైన జిల్లాలు ఈ జిల్లాలకు 40 లక్షలు కేటాయించినట్లుగా తెలుస్తున్నది నీటిపారుదల మురుగునీటి పారుదల సౌకర్యం కల్పించడానికి యిది సరిపోదు ఎన్నో సంవత్సరాలుగా పంటకాల్వలు అనేకం పూడిపోయి వున్నాయి మురుగు కాల్వలకు సదుపాయం లేక ముంపు వస్తున్నది దీనివలన ఎంతో పంట నష్టం అయిపోతున్నది నర్సాపురం భీమవరం తణుకు తాలూకాలలో గొంతేరు డ్రెయిన్‌వలన ఆ చుట్టుప్రక్కల 20 లక్షల ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి దీనివలన ఎంత నష్టం అవుతున్నదో ఆలోచించండి నర్సాపురం తాలూకాలోకూడా సుమారు 80 40 మైళ్ళ కాల్వ చాలవరకు పూడిపోయినది ఈ నీటి పారుదల యిబ్బందులను తొలగించడానికి వెంటనే పూనుకోవాలని కోరుతున్నాను జున్నూరుకాల్వ, యితరకాల్వల విషయం ముంపువిషయం అనేక పర్యాయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది అక్కడ రైతాంగం చాలా కష్టపడుతున్నారు ప్రజలలో ప్రభుత్వం చేపట్టే ఆయా కార్యక్రమాలకు సంబంధించితగు ప్రచారం యిచ్చి, వెనువెంటనే యీ డ్రెయినేజ్ నీటిపారుదల సౌకర్యాలు కలిగించి అధికోత్పత్తికి తోడ్పడవలసిందిగాను లక్షలకొలది అవుతున్న నష్టాన్ని ఆపవలసిందిగాను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను

شری دیو ساہ جی - ادھکسہ جی - آج جو بجٹ ٹرائبلس کے تعلق سے ایوان میں پیش کیا گیا ہے اس کے تعلق سے میں چیف منسٹر صاحب کو بدھائی دیتا ہوں اس بجٹ میں ٹرائبلس کے بچوں کو مفت کتابیں سپلائی کرنے کی گنجائش رکھی گئی ہے اور دوپہر میں ٹرائبلس کے بچوں کو کھانا دینے کی سہولت بھی فراہم کی گئی ہے - اس لیے میں گورنمنٹ کو بدھائی دیتا ہوں -

سال حال گورنمنٹ نے لڑکوں کو سفر کے لیے لے جانے کے لیے جو رقمی گنجائش فراہم کی ہے اور جو ہم خرچ کرنا چاہتی ہے اس کے بارے میں ورود کرتا ہوں کیونکہ اکثر اس میں غلط حساب پیش کر ٹرائبلس کے نام سے زیادہ سے

زیادہ اخراجات شریک کرنے کا موقع ملتا ہے۔ اس لیے لڑکوں کو فراہم کیا جائے تو مناسب ہوگا۔

افسوس کی بات یہ ہے کہ آئندہ سال کے بجٹ میں روڈس کے لیے کم خرچ کیا جا رہا ہے۔ گذشتہ سال ۸ آٹھ لاکھ دیے گیے تھے اور اس سال سات لاکھ دے رہے ہیں وہ کم ہیں اس میں زیادہ رقم دی جائے۔

میں گورنمنٹ سے خصوصی استدعا کرونگا کہ آدی باسیوں کو گورنمنٹ سرویس میں زیادہ مواقع دیا جانا چاہیے۔ اس وقت ان لوگوں کو ملازمت میں بہت کم موقع دیے جاتے ہیں تعلیم کے سلسلہ میں بھی خصوصی طور پر ٹرائبل لوگوں کو مواقع دیے جانا ضروری ہے ٹرائبل بلاکس کے لیے گزشتہ سال جو رقومات دی گئی تھیں وہ کم تھیں ٹرائبل بلاکس کے ڈولپمنٹ کے لیے زیادہ رقومات دینا ضروری ہے۔ ٹرائبل ایریاز میں جیسے ناسب درست کروا کر ٹرائبلس کے لیے ان اراضیات کو دینا ضروری ہے بڑے بڑے پراجکٹ ورک جو شروع ہوے ہیں وہاں بہت سی مشینری پڑی ہوی ہے۔ میرا خیال یہ ہے کہ بل ڈوزرس اور ڈرل مشینس ٹرائبل ایریا میں لاکر عادل آباد میں بورنگ کروائی جائے اور زراعی زمینات کا لیول کر کے ٹرائبلس کو کاشت پر دی جائیں تو مناسب ہوگا۔

میری ایک استدعا ہے کہ میری کانسٹی ٹیوانسی میں تعلقہ بوتھ میں کسادر فال ہے وہاں سروے ہو رہا ہے۔ وہاں بورنگ کر کے آبپاشی کے مواقع پیدا کیے جا سکتے ہیں اور تعلقہ بوتھ اور اوٹنور وغیرہ میں آبپاشی کے کام لیے جا سکتے ہیں۔ ایک اور چیز میں یہ عرض کرونگا کہ میری کانسی ٹیوانسی میں جو ٹرائبل ایریاز ہیں وہاں مہاراشٹرا کے لوگ آکر وہاں کی زمینات پر زبردستی قبضہ کر لیے ہیں۔ اس کے متعلق محکمہ تحصیل اور محکمہ پولیس میں درخواستیں پیش کی گئی ہیں۔ وہ لوگ کہتے ہیں کہ گورنمنٹ کو اس سے کوئی غرض نہیں کہ وہ مہاراشٹر کے ہیں یا آندھرا کے ہیں ہم دخل نہیں دے سکتے۔ چیف منسٹر صاحب کے تحت ٹرائبل ویلفیر کا محکمہ بھی ہے اس لیے میں عرض کرونگا کہ مہاراشٹر کے ٹرائبل ایریا میں نہ آنے دیا جائے۔ اس کے متعلق سخت آرڈرس جاری کرنا چاہیے۔ اگر اس کی روک تھام نہ کی گئی تو ٹرائبلس بے زمین ہو جائیں گے۔

سال گزشتہ بھی میں کہہ چکا ہوں اور اب بھی کہنا پڑ رہا ہے کہ اکثر مقامات پر جنگلات کی باؤنڈر ان نہیں ہیں۔ جنگلات والے کھیتوں میں بھی اپنی باونڈر ان لیکر چلے گیے ہیں۔ ان اراضیات کو بن جرانی سے ہٹا کر پٹہ پر دینا ضروری ہے۔ یہ حالت تلنگانہ میں ہی نہیں بلکہ آندھرا میں بھی ہے۔ میری دوست سری ناگیشور راو نے بھی اس پر زیادہ سے زیادہ زور دیا ہے۔ ایک اور

میں یہ عرض کرونگا کہ ٹرائبل لوگوں کو مکانات بنانے کے لیے رقم دینا چاہیے ٹرائبل اور ہریجنس میری کانسٹی ٹیونسی میں بہت سے ہیں - ان لوگوں کو بھی اسکان کے لیے رقم دی جائے تو مناسب ہے - آپ نے مجھے جو موقع دیا ہے میں اس کیلیے نمسکار کرتا ہوں

శ్రీ డి గోవిందదాస్ (ఆలూరు) — అధ్యక్షా మహాశయా నాకు ఇంతవరకు ఛాన్స్ మాట్లాడడానికి దొరకలేదు కాబట్టి తప్పకుండా నాకు 20 నిమిషాలైనా యివ్వాలని కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —పదినిముషాలు

శ్రీ డి గోవిందదాస్ — నాకు నిన్న యివ్వలేదు యీ ఉదయంకూడ అడిగాను యివ్వలేదు చెప్పవలసినమాటలు చెప్పకుండాపోతే మాగతి ఏమిటి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —సమయం దొరికినప్పుడు 10 నిమిషాలు కాని ప్రతిదినము కాదు

శ్రీ డి గోవిందదాస్ —తమ దయ మా తాలూకాలో త్రాగునీటి విషయం ముఖ్యమంత్రిగారికి తెలుసు, ఇతర మంత్రులకు తెలుసు యీ సభలోని చాలా మందికి కూడ తెలుసు ఇప్పుడు అక్కడ పల్లెటూళ్లలో నీరు లారీలతో తీసుకువెళ్లి పంచుతున్నారు ఈ పరిస్థితిచూస్తే హృదయంలో చాల కష్టం అనిపిస్తుంది ముఖ్యమంత్రిగారు ఎంతోదయతో శాశ్వత నీటికొరత నివారణకు ఏదో రూపంలో చేస్తానని చెప్పారు మేము చెప్పేది కాలవ నీటి విషయం కాదు వారు త్రాగేనీటి విషయంలో తప్పకుండా సహాయం చేస్తామన్నారు సంతోషం హైలెవెల్ ఛానల్—గుంటకల్ కాలవ ఆలూరుతాలూకాలో నీరు లేని గ్రామాల మీదుగా వస్తే కాలవలోవుండే నీరుతెచ్చుకోడానికి అనుకూలం అవుతుంది ఆ కాలవ వస్తేనప్ప నీటికొరత తీరడానికి అవకాశం లేకుండా వున్నదని మనవి చేస్తున్నాను ఆ ప్రాంతంలో పంటలులేక ప్రజలు పరదేశాలకు పోయేపరిస్థితి ఉన్నది కనుక తక్షణమే కరవు పనులుగానో మరొక విధంగానో కాలువత్రవ్వించి ఆ విధంగానైనా వారికి పనులు కల్పించేబాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని మనవిచేస్తున్నాను ఇక హాస్టల్సు విషయం 1980 వ సంవత్సరం నుంచి నేను హాస్టల్సు నడుపుతున్నాను నిజాయతిగా నడిపిన హాస్టలు ఎవరు ఏమీఅనలేరు అక్కడ కట్టడాలు స్వంతంగా కట్టుకున్నాము లక్ష రూపాయల ఆస్తిని ఆలిండియా హరిజనసేవక సంఘానికి gift గా వ్రాసిఇచ్చాను ఎవరు ఒకరుచేసిన తప్పుకు హరిజనులందరికి వర్తించుచున్నందుకు చాలా బాధ పడుచున్నాను అసలు ప్రజాసేవకాని సంఘసేవకాని చేసేవారు చాలా అరుదు చేసినవారు కూడా స్వార్థానికై చేస్తున్నారుకాని సంఘానికి దేశానికి ప్రజలకు సేవచేసేభావన చాలా తక్కువగా ఉందని మనవిచేస్తున్నాను హాస్టల్సునడిపే వారిలో చాలామంది ఎక్కువపేర్లు లేకుండా గ్రాంట్లు తీసుకొని లక్షలు సంపాదించినారమని మాట్లాడుతున్నారు. ఇదిమా సంఘానికే అవమానకరం,

జిల్లాపరిషత్తు రోడ్లను తీసుకొని చూస్తే ముందుగానే బిల్సు తీసుకొని నడిచేందుకు కూడా వీలులేకుండా కంకరవేసే మహానీయులున్నారు

ఈ విధంగా లక్షలకు లక్షలు సంపాదించేవారిని ఎవ్వరూ ఏమీఅనరు వందో, రెండు వందలో హరిజనులు తిన్నారని ఇష్టంవచ్చినట్లుమాట్లాడుతున్నారు

[Dr T S Murthy in the Chair]

లక్షలు సంపాదించారా ఇండ్లు కట్టుకున్నారా, భూములు కొన్నారా—ఏమి లేదు హరిజనులు మాత్రం గవర్నమెంటు డబ్బు పాడుచేస్తారనే మాటఅనడం న్యాయంకాదు బాగాలేకపోతే హాస్టల్సును తీసివేయండి దానికి అభ్యంతరం లేదు ఇప్పుడు ఇచ్చే రు 20 లు వల్ల పిల్లకాయకు ఎలాంటి భోజనసదుపాయం కలుగదు దానిని రు 80 లు అయినా చేయకపోతే వారికి పెట్టేఅన్నము ఎట్లా ఉంటుందో హృదయ పూర్వకంగా వారేచెప్పండి ఒక్కపూటకు 60 పైసలతో ఏవిధంగా పోషిస్తాడు అటువంటి పిల్లకాయకు ఎంత జ్ఞానం ఉంటుంది ఉదయం 9 గంటలకు అన్నంతింటే సాయంత్రం 7 గంటలకు కాని మరల ఏమిపెట్టలేము ఇచ్చే 60 పైసలతో అట్లాగే బాధపడుతున్నారు పిల్లవానికి రు 80 లు అయినా ఇస్తేనేగాని వారిభోజనానికి ఏ విధంగాను సహకారం చేసినట్లుకాదు ఇప్పటికే 150 వేలు హాస్టల్సు విషయమై ఖర్చు అవుతుంది అని చెప్పారు మరొక 75 వేలు ఖర్చుచేస్తే రూ 80 లు అవుతుంది 75 వేలు గొప్పకాదు పిల్లల కడుపు కాలకుండా ఉంటే సంతోషిస్తారు ఇంత కంటె వారు కోరేదిలేదు ఇపుడు 8 10 సంవత్సరాలుగా ఇండ్ల స్థలాలు ఇచ్చారు 20 వేలు 80 వేలు ఖర్చు పెట్టారు ప్రతిదినం కూడుకే నోచుకోని హరిజనులు ఇండ్ల స్థలాలు ఉంటేమాత్రం ఇండ్లేమి కట్టుకోగలరు? 7 8 సంవత్సరాలై ఇచ్చాము కదా ఇండ్లు కట్టుకోలేదు కాబట్టి ఆ భూములను తిరిగి తీసుకోవాలనే అభిప్రాయం కనబడుతోంది ఇది ఎంతైనా ఘోరం దయ దాక్షిణ్యంతో మీరే అన్నం పెట్టి తిరిగి ఇల్లు కట్టుకోలేకుండా ఉన్నపుడు అప్పు రూపంగానో మరొక రూపంగానో ఇచ్చి వారికి ఇండ్లు కట్టుకునే అవకాశం కల్పించడం ధర్మం కాని భూములు తిరిగి పుచ్చుకుంటామని అనడం సహించదగినదికాదు ముఖ్యమంత్రి గారు ఇంటికి రు 100 లు కేటాయించారు దానితో ఏమీకాదు నేను ఒక సలహా చెబుతాను కర్నూలు జిల్లాలో ఫారెస్టు భూములున్నాయి అక్కడ కట్టె ఉన్నది కట్టె ఉచితంగా ఇప్పిస్తే ఎంతో సహాయంగా భావిస్తారు మీరు డబ్బు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది ముఖ్యమంత్రిగారు గమనిస్తారని పదే పదే కోరు తున్నాను ఇక Industrial schools విషయం ఉన్నది 6 వ తరగతి 8 వ తరగతి 10 వ తరగతి చదువుకున్న హరిజనుల పిల్లలకు 14 15 సంవత్సరా లున్నవారికి, సేద్యం చేసుకోడానికి యోగ్యత లేదు ఉద్యోగం చేసుకోడానికి స్థానమే దొరుకదు చేసేది లేక రౌడీలుగా తయారవుతున్నారు వారికి జీవనో పాధికి పనికి వచ్చేట్లుగా కట్టె పనిగాని కమ్మరి పనిగాని ఇటువంటివి నేర్పే Industrial schools పెట్టి వారికి స్కాలర్‌షిప్పులు ఇచ్చి అక్కడ విద్య నేర్పి నట్లయితే స్వంతంగా బ్రతకడానికి అవకాశం ఉంటుంది అటువంటి అవకాశం

ఏర్పాటు చేసి వారు మర్యాదగా బ్రతికే పద్ధతి చూడాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను హైస్కూలులో చదివే పిల్లవాడుకూడా రు 16 లు ఫీజు కట్టుకోవలి ఫీజు కట్ట స్కూలు విడిచిపోయిన వారున్నారు Welfare డిపార్టుమెంటు వారు మొదటి పరీక్షలు అయిన తరువాత హెడ్మాష్టరు వ్రాసి తెప్పించిన తరువాత ఇస్తారు అప్పటికి స్కూలు విడిచిపెట్టి ఊరుకు పోయి ఉంటాడు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారు హరిజన పిల్లవాడయితే SSLC వరకు ఫీజు కట్టుకోనక్కరలేదంటే సరిపోతుంది కదా స్కాలర్‌షిప్పులు ఇస్తారు వారికి ఇచ్చేటప్పటికి అక్టోబరు నవంబరు అవుతుంది దానిని వారు ఇవ్వటానికే అక్టోబరు, నవంబరు అయితే పుస్తకాలు ఎప్పుడు కొనుక్కుంటాడు చదువుకునేది ఎప్పుడు? మా హాస్టలులో నలుగురు పిల్లకాయలు చదువు లేకుండా పోయారు డబ్బు అసలు వారికి ఇవ్వకుండా, ఎప్పుడయితే స్కూలులో ప్రవేశిస్తాడో అప్పుడే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు కాని సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటుకాని జిల్లా పరిషత్తు ద్వారా కాని సమితుల ద్వారా కాని పుస్తకాలు ఇప్పించి తరువాత మిగిలింది వారికి ఇవ్వవచ్చును Renewal scholarships అయినా జూలై ఆగస్టు నాటికి వచ్చేట్లు చూస్తే హరిజన పిల్లకాయలు సంతోషిస్తారు Fresh scholarships జిల్లా పరిషత్తు ఛేర్మెన్ కలెక్టరు ఇద్దరు కలిసి approve చేస్తారంట చేసిన సంగతి ఎవరికి తెలియదు జిల్లాపరిషత్తు మెంబర్సుగా ఉన్న మాకే తెలియదు మొన్ననే ప్యాసైనది మార్చి అయినా Fresh scholarships ఇవ్వలేదు ఎట్లా చదువుకునేది? ఈ పద్ధతులన్నీ మార్పుచేసి సరియైన time లో వారికి ఇస్తేనే కాని ప్రయోజనం లేదు

శ్రీ ఆర్ రామచంద్రగౌడ్ (గూటి) - అధ్యక్షా! నేను మునిసిపలు బడ్జెటును బలపరుస్తూ తమద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను క్రొత్త మునిసిపలు ఆక్టులో చాలా లోపాలున్నాయి ముఖ్యంగా యీ ఆక్టులో అప్పీలు కమిటీ లేకుండా చేసి ఉన్నారు ప్రాపర్టి టాక్సును అసెస్ చేయడానికి వాల్యుయేషను ఆఫీసరును నియమించి ఉన్నారు అతడు వేసిన టాక్సుపైన అప్పీలు చేయాలంటే అపెలేటు ఆఫీసరును విచారించి తగు నిర్ణయం యిస్తారు దీనివల్ల టాక్సు పేయర్సుకు చాలా యిబ్బందులు అనర్థకములు కలుగుతున్నవి కనుక యీ పరిస్థితులలో అప్పీల్సు కమిటీని మరల పునరుద్ధరించాలని కౌన్సిలర్సుకు పవర్సు యివ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ క్రొత్త చట్టం క్రింద ఎగ్జిక్యూటివు కమిటీ యేర్పాటు చేసి ఉన్నారు కాని కమిటీ సభ్యుల కాలపరిమితి ఒక సంవత్సరం ప్రతి సంవత్సరం యీ కమిటీని మరల కౌన్సిలర్సు ఎన్నుకొనవలసినది అట్టి పరిస్థితులలో సంవత్సర సంవత్సరం కౌన్సిలర్సులో అనైక్యత వలనను అటు ఛైర్మనుకు ఇటు కౌన్సిలర్స్ అనైక్యత వలనను పరిపాలనా సౌలభ్యం సరిగా ఉండదు ఈ ఎగ్జిక్యూటివు కమిటీ కౌన్సిలు చేసిన తీర్మానమును ఎగ్జిక్యూటు చేయక నిర్లక్ష్యము చేసినప్పుడు యాక్షను తీసికొనవలసినవారు యెవరిని చట్టంలో సూచింపబడలేదు చట్టమును సవరించాలి ఎగ్జిక్యూటివు కమిటీనయినా తొలగించవలసి ఉంది

మునిసిపలు అక్టుప్రకారం అడ్మినిస్ట్రేషను కంట్రోలు చేసే అధికారం నలుగురి పైన ఉన్నది 1 కౌన్సిలర్సు 2 చైర్మెను 3 ఎగ్జిక్యూటివు కమిటీ 4 శక్రటరీ వీరు కాక మరల సెక్షను హెడ్సు, టౌనుప్లానింగు ఆఫీసరు హెల్తు ఆఫీసర్సు మునిసిపలు యింజనీరు యీ విధముగా ఉంది వీటిని సంబంధం చేసేవరు సుపీరియరో యెవరి బాధ్యత ఉండాలని లేదు సుపీరియరు హెడ్డుగా శక్రటరీని నియమించి చైర్మనుకు సబార్డినేటు చేస్తే మంచిది సబార్డినేట్సు విషయంలో డే టు డే అడ్మినిస్ట్రేషనులో చైర్మనుకుగాని కౌన్సిలర్సుకుగాని జోక్యము లేకుండా చేయాలని కోరుతున్నాను, జోక్యము కలిగించుకుంటే యిప్పుడు పంచాయతి రాజ్యములో జరుగుతున్న గలాటా మరల మునిసిపాలిటీలకు ప్రాప్తించును ఇది బాగుపడాలంటే డే టు డే అడ్మినిస్ట్రేషనులో చైర్మనుగాని కౌన్సిలర్సుగాని జోక్యము లేకుండా ఉండేటట్లు చూడాలి తరువాత మునిసిపాలిటీకి ఇన్కం రావాలి దానికి కొన్ని విషయాలలో ప్రభుత్వంవారిని డబ్బు కోరుచున్నారు ప్రభుత్వందగ్గర డబ్బు లేదు కనీసం ఎల్ ఐ సి దగ్గరనుంచి అయినా డబ్బు ఇస్తే ఎటి మార్కెట్సు సినిమాహాల్సు బస్సురూట్సుకు అప్లయిచేసి ఇన్కం వృద్ధి చేస్తారు అడ్వరుటైజు మెంట్సుపైన టాక్సు వేశారు ఇది చాలా విచిత్రమైన టాక్సు చిన్న బోర్డువేస్తే టాక్సు దీనిని తొలగించాలి పల్లెటూర్లనుంచి ప్రతిదినం వచ్చే పాలు పెరుగుకి లైసెన్సుఫీజు తీసుకుంటున్నారు ఇది అన్యాయం దీనిని తొలగించాలని మునిసిపలు మంత్రిగారిని కోరుతున్నాను సోషలు వెల్ఫేరు డిమాండు విషయం చెప్పాలంటే మా మునిసిపాలిటీలో రైల్వే స్థలంలో 800 మంది హరిజనులు నివశిస్తున్నారు ఆ రైల్వే అధికారులు తక్షణం వెళ్ళవలసినదని నోటీసు పంపితే మూడు సంవత్సరాలనుంచి పై అధికారులకు చెప్పినాము ఇప్పుడు ఒక సంవత్సరం గడువు ఇచ్చి తొలగించాలని చాలా దీక్షగా పని చేయుచున్నారు రైల్వే అధికారులు ఇటువంటి పరిస్థితులలో డిస్ట్రిక్టు సోషలు వెల్ఫేరు ఆఫీసరుకు కలెక్టరుకు అధికారులందరికి యీ విషయము తెలుపుతూ సైటు అక్వైయిరు చేసి యివ్వవలసినదిగా కోరినాము 9 నెలలయినది పేపరుమీద కరస్పాండెన్సు జరుగుతున్నది సైటు చూశారు నెగోషియేటు చేయమంటే చేసినాము 40 వేల రూపాయలకు ఇస్తామన్నారు వారు డైరెక్టుగా నెగోషియేటు చేయరు 10 రోజులు టైము ఇచ్చి గుంటకల్లుకి అధికారులు రావడానికి ప్రోగ్రాం ఫిక్సు చేయడానికి సోషలు వెల్ఫేరు ఆఫీసరుకు ఆర్ డి ఓ కు పురుసత్తు దొరకకుండా ఉంది అంటే యేమి ఉద్యోగం చేస్తున్నారో యేమో ? హరిజనులకు ఏమి మేలు చేయగలరో ? 9 నెలలైనప్పటికి లాండు అక్వైయిరు చేయలేకపోతే 800 హరిజన కుటుంబాలు యెక్కడికి అర్థం చేసుకోకుండా అజాగ్రత్తగా ప్రవర్తిస్తున్నారు అని మీకు మనవిచేసుకుంటున్నాము గుంతకల్లు మునిసిపలు యేరియాలో కో-ఆపరేటివు స్పిన్నింగు మిల్సు మ్యానేజిమెంటుకి లేబరుకు తగాదా యేర్పడింది లేబరు హంగరు స్ట్రయికు చేస్తున్నారు మెమోరాండంకూడా యిచ్చారు లేబరు మినిస్టరుగారికి సబ్మిటు చేసినాము ఈ విషయంలో ప్రభుత్వంవారు జోక్యం చేసుకుని అక్కడ పరిస్థితులు తీవ్రరూపం ధాల్చకుండా చేసి త్వరగా మ్యానేజిమెంటుకు లేబరుకు తగుజస్టిసు కలుగజేయాలసి

కోరుతున్నాను తరువాత మునిసిపలు యేరియాలో హాస్పటల్సు ఉన్నాయి వారికి ఫండ్సు చాలా తక్కువ మెటర్నిటీ హాస్పటలుగాని జనరలు హాస్పటలు గాని ప్రభుత్వంవారు నడపాలని కోరుతున్నాను హైస్కూల్సులో 10 సంవత్సరాలు అనుభవం లేని టీచర్సు ఉన్నారు 8 సంవత్సరాలు ఉన్న టీచర్సుకు హెడ్మాస్టరు ప్రొమోషను ఇవ్వకుండా ఫారినుసర్వీసు లెండు చేసి 2 సంవత్సరాలు తరువాత హెడ్మాస్టరుగా పోస్టు చేస్తున్నారు ఆ విధముగా చేసినందువల్ల నష్టం వస్తున్నది కనుక అటువంటి ఫారిను సర్వీసు విషయం ఎగ్జెంప్షను లెండింగు విషయం ఎగ్జెంప్షను యిచ్చి ఒక సంవత్సరంగాని 2 సంవత్సరాలుగాని అనుభవం ఉంటే ఎగ్జెంప్షను యిచ్చి వారిని హెడ్మాస్టరుగా పోస్టు చేయవలసినదిగా కోరుతున్నాను ఈ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు

శ్రీ ఎ వెంకటేశం —అధ్యక్షా ఈ పద్దులు ఆశాజనకంగా లేవుగాబట్టి వ్యతిరేకిస్తూ కొన్ని సలహాలు యిస్తున్నాను ముఖ్యముగా పంచాయతి సమితి రాకపోకల క్రింద ఇచ్చిన డబ్బులో సిబ్బంది జీతాలకు చాలా ఎలాటు చేయడమైనది సిబ్బందికి యెక్కువ డబ్బు ఖర్చుపెడితే రోడ్సు ఏమాత్రం అభివృద్ధి అవుతాయో ఆలోచించాలి ఇంతకు ముందు మెట్ట భూములపై బండి బాటలు ఉండేవి సమితులు యేర్పాటు అయినతరువాత కచ్చారోడ్స ఫార్మేషను చేయాలని కృషి చేసి కొన్ని రోడ్సు ఫార్మ్ చేశారు వర్షం వచ్చినతరువాత కొట్టుకుపోయి వర్షాకాలంలో బురద యేర్పడి బండ్లు పోవడానికి సాధ్యంకాని పరిస్థితి యేర్పడింది వాటిని పక్కా రోడ్సు చేయాలని అంటే సమితులకు డబ్బు లేదనే విషయం చెప్పుచున్నారు అయితే డబ్బులేని పరిస్థితులలో సిబ్బంది యెక్కువగా ఉండి డబ్బు లేదని వట్టివారికి గ్రాంట్సు అంత సిబ్బందికి యెందుకు యివ్వాలనే విషయము ఆలోచించాలి జిల్లా పరిషత్తుకు 126 లక్షలుమాత్రం కేటాయించారు 126 లక్షల రూపాయలు జిల్లా పరిషత్తు రోడ్సు యింప్రూవుమెంట్సుకు యేమాత్రము చాలునని ఆలోచించాలి జిల్లా పరిషత్తు రోడ్సు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి హైవేస్ రోడ్డుమీద పోతూవుంటే ప్రక్కన ఉన్న రోడ్డు జిల్లా పరిషత్తు రోడ్డు అని యెరుగవచ్చును కనుక దీనిని ఆలోచించవలసి ఉన్నది

శ్రీ ఎ వెంకటేశ్వర రావు — జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులు improve కావాలంటే retrenchment కొంత చేయవలసివుంటుంది Extension Officers Industries co operation, S E O ఇటువంటివారిని రెండు బ్లాకులకు కలిపి ఒకరిని వేయవచ్చు రెండేసి బ్లాకులను amalgamate చేశారు రెండేసి బ్లాకులను amalgamate చేసి సిబ్బంది ఖర్చును తగ్గించినందువల్ల వచ్చే ఆదాయమును అభివృద్ధి స్కీములకు ఎందుకు ఖర్చుపెట్టకూడదు అని అడుగుతున్నాను పంచాయితీ అధ్యక్షుల ఎన్నిక అయినతరువాత పంచాయితీ అధ్యక్షులలో ఎవరు బలవంతులుగా వుంటారో వారిని దాచిపెట్టి ఆ దినము సమితి అధ్యక్షుని ఎన్నిక జరపడము జరుగుతున్నది పంచాయితీ అధ్యక్షులు సభ్యులుగా వుండవచ్చునుగాని సమితి అధ్యక్షుడు direct గా ప్రజలచేత ఎందుకు ఎన్నిక కాకూడదు అని అడుగుతున్నాను అందువల్ల సమితి అధ్యక్షులు direct election లో వస్తే బాగుం

టుందని అభిప్రాయపడుచున్నాను మునిసిపాలిటీల విషయములో చాల నిరుత్సాహము చెందవలసివుంది ఈ బడ్జెటులో హైదరాబాదుకు ఎక్కువ కేటాయించబడినట్లు కన్పిస్తున్నది కొన్ని పెద్ద మునిసిపాలిటీలకు ఎక్కువ డబ్బు కేటాయించబడినదికాని ఈ మధ్య 14 పంచాయితీలు మునిసిపాలిటీలుగా convert అయినవి వీటికి roads developments కి గాని market construction కి గాని protected water కి గాని ఖర్చుపెట్టడానికి ఒక్క పైసాకూడా allot చేయలేదు ప్రతి సంవత్సరము చూస్తున్నాము protected water supply విషయములో spill over worgs కు గాను ఖర్చు కేటాయించబడినది అని చూస్తున్నాముగాని చిన్న మునిసిపాలిటీలలో కొత్త స్కీములను తీసుకొనడములేదు ధర్మవరం పంచాయితీని మునిసిపాలిటీగా convert చేసి 4 సంవత్సరాలైనది అక్కడ త్రాగే నీటి సౌకర్యము కల్గించాలని ప్రభుత్వాన్ని అడిగితే investigate చేసి 15 05 లక్షలు కేటాయించడమైనది అయితే మంజూరు కాలేదు 8 05 లక్షలు pilot schemes కి sanction చేశారు మునిసిపాలిటీ భరించే కండిషనుపైన sanction చేశారు మునిసిపాలిటీ అర్ధమొత్తము deposit చేసినది ప్రభుత్వము 58 వేలు అప్పుగా మంజూరు చేసినది ఈ pilot schemes క్రింద 8 05 లక్షలు ఖర్చుపెడితే main lines వేయడము wells త్రవ్వడము జరుగుతుంది ప్రజలకు నీటి సరఫరా సౌకర్యము జరగదు అని గుర్తెరగవలసివుంటుంది 9 లక్షల రూపాయలు L I C నుంచి అప్పుగా ఇప్పించి ఈ స్కీములను పూర్తిచేయడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను సమితులలో జిల్లాపరిషత్తులలో non teaching staff కి 1962 నుంచి pensions ఇవ్వడానికి sanction చేశారు కాని మునిసిపాలిటీలలో 1967 నుంచి ఇచ్చేటట్లు ప్రభుత్వము sanction చేసినది అది చాల అన్యాయముగ వున్నది 1962 నుంచి పెన్షన్సు ఇవ్వడానికి మునిసిపాలిటీలు ఒప్పుకొన్నవి కనుక 1962 నుంచి ఇవ్వడానికి వీలుగా ప్రభుత్వము ఆదేశాలు ఇప్పించాలని కోరుతున్నాను పెద్ద మునిసిపాలిటీలమాదిరి చిన్న మునిసిపాలిటీలలో కూడ building regulations వున్నవి ఒక వాకిలి కట్టుకోవాలన్నా ఒకకిటికీ పెట్టుకోవాలన్న బిల్డింగ్స్ ఇనస్పెక్టరు అనుమతికావాలి వారికి ఇవ్వవలసినడబ్బు ఇచ్చిన యెడల అనుమతి దొరుకుతుంది కనుక చిన్న మునిసిపాలిటీలలో ఈ building regulations ని relax చేసి పెద్ద మునిసిపాలిటీలు అయినతరువాత ఈ regulationsని అమలుపరచవచ్చునని మనవి చేస్తున్నాను

శ్రీ వి ఎ కేశవరావు(సంతనూతులపాడు) —అధ్యక్షా ఈ సంవత్సరం సాంఘిక సంక్షేమశాఖ బడ్జెటు చూసినట్లయితే కొంత ఆశాజనకముగా కన్పిస్తున్నది గత సంవత్సరముకంటె ఈ ఏడు కొంత మార్పువున్నదా అన్పిస్తున్నది గత సంవత్సరములో ఈ హరిజన సంక్షేమ డిపార్టుమెంటులో చాల సంక్షోభము ఏర్పడినదనే సంగతి అందరికి తెలిసినదే ఈ డిపార్టుమెంటుపైన సవతితల్లి ప్రేమ కన్పిస్తున్నది ఈ సంవత్సరము బడ్జెటులో రు 5 46 88 400 లు చూపించారు కాని పది సంవత్సరాలకు పూర్వము చూస్తే అది 1 కోటి 78 లక్షలు అప్పటికంటె ఇప్పుడు 4 కోట్ల రూపాయలు పెరిగింది మనజనాభాలో హరిజనులు

ఏడవవంతు వున్నారు దాదాపు 80 లక్షలకు పైగా వున్నారు తరువాత క్రైస్తవులు 30 40 లక్షలు వున్నారు షెడ్యూలు ట్రయిబ్స్ తదితర వెనుకబడ్డ జాతులందరికి కలిపి బడ్జెటులో 5 కోట్లు మాత్రమే కేటాయించారు మనరాష్ట్ర బడ్జెటులో ఇది నామమాత్రము గత సంవత్సరాలలో జరిగినదానిమీదట ఆందోళన చేయగా చేయగా సాంఘిక సంక్షేమమంత్రిగారు ప్రజల ఆశలను అర్థము చేసుకొన్నారు అందువలననే 82 లక్షలు అదనముగా కేటాయించగలిగారు అదికూడ చాలదు అంటాను Scheduled cast Schebuled tribes తోపాటు economically backward అని చెప్పి అన్నికులాలవారిని కలిపారుకాని బడ్జెటు కేటాయింపులేదు Scheduled tribes ని చూపించి బడ్జెటును తయారు చేస్తున్నారు కాని తక్కువకులాలవారిని economically back ward అని కలుపుతున్నారు ఇది బడ్జెటును prepare చేసేవారి దృష్టికి రావడములేదు ఒక కోటిరూపాయలు సాంఘిక భద్రతా పథకాలకు యిచ్చాము అని వారిచ్చిన రిపోర్టులో వుంది ఇవన్నీ కలిపితే 6 కోట్ల 40 లక్షలు అయినది మనజనాభాలో 5% కంటె ఎక్కువగాఉన్న ఈ జాతులవారందరికి సంక్షేమముకొరకు ఆ 6కోట్ల 40 లక్షలు ఏ విధంగా సరిపోతుందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను హరిజన సంక్షేమశాఖలో ఏమిజరుగుతున్నదీ ఒక review లేదు ఈ శాఖలో ఏమిజరుగుతున్నదో చెప్పలేని స్థితిలో వున్నది అని అనేకసార్లు చాలమంది గౌరవసభ్యులు చెప్పడం జరుగుతున్నది సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చే డిపార్టుమెంటుగా వున్నది ఆర్థికముగాగాని సాంఘికముగాగాని, వారిబాగోగులుకొరకు ఏమిజరుగుతున్నదో చెప్పేస్థితిలో లేదు ఈ డిపార్టుమెంటు అని మనవిచేస్తున్నాను

ఇతర రాష్ట్రాలలో సోషల్ వెల్ ఫర్ డిపార్టుమెంటు అన్ని డిపార్టుమెంటుల మీదా కంట్రోలుకలిగి ఎక్కడ అన్యాయం జరుగుతున్నదో రెవ్యూ చేసిబడ్జెటులో పొందుపరుస్తున్నారు మన రాష్ట్రంలో అటువంటిదిలేదు ఇతర డిపార్టుమెంటులలో ఏమిజరుగుతున్నదో తెలియడంలేదు మనటేబుల్ మీద పెట్టిన పత్రాలు చూస్తుంటే హరిజనులకు ఎంత అన్యాయం జరుగుతున్నదో తెలుస్తుంది మచ్చుకు ఒకటి రెండు ఉదాహరణలు చెప్తాను సెక్రటేరియట్ లో 810 మంది గెజిటెడ్ ఆఫీసర్స్ వుంటే అందులో 8 మంది హరిజనులు ఒకరు ట్రైబ్స్ ఆదే విధంగా రెవిన్యూ డిపార్టుమెంటుచూస్తే 561 మంది గెజిటెడ్ ఆఫీసర్స్ వుంటే అందులో 8 మంది షెడ్యూల్ కాస్ట్ వారు ఒకరు షెడ్యూల్ ట్రైబ్స్ జ్యుడిషియరి డిపార్టుమెంటులో 339 మంది గెజిటెడ్ ఆఫీసర్లు వుంటే 7మంది షెడ్యూల్ కాస్ట్, ఒకటి షెడ్యూల్ ట్రైబ్స్ ఎగ్రికల్చర్ డిపార్టుమెంటులో 326 మందిలో 8 మంది షెడ్యూల్డ్ కాస్ట్ ఒకరు షెడ్యూల్డ్ ట్రైబ్స్ దీనినిబట్టిచూస్తే హరిజనులకు గిరిజనులకు ఎంత అన్యాయం జరుగుతున్నదో తెలుస్తున్నది హరిజన వెల్ ఫేర్ డిపార్టుమెంటును ప్రత్యేకంగా క్రియేట్ చేసి అన్ని డిపార్టుమెంటుల మీద ఆ డిపార్టుమెంటు ఆధ్వర్యం వహించేట్లు చేసి ఎక్కడెక్కడ ఏ ఏ అన్యాయాలు జరుగుతున్నది రెవ్యూ చేయించాలని మనవిచేస్తున్నాను గత ఎన్ని

కలలో కాంగ్రెసు ఎక్కువసీట్లు సంపాదించుకుని ప్రభుత్వం ఏర్పడింది మనకు తెలుసు ఎన్నో ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వం పడిపోవడం ఇక్కడ మన ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులే కాంగ్రెసును రక్షించారు ముఖ్యమంత్రిగారు కూడా దీనిని అనేకసార్లు ఒప్పుకొన్నారు మన రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వమును ఏర్పాటుచేసిన హరిజనులను చిన్నచూపు చూడటం మంచిది కాదు. పబ్లిక్ సర్వీసు కమిషన్‌లో హరిజన మెంబర్ లేరని అనేకసార్లు చెప్పాము హరిజనులకు తగిన రిప్రెజెంటేషన్ ఎందులోనూ లేదు మా కోర్కెలను ఖాతరు చేయడం లేదు జిల్లాపరిషత్తులలోనూ ఇతరచోట్ల, ఉద్యోగాలలోనూ హరిజనులకు అన్యాయం జరుగుతున్నది పంచాయితీరాజ్‌లో 15 పర్సెంటు షెడ్యూల్ కాస్ట్ ఇతర వెనుకబడిన జాతులకు ఖర్చు పెట్టాలంటె అలాచేయటం లేదు ఆ డబ్బు దుర్వినియోగపరుస్తున్నారు హాస్టల్ గ్రాంట్ ఇవ్వనీ పంచాయతీ సమితులువున్నాయి ఈడిపార్టుమెంటును చిన్నాభిన్నం చేస్తున్నారు పూర్వం సోషల్ వెల్‌ఫర్ డిపార్టుమెంటులో షెడ్యూల్ కాస్ట్ షెడ్యూల్ ట్రైబ్స్, బాక్‌వర్డ్ క్లాస్ అన్నికలసవుంటే ఇప్పుడు షెడ్యూల్ ట్రైబ్స్‌ను విడదీశారు ఒక ప్రక్క కులతత్వాలు పోవాలంటూ మరోప్రక్క కులతత్వాలు పెంచుతున్నారు అన్నికులాల వారు ఒక్కచోటవుండి ఒక్కచోట చదువుకోవాలంటే ట్రైబ్స్‌కు ప్రత్యేక హాస్టల్ కావాలని ఏజన్సీ ఏరియాలో ట్రైబ్స్ ఎక్కువ వున్నచోట వారికి ప్రత్యేకంగ హాస్టలు ట్రైబ్స్ ఎక్కువగా లేని చోట ఎరుక ఏనాదీ సుగాలి కులాలను కలిపి హాస్టల్ ఏర్పాటు చేయాలని జి వో నెం 2077 అక్టోబరు 9 వ తేదీన వచ్చింది దాని ప్రకారం 50 హాస్టల్స్ పెట్టరు మెజారిటీ హాస్టల్స్‌లో ట్రైబ్స్ ఎక్కడలేవో అక్కడ ఇచ్చారు నాకోపత్రము వచ్చింది అది ముఖ్యమంత్రిగారికి అపొజిషన్ పార్టీ లీడర్స్‌కు ఎడ్రెస్‌చేసివుంది మధ్యదళారులు షెడ్యూల్ కస్ట్ వారిని మోసంచేయటానికి ప్రయత్నిస్తున్నారు ఒక్కొక్కచోట పదిహాస్టల్స్ తీసుకొన్నారు హాస్టలు లేకపోయినా ఎల్లలు లేకపోయినా డోల్స్‌ప్రకారం నాలుగు వేల రూపాయలు ఇస్తున్నారు కలెక్టరునుండి రిపోర్టువచ్చింది దట్ ఈజ్ ది ఫస్ట్ రిపోర్టు ఫ్రంది కలెక్టరు ఈ సంవత్సరంనుండి గ్రాంట్సు ఇస్తామని చెప్పారు జి వో వచ్చినప్పటినుండి మొదలు పెడితే గవర్నమెంటుకు 60 వేలు మిగిలివుంటేది కాని ప్రభుత్వం మధ్య దళారులు మాటలు విని ఈ విధంగా చేస్తున్నదంటే చాలావిచారకరం ఈ పత్రాన్ని టేబుల్ మీద పెడుతున్నాను దీనిని సత్వరం ఆలోచించాలని కోరుతున్నాను స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి కొన్ని రూల్స్ వున్నాయి మామూలుగా ఆఫీసులో ప్యూన్‌గావుంటే అతని పిల్లాడికి స్కాలర్‌షిప్స్ దొరకడంలేదు కనుక ఆ రూల్స్ మార్చాలని కోరుతున్నాను ప్రభుత్వం హౌస్ సైట్స్ విషయంలో శ్రద్ధ చూపాలి దాదాపు 20 సంవత్సరాల క్రితం అప్లికేషన్ పెట్టుకొంటే ఈ రోజు వరకూ ఏమీ తేల్చనవి వున్నాయి పంచాయితీరాజ్‌వల్ల ఇంత నష్టం కలుగుతున్నది అక్కడ ఎవరో ఒకరు అడ్డంవచ్చి ఇవి ఇవ్వకూడదు

అని అంటున్నారు ఇండ్లు కట్టడాలకు భాగ్యవంతులకు లక్షలకొలది డబ్బు ఇస్తున్నారు కాని బీదవారికి ఒక దమ్మిడికూడా ఇవ్వడంలేదు సాంఘిక సంక్షేమ మంత్రిగారు బీద కుటుంబంనుండి వచ్చిన వారు వారు ఈ పేదల విషయంలో శ్రద్ధ తీసుకొంటారని ఆశిస్తూ సెలవు తీసికొంటున్నాను

శ్రీ కె ప్రభాకరరావు —అధ్యక్షా ఉభయగోదావరి జిల్లాల్లో కృష్ణా డెల్టాలలో వరి పంట ఎక్కువగా పండుతున్నప్పటికి హార్వెస్ట్ టైమ్ వచ్చేటప్పటికి పండిన పంట చేతికి రాకుండా పోతున్నది కారణం మురుగు నీటి పారుదల సౌకర్యాలు లేకపోవడమే ఈ డ్రయినేజ్ ప్రాబ్లెమ్ దశాబ్దాల నుండి వున్నది ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞాపనలు చేసినా ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి సౌకర్యమూ కల్గించలేదు ఇది కంటిన్యూ అయ్యేట్లు కన్పిస్తోంది యీ విషయంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి కనీసం రైతులు కలిసి వచ్చినప్పుడు drainage cess విధించి ఆ ధనంతో ఉభయ గోదావరులు, క్రిష్ణా గుంటూరు జిల్లాలో యీ drainage ploblem ను solve చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను రైతులు genuine interest తో ముందుకు రావడానికి volunteer చేస్తున్నారు గాని కొందరు రాజకీయ కారణాలచేత self interest పోయింది రైతులపై heavy burden అవుతుందని చెప్పుతున్నారు కేవలం రాజకీయ వాదులు చెప్పే మాటలు యివి యీ మురుగు నీటి సౌకర్యాలు లేనందువల్ల మా Central delta లో కనీస పక్షం ఒకటిన్నర కోట్ల రూపాయలు విలువగల పంట నాశనమయిపోయింది దీనిని parmanent గా eradicate చేయడానికి కేవలం 1 1/3 కోట్ల రూపాయలు మాత్రం చాలును రైతులను యి సమస్యపై educate చేయడానికి పంచాయితీలను సమితులను ఉపయోగించుకోవాలి అమలాపురం తాలూకాలో పీలవల్లి అనే గ్రామం వుంది అది గోదావరి నది ఒడ్డుపై వుంది ఆ నది కోసివేయడం వలన ఆ గ్రామం గోదావరిలో కలిసిపోయే ప్రమాదం వుంది యీ embrankment ను repair చేసి riventment చేయాలని శ్రీ సిద్దారెడ్డిగారిని కోరుతూ యిప్పటికైనా వారు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ గ్రామాన్ని రక్షించవలసిందిగా కోరుతున్నాను మా central delta లో canal roads ఎక్కువగా వున్నాయి యీ canals banks పై నుండే buses ప్రయాణం చేయవలసి వుంటాయి యీ banks erode అయి roads cut అయిపోయి buses వెళ్లడానికి అవకాశం లేకుండా వుంది ఆ రోడ్లన్నీ చాలా ప్రమాద భూయిష్టంలో వున్నాయి చాలా సార్లు చిన్న కార్లు కాల్వలలో పడిపోయాయి P W D వారిని అడిగితే Roads & Buildings వారు చేయాలి అంటున్నారు యీ కాల్వలయొక్క banks ను repair చేయాలని నేను కోరుతున్నాను యీ central delta లో the biggest channel పై అన్నీ oldest bridges ఉన్నాయి వాటిని తిరిగి కట్టడానికి ప్రయత్నం చేయలేదు అమలాపురం canal పైవున్న బ్రిడ్జి స్థంబాలు వేశారు ఏదో కొన్ని కారణాలవల్ల దానిని నిలుపుదల చేశారని విన్నాను దానిని వెంటనే takeup చేయాలని కోరుతున్నాను యిక రోడ్లయొక్క స్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నాయి వీటియందు ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతున్నదని మనవి

చేస్తున్నాను యీ central delta లో Electricity ను water pumping కోసం ఎక్కువగా ఉపయోగిస్తు వుంటారు యీ Electricity యింకా బాగా supply చేస్తే కొబ్బరి తోటలే కాకుండా అరటితోటలు develop చేసి వాటిపై ఎక్కువగా ఆదాయం సంపాదించడానికి అవకాశం వుంటుంది ఆటు తరువాత యీ electric metre కు seals ఊడిపోతే వాటిని పగలగొట్టి దొంగతనం చేశారనే కారణం వారిపై మోపి, దానిని prove చెయ్యకుండా రైతులయొక్క పంపుల ఫ్యూజ్యులు తీసివేయడం వల్ల water supply ఆగి పోయింది అంతే గాకుండా penalties వేస్తున్నాము వచ్చేది summer season నీరు లేక పోతె చాలా యిబ్బంది అగుతుంది Filterpoints పై ఆధారపడి second crop వేసిన రైతులు నష్ట పోవడం జరుగుతుంది అంతగా వారు ఏదైనా నేరం చేసినట్లు prove అయితే యీ rainy season లో వారి పై action తీసుకొనవలసినదిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను యీ protected water supply scheme క్రింద L I C వారు అమలాపురం మ్యునిసిపాలిటీకు 10 లక్షలు లోను యిచ్చారు ప్రస్తుతం మ్యునిసిపాలిటీ యొక్క ఆర్థిక పరిస్థితి బాగులేదు దానిపై సంవత్సరానికి 60 వేల రూపాయలు వడ్డీ అవుతోంది ఆ డబ్బును ఏదైనా bank లో deposit చేయడానికి permission అడిగితె మంత్రిగారు rules permit చేయరని అంటున్నారు యీ 10 లక్షల రూపాయలు idleగా పడిఉండడం చేత మ్యునిసిపాలిటీకు నష్టం వస్తోంది అవసరం అయితే rules amend చేసి ఆ permission యివ్వవలసినదిగా కోరుతున్నాను యీ అమలాపురానికి గతసంవత్సరం Special Officer ను వేశారు Election అయి సంవత్సరం అయిపోయింది ఏదో ఒక building విషయంలో నేను direct allegation చేసి యున్నాను గాని యింతవరకు action తీసుకొనబడలేదు యీ panchayatraj లో Executive Officers posts create చేస్తున్నారు ఒక్క V L Ws ను కాకుండా పంచాయతీ ఆఫీసురాలో 10/15 సంవత్సరాల అనుభవం వున్న clerks కు qualifications వుంటె వారికి 25% 30% posts reserve చేయాలని నేను కోరుతున్నాను యీ social welfare department వారు Backward Classes ముందు సవతితల్లి ప్రేమ చూపుతోంది ఒక ప్రత్యేక కమిటీ వేసి వారి difficulties ను solve చేయాలని వచ్చే జూన్‌లోగా వారికి కొన్ని సౌకర్యాలు కలుగచేయాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు గాను మీకు నా ధన్యవాదాలర్పిస్తున్నాను

శ్రీ కె అప్పడుదొర (భోగాపురం) — రెవిన్యూ శాఖా మాత్యులు పంచాయతీ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ తమద్వారా వారికి కొన్ని విషయాలు మనవిచేయదలచుకున్నాను మా విశాఖపట్టణం జిల్లా ఆంధ్రలో వెనుకబడిన జిల్లా అని చాలా రోజులనుంచి మొరపెట్టుచున్నాము మనకు స్వరాజ్యం వచ్చి 20 సంవత్సరములు అయింది మా జిల్లాలో irrigation ources ఒక్కటి కూడా చెప్పదగింది లేదు అందాకా చెప్పుకోవాలంటె గంభీర ప్రాజెక్టు ఏర్పాటు చేశారు గాని వ్యవసాయానికి బదులుగా విశాఖపట్టణానికి

water supply scheme క్రింద తీసుకున్నారు యిక రెండవది తాటి పూడి రిజర్వాయరువుంది దాని క్రింద షుమారు 25/30 వేలఎకరముల భూమి సాగవుతూ వుండింది దీని పారుదల ఆయాకట్టు లెక్కలు తక్కువగా చూపించి దానిని కూడా విశాఖ పట్టణానికి water supply కోసం తీసుకుంటున్నారు యిక తాండవ కళ్యాణ దోవ ప్రభుత్వం యొక్క ఆలోచనలో వుంది వీటిని కూడా విశాఖ పట్టణానికి తరలించాలని అనుకుంటున్నారు దీనిని బట్టి చూస్తే యీ విశాఖ పట్టణం జిల్లాలోని చిన్న చిన్న గెడ్డలు వీటన్నింటిని విశాఖ పట్టణానికే తరలించే ఏర్పాటులో వున్నారు యీ విధంగా చూస్తే గ్రామాదులలో వుండే ప్రజానీకమునకు ఎంత నష్టం కలుగుతుందో వేరే చెప్పనక్కరలేదు విశాఖ పట్టణం జిల్లా ఆహార పరిష్కారానికి ఒకే ఒక మార్గం వుంది ఇచ్చం పల్లి గోదావరి వారే జిని తీసుకుంటె లేక ఎగువ భాగంలో వున్న పోలవరం దగ్గర కట్టితె విశాఖ జిల్లాకు గోదావరి నీరుఅందడానికి అవకాశం వుంటుంది యీ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం Central Government తో సంప్రదింపులు జరిపి యీ ప్రాజెక్టులను పూర్తిచేయవలసినదిగా కోరుతున్నాను విశాఖ శ్రీకాకుళం జిల్లాల యొక్క జనాభా రాష్ట్ర జనాభాలో 8 వ వంతులలో కూడియున్నది అది కూడా దృష్టిలోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను 50 లక్షల జనాభాతో కూడుకున్న రెండు జిల్లాలున్న – చాలా వెనుకబడిన ప్రాంతము దానిని ఎప్పుడుకూడా ఎదో అండమాను దీవులకు కొస భాగముతో ఉన్నట్లు లెక్క కట్టడము చాలా అన్యాయమని గట్టిగా చెప్పక తప్పదు ఆ విషయాలు Irrigation మంత్రిగారికి వారి పర్యటన సందర్భములో చెప్పుకోనడం జరిగింది ఆ విషయమై ఆలోచిస్తారనే ఆశ ఉంది Irrigation Committee సమావేశములో విశాఖపట్టణం జిల్లాలో ఉండే Irrigation Schemes అన్నిటినికూడా ఒక statement మూలంగ వారికి సమర్పించుకున్నాము అందులో విశదంగా అన్ని విషయాలు మనవి చేశాము ముఖ్యంగా వారితో మనవి చేసేదేమంటే చంపావతి నది ఒకటి ఉంది దాని చిన్న చిన్న మరమ్మత్తు విజయనగర సంస్థానాదీశుల కాలములో జరిగినవే తప్ప యిటీవల మన ప్రభుత్వము చేసిన ఏర్పాట్లు ఏవి లేవు మేము రెండు Schemes ప్రభుత్వానికి యిచ్చాము ఆంధ్ర సారేపల్లి అనే రిజర్వాయర్లు నిర్మాణము చేస్తే సుమారు 2¼, 3 కోట్ల రూపాయలు అవుతాయి ఒక కోటి రూపాయలను మా రైతులు 20 సంవత్సరాలలో చెల్లించే పద్ధతిపైన Betterment charges యిచ్చుకోడానికి సిద్ధముగా ఉన్నారు Agreement లో ఏ విధంగా ఏర్పాటు చేస్తే ఆ విధంగా చేయడానికి సిద్ధముగా ఉన్నట్లు పదే పదే మనవి చేసుకున్నాము దీనివల్ల, ప్రస్తుతముండే ఆయకట్టుకన్న మరొక 25 వేల ఎకరాలనుండి 50 వేల ఎకరాలు ఎక్కువ సాగులోకి వస్తాయని మనవి చేస్తున్నాను రెండవది, వల్లిపాలెం లోవలు కన్నాటిపురం, జగ్గమ్మగడ్డ మొదలగు చిన్న చిన్న గడ్డలు ఉన్నాయి వాటినికూడా పరిశీలన చేశారుగాని ప్రభుత్వం దగ్గర డబ్బు లేదనో మరే కారణము చేతనో ఏమో ఆ Schemes కూడా చేపట్టలేదు అవికూడా తీసుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను విశాఖ

పట్టణము జిల్లాకు 67వ సంవత్సరములో చెఱువుల క్రింద శిస్తు విధింపులు పూర్వము Settlement లెక్కల బట్టి కొంత అన్యాయం జరిగినది అది కూడా వారికి యిదివరకే నివేదించుకొన్నాము 15 వ Section కల్పించారు దీనివల్ల పూర్తిగా రైతులు లాభము పొందాలంటే, సంబంధిత Irrigation Department అధికారులు యీ చెఱువులను యీ వనరులను 15 రోజులో నెలరోజులో ఎంతవరకు యీ Schemes benefit గా వుంటుందో పరిశీలన చేస్తే తప్ప రైతులు లాభము పొందడం దుర్లభమని మనవి చేస్తున్నాను పంచాయతీ రెవిన్యూ పన్నుల వసూళ్లను గ్రామ రెవిన్యూ వసూళ్లను, గ్రామాధికారులు, పంచాయతి సిబ్బంది కూడా కలిపి చేసినట్లయితే సౌలభ్యంగా వుంటుంది ఆ వసూళ్లు జాగ్రత్తగా జరుపాలని మనవి చేస్తున్నాను ఇదివరకు ప్రభుత్వము యిచ్చే Loans అన్నికూడా రైతులకు స్వల్ప వడ్డీతో లభిస్తూ వుండేవి ఇప్పుడు దాదాపు 2, 3 అంతస్తులుగా యివ్వడంతో అంతస్తులవారీగా—పరిపాలనా సౌలభ్యం కోసమో వీరి Maintenance కోసమో—యీ వడ్డీరేటు పెరుగ వలసి వస్తున్నది రు 18/-ల వరకు వుంటుంది నేరుగా Provincial Bank—C L M B తో నిమిత్తం లేకుండా Central Bank ద్వారా L M B ద్వారా జరిపించి గ్రామ సంఘాల ద్వారా యిచ్చేప్పుడు రైతులకు స్వల్పవడ్డీతో యిచ్చి లాభకరముగా వ్యవహరించడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను ఆ Scheme తీసుకోవాలని మనవి చేస్తున్నాను Roads Buildings విషయములో ఒకటి మనవి చేస్తాను ఈ Roads వైశాల్యముగా లేకపోవడము వల్ల, ఈ ప్రక్క ఆ ప్రక్క Roads ఉండకపోవడము వల్ల లారీలు గాని, బస్సులుగాని అనేక ప్రమాదాలకు గురి అవుతున్నాయి ఆ విషయాలు కూడా ప్రభుత్వము ఆలోచించి కాస్త వాటిని అభివృద్ధిలోకి తీసుకువస్తేగాని ప్రమాదాలు తగ్గవని మీ ద్వారా మనవి చేస్తున్నాను

Smt J Eswari Bai — Mr Speaker

The note on Demands pertaining to Heads of State etc by the Chief Minister does not enthuse any one in this House when one goes through of Andhra Pradesh Offic al Language Act 1966 compared to our neighbouring States of Madras and Maharashtra we are far beyond in according Telugu Language its rightful place

STATE LEGISLATURE

Adverting to the Demand about the State Legislasure let me state that despite general pressure to separate the Legislature Secretariate no steps have been contemplated to usher in this much needed reform May I hope that at least by next year Government would implement this reform to enable the Speaker of this August House representing four million Andhras to have greater and full control

Since several Members have already touched on the Social Welfare Department and Harijan uplift programmes I would like to say a few words and offer my suggesstion at the end

MUNICIPAL ADMINISTRATION

Now coming to the Demand for Municipal Administration my first plead to the Minister for Local Admistration would be to super

sede the Municipal Corporation of Hyderabad for some time instead of extending its term any more This Corporation has become a chess board for Political intrigues Civic amenities are not being properly provided to the citizens of the twin cities inspite of its being the capital of the biggest State Roads are in the most dilapidated condition మున్సిపాలిటీ అంటే ఒక Civic Body అని తెలియాలి కాని అది politics తో నిండిపోయింది ముఖ్యంగా Tax payers ఎంత heavy Tax pay చేస్తున్నారనేది గమనించాలి Tax payers యిచ్చేటటువంటి Tax ను ignore చేస్తూ వారికి ఏమి యిస్తున్నారు? సంవత్సరం సంవత్సరం Tax మాత్రము పెంచుతున్నారు కాని అందుకు సరిపడిన సౌకర్యాలు వారికి యివ్వవలసిన Roads Street Lights water pipes కూడా యివ్వలేక పోతున్నారు

The City has become a City of darkness with its 16 lakh stable population and about 4 lakh floating population There are more than 20,000 street lights in the twin cities Tax payer is paying nearly 20% of the total tax as General lighting Tax and yet bulbs are not fixed even for 6 months at a stretch The Corporation pays nearly 20 to 30 lakhs to the Electricity Department as its lighting charges every year when there are no lightings in the streets Municipal Funds సంవత్సరానికొకసారి allot చేసేటప్పుడు కాంగ్రెస్ Councillors ను Ward Wise గా allot చేస్తారు ఎక్కడైతే కాంగ్రెస్ Councillors ఉంటారో అక్కడ 8 feet చిన్న గల్లీ ఉన్న సిమ్మెంటు రోడ్డు అయిపోతాయి తతిమ్మా చోట్ల 80 feet wide రోడ్డు ఉన్నా Concrete Road వేయరు మొరం రోడ్డుకూడా వేయరు ఒక instance చెబుతాను మారెడుపల్లి area నుంచి బాగా చదువుకొని L L B అయి, Public Prosecutor గా ఉన్న ఒక ఆయన వచ్చారు కాని ఆయన ఇప్పుడు లేరు ఆ area లో ఒక Ring Road కూడా వేశారు అది వేసి 8 సంవత్సరాలు అయింది Dr దయానంద్ అనే ఆయన ఇంటి వరకు ఒక రోడ్డు వచ్చి ఆగిపోయింది దాని తర్వాత మొరం రోడ్డుకూడా లేదు అసలు అక్కడ లైట్లుకూడా లేవు 6 నెలలకు ఒకసారి ఇంటి పన్ను వసూలు చేస్తూ ఉంటారు ఒక చిన్న ఇంటికి 180 రూపాయలు కిరాయి వచ్చే ఇంటికి 600 రూపాయలు tax వసూలు చేస్తున్నారు ఇప్పుడు మరల Tax ఎక్కువ వేయటం వలన గొడవలుకూడా జరుగుతున్నాయి Municipal మంత్రి గారికి నేను మనవి చేసేది ఏమిటంటే దీనిని పూర్తిగా Suspend చేయాలి Corporation Act ని పూర్తిగా recast చేయాలి Present Act is out moded and out-dated

*Irrigation* -From the perusal of several previous Budgets and other concerned documents it can be said that the amount of food produced compared to the amount invested in very low in this State For instance take the case of Nagarjunasagar Project Till now the Govt have spent about 115 crores and we require about 24 crores more to complete it Only last year some water was let out for Irrigation purpose In terms of money the amount of foodgrains is almost zero Even from long range point of view the life of the Dam is

considerably reduced What is the use of constructing such huge dams over so many years when it is no use to the farmers the State and the nation We have been demanding of the Central Government to nationalise the Project so that it may be completed in the shortest possible time and become useful to the nation in producing more food and saving foreign exchange on the import of food On a rough estimate we would have produced 4 million tonnes of extra foodgrains which means saving for the nation about 700 crores of rupees had the project been completed 5 to 6 years earlier but also we have been begging for money even to this day for the completion of the project It would have easily given up its one years investment on a steel project and completed the Nagarjuna agar Project about 6 years ago that means the 4 million tonnes of food grains at a cost of about 700 crores which we are importing from America would have been saved for the country and with that amount saved we would have constructed several Nagarjunasagar and Damodra Valley Projects but our Government at the Centre is blinded by its planning main and Western Oriented social slogans

The Central Government should be impeached for not making the Nagarjunasagar Project as a national project and increasing the food production in the country The need of the hour is medium irrigation projects which can yield quick results with less investment and can be complited without importing foreign made machinery

Now comming to the Nizam Sagar Project it is already showing symptoms of decay and the project is getting silted Due to the Nizam Sagar Project the Sugar town of Bodhan has come into existence and the Nizam Sugar Factory is the biggest in East Asia Due to the siltage in the Nizam Sagar Lake water is not being let out the second crop on account of the water level going down Already the Second Sugar factory in Bodhan is almost on closing and thousands of workers and their families will be thrown into the streets and begging for a morsel of food Who is responsible for this siltage Why the Government is blind in not taking action in romoving the accumulating silt year by year Due to the Nizam Sagar Project the whole district of Nizamabad had become the rice granary of erstwhile Hyderabad State Why have they not imported the r dgers for removing the silt from the Nizam Sagar Lake does the Government of Andhra Pradesh want Nizamabad District to become the starving region of Telengana instead of a rice granary of Telangana? There is no meaning in awaiting or wasting time in c llecting the Betterment Levy in advance to undertake this important work Let the Government provide funds without any hesitation People of Nizamabad District connot tolerate any apathy on the part of the Government in this behalf

*Information Department* —A well known Journalist from Delhi while in Hyderabad did not like the present name of the Information and Public Relatio s Departm nt christened as the Jana Sambanda Sakha , and is und rstood to have told the Minist r to re in the old name to Similarly the name Shramika Sakha instead of Karmika Sakha created con usion like the Revenue Department using the word Rajaswam for Shistu or Pannu

The note presented by the Minister contains nothing new for the members of this House to comment except what has already been said about the Department and its reorganisation during last ses ion

There is no mention in the note of the Relations between the Government and the Press the facilitie being provided better accreditati n system of journalists formation of Press Advisory Board etc Ins ead one finds a passing remark about yellow journalism and Communal writings Communal writings are a danger to the Society state and the country and the Minister has not mentioned or detailed as to wha action was taken to cure this tendency or the policy to be adopted in future

Mr Chairman —Time is over Please sit down

Smt J Eswari Bai —Just few sentences are left

Mr Chairman Please sit down

శ్రీ వెంకటరెడ్డి — అధ్యక్షా ! ముఖ్యమంత్రిగారు మంత్రుల జీత భత్యాలకు సంబంధించిన వివరాలు అన్నీ ప్రవేశ పెట్టినారు అయితే ఈ నాడు సర్వత్రా వినబడుతున్న విషయం N G O ల విషయం It has become an ever burning problem ఈ N G O ల విషయంలో మనం blame చేయవల సింది ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కాదు కేంద్ర ప్రభుత్వమే దీనికి తగిన బాధ్యత వహిస్తుంది కేంద్ర ప్రభుత్వోద్యోగుల D A విషయంలో Uni lateral decision తీసుకుంటోంది కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువ వాళ్ల ఉద్యోగులుకూడ ఎక్కువే కావచ్చు కాని మన ఆదాయం తక్కువ మన employees కూడ తక్కువగానే ఉన్నారనుకోండి అయినా రాష్ట్ర ప్రభు త్వాలతో సంప్రదించకుండా తన యిష్టం వచ్చినట్లు D A ని కేంద్ర ప్రభుత్వం పెంచుతున్నందువల్ల రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించ లేక పోతున్నవి అయినా శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వం N G O లకు తగు విధంగా సహాయము చేస్తున్నది అయితే రాజకీయ పక్షాలు గాని Trade Union మనస్తత్వము గల N G O Leaders గాని ఒక attitude తీసుకొని ప్రభుత్వాన్ని Paralize చేయాలని ప్రయత్నం చేయడం దేశానికి మంచిది కాదని మనవి చేస్తున్నాను 4 కోట్ల జనతా వున్న రాష్ట్రంయొక్క సమస్యలను అర్థం చేసుకో గల శక్తి సామర్థ్యాలు N G O లకు వున్నవి ఈ రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితి వారికి బాగా తెలుస్తుంది అది గుర్తించకుండా ప్రతి చిన్న విషయానికి ఆందోళన చెయ్యడం మంచిది కాదు అంటే అక్కర లేదని నేనను కాని—ప్రతిపక్ష సభ్యులను కూడా నేను కోరుతున్నాను— అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ శాసన సభలూ N G O లు కలసి ఏక మున్ముడిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించకుండా D A ని పెంచడం మంచిది కాదు అనే నినాదం లేవదీసే పరిస్థితి రావాలి అంతేకాని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసినందువల్ల ఏమీ ప్రయోజనం లేదని నా అభిప్రాయం

మనకు అనాదిగా వున్న మరొక Slogan Corruption అనేది ఈ Corruption కు origin ఏమిటి? దీన్ని ఎట్లా నిర్మూలించాలి? Corruption అంటే నా ఉద్దేశ్యములో Nepotism favouritism and bribery ఈ మూడింటినీ కలిపి Corruption అంటున్నాము ఈ bribary ని తగ్గించడానికి ప్రభుత్వం చేయవలసిన కృషి చేస్తున్నది ఇక nepotism favouritism అనేవి కొద్దో గొప్పో మానవ సహజం ఈ లంచగొండి తనము అనేది పోవాలి The whole property structure of the Society must be changed అట్లా change చేయక పోతే Corruption తగ్గించడం సాధ్య పడదని భావిస్తున్నాను ఈ Society economic structure of the society గా వున్నంత కాలం corruption పోదు అనే అభిప్రాయం నాకున్నది It is my personal opinion ఈ లంచగొండితనం నిర్మూలనకు ప్రభుత్వం తన శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నది Vigilance Commission Anti corruption Bureau లాంటివి వేసింది ఆ విధంగా ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నది Vigilance Commission Units district level లో కూడా వేసి యింకా కట్టుదిట్టంగా చేయాలని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను ఒక ఆఫీసరు మీదకాని ఉద్యోగస్తునిమీద కాని ఒక complaint వచ్చినప్పుడు personal enquiry జరక్కుండా, ఆ concerned person యొక్క విచారణ జరక్కుండా ఆఫీసుకు refer చేయడం ఆ ఆఫీసరు ఒక representation submit చేయటం దాన్ని అసెంబ్లీలో సభ్యులకు చెప్పడం అనే పద్ధతి మంచిది కాదు ఎవరిమీదనైతే ఎటిషను పెట్టినారో వారిని విచారించి అది ఆధారమైనదో, నిరాధారమైనదో ముందు తేల్చుకోవాలి ఇ పరిపాలనా సంస్కరణల విషయం తీసుకోకుండా — మనం Bureaucratic set up administration లో వున్నాము బ్రిటిష్ వాళ్లు అనుసరించిన సంప్రదాయాలను మనం change చేయలేదు; దాన్ని change చేయాలి అది ఎట్లా అంటే — Agriculture Department వుందనుకోండి, లేక Irrigation Department వుందనుకోండి మనం Budget కేటాయించిన తరువాత కూడా ప్రతిదీ Finance Secretary దగ్గరకు వెళ్లి ఆయన అనుమతి తీసుకోవాలి ఇది red tapism కు దారి తీస్తున్నది మనం Budget allotment తీసుకున్నప్పుడు — There is no necessity for circulation of these files to Finance Department or any other Department I am congratulating the Government for abolition of Financial Advisers in so far as the present set of administration is concerned

పంచాయతీరాజ్‌ను ఏ ఉద్దేశ్యంతో start చేశామో ఆ ఉద్దేశ్యం నెరవేరలేదు Deligation of powers people కి యివ్వాలని అనుకున్నాము It is my personal opinion We have distributed power among politicians This is my opinion regarding the Panchayati Raj administration Deligation of Powers యిచ్చి ప్రజలు అందుకొట్లో administration తయారు చేయాలంటే యిటువంటి పద్ధతిలో నెరవేర్పలేమనే అభిప్రాయం నాకున్నది

పంచాయితీ ప్రెసిడెంట్లు అక్కడివారిని కూడగట్టుకొనిగాని లేదా డబ్బు వెచ్చించిగాని పదవులు సంపాదిస్తే వాళ్లు ప్రజలకు సంబంధం కాదు పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుగా direct responsibility తీసుకున్నారుగాని ప్రజలకు సంబంధించిన విషయాలలో శ్రద్ధ తీసుకుని పని చేయడంలేదని మనవి చేస్తున్నాను కాబట్టి పంచాయతీరాజ్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని కోరుకున్నాను

ఇరిగేషను డిపార్టుమెంటుకు సంబంధించి మరో విషయం మనవి చేయదలచుకన్నాను నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం తీసుకోకపోవడంమన దురదృష్టం అన్ని రాష్ట్రాలకు మనం ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నప్పటికీ మనం అప్పులు చేసి వడ్డీలు చెల్లించవలసిన ఖర్మ పట్టింది నాగార్జునసాగర్ పనిని పూర్తి చేయడానికి కంకణం కట్టుకోవలసిందిగా సిద్దారెడ్డిగారిని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను ఇంజనీర్లు కూడా ఎక్కువ శ్రద్ధ తీసుకొని 1971 నాటికైనా estimated ఆయకట్టు క్రిందవున్న భూములు సాగులోకి వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను

ఇక రోడ్ల డిపార్టుమెంటుకు సంబంధించి నేను ఒక మనవి చేయదలచుకున్నాను రోడ్లు మరమ్మత్తు చేయడానికి ముందు మనం రోడ్ల డిపార్టుమెంటును మరమ్మతు చేయవలసివుంది ఒక రోడ్డు allotment జరిగినప్పుడు ఒక estimation sanction అయినప్పుడు దాన్ని ఖర్చు పెట్టకుండా years together రోడ్ల పొడవునా రాళ్లు పడివున్నాయంటే యిదేమి రోడ్ల డిపార్టుమెంటో నాకు అర్థం కావడం లేదు బ్రిటిష్‌వాళ్ళు Bridges కట్టినా Projects కట్టినా 100 సంవత్సరాలు వుంటాయంటారు మన వాళ్ళు కడితే పది సంవత్సరాలు కూడా వుండడం లేదు Where is the defect for these things? I suggest one thing to the Government For the people those who are responsible for collapse of projects and bridges let there be a Vigilance Commission or let us have one Vigilance Officer to enquire into that matter and punish the concerned officer or contractor Unless we introduce this system we are not going to solve this problem

Thank you

శ్రీ టి చిట్టినాయుడు (పాడేరు) —అధ్యక్షా! కమ్యూనికేషన్ మంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగారూ సోషల్ వెల్ఫేర్ మంత్రిగారూ ప్రవేశపెట్టిన డిమాండును పూర్తిగా బలపరుస్తూ మా ఏజెన్సీ గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను విశాఖపట్టణం జిల్లాలోని పాడేరు ఏజెన్సీలో ప్రజలంతా చాల పేద దీన స్థితిలో వున్న సంగతి ప్రభుత్వానికి తెలుసు కొండ లోయల నుండి, కొండ వాగులనుండి ప్రవహిస్తున్న చిన్న చిన్న నీటి వనరులు చాలా వున్నాయి ప్రభుత్వం చేయదలచుకుంటే మైనరు ఇరిగేషను పథకం క్రింద ఎంతైనా చేయవచ్చు ప్రభుత్వంవారు మైనరుఇరిగేషను స్కీములు వ్యవసాయానికి అనుకూలించేటట్లుగాచేస్తే అక్కడి ప్రజలకు యిబ్బంది వుండదు ప్రభుత్వంవారు యీ గిరిజనులయందు తగు శ్రద్ధ చూపి మాకు వున్న నీటి వనరుల మైనరు ఇరిగేషను స్కీముల క్రింద ఎక్కువ శాంక్షనుచేస్తే మాకు తగిన్యత సహకారము చేసినట్లు అవుతుంది మా పాడేరు తాలూకా రాష్ట్రానికి

చిట్ట చివరలో వుంది అంటే ఒరిస్సా బోర్డరులో వుంది పాడేరు constituency కి సంబంధించి మాచ్ ఖండ్ ప్రాజెక్టు ప్రభుత్వంవారిచే నిర్మించబడిన విషయం యిక్కడ వున్న గౌరవనీయులైన సభ్యులందరికి తెలిసినదే ఆ ప్రాజెక్టులో తయారైనటువంటి electricity కూడా మా area గుండా ఈ plains area లోకి తీసుకువచ్చి ఈ plains కే ఉపయోగపడుతుంది తప్ప మా Agency లో ఏ గ్రామంలో కూడా గాని అది ఉపయోగపడలేదు మా agency మా పాడేరు తాలూకాలో మా పాడేరు headquarters అయినప్పటికి కూడా ఇదివరకు కూడా అక్కడ ఎటువంటి సౌకర్యాలు కూడా లేవు ఈ 1 2 సంవత్సరాలనుంచి అనావృష్టివల్ల ఏర్పడిన కరువుకాటకాల సందర్భంలో నిజంగా minor irrigation ఉన్నట్లయితే వాటి ద్వారా lift irrigation కూడా ఏర్పాటు చేయించి వ్యవసాయాభివృద్ధికి అనుకూలించే అవకాశం ఉండేగి కాని అది కూడా మాకు ప్రాప్తి లేకుండా ఉన్నందువల్ల చాలా విచారిస్తున్నాము ఇందాక నేను చెప్పినట్లు మాది తాలూకా headquarters అయినప్పటికి తపాలా సౌకర్యాలు విషయంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి అధ్యక్షా, ఇంతకు పూర్వము కూడా నేను అనేకసార్లు represent చేసి ఉన్నాను telegrams వాటి విషయంలో అది sanction కూడా అయింది కాని ఇంతవరకు material లేమ చాలా ఆలస్యం చేస్తున్నారు తగినంత త్వరలో ఆ telegrams ఏర్పాటు చేస్తారని నేను ఆశిస్తున్నాను. తరువాత మా Agency area లో education గురించి ప్రభుత్వము కొంత కృషి చేస్తున్నది అది నిజమే అయినప్పటికీ మా agency area ఎక్కువ అభివృద్ధికి రాకపోవడానికి కొన్ని కారణాలు ఉన్నాయి అక్కడ ప్రజలు చాలా బీదవాళ్ళు తినడానికి తిండి కట్టుకోడానికి బట్టలు కూడా లేనటువంటి పరిస్థితిలో ఉంటున్నారు కనుక అక్కడ స్కూల్సుకు hostels ఎక్కువగా పెట్టించి ప్రతి స్కూలుకు hostel ఉండే విధంగా ఏర్పాటు చేయించి మా Agency గిరిజనుల అభివృద్ధికి తోడ్పడవలెనని కోరుతున్నాను ఇప్పుడు college education లో ప్రభుత్వము కొంత ఉపకారము చేకూరుస్తున్నది దానితోపాటు elementary education విషయంలో కూడా తగినంత ఎక్కువగా scholarships ఇప్పించి మా Agency ప్రజలందరికి తగిన ప్రోత్సాహం ఇచ్చి మమ్ములను ముందుకు తీసుకొని వస్తారని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను తరువాత మా పాడేరు constituency ఇంచుమించు 25 30 వందలు చదరపుమైళ్లు విస్తీర్ణములో ఉన్నది అంతా మెట్ట ప్రదేశము కొండలతో కూడుకొనినటువంటిది. మాకు సరియైనటువంటి రోడ్డు సౌకర్యాలుగాని రవాణా సౌకర్యాలు గాని ఏమీలేవు పాడేరువరకు ఒక bus route ఉన్నది పాడేరు నుంచి అవతల దుమ్బ్రిగూడ వెళ్ళాలన్నా రూటులేదు అరుకులోయకు వెళ్ళాలన్నా లేదు అటునుంచి చింతపల్లికి వెళ్లాలన్నా లేదు అంతో ఇంతో ఏదో మట్టి work పూర్తి అయింది ఇప్పుడు culverts చేయాలంటే కొంత డబ్బు కావాలి. అధ్యక్షా అందుకొరకు ప్రభుత్వము మా Agency వాళ్ళయందు ప్రత్యేకంగా దయ చూపించి grants ఎక్కువగా sanction చేయించి ఈ communications అభివృద్ధిపరచి మా గిరిజనులను తగినంత ముందుకు తీసుకువస్తారని నేను ఆశిస్తున్నాను

తరువాత medical సౌకర్యాల విషయంలో కూడా చాలా ఇబ్బందులు ఉన్నాయి మొన్ననే D M S office కి వెళ్ళి ఆ Director గారికి అన్ని విషయాలు మనవి చేసుకొన్నాను ఈ medical సౌకర్యం విషయాన్ని కూడా ప్రభుత్వం వారు పరిశీలించి మా గిరిజనులకు తగిన medical సౌకర్యాలు కలుగజేయవలెనని విన్నవించు కొంటున్నాను తరువాత మా Agency ప్రజలు చాలా వెనుకబడి ఉన్నారు గనుక గిరిజనేతరులైనటువంటి plains లో ఉండే వ్యాపారస్తులవద్ద అవసరాల కొలదీ అప్పులు తీసుకొని వాడుకోవడం, ఆ అప్పులు తీర్చాలని ఎంత కష్టపడినా ఆ వచ్చేది వడ్డీకే సరిపోతుంది గాని అసలు బాకీ తీర్చడానికి అవకాశం లేకుండాఉన్నది కనుక ప్రభుత్వంవారు పట్టుదల శ్రద్ధ వహించి మాకు భూములు పట్టాలు ఇచ్చె విషయంలో సహాయంచేయవలసియున్నది మా Agency భూములు ఇంతవరకు survey కాలేదు settlement కాలేదు మా areas లో ఇదివరకు ప్రజలకు పట్టాలు కూడా ఇవ్వలేదు వారికి భూమి మీద ఇంతవరకు హక్కులేదు కాబట్టి మా Agency area లో భూములను survey చేయించి settlement చేయించి పట్టాలు ఇప్పించి Land Mortgage Banks ద్వారా అప్పులు ఇప్పించే ఏర్పాటుచేయించి మా ప్రజలను బాధల నుండి తప్పించి మమ్మలను ముందుకు తీసుకు వస్తారని విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి నారాయణమూర్తి (పెద్దాపురం) —అధ్యక్షా ఈ మునిసిపాలిటీలకు సంబంధించిన Demand నామ మాత్రంగా ఉన్నది కారణం ఏ రకమైనటువంటి పట్టణ అభివృద్ధికిగాని sanitation కు గాని, మంచినీటి సరఫరాలకుగాని, ఇతర సౌకర్యాలకుగాని కేటాయింపులేదు కేవలం సబ్బంది జీత బత్యాల పెరుగుదలవల్ల దానిని సర్దుకోవడం కోసం మునిసిపాలిటీలకు ఏదో 50 per cent grant క్రింద మాత్రం 18 లక్షల రూపాయలు రోడ్లు, మార్కెట్లు వగైరా నిర్మాణాలకు రుణాల క్రింద 8 లక్షల రూపాయలు తరువాత మంచి నీరు drainage కోసం ప్రస్తుతము జరుగుతున్నటువంటి బాకీ స్కీములను పూర్తి చేయడం, కోసం 40 81,000 రూపాయలు మాత్రం కేటాయించిన నామ మాత్రపు Demand గా ఉన్నది ఇందులో ఏ ఒక్క అభివృద్ధిగాని గత సంవత్సరమూలేదు ఈ సంవత్సరము కూడా లేదు కొత్త scheme ఏదీ కూడా లేదు ఈ వేళ ఆంధ్ర దేశంలో 80 మునిసిపల్ పట్టణాలు ఉన్నాయి. వాటిలో ఏ మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితి కూడా సక్రమంగా లేదు ఈ వేళ ఏ మునిసిపాలిటీ కూడా ప్రజలకు కావలసిన ఏ ఒక సామాన్యమైనటువంటి సౌకర్యాన్ని కూడా కలుగజేయడానికి ఆర్థిక స్తోమత లేకుండా ఉన్నది Sanitation కూడా చేసేటటువంటి స్థితిలో లేవన్నమాట వాటి యొక్క ఆర్థిక వనరులను అభివృద్ధి చేసుకొనే దానికి వేరే ఒక మార్గం ఉంటే తప్ప ఈ వేళ మున్సిపల్ పట్టణాలు ఏ విధంగాను అభివృద్ధికి రావు ఈ వేళ మన ఆంధ్రదేశంలో ఉన్నటువంటి 80 మునిసిపల్ పట్టణాలకైనా మంచినీటి సరఫరా చేయగలిగిందా అంటె అది కూడా చేయలేదు మూడవ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి 48 మునిసిపాలిటీలలో మంచినీటి స్కీము పూర్తి చేశాము అని ఈవేళ ఈ Demand లో ఉన్నది కాని ఇది వాస్తవము కాదు

ఎందుకంటె మనకు స్వాతంత్ర్యము రాకముందే బ్రిటిష్‌వాళ్ల time లోనే ఈ water supply schemes ఉన్నాయి పాత schemes కొన్ని ఉన్నాయి మరి స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఈ మూడు ప్రణాళికలలో అమలు జరిగిన స్కీములు 15 మాత్రమే ఇవి కూడ వాస్తవంగా చూచినట్లయితే పూర్వము ఉన్నటువంటి స్కీములే తరువాత రామచంద్రాపురంలో మంచినీటి సరఫరా స్కీము ఉన్నట్లు ఉన్నది కాని వాస్తవంగా ఆ స్కీముకూడా లేదు అక్కడ ఈ వేళ కొన్ని స్కీములు పూర్తి అయినాయని అనుకొంటు కూడాను అవి కూడా పూర్తి కాకుండా ఉన్నాయి ఈ మధ్య కాలములో పూర్వము ఎప్పుడో నిర్మించినటువంటి water supply schemes ఇక్కడు జనాభాను బట్టి water supply ని అభివృద్ధిచేసే పరిస్థితికూడా ఈవేళ ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నమాట విజయవాడ రాజమండ్రి లాంటి పట్టణాలలో క్రిష్ణా, గోదావరి ప్రక్కన ఉన్నటువంటి పట్టణాలలో కూడా మంచి నీటి కొరకు ప్రజలు కటకట లాడుతున్నారు మరి ఇది ప్రభుత్వము యొక్క చేతగాని తనము, నిర్లక్ష్యము అని చెప్పవలసినటువంటి అవసరం ఉన్నది మూడు ప్రణాళికలు అమలు జరిగిన తరువాత 15 పట్టణాలలో మాత్రం మంచినీటి సరఫరా స్కీములు అమలు జరిగినాయంటె, ఈ లెక్కను ఈరోజున మిగత 88 మునిసిపాలటీలలో మంచినీటి సరఫరా స్కీములు రావాలంటె ఎన్ని ప్రణాళికలు కావాలో ఎన్ని సంవత్సరములు పడుతుందో ఆలోచించండి కనీసం 50 సంవత్సరాలకైనా ఈ కార్యక్రమం ప్రభుత్వం పూర్తిచేయగలుగుతుందా అని అడుగుతున్నాను అందువల్ల ఈ విధంగా కనీసం పట్టణాలలో మంచినీటిని సరఫరా చేయలేనటువంటి దుస్థితిలో ప్రభుత్వము ఉన్నదంటె చాలా శోచనీయమైనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నమాట మొన్న జనవరి నెలలో Life Insurance Corporation యొక్క డైరెక్టరు ఆంధ్ర ప్రభుత్వానికి ఒక circulear పంపించినాడు ఆంధ్రదేశంలో ఉన్నటువంటి Municipalities యొక్క drainage water supply schemes కోసం 2/8 వంతులు Life Insurance Corporation నుంచి అప్పు ఇస్తాము మిగిలిన భాగం ప్రభుత్వంగాని మునిసిపాలటీగాని పెట్టుకోవాలని చెప్పారు ఈ వేళ బాకీవున్న 88 మునిసిపాలిటీలలో మొత్తం schemes పూర్తిచేయాలంటే 608 లక్షలు కావాలి అంటె 4 కోట్లు L I C నుంచి తీసుకొన్నట్లయితె 2 కోట్లు ప్రభుత్వము కేటాయించినట్లయితే ఈ 88 మునిసిపాలటీలలో water supply schemes పూర్తి చేసే దానికి అవకాశం ఉంటుంది కాని ప్రభుత్వం ఎందుకు పూనుకొనుటలేదో ఆశ్చర్యం 38 పట్టణాలలో water supply schemes పూర్తిచేయడానికి రెండుకోట్లు కేటాయించలేక పోయినదంటే L I C యిస్తున్న లోన్ కూడ వినియోగించుకొనలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉన్నదంటే చాల ఆశ్చర్యంగా ఉన్నది సూర్యాపేట నిర్మల్ మునిసిపాలిటీస్ L I C Loans తీసుకుంటే administrative sanction కాలేదనే కారణంతో ఆ 10 లక్షలు ఉపయోగించుకోలేకపోయినందున 60 వేల రూపాయలు L I C కి ఊరికే వడ్డీ చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడింది సామర్లకోట మునిసి

పాలిటీ 1956 లో investigation charges చెల్లించారు Investigation పూర్తి కాలేదు అక్కడ water work storage tank ఉన్నది అటు 8 మైళ్లలో కాకినాడకు యిటు 2 మైళ్లలో పెద్దాపురమునకు సామర్లకోటనుంచి సప్లయి చేస్తూంటే సామర్లకోట ప్రజలకు మంచినీరు లేదంటే సిగ్గుగా ఉన్నది అందువల్ల ఆ స్కీము తక్షణమే చేబట్టి పూర్తిచేయాలి సామర్లకోట over bridge ఉన్నది దానికి 66 లో శంకుస్థాపన చేశారు కాని పూర్తి చేయలేదు కాకినాడ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సు అక్కడ జనరల్ హాస్పిటల్ ఉన్నది ప్రసవించే స్త్రీలను కాకినాడ జనరల్ హాస్పిటల్ కు తీసుకువెళ్తూంటే, యీ రైలు గేటు వేసినందువల్ల ఆ గేటువద్దనే ప్రసవించిన కేసులు ఉన్నవి ఆ overbridge రైల్వేవారు నిర్మిస్తారు ఆ ప్రక్కన approach roads మన రాష్ట్రప్రభుత్వం వేయవలసి యున్నది అటువంటిది చేపట్టకుండ ఆలస్యం చేస్తున్నదంటే ఆశ్చర్యం ఈ overbridge గురించి ప్రభుత్వం వెంటనే పూర్తిచేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె రామయ్య (బూర్గంపాడ్) —అధ్యక్షా నీటిపారుదలశాఖ డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచు కొన్నాను ఖమ్మం జిల్లాలో మా నియోజకవర్గం చాల వెనకబడియున్నది అక్కడకు యితరజిల్లాలనుంచి భూములు కౌలుకు తీసుకు చేస్తున్నారు అక్కడ ఉండే హరిజనులుగాని గిరిజనులుగాని పేదవారు వ్యవసాయం చేయలేకుండా ఉన్నారు ఇతర జిల్లాలనుంచి వచ్చినవారు బలమైన భూములు కౌలుకు తీసుకొని ఆ పేదవారిని భూములనుంచి తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారు ఆ పేద ప్రజలకు సొసయిటీలుగాని ప్రభుత్వం లోన్సుగాని యిస్తే వారి భూములు వారికి దక్కి వారు ముందుకు రాగలుగుతారు రిజర్వులో ఎక్కువ కలిసి పోతున్నాయి కుంటలుగాని చెలకలుగాని రిజర్వులో కలిసిపోయినవి అవి రిజర్వులోనుంచి తీసి రైతులకు యిప్పిస్తే ప్రజలు ముందుకు వస్తారు కొంత మంది వ్యవసాయం లేకుండ కూలి చేసుకు బ్రతుకుతున్నారు మా గిరిజనుల బాధలు చెప్పుకోవాలంటే చాల విచారకరంగా ఉన్నది ముత్యాలంపాడులో ఒక హాస్పటల్ ఉన్నది ఇంతవరకు అది 8 సంవత్సరములనుంచి గడ్డి యింట్లో పెట్టి ఉంచారు బిల్డింగ్ కు డబ్బు లేదని ప్రభుత్వం అంటారు బిల్డింగ్ లేక పోతే హాస్పటల్ లో ఉండము అని నర్సులుగాని డాక్టర్లుగాని పంచాయితీ కలెక్టరు మంజూరు యిచ్చినాగాని డబ్బు లేకపోతే ఎక్కడనుంచి కట్టాలి చాల కష్టముగా ఉన్నది అక్కడ హాస్పటల్ లో మందులు లేకపోతే కొత్తగు డెం పోయి కొనుక్కు తెమ్మంటారు డబ్బులేని వారు బీదవారు ఎక్కడ నుంచి కొనుక్కు తెచ్చుకుంటారు? ఇల్లెందు కొత్తగు డెం మధ్య మాకు 1 మైలు 2 ఫర్లాంగులు ఉన్నది కరెంట్ దగ్గరలోనే ఉన్నది గాని మాకు ఎలెక్ట్రిసిటీ లేదు భూములు పట్టాలైన రైతులకు అప్పులు యిస్తున్నారు పట్టా కాని రైతులకు అప్పులు లేవు పట్టా కాని రైతులకుకూడ పట్టా అయిన రైతులతో సమానంగా అప్పులు యివ్వాలని కోరుతున్నాను రాళ్లపాడు గ్రామంలో ఆనకట్ట అవుతోంది ఆ రైతులకు యీ సంవత్సరం వ్యవసాయం

చేసుకొనుటకు యిబ్బందిగా ఉన్నది ఊరు మునిగిపోయింది అక్కడ నష్టపడిన రైతులకు వేరే భూములు చూపించడానికి యిళ్లకు స్థలాలు యివ్వడానికి ప్రయత్నం చేయాలి కొత్తగూడెంనుంచి గుండాల 60 మైళ్ళు ఉన్నది రోడ్డు లేదు కాలిబండికూడ పోదు ఎల్లేడుపాడునుంచి బూర్గంపాడుకు దారిలేదు వర్షాకాలంలో చాల ఇబ్బందిగా ఉన్నది ఇప్పటికైనా ఆ రోడ్లు నిర్మాణం చేయాలని మనవిచేస్తున్నాను గిరిజనులకు 40 50 100 మంది ఉన్న తావులలో కూడ హాస్పిటల్సు లేవు ఎక్కడికోపోయి చదువుకోవాలంటే నాలుగుగయిదు మైళ్లు నడిచిపోవాలి గిరిజనులున్నచోట ఒక సెంటరు యిచ్చి ఒక హాస్టల్ ఏర్పాటు చేయాలి బిల్డింగ్స్ లేకపోయినా గడ్డి ఇళ్లలోనైనా ఏర్పాటుచేసి గిరిజనుల యిబ్బందులు తొలగించాలని మనవిచేస్తున్నాను

శ్రీ డి ధనెంకుల నరసింహం -అధ్యక్షా ప్రభుత్వము యొక్క ప్రతిపాదనలను నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను ఎందువల్ల ప్రభుత్వ ప్రతిపాదనలను బలపరచవలసి ఉంటుందో మంత్రిగారు సెలవివ్వలేకపోయారు వెనుకబడిన ప్రాంతాలను విస్మరించారు రహదారుల నిర్మాణం జరిగిన చోట్లనే జరిపించుకొంటున్నారు లేనిచోట్ల నిర్మించటానికి ఆలోచించే అవకాశం ఈ బడ్జెట్‌లో నిరూపించలేదు ఇరిగేషన్ విషయంలో చేస్తూ చేస్తూ వచ్చిన పనులను అమాంతంగా నిలిపివేసి డబ్బులేదుగనుక కొన్నాళ్లు ఆగమని సలహా ఇస్తున్నారు ఈనాటివరకు ఖర్చుపెట్టి చేసిన పనులు పోసిన మట్టి అట్లాగే నిలుస్తుందని ప్రభుత్వం నమ్మేటట్లయితే అంతకంటె అపహాస్యమైనది మరొకటి లేదు కోటానుకోట్ల రూ లు ఖర్చుచేసి కొంతవరకు పనులు జరిపి మధ్యమార్గంలో డబ్బులేదుగనుక పనులు నిలిపివేస్తున్నాము అని చెబితే—ఇట్లాంటి ప్రణాళికలు, ఇట్లాంటి ఆలోచనలు ఎన్నాళ్లనుండి మీరు కొనసాగిస్తున్నారని మిమ్ములను ప్రశ్నిస్తున్నాను విద్యుచ్ఛక్తి విషయం చూస్తే పుణ్యక్షేత్రాలకు యాత్రలలో వెడితే—ఆ పర్వతాలన్నీ దేదీప్యమానంగా అలంకరించబడి ఉండటం మనం చూస్తున్నాము చెట్లన్నీ దీపాలతో అలంకరించబడి చెట్లకు రంగు రంగుల పూలు పూసినట్లు రాత్రిళ్లు కనిపిస్తున్నవి కాని ఒక్క రైతుకు, ఎడ్లు కొనుక్కోటానికి శక్తిలేనివాడికి పాతాళంలో ఉన్న నీటిని బయటకు తెచ్చుకోటానికి కరెంట్ కావాలంటే ప్రభుత్వం సప్లయి చేయటానికి సిద్ధంగా లేదు మన ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో పరిపాలన చేస్తున్నదా లేదా అని ఆలోచించినట్లయితే—అది మినహాయించి రాజ్యం చేస్తున్నారని అనవలసి వస్తుంది ఆంధ్ర రాష్ట్రాన్ని సమానస్థాయికి తీసుకురావటానికి అన్ని ప్రాంతాలకు తగిన న్యాయం సమకూర్చటానికి ఎన్నికల సమయంలో వేదికలమీద మీరు వాగ్దానంచేశారు అపుడే మీరు ఆ వాగ్దానాలను మరచిపోయారు ఈదేశాన్ని మరమ్మతు చేయటానికి బాగుచేయటానికి ప్రభుత్వం దశావతారాలు ఎత్తింది ఆ అవతారాలన్నీ అయిపోయాయి ఇక ఏ అవతారం ఎత్తితే యీ కొదవ పనులు పూర్తిచేయ గలుగుతారో, యీ అశేష ప్రజలను తృప్తి పరుస్తారో నాకు అర్థం కాకుండా ఉంది ఇప్పటికీ ప్రతిపక్షాలవారు చెప్పింది ప్రభుత్వ బెంచీలవారు అపహాస్యం చేయటమే తప్ప వారు చెప్పేదాంట్లో ఉన్న

నిజంగురించి ప్రభుత్వపక్షంవారు ఆలోచించి, తగు విధంగా ప్రభుత్వానికి సలహా ఇచ్చే సాహసం పోవటంలేదు ఇది దేశంయొక్క దురదృష్టకరమని అనుకోవలసి వస్తుంది రోగికి ఎటూ వ్యాధి నయంకాదు కాబట్టి ఇక వ్యాధి నయంకాని రోగి చాలారోజులు బ్రతకటం అసంభవం కాబట్టి- ఆ రోగికి యీ ఉన్నన్ని రోజుల లోనే ప్రతి వస్తువుమీద కాంక్ష వాంఛ ఏర్పడి- అవన్నీ నాకు తెచ్చి పెట్టండి అలాగే తిని కాలాన్ని వెళ్లబుచ్చుతాను—అని ఆ రోగి చెప్పే సలహాల మాదిరి యీనాడు మంత్రులు ప్రజలకు సలహా ఇస్తున్నారు ఎటూ యీ దేశాన్ని మరమతు చేయటానికి మీకు శక్తి చాలదు అని తెలిపోయింది అందువల్ల మీరు చెప్పే సలహాలు ఆచరణకు సాధ్యం కావని అర్థం అవుతుంది మీ ప్రణాళిక మీ ఆలోచన యీ దేశాన్ని, మనలను అప్పులలో ముంచివేసింది ఇక ఏ క్షణం ఏ మవుతుందోనసే ఆందోళనతో ఉంటున్నారు పనులు చేశే కంట్రాక్టర్స్‌కు బిల్లులు చెల్లించే అవకాశం ప్రభుత్వానికి కనబడటంలేదు చేయవలసిన పనులు ప్రారంభించటానికి డబ్బులేదని అంటున్నారు హాస్పటల్స్‌లో డాక్టర్స్ లేరు మందులులేవు కొత్తగా హాస్పటల్స్ పెట్టటానికి అవకాశం లేదు రోడ్స్ నిర్మించటానికి డబ్బులేదు ఇక ప్రభుత్వం చేస్తున్న పని ఏమిటి ? ఉన్నవారిని ఉద్యోగాలనుండి ఊడబెరికి ఇండ్లకు పంపిస్తున్నారు ఉపాధ్యాయుల విషయంలో వయోఃపరిమితి నిర్ణయిస్తున్నారు ఈ వయోపరిమితి శాసనసభ్యులకు మంత్రులకు ఎందుకు వర్తింపజేయటంలేదు ? శాసనసభ్యులుగా ఉన్నవారు, మంత్రులుగా ఉన్నవారు ఎన్నాళ్లువరకైనా ఉండవచ్చునా ? ఒక ఉపాధ్యాయుడు—అతనికి 55 సంవత్సరాలు నిండినతర్వాత అతనికి ఉద్యోగంలో ఉండటానికి అర్హతలేదు అంటున్నారు ఆ ఉపాధ్యాయుడిని ఎక్కడికి పంపుస్తారు ? ఏ దేశానికి పంపుస్తారు ? ఈ దేశంలో అతడు ఉండి ఎలా జీవించటానికి అవకాశం ఉంటుందో చెప్పండి ఇవన్నీ ఆలోచన చేస్తున్నామని అంటున్నారు ఎవరిని మభ్యపెట్టటానికి ఎవరిని సంతోషపెట్టటానికి ఇది చెప్పుతున్నారు? ఈ దేశంలో రైతులను కూలీలను వ్యాపారస్థులను ఉత్పత్తిదారులను ఉద్యోగస్థులను—ఎవరినీ యీ ప్రభుత్వం సంతృప్తి పర్చలేకపోయింది ఈ ప్రభుత్వం విఫలం అయినది ఘోర పరాజయం పొందింది అని అంగీకరించటానికి బదులు కుంటిసాకులు చెబుతున్నారు మా జిల్లా మంత్రిగారిపైన నేరారోపణలు అసంఖ్యాకంగా వచ్చి పడుతున్నాయి ఈ నేరారోపణలు యీనాడు ప్రారంభం అయినటువంటివి కావు 20 సంవత్సరాలుగా—కాంగ్రెస్ రాజ్యం వచ్చినది మొదలు నేటివరకు కాంగ్రెస్‌వారు అన్ని జిల్లాలలో అన్ని ప్రాంతాలలో అన్ని గ్రామాలలో నిలువు దోపిడీ చేస్తున్నారు అనే ఫర్యాదు మీకు అందినవి కదా ఆ నాడే ప్రభుత్వం ఒక్కొక్క మంత్రిపైన శాసనసభలో వచ్చిన నేరారోపణలను బహిరంగంగా విచారణ జరిపించి తీర్పులు ఇచ్చిఉంటే యీనాడు ఇట్లాంటి ఫర్యాదులు వచ్చి ఉండేవి కావు మా జిల్లాలో ఏకపక్ష నియంత పరిపాలన గత 20 ఏండ్లు జరిగిపోయింది కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ కాలేజి కమిటి, వేణుగోపాలస్వామి దేవాలయం ట్రస్టీ—జిల్లాపరిషత్ ఆఫీసు మునిసిపాలిటీ, మార్కెట్ సొసైటీ—కోఆపరేటివ్ వర్క్‌షాప్—ఇవి అవి అని లేదు—చీమనేళ పాకే

ప్రాంతమంతా ఒకే పక్షంయొక్క హస్తాల్లో ఇముడ్చుకొని వారు నిలువుదోపిడి చేశారని అనేక ఫిర్యాదులు అందాయి ఆ ఫిర్యాదులు సెంట్రల్ మంత్రికి పంపించారు హోమ్‌శాఖా మంత్రికి పంపించారు, ముఖ్యమంత్రికి పంపించారు విచారణ జరిపించారా? తీర్పులు ఇప్పించారా? ఎందుకు ఇప్పించలేదు? అట్లా విచారణ జరిపించటానికి తీర్పు లిప్పించటానికి మీకు ధైర్యము చాలదు తీగ లాగడంతోటి డొంక కదులుతుందనే భయం వేస్తోంది మీకు ఈ మంత్రిగారిపైన వచ్చిన ఫిర్యాదు విచారించటానికి ముఖ్యమంత్రిగారు సిద్ధం కావాలి గత 20 సం॥లుగా కాంగ్రెస్‌వారు చేస్తున్న పరిపాలన, నిలువుదోపిడీ జరించి లక్షలాదిగా వచ్చిన ఫిర్యాదునన్నీ మీరు విచారణ చేస్తే ఎవరు ఎలాంటి దోషం చేశారో ఎవరు ఎలాంటి ఆర్జన సంపాదించారో అన్నది రుజువు అవుతుంది అట్లాంటిది మీరు మభ్యపెట్టి మిమ్మల్ని మీరు మోసం చేసుకోవటమే కాదు దేశంలో పుట్టబోయే, పెరగబోయే ప్రతి బాలునికి బాలికకు కూడా మీరు అవినీతిని బోధిస్తున్నారని చెప్పవలసిన ఆగత్యం కలుగుతున్నది మీ పరిపాలన అన్యాయం అక్రమాలతో కూడి ఉన్నదని చెప్పవలసి వస్తున్నది మా జిల్లా విషయం విచారణ చేయాలి 20 ఏండ్లుగా యీ నాటివరకు—అక్కడ కాంగ్రెస్ వారు చేస్తున్న పెత్తనాలు—యీ నాడు మంత్రిగారిమొదలు- గతించిన మంత్రిగారివరకు—అక్కడి పరిపాలన మీరు క్షుణ్ణంగా విచారిస్తే ఎవరు ఎంత ఆర్జించారు, ఎవరు ఎంత కూడబెట్టుకొన్నారు ఎవరి బంధువులు బాగుపడ్డారు, ఎన్ని కుటుంబాల దీపాలు ఆర్పివేశారు, ఎన్నికుటుంబాలు బాగుపడ్డయి అన్నది రుజువు అవుతుంది అందువల్ల రాజకీయవేత్తలతోకూడిన కమిటీకాక న్యాయశాస్త్రవేత్తలతో కూడిన కమిటీ ఏర్పాటుచేసి వారిచేత విచారణ జరిపించాలి వారిచేత తీర్పులు ఇప్పించాలి ముఖ్యమంత్రిగారు ఒక చిన్న తమాషా చేస్తున్నట్లు అర్థం అవుతుంది అది ఏమిటి? కృష్ణతులాభారం, సవతులకు పోట్లాట కల్పించి వారిద్దరికి మధ్య నాటకం ఆడుతూ ఏ సవతి దగ్గర మెప్పు ఆ సవతి దగ్గర పొందడానికి ఆలోచన చేసినట్లుగా కనబడుతున్నది లేకపోతే ఎందుకు వారు విచారణ జరిపించరు? ఎందుకు న్యాయం చేయరు? ఎందుకు భావితరాల వారికి నీతిని బోధించరు? ఇది ప్రతిపక్షంనుండి వచ్చిందని సులభంగా త్రోసిపుచ్చటానికి వీలులేదు ఒక పురపాలక శాఖ మాత్యులే కాదు, ఒక మంత్రియేకాదు ఒక ఇరిగేషన్ మంత్రియే కాదు అందరిపైన వచ్చిన ఫిర్యాదులన్నీ నిష్పక్షపాతంగా విచారించటానికి సిద్ధం కావాలి వెనకనుండి పేరుకొని మూలపడి బూజుపట్టి ఉన్నటువంటి అర్జీలన్నీ విచారణ జరిపించండి విచారణ జరిగిన తర్వాత న్యాయాన్యాయాలు తేల్చాలి కాబట్టి నేను చెప్పింది సులభంగా త్రోసివేయతగిందికాదు అలా త్రోసివేస్తే ఇక రాబోయే ఫిర్యాదులకుగాని, రాబోయే నివేదికలకుగాని ఎట్లాంటి విలువ లేకుండా పోతుంది మాలాంటివారు ఫిర్యాదులు చేసికూడ ప్రయోజనం ఉండదు ఇకముందు ఫిర్యాదులు చేసేవారు కూడ ఉండరు కాబట్టి మీరు క్షుణ్ణంగా వెనకటినుండి యీ నాటివరకు మొత్తం ఆరోపణలను విచారణ జరిపించి న్యాయాన్యాయాలు తేల్చి

ధర్మం, న్యాయం కొంతవరకైనా మీ పరిపాలనలో ఉన్నదని రుజువు చేసుకోవలసినదని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. గణేశ్వరరావు (రాజోలు): — అధ్యక్షా, ఈ రోజు ఈ సభవారి ముందు ఉన్న డిమాండులనన్నిటినీ నేను బలపరుస్తున్నాను. గోదావరి మీద బరాజ్ కట్టడానికి రెండు జిల్లాలలో 100 కి 75 నుండి 80 వరకు ఉన్న రైతుల యొక్క అంగీకారం పొంది ఉన్నదానికి ఈ budget లోనే దానియొక్క కేటాయింపు ఏమీ లేకపోవడం శోచనీయం. అంతేకాకుండా యిప్పుడు ఆ బరాజ్ ఎత్తు ఆనకట్టమీద shutters తో సహితంగా 41.75 ఉంటే దానిని 21 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి యింకొక 3 అడుగులు 44.75 చేయడం అంటే అది చాల శోచనీయమైన పరిస్థితి. ఇంకొక 4 అడుగులు పెంచితే మొత్తం 10 అడుగులు యిప్పుడు ఉన్న ఎత్తుమీద స్టోరేజ్‌ను పెంచినప్పుడు ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని తీయడానికి మంచి remunerative scheme తయారు చేయడానికి కూడ కారణం అవుతుంది. దానికి representation కూడ యివ్వడం జరిగింది. దానిని పునః పరిశీలించవలసిందని యింకా ఎత్తు పెంచినందువల్ల రెండవ పంట area ను 25 వేలనుంచి 30 వేల వరకు ఎక్కువ పెంచడానికి మొదటి పంటకు ఉన్న నీటి యిబ్బందిని దుఃస్థితిని తొలగించడానికి వీలు అవుతుంది. 10 అడుగుల స్టోరేజ్ పెంచినందువల్ల పైన ఎవరికి ఏ యిబ్బందిగాని మునకగాని ఏవిధమైన నష్టంగాని జరుగదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎప్పుడో నిర్మించిన కాలువలను వాటి irrigation channels ను department సరిగా చూడడంలేదు. దానిని మూడు ఏళ్ళకు తప్పితే 4 ఏళ్ళకు అయినా ఎంతో కొంత మరమ్మతుచేసి ప్రతి కాలువను త్రవ్వించక పోతే నీరు సక్రమంగా రైతుకు అందకపోయినప్పుడు రైతు ఎంత పెట్టుబడిపెట్టి ఎంత మరమ్మతు చేసినప్పటికి నీరు సరిగా లేనప్పుడు పండించడం కష్టం. ధాన్యాగారాలు అనుకొన్నటువంటి తూర్పు పశ్చిమ గోదావరి Central డెల్టాలో area లను ఎంత జాగ్రత్తగా అభివృద్ధి అయితే అంత మనకు ఆదాయం రావడానికి తోడ్పడుతుందని ఈ విషయంలో మంత్రిగారు చాల alert గా ఉంటారని నేను ఆశిస్తున్నాను. కృష్ణా గోదావరి డెల్టా areas లో ఉన్న drainage system ను పరిశీలించడం కోసం ఇరిగేషన్ శాఖామాత్యులు చాల శ్రద్ధ వహిస్తున్నారు. అందుకు వారికి ధన్యవాదాలు. ఈ నాలుగు జిల్లాలలో ఉన్న శాసన సభ్యులందరినీ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన సమావేశపరచి ఆఫీసరులను రావించి technical opinion కూడ తీసుకొని ఏ విధంగా ఈ drainage ని అరికట్టి drainage వల్ల వచ్చే నష్టాన్ని జాగ్రత్తగా పరిశీలన చేయాల్సి ఉంటుందనే పద్ధతి మీద అన్ని lines లోను discuss చేయడం, దానికి తగినవిధంగా మన సభ్యులందరు సూచనలు యివ్వడం ఆ ప్రకారం తప్పక మన మంత్రిగారు వెంటనే ఈ స్కీమును అమలు చేసి ఈ drainage system కు ఒక circle ను ఏర్పాటుచేసి మొత్తం అంతా investigate చేయించి irrigation తో పాటు drainage system ను కూడ improve చేస్తారని ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో delta area లో ఉన్న రహదారుల గురించి చెప్పదలచుకున్నాను. ఆలమూరు సిద్ధాంతం bridges

యించుమించు 5 6 కోట్ల రూపాయలు వెచ్చించి కట్టారు అన్నమాటేగాని public conveyance గాని public కు ఉపయోగపడే విధంగా bus వెళ్ళడానికి ఈ నాటి వరకు కూడ ఉపయోగపడకుండా ఉన్నది అంటే శోచనీయంగా ఉన్నది, Technical objections పెట్టి త్రోసివేస్తున్నారు ఇంత ఖర్చుతో రహదారి సౌకర్యాలకోసం నిర్మించినటువంటి bridges మీదనుండి మామూలు ప్రయాణీకులు పోవడానికి bus సౌకర్యం కలుగజేయలేకపోవడం చాల శోచనీయమైన పరిస్థితి దీనిని తప్పకుండా గమనించవలసిందని కోరుతున్నాను డెల్టా ఏరియాలో weak bridges చాలా ఉన్నాయి అక్కడ weak bridge, dangerous Proceed slowly అని ప్రతిదానిమీద వ్రాసిఉన్నాయి అటువంటి bridges చాలా ఉన్నాయి వాటికి కొన్ని కేటాయింపులు కూడా జరిగి ఉన్నాయి ఈ సంవత్సరం తప్పకుండా ఆ bridges ను take up చేసి మరమ్మతు చేయించవలసిందని కోరుతున్నాను అంతేకాకుండా కాలవ ప్రక్కన ఉన్నటువంటి highways లో ఉన్న రోడ్లను మరమ్మతు చేయకపోతే చాలా యిబ్బంది వస్తుంది గంటి-గన్నవరం రోడ్డుఉన్నది పొదరాడ-నఖనేటిపల్లి రోడ్డుఉన్నది ఈ రోడ్లకు highways వారు land acquisition చేసి వాళ్ళకు డబ్బుయిచ్చి ఆ భూమిని స్వాధీనం చేసుకోకుండా ఉన్నందువల్ల మళ్ళీ-రైతులు ఆక్రమించుకోవడం జరుగుతున్నది అది దుర్వినియోగం అవుతుంది చర్విత చరణం అయి land acquistion proposals రెండు మూడు దఫాలు అవడంవల్ల ఏమిఉపయోగం లేకుండా పోతుంది కనుక land acquistion అయినప్పుడు డిపార్టుమెంటు వారు తీసుకొని దానిమీద ఏమైన improvement చేయక పోయినట్లయితే దానికి ఖర్చుపెట్టినడబ్బు పోతుందని నేను మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను ఈ area లో ఉన్న రోడ్ల సౌకర్యాన్ని తప్పక చూచి దానికి ఎక్కువ సహాయన్ని అందజేయవలసిందని మనవిచేస్తున్నాను Delta area లో ఉన్నరోడ్లు ఎక్కువ గ అవగట్లమీద ఉన్నందువల్ల వాటికి దుఃస్థితి ఎక్కువ ఉన్నది. అవి సంవత్సర సంవత్సరానికి పాడైపోతున్నవి వాటిని కూడ దృష్టిలోకి తీసుకోవాలి Main Bridges అలమూరు సిద్ధాంతం bridges రావడంవల్ల డెల్టాలు అన్ని connect అయి ఉన్నప్పటికీ కూడ లారీ సర్వీసును డెల్టాలో యివ్వలేదు ఇదివరకు prohibition ఉన్నదని మంత్రిగారు చెబుతున్నారు Prohibition ఉన్నమాట వాస్తవమే అయినప్పటికీ చిన్న చిన్న roads కు కాకపోయినప్పటికీ main roads తాలూకా head quarters కు లేకపోతే Division head quarters కైనా lorry service యివ్వకపోతే అక్కడ ఉన్న రైతులు వారియొక్క సామాను బయటకు వెళ్ళడానికి అనేక యిబ్బందులకు గురికావలసి వస్తున్నది బైటనుంచి సామాను తెచ్చుకోవాలంటే డబ్బు చాలా ఎక్కువ అవుతోంది ఇది గమనించి light vehicle traffic అయినా delta areas లో allow చేస్తారని మంత్రిగారిని పదే పదే కోరుతూ ఈ సమయం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ ఎం వెంకటనారాయణ (వీలూరు) —అధ్యక్షా, ఒకేసారి ప్రవేశ పెట్టినటువంటి ఈ పద్దులను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ఈ

తొమ్మిదింటిలో గ్రామీణులకు కావలసినటువంటి ప్రాణప్రదమైనటువంటి నీటిపారుదల బస్తీ ప్రజలకు కావలసిన మునిసిపల్ పరిపాలనగురించి రెండు మూడు విషయాలు మాత్రం చెపుతాను సిద్ధహస్తంగా పరిపాలిస్తు ఉండేటటువంటి మన ఇరిగేషన్ మంత్రి సిద్దారెడ్డిగారియొక్క నీటిపారుదల demand చాల సక్రమంగా ఉన్నది చాల బాగా ఉన్నది ప్రస్తుత పరిస్థితులలో మనకు ఉన్న ఆర్థిక వనరులలో ఇంతకంటె చేసేది లేదు కాని ఒక అన్యాయంమాత్రం ఈ demand లో జరిగిపోయింది పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించినంతవరకు దీనిలో మాకు అన్యాయం జరిగిందని చెప్పక తప్పదు మొత్తం 25 ప్రాజెక్టులు చిన్నవిగాని పెద్దవిగాని తుంగభద్ర లగాయతు స్వర్ణప్రాజెక్టువరకు యిచ్చారు ఈ పనులు మేము చేస్తామని estimated cost sanction చేసినటువంటివి అన్నీ ఇక్కడ ఒక list యిచ్చారు కాని దానిలో పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించినంతవరకు అత్యవసరమైనది, ఏనాడో 5 6 సంవత్సరాల క్రింద foundation stone వేసినటువంటి మా తమ్మిలేరు ప్రాజెక్టుగురించి లేకపోవడంవల్ల అన్యాయం జరిగిందని చెప్పక తప్పదు ఈమధ్యనే అన్ని పార్టీలతో కలిపి Estimate Committee వేశారు దానిలో నేనుకూడ ఒక సభ్యుడిగా ఉండి చిత్తూరునుండి శ్రీకాకుళంవరకు minor irrigation పనులు చూడడము చాల అనుభవాన్ని కలిగించింది ఎస్టిమేట్సు కమిటీలో అన్ని పార్టీలవారు ఉన్నారు నేనుకూడా సభ్యుడిగా ఉండి చాలా ప్రాంతాలలోని పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది ప్రభుత్వం నాగార్జునసాగర్ తుంగభద్రవంటి పెద్ద ప్రాజెక్టును నిర్మిస్తున్నది వాటితోబాటు చిన్న చిన్న ప్రాజెక్టును ఏమాత్రంకూడా మరచిపోకూడదని మనవిచేస్తున్నాను మా జిల్లాలో తమ్మిలేరు వెంటనే నిర్మించవలసివుంది ఇది ఇక్కడ చాలా ముఖ్యమైనది దీనివల్లన రెండు ప్రయోజనాలున్నాయి తీర్థమూ ప్రసాదమూ కలిసినట్లు ఒకటి పంటలకు ఉపయోగపడడం రెండవది ఏలూరు పట్టణానికి floods బాధ తప్పుతుంది లక్షల ఎకరాలు సాగు అవుతుంది వచ్చేసంవత్సరం బడ్జెటులోనైనాసరే దీనిని చేర్చవలసిందిగా కోరుతున్నాను అలాగే కృష్ణాడెల్టాలో జూన్‌కి కృష్ణకాల్వ వదిలితే 10 బస్తాలు పండే పొలం 15 బస్తాలు పండుతుంది ఇది ప్రత్యక్షానుభవం రేపు జూన్ ఫస్టుకి కృష్ణ కాల్వలన్నీ వదలడానికి ఇప్పటినుండే శ్రద్ధ వహించాలని మనవిచేస్తున్నాను

ఇంక మునిసిపాలిటీస్‌కి సంబంధించి New Act ప్రకారముగా Executive Committee అనేదొకటి ఏర్పాటు చేశారు ఇందాక మిత్రులు మూర్తిగారు చెప్పినట్లు ఇది కొత్త సమస్యలను సృష్టిస్తుంది ఇప్పుడు యీ షెడ్యూలు కమిటీ ఉండాలా, అక్కరలేదా ? Town Plann ng Act ప్రకారం ఉండాలని ఉన్నది New Act ప్రకారం అక్కరలేదని ఉంది ఈ సందర్భములో రెండు బోర్డ్సు కలిసి రెండు కమిటీలను ఎన్నుకోవడం అది ప్రభుత్వమువద్ద పెండింగుగా ఉండడము తటస్థించింది అందువల్ల పూర్వం ఉన్నట్లుగా ఉంచేనే బాగుంటుందని నా ఉద్దేశం దానినికూడా ఆలోచించాలని కోరుతున్నాను

ఇంక ఏలూరు స్లమ్ ఏరియాకి సంబంధించి కొంత allot చేశారు water scheme కొరకు దాదాపు 11 లక్షలు L I C loan యిచ్చింది అయితే దీంలో 40% ఏలూరు మునిసిపాలిటీ పెడితేతప్ప ఆ 11 లక్షలూ release కావని ఉత్తర్వులు యిచ్చారు మావద్ద మాస్తేమాత్రం ఏమీ లేదు మొన్న ఏలూరు మునిసిపాలిటీవారు తీర్మానం చేశారు 'మీరు మొదలుపెట్టండి రెండు సంవత్సరాల కొకసారి మేము లక్షా రెండు లక్షలచొప్పున తీర్చుకుంటాము' అని వేసవికాలంలో నీటికొరకు మేము పడే పాట్లు ఎన్నో చెప్పలేము దయచేసి యీ విషయాలు పరిశీలించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను

ఇంక మా గౌరవ సభ్యులు సి వి కె రావుగారు ఒక చిక్కు సమస్యను తెచ్చిపెట్టారు శాసన సభ్యుల జీతాలను పెంచడంగూర్చి చెప్పారు శాసన సభ్యుల జీతాలు పెంచవద్దు అనడం కంటే నేను తీసుకోను అనివుంటే బాగుండేది అమాట చెప్పలేదు మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడైన నంబూద్రిపాద్ గారి నాయకత్వాన మూడు మాసాల క్రిందట జీతాలు టి ఎ లు మన కంటే ఎక్కువగా పెంచుకున్నారు రు 250 ని 350 చేశారు D A 16 రు ల నుండి 25 రు లు చేశారు కమ్యూనిస్టు గవర్నమెంటుతో సమానంగానైనా కాంగ్రెసు గవర్నమెంటు యిస్తుందా ? స వి కె రావుగారు తాము తీసుకోమని చెప్పివుంటే బాగుండేది

(శ్రీ) సి వి కె రావు —ఇస్తే మొత్తం అందరికీ అపవాదు వస్తుంది NGO లకు పెంచమంటే పెంచకుండా శాసనసభ్యులకు పెంచడంవల్ల అపవాదు వస్తుంది

(శ్రీ) ఎం వెంకటనారాయణ — నేను కాదనడంలేదు కాని వారు ఆవిధంగా చెప్పివుంటే బాగుండేది

జనసంబంధశాఖ గురించి చెప్పారు మనకు ప్రచారం లేకపోతే ఎట్లాగండి ! వేనీమధ్య ఒక ప్రఖ్యాత రచయిత వ్రాసిన China Today అనే గ్రంథాన్ని చూశాను అక్కడ గోరంతదానికి కొండంత ప్రచారం యివ్వబడుతుందని ఆయన వ్రాశారు ఇక్కడ కొండంత చేస్తే గోరంతయినా చెప్పవద్దా అని అడుగుతున్నాను ఇక్కడ నిజానికి సూది బెజ్జమంతకూడా చెప్పడంలేదు ఇదంతా విమర్శకోసం విమర్శ చేయడమవుతుంది నరసింహంగారు మేము దీపాలు ఆర్పుతాం అన్నారు ఎవరి దీపాలు ఆర్పాం ? 47 ఆగస్టు 15 తర్వాత ఎవరెవరు ఎంతెంత ఆస్తులు సంపాదించుకున్నారో లెక్కలు తీస్తే ఎవరు దీపాలు ఆర్పేవారో తెలుస్తుంది ఈ ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ యిస్తూ జగజ్జేగీయమానముగా దీపం పెడుతున్నది

నేను యింతకుముందు తెలియజేసిన విషయాలనన్నింటినీ దృష్టికి తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ 9 demands ను బలపరుస్తూ యీ సావకాశం కలగజేసినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఆర్ మహానంద —అధ్యక్షా ప్రధానమైన స్టేటస్, ప్రత్యేకమైన కార్యస్థానము సిబ్బంది గవర్నరు — వీటిమీద పెట్టే ఖర్చు కొంత తగ్గించి ప్రజోపయోగ కార్యాలకు ఉపయోగిస్తే చాల బాగుంటుందని మనవి చేస్తున్నాను సర్వీసు కమీషను విజిలెన్సు కమీషను ట్రిబ్యునల్, యాంటి కరప్షను బ్యూరో — యివన్నీ చాలా సక్రమంగా బాగా పని చేస్తున్నాయని, న్యాయాన్ని కలుగజేస్తున్నాయిని అన్నారు కాని వీటిలో వేసే మనుషులను మనమే నిర్ణయించుకొని అవన్నీ సక్రమంగా జరుగుతున్నాయని మనమే అంటే — అందులో మనకు కొంత సంబంధబాంధవ్యాలు వుంటాయనే అనుమానం వున్నది ఇట్లాగావుంటే సరైన న్యాయం ధర్మం జరగడానికి అవకాశం లేకుండా వుంటుందేమో సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ కమిటీవారు— సెతల్వాడ్ అధ్యక్షతన ఒక కమిటీవేసి కొన్ని సూచనలు చేశారు సర్వీస్ కమీషన్ నిర్ణయించేటప్పుడు ప్రైమ్ మినిష్టరుగా వుండేవారు సుప్రీంకోర్టువారిని కన్సల్ట్ చేసి—ఆ రాష్ట్రాలకు సంబంధించినవారిని యిద్దరిని, తక్కిన—యితర రాష్ట్రాలవారిని ఒకరిని వేసినట్లయితే డైరెక్టుగా వారు సెంటరుకు సంబంధించిన వారుగా వుంటే స్టేటు పెత్తనం లేకపోతే ధర్మం న్యాయం సర్వీసు కమీషనలోగాని తక్కినవాటిలోగాని కలిగించడానికి బాగుంటుందని సూచన చేశారు అలాంటి సూచన పాటిస్తే న్యాయం వుంటుంది గాని మనమే వేసుకొని మనమే న్యాయం చేస్తున్నామని చెబితే ఎక్కడా లోలోపల చెప్పుకోడానికి అవకాశం లేదా అనే అనుమానమునకు తావు వస్తోంది సరైన న్యాయం జరగదనే అనుమానం ఇప్పుడు జరగడం లేదనే అనుమానం కూడా కలుగుతోందని మనవి చేస్తున్నాను రెవిన్యూ బోర్డు రద్దు చేయమని చెప్పారు హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ వున్నారు, పైన సెక్రటేరియటు లెవలు వుంది సెక్రటేరియటు లెవలులో వుండేఖర్చులు వీలున్నంతవరకు తగ్గించాలి రిట్రెంచి చేసి ఇండ్లకు పంపించవలసిన అవసరం లేకుండా వుండేది. ఢిల్లీలో మనకు ఒక స్పెషలు కమిషనరు వున్నాడు ఆయన యిక్కడనుంచి మనం పంపించిన కాగితాలు అక్కడ తిరగతోడి మనకు న్యాయాన్ని కలగజేస్తారట అసలు మన గవర్నమెంటుకు ఢిల్లీలో సరైన స్థితివుండి మనలను చూస్తే వారికి భయమో భక్తో కలిగి మనకు సహాయం చేసే పరిస్థితి వుందా అంటే చెప్పుకోడానికి వీలు లేదు అక్కడ మనకు పలుకుబడి వున్నట్లుగా కనిపించడంలేదు లక్షల లక్షల టన్నుల ధాన్యం వారికి మనం యిస్తున్నాము. కావలసినంత మంది కాంగ్రెసువారిని గెలిపించి ఢిల్లీలో కాంగ్రెసు గవర్నమెంటు వుండడానికి తోడ్పడ్డాము ఆంధ్ర రాష్ట్రం తిండి పెట్టుతూ అక్కడ బాధ్యత కలిగి కుర్చీమీద కూర్చోడానికి అవకాశం యిచ్చింది అటువంటి ఆంధ్ర రాష్ట్రానికి ప్లాను స్కీములు మొదట 60 కోట్లు అన్నారు 40 కోట్లు అన్నారు 30 కోట్లు అన్నారు ఇంకా ఎంతకు తగ్గిస్తారో తెలియదు సెంట్రలు సెక్టారులో వుండే ప్రాజెక్టుల విషయంలో గాని సెంట్రల్ సెక్టారులో స్థానటు ఆఫ్ నేమ్స్‌లోగాని వారి యిష్టం వచ్చినట్లు వేస్తున్నారు వ్యతిరేకంగా వున్న మదరాసు ఒరిస్సా ఇతర రాష్ట్రాలకు వారు ఎంతకోటా యిస్తున్నారో ఎంత సహాయం చేస్తున్నారో మన

మంత్రులు ముఖ్య మంత్రిగారు గమనిస్తే—వారికి ఎంతో సహాయం చేసే మనకు అక్కడ పలికే దిక్కు ఆదుకొనే స్థితి లేదని తెలుస్తుంది అటువంటప్పుడు యీ కమీషనరు ఎందుకు? వీరు కేవలం ఆంధ్ర రాష్ట్రంనుంచి వెళ్ళినవారికి స్వాగతం చెప్పడానికి రిసెప్షనిస్టు అన్నమాట దీనిమీద పెట్టే డబ్బు అంతా దండుగ అని మనవి చేస్తున్నాను సోషల్ వెల్ఫేరు తీసుకుంటే—ఇండ్లస్థలాలకు పరికరాలకు ఎక్కువ యిచ్చారు అన్నారు కేశవరావుగారు ఇతరులు చెప్పినట్లుగా దేశంలో వుండే షెడ్యూల్డు తెగలవారు, బీదవారు—వారి జనాభాను దృష్టిలో పెట్టుకొని వారి ఎకనామిక్ కండిషన్సు దృష్టిలో పెట్టుకొని చూస్తే ఇది చాల తక్కువ సముద్రంలో ఒక రెట్ట వేసినట్లు వెనుకబడిన వర్గాలకు కొంత ఎక్కువయిచ్చి తక్కినవారికి తగ్గించాలి జమీందారులను తీసేశాము అంటున్నారు కాని వారికి యింకొక రూపంలో నజరానాలు వందలకొలది వేలకొలది ఎకరాల భూములు కట్టిపెట్టటం జరిగింది ఆ లెవలు తగ్గించి యీ లెవలులో ఎక్కువచేయడానికి అవకాశం కల్పిస్తున్నామా అంటే లేదు అందువల్ల ఎక్కువ కేటాయింపు చేయాలని మనవి చేస్తున్నాను ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ వున్నాయి సమితులలో అన్యాయం జరిగింది కాని డెప్యూటి కలెక్టరును విచారణ చేయమంటున్నారు నాలుగైదు తాలూకాలు పెట్టిన డెప్యూటి కలెక్టరు ప్రతి గ్రామానికి తిరిగి యీ కేసులు విచారణ చేసి సరైన టైములో లెక్కలు పంపించడానికి అవకాశం వుంటుందా? ఆరేడు నెలలు అయినా ఒక్క కేసుకూడా విచారించే పరిస్థితి కనుపించలేదు ఫ్యూడల్ మూవ్‌మెంటు చరిత్ర వ్రాయించారు జమీందారీ విధానం—రైతాంగ విధానం దేశంలో బ్రహ్మాండమైన పోరాటం జరిగింది రైతుఉద్యమానికి సంబంధించిన కార్యకర్తల పేరు, శ్రమపడినవారి పేరు ఉద్యమచరిత్ర నిర్మించినవారి పేరు ఒక్కటి కూడ అందులో లేదు వావిలాల గోపాలకృష్ణయ్యగారు కూడ ఆక్షేపణ చేశారు రైతాంగ ఉద్యమానికి సంబంధించిన వారు వారిపార్టీలో కూడ వున్నారుకదా తిమ్మారెడ్డిగారి పేరైనా వుందేమో నని చూస్తే ఎక్కడా లేదు ఉమన్ వెల్ఫేరు డిపార్టుమెంటు వున్నది వారు గ్రామాలలో పని చేయాలి కాబట్టి వారు వేషం భాష, డ్రెస్ మార్చకపోతే మా పిల్లకాయలు కూడ చెడిపోయే పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను పెదవులకు రంగు, ముఖానికి రంగు, చెవులకు పెద్ద పెద్ద పోగులు పెట్టుకుని వస్తే వారిని చూచి ఎల్లలు మాకు కావాలంటే చాలీచాలని స్థితిలో కుటుంబాలకు చిక్కు వారికి వేషం భాష ఏర్పాటు చేస్తే బాగుటుందని మనవిచేస్తున్నాను ఇరిగేషను విషయంలో కృష్ణా వాటర్ తగాదా వచ్చింది సంబంధం లేనిదికూడ వారు తగాదా పెట్టుకుంటున్నారు నాగార్జునసాగర్‌ను జాతీయతా దృష్టితో తీసుకోడానికి నచ్చచెప్పాలని మనవి చేస్తున్నాను రైట్ ఛానెల్-కాలవ దర్శి పొదిలి తాలూకాలకు లాభంలేకుండా చేయడానికి ఆలోచనలు వున్నట్లుంది దానిని మేము వ్యతిరేకిస్తున్నాము సిద్ధేశ్వరము ప్రాజెక్టు కావాలని కొత్తకరుముద్వారా కృష్ణా జలాన్నీ నెల్లూరు, కడప కర్నూలు జిల్లాలకు యివ్వాలని—మొట్టమొదట ఉద్యమానికి కారకులైనవారు నెల్లూరుజిల్లావారు కర్నూలుజిల్లావారు అయితే యీనాడు లాభం కేవలం

గుంటూరు జిల్లా వరకే వస్తుందికాని మా జిల్లాలకు అసలు రాదు అంటున్నారు రైట్ చానెల్ కొలతలు హైలెవెలులో రాకుండా— కోస్లా సూచనల ప్రకారం తీసుకపోతే 40-50 గ్రామాలవారికి దర్శితాలూకావారికి నష్టం వస్తుంది అది జరిగితేచాలాచిక్కు శాశ్వతంగా దుర్భర పరిస్థితులుండే తాలూకాలు అవి కోటం రాజుకు సంబంధించిన ప్రాంతము-త్రిపురాంతక సంహారమని-త్రిపురాంతకేశ్వరం వున్నచోటుమాది ఒకసారి యివన్నీ గవర్నమెంటు దృష్టిలో పెట్టుకోకుండా కాలవక్రిందకు తీసుకుపోయి నష్టం కలిగిస్తే అక్కడి ప్రజలు ఎంతమాత్రంకూడ సహించరని మనవిచేస్తున్నాను ఒంగోలు పొదిలిలమధ్య మూసినదివుంది 64-65 లో 5 లక్షలు రూపాయలకు ఎస్టిమేటు శాంక్షను చేశారు 64-65లో బడ్జెటులో 75 వేలరూపాయలు కేటాయించారు అక్కడమాకు అబ్బా అమ్మా లేదేమో—అది తీసుకోటుండా వదిలేశారు సంవత్సరంలో 20-30 రోజులు— ఆ ప్రాజెక్టుపని అంతాకూడ ఆగిపోతుంది శాంక్షనుచేశారు 75 వేల బడ్జెటులో కేటాయించారు దమ్మిడిఖర్చు చేయలేదు పెద్దవారు జుట్టు పట్టుకొని లాగేవారు అబ్బ అమ్మఅనేవారు గవర్నమెంటులోవుంటే అది జరిగివుండేదేమో మూసీవంతెన విషయం అట్లావుంది మదరాసుస్టేటులో తడ ఆ ప్రాంతం చూస్తే వారి రోడ్డులు ఎట్లావున్నాయో మనరోడ్డులు ఎట్లా వున్నాయో తెలుస్తుంది పంచాయితి సమితుల ఎలక్షనులు యిప్పటిపద్ధతిలో పెట్టకుండా మాఫీచేయాలని మనవిజేస్తున్నాను నమస్కారములు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ బి జి సుబ్బరామిరెడ్డి — అధ్యక్షా ఈనాటి 9 డిమాండులలో ముఖ్యమైనది ఇరిగేషను డిమాండు దీనికి 13 కోట్లరూపాయలు కేటాయించారు అది చాల తక్కువ అని మనవిచేస్తున్నాను ఆంధ్రరాష్ట్రం వ్యవసాయం పైన నీటిపైన ఆధారపడి వున్నది మనం వ్యవసాయం చేసి ఆహారపదార్థాలు ఇతరరాష్ట్రాలకు కూడ ఎగుమతిచేస్తున్నప్పుడు 13 కోట్ల రూపాయలు ఏ విధంగా చాలుతుందో తెలియడంలేదు ఇందులో 50 పర్సెంటు ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులకే సరిపోతుంది నిజంగా డెవలప్‌మెంటు వర్క్సుకు ఎంతవరకు వస్తుందో తెలియదు దీనినిచూస్తే ఏ చే బిడ్డకు వెలగకాయ యిచ్చినట్లు వుంది నా నియోజకవర్గంలోకూడ కొన్ని పనులు ప్రారంభం చేశారు. 64 లో పాలత్తూరు వాలయమంద యీ రెండు ప్రారంభం చేసి సంవత్సరం క్రితం దాదాపు 80 పర్సెంటు ఖర్చుచేస నాలుగవభాగం ఖర్చు చేయవలసినదానిని గ్రాంటు లేదని నిలిపేశార అట్లానిలపడం ఎంతనష్టమో ప్రభుత్వానికి తెలుసో తెలియదో అక్కడి ఎస్టాబ్లిష్‌మెంటు అట్లాగేవున్నది మెటీరియల్ మెషనరీ అట్లాగేవుంది వారికి జీతాలు యిస్తుండవలసినదే దీనివలన ప్రభుత్వానికి చాల నష్టం ఇంకొక సంవత్సరం ముందు పూర్తిచేసివుంటే ఆ రెండు ప్రాజెక్టుల క్రింద దగ్గరదగ్గర 7-8 వేల ఎకరాల సాగు అయి యీ క్లిష్టపరిస్థితులలో సహాయపడేది బెటర్మెంటుటాక్సు—ఒకసంవత్సరం ముందుగానే ఆదాయం వచ్చేది ఇప్పుడు ఒక సంవత్సరం పనినిలిపినా పూర్తి యక తప్పదు కదా సెంటరునుంచిగాని లేక మన ప్రభుత్వానికి ఎట్లాగూ 10-20 కోట్ల ఓవర్‌డ్రాఫ్టు

వుందంటున్నారు — అక్కడనుంచే యింకొక రెండు మూడుకోట్లు తీసిగాని పూర్తి చేస్తే బాగుండేది జనవరినుంచి జూన్ నెలవరకు సమ్మర్ సీజనుగా వుంటుంది ఇప్పుడు చేయలేదు గ్రాంటుయిచ్చి పనిచేయాలంటే వర్షాకాలం వచ్చేస్తుంది అప్పుడు పనిచేయలేక ప్రాజెక్టు పూర్తి కావడంలేదు రావణాసురుని ప్రభుత్వంలో కుంభకర్ణుడు 6 నెలల నిద్ర 6 నెలలు మేల్కొని వున్నట్లుగా ఒక సంవత్సరం నిద్రపోవడం, ఒక సంవత్సరం పని యడం అంటే ఎట్లా వుంటుందో ఆలోచించమని మనవిచేస్తున్నాను మా తాలూకాలో రెండు మూడు ప్రాజెక్టులు ఇన్వెస్టిగేషను అయి సిద్ధంగా వున్నాయి రాయలచెరువు, సదాశివుడు వూడి —ఇటువంటి ప్రాజెక్టులు ఇన్వెస్టిగేషన్ చేసి— మాకు డెల్టా గాని రిజర్వాయరుగాని లేవు కాబట్టి —ఇటువంటి మైనరు, మీడియం యిరిగేషను ప్రాజెక్టులు పూర్తిచేస్తే బాగుంటుంది ప్రారంభంచేసినవే రెండు మూడు సంవత్సరాలనుంచిపూర్తి చేయకపోతే యిక కొత్తవిఎక్కడ? ముట్టిగే లేనప్పుడు పెరుగుఎక్కడ అనిమేము అడగడమే మానుకుంటున్నాము ఈ సంవత్సరంలో స్పిల్ఓవర్ వర్క్సు పూర్తిచేసి వచ్చేసంవత్సరం యిన్వెస్టిగేషన్ అయిన పనులుకూడ పూర్తిచేయాలని మనవి చేస్తున్నాను దుడ్డులేదని చెబుతున్నారు మనకు స్వతంత్రం వచ్చి ఇరవై సంవత్సరాలైనప్పటికి అంతకుముందు ఎంత ఆదాయం వచ్చింది ఇప్పుడు ఎంత ఆదాయం ఉంది ఎంత development works అవుతాయి ఎంత వృధా అవుతోంది అనేది నాకు సందేహంగా ఉంది విమర్శించడం కాదు, మాకు కావలిసిన పనులు అడగడమేకాని విమర్శించడమనే ఉద్దేశం కాదని మనవిచేస్తున్నాను ఇది వరకు మన రాష్ట్రంలో 30 40 కోట్లు ఆదాయం ఉంటే ఇపుడు 200 కోట్లు ఆదాయం వస్తూంటే ఏ పనికి దుడ్డు లేదు అంటున్నారు నాకు తెలిసిన విషయాలు ఏమిటంటే-లేనిపోని డిపార్టుమెంటులను create చేయిడం ఉన్నవాటిని ఇంకా expansion చేయడం, ఎన్ జి వోలవంటి వారికి ఇవ్వవద్దని నేను చెప్పను వారికి ఎక్కువ చేయవలసిందే కాని పెద్ద ఆఫీసర్లకు సంబళాలు ఎక్కువ చేయడం ఇటువంటివి కనిపిస్తున్నాయి వాటిపై సేవింగుపెట్టి తక్కువ మనుష్యులచేత ఎక్కువ పని తీసుకోవాలని మనవిచేస్తున్నాను ఉద్యోగాలు ఇచ్చి unemployment ను solve చేయలేము పరిశ్రమలు ఎక్కువ start చేసి unemployment తీర్చాలి కాని కాకులను కొట్టి గ్రద్దలకు వేయడం సవ్యమైనది కాదు ఇది చాలా కష్టమని మనవిచేస్తున్నాను మన దేశంలో ఇప్పుడు ఆహార పదార్థాలు చాలా కొరతగా ఉన్నాయి ఇతర దేశాల నుండి కేంద్ర ప్రభుత్వం తెప్పిస్తోంది దానిని సబ్సిడే పెట్టుకుంటోంది మన రాష్ట్రం నుంచి కూడా 6 7 లక్షల టన్నులు ఎగుమతి చేస్తున్నాము ఆ సబ్సిడీ నే మనకు ఎందుకు ఇవ్వరు ? టన్నుకు రు 200 లు ఇచ్చినా 10 12 కోట్లు ఆదాయం అవుతుంది కదా ! ఇతర దేశాలనుంచి వచ్చే ధాన్యానికి ఇచ్చే సబ్సిడీ మనకు ఎందుకు ఇవ్వరు అని అడుగుతున్నాను దుడ్డులేదని చెప్పకుండా కేంద్రప్రభుత్వం నుంచి overdraft అయినా తీసుకుని కావలిసిన పనులు ఇరిగేషన్ సైడ్‌లో పూర్తి

చేయాలని మనవిచేస్తున్నాను మా తాలూకాలో రెండు రోడ్లు ఉన్నాయి కాళహస్తి నుంచి వెంకటగిరి పోవాలంటే 20 మైళ్ళు పోయే బదులు 35 మైళ్లు తిరిగి పోవలసవస్తున్నది ఈ విషయం ఇదివరలో మనవిచేసాను అర్జీలు కూడా ఇచ్చాము మధ్యలో గూడూరు వెంకటగిరి రోడ్డు ఉంది మధ్యలో ఆరు మైళ్ళు కలిపితే పది మైళ్ళు తగ్గుతుంది వెంకటగిరి కాళహస్తి తాలూకా head quarters ప్రజలు పోవాలంటే 30 మైళ్ళు తిరిగి ఇబ్బందులు పడపోవలసవస్తోంది దానిని పూర్తి చేయాలని కోరుతున్నాను పాపానాయుడు పేట నుంచి కాళహస్తికి నాలుగు మైళ్లు పూర్తిచేస్తే 30 మైళ్లు తిరిగి రానవసరం ఉండదు దీనిని పూర్తిచేయాలని మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాలగోపాల కృష్ణయ్య — అధ్యక్షా క్రిందటి బడ్జెటు సమావేశంలో ప్రభుత్వాన్ని ఒక విషయం కోరాము డిపార్టుమెంటులన్నింటికి consultative committees వేయడం అవసరమని చెప్పాము దానికి ఇంతవరకు జవాబు చెప్పలేదు ఇప్పటికైనా ఈ సంవత్సరమైనా వెంటనే consultative committees వేయాలని మరల ఒకసారి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను మనకు Housing Board ఒకటి ఉంది వారు ఎంత కొంటున్నారు ఎంత ధరకు కొంటున్నారు ? ఇళ్ళకు కంట్రాక్టుకు ఇచ్చి 20 వేలు అంటారు తరువాత 30 వేలు అయినది 12 ఎకరాలు కొంటామని ఆరు లక్షల కంట్రాక్టుకు ఒప్పుకుని 6 ఎకరాలు ఇవ్వడం జరిగింది ఇవన్నీ నెత్తిన బెట్టి House ing Board అధ్వాన్నంగా తయారైనది దానిపై ఒక impartial enquiry committee వేయకపోతే ఎకానమీ పేరుతో Housing Board గృహస్థులను బాధిస్తున్న సమస్య తీరేది కాదు Housing Board లో జరిగే లంచాలు కాని అధికమైన ధరలు కాని కంట్రాక్టర్లు కట్టగానే పడిపోతున్న ఇండ్లు కాని చూస్తే చాలా ప్రమాదంగా ఉంది మరొకసారి Housing Board విషయంలో ప్రత్యేకమైన కమిటీ వేయాలని అడుగుతున్నాను అధికారభాషగా తెలుగును అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము సంతోషమే కాని ఇంతవరకు ఆయా ప్రాంతాలకు అమలుచేశారని ఏ ఉద్దేశంతో చెప్పారో కాని డిపార్టుమెంటులేవీ అమలు జరపడంలేదు అందుకు ప్రధాన కారణం యేమిటంటే—మన సెక్రటేరియట్ లోని వారికి అనేకమందికి తెలుగు రాదు తెలుగువారున్నా వారికి తెలుగులో జరపాలనే అభిప్రాయంలేదు నరసింహారావుగారు ఆలోచిస్తున్నారు అధికార భాషగా తెలుగును రాష్ట్ర వ్యాపితంగా అన్ని డిపార్టుమెంటులలోను అమలు చేయాలని ప్రయత్నం చేయడంలో పెద్దలకు ఎవరికి రాదు కనుక అధికారులు దీనిని ఏ మూలకో నెట్టి పారవేయాలని ప్రయత్నం చేస్తున్నారు తెలుగురానీ రాకపోనీ, మన రాష్ట్రానికివచ్చిన తరువాత I A S వారయినా మరెవ్వరైనా తెలుగును విధిగా నేర్చుకునితీరాలి working knowledge ఉండితీరాలి అధికార భాషగా ఎప్పటికో అమలుచేయాలని కాకుండా శాసనసభకు అన్వయం చేస్తూ ప్రకటన చేస్తే మరువాడు విధిగా నేర్చుకుని తీరుతారు శాసనం చేయనంతవరకు నేర్చుకోవలసిన పనిలేదు జిల్లా

హెడ్ క్వార్టర్సులో టైప్‌రయిటర్లు లేవు అంటున్నారు టయిప్ రయిటర్లు వచ్చాయి మరొక వెయ్యి టయిపురయిటర్లు తీసుకోండి, ఖర్చు అయినా అభ్యంతరంలేదు అపోజిషన్ హృదయపూర్వకంగా బలపర్చడానికి సిద్ధంగా ఉన్నారు తాలూకా ఆఫీసులలో టైపురైటరు ఉన్నా లేక పోయినా కాగితాలు ఇంగ్లీషులోనే వ్రాస్తున్నారు తెలుగును అధికార భాషగా అమలు చేయకపోతే హిందీనుంచి కాని ఇంగ్లీషునుంచికాని రాబోయే onslaughtను ఎదుర్కొనలేరు త్రిభాషా సిద్ధాంతమనేది కేంద్రానికి సంబంధించి హిందీయా ఇంగ్లీషా అన్నపుడు వస్తుందికాని రాష్ట్రంలో అధికారభాష విషయమై కాదు తెలుగును అధికార భాషగా రాష్ట్రంలో వెంటనే implementation చేయడానికి పూనుకోకపోతే చాలాప్రమాదం ఉంది ముఖ్యమంత్రిగారు ఒకమాట అన్నారు-20 సంవత్సరాలు పరిపాలన చేసాముకాని national charactor build up చేయడానికి కృషి జరగకపోవడం చాలా విచారకరం అన్నారు దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను ఏ aspect లో చూచినా ఎవరో తెచ్చిపెడితే చేయాలనేకాని national character buildup చేయడానికి original thinking లేకపోవడంవల్ల ఇంగ్లీషు వారిపరిపాలనకు నకలుగా తయారు అవుతోంది భాషాభివృద్ధి చేయాలి ఏ రాష్ట్రము చేస్తుందా అని చూస్తున్నారు ఏ రాష్ట్రం చేయలేదు హిందీకి అనుకూలంగా ఉన్న రాష్ట్రాలున్నాయి ఇంగ్లీషుకు దాసులుగా ఉండాలనుకునే రాష్ట్రాలున్నాయి మనం రెండింటికి చెందము మనం తెలుగు భాషను అభివృద్ధిచేస్తేనే మనం original thinkingను అమలుచేయడానికి వీలు అవుతుంది అని మనవి చేస్తున్నాను రేపు నాకు మరల అవకాశం ఉంటుందని భావిస్తున్నాను

Mr Chairman – Hon Member may continue his speech on Monday the House is adjourned to 8 30 A M on Monday

The House then adjourned Fill Half Past Eight of the Clock on Monday, the 25th March 1968

---